THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Twenty Sixth Day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PREDESH LEGISLATIVE ASSEMBLY

Thursday the 19th September, 1985

The House met at Half-past Eight of the clock

(Mr Speakcr in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Vizag Girijan Corporation

251—

* 1345-T-Q. — Sarvasri Ch. Lingaiah (Burgumpahad) and Md. Rajab Ali (Sujatanagar) :- Will the Minister for Tribal Welfare be pleased to state :

(a) whether Visakhapatnam Girijan Co-operative Corporation Ltd., is running in loss;

(b) if so, to what extent and reasons therefor, and

(c) whether any Girijans are employed in the Corporation ?

గిరిజన సంక్షేమశాఖ మంత్రి (శ్రీ జి. రామారావు) :

ఎ) అవునండి.

బి) విశాఖ గిరిజన సహకార సంస్థను ప్రారంభించినప్పటి నుండి 1984 చివరి వరకు ఆ సంస్థను రూ॥ 190 63 లక్షల నష్టము వచ్చింది. అందుకు కారణాలు :

(1) గిరిజన సహకార సంస్థ – గిరిజనులకు అత్యధిక ధరలు కల్పించటానికి యేర్పడిన సంక్షేమ సంస్థ. అందుచేత, గిరిజనులు తీసుకువచ్చే చిన్నతరహా అటవీ ఉత్పత్తులకు గిరిజన సహకార సంస్థ కొద్దిపాటి లాభముతో కాసు కొనుగోలు ధర నిర్ణయిస్తుంది ఈ కొద్ది మొత్తము సంస్థకు అయ్యే పై ఖర్చులకు సరిపోవడము లేదు.

An asterisk before the name indicates confirmation by the Member.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Twenty Sixth Day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PREDESH LEGISLATIVE ASSEMBLY

Thursday the 19th September, 1985

The House met at Half-past Eight of the clock

(Mr Speakcr in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Vizag Girijan Corporation

251—

* 1345-T-Q. — Sarvasri Ch. Lingaiah (Burgumpahad) and Md. Rajab Ali (Sujatanagar) :- Will the Minister for Tribal Welfare be pleased to state :

(a) whether Visakhapatnam Girijan Co-operative Corporation Ltd., is running in loss;

(b) if so, to what extent and reasons therefor, and

(c) whether any Girijans are employed in the Corporation ?

గిరిజన సంక్షేమశాఖ మంత్రి (శ్రీ జి. రామారావు) :

ఎ) అవునండి.

బి) విశాఖ గిరిజన సహకార సంస్థను ప్రారంభించినప్పటి నుండి 1984 చివరి వరకు ఆ సంస్థను రూ॥ 190 63 లక్షల నష్టము వచ్చింది. అందుకు కారణాలు :

(1) గిరిజన సహకార సంస్థ – గిరిజనులకు అత్యధిక సౌకర్యాలు కల్పించుటకు యేర్పడిన సంక్షేమ సంస్థ. అందుచేత, గిరిజనులు తీసుకువచ్చే చిన్నతరహా అటవీ ఉత్పత్తులకు గిరిజన సహకార సంస్థ కొద్దిపాటి లాభముతో వాటి కొనుగోలు ధర నిర్ణయిస్తుంది ఈ కొద్ది మొత్తము సంస్థకు అయ్యే పై ఖర్చులకు సరిపోవడము లేదు.

An asterisk before the name indicates confirmation by the Member.

(2) కొన్ని సరుకుల ధరలలో వాగా హెచ్చు తగ్గులు యేర్పడుతున్నాయి.

(3) గిరిజన సంస్థ సిబ్బంది జీతాలకుగాను ప్రభుత్వము కొంత సబ్సిడీ యిచ్చి నప్పటికి — ఇన్స్పెక్టర్లను, క్యాషియర్లను, టైపిస్టులను సంస్థ నియమించు కోవలసి వచ్చింది. ఈ పదవులు ప్రభుత్వము ఆమోదించిన సిబ్బంది విధానములో చేరలేదు.

(4) చింతపండు కొన్ని సరుకులకు యెల్లప్పుడూ మార్కెట్టులో గిరాకీ వుండ దము లేదు అందువల్ల, అవి నిల్వ వుండిపోయినపుడు తరుగు రావడము, పెట్టుబడిపై అసలపు వడ్డీ కట్టవలసి రావడము, గిడ్డంగుల అద్దెలు పెరగ డము జరుగుతున్నది.

సి) అవునండీ. సంస్థలో మొత్తము 1923 మంది ఉద్యోగులు పనిచేస్తు వుండగా వివిధ వర్గాలలోని పదవులలో 570 గురు గిరిజన ఉద్యోగులు వున్నారు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి :- ఈ ప్రశ్న నష్టాలతో కూడుకున్నటువంటి ప్రశ్న. దాదాపు రు॥ 2 కోట్లు నష్టము వచ్చిందని మంత్రిగారు ఒప్పుకున్నారు. ఇది యే పిరీడ్‌లో జరిగింది ? నష్టము నిర్ధారణ అయిన తరువాత మీరు తీసుకున్న చర్యలు యేమిటి ?

శ్రీ జి. రామారావు :- 1980 లో రు॥ 20 లక్షలు నష్టము వచ్చింది. 1981 లో రు॥ 47.23 లక్షలు, 1982 లో రు॥ 8.64 లక్షలు, 1983 లో రు॥ 20.66 లక్షలు, 1984 లో రు॥ 9.18 లక్షలు నష్టము వచ్చింది.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి :- తీసుకున్న చర్యలు యేమిటో చెప్పండి. దీనికి బాధ్యులైన వారిపైనే తీసుకునే చర్యల గురించికూడా చెప్పండి.

శ్రీ జి. రామారావు :- ఇది గిరిజన సంస్థ కాబట్టి దీనిపై యాక్షన్ తీసుకోడానికి వీలులేదు. ఎందుకంటే, ఇది గిరిజనుల అభివృద్ధికొరకు యేర్పడిన సంస్థ కాబట్టి దీనిమీద యాక్షన్ తీసుకోడానికి వీలులేదు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి :- నిర్వాహకులు తిన్నారా లేకపోతే అధికారులు భోంచేశారా ? ఇది గిరిజన సంస్థే. మాకు తెలుసు. అందులో కొంతకాలము మాకుకూడా మెంబర్‌షిప్ వుంది. నిర్వాహకులు తిన్నారా, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ తిన్నారా అనేటటు వంటి విషయము తేలాలి.

శ్రీ జి రామారావు :- అటువంటిది యేమీ లేదు. ఆఫీసర్స్ యేమీ తినలేదు. ధరలలో తక్కువ యెక్కువ రావడము, సరుకులు నిల్వ వుండడము, తరుగు రావడము వల్ల నష్టము వచ్చింది. ఆఫీసర్స్‌మీద అటువంటిది యేమీలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు (వినుకొండ) :- ఈ గిరిజన సంస్థ గిరిజనుల అభివృద్ధికి తోడ్పడడానికి యేర్పాటు చేయబడింది. దీనిలో రు॥ 2 కోట్లు నష్టము వచ్చిం దని మంత్రిగారు ఒప్పుకున్నారు. ఏజన్సీ ఏరియాలలో ఉత్పత్తి అయ్యే చింతపండు

బజారులో కిలో రు॥ 15, 20 వుంది. బయట గిరిజనుడు అమ్ముకుంటే రు॥ 6 వస్తోంది. గిరిజన కార్పొరేషన్‌వారు గిరిజనులకు రు॥ 3 యిస్తున్నారు. అటు గిరిజనుడికి నష్టము వస్తోంది. ఇటు బజారులో రేటు యెక్కువగా వుంది. మంత్రిగారు కార్పొరేషన్‌కి నష్టము వచ్చిందని అంటున్నారు. దీనికి సబ్సిడీ యివ్వడము ద్వారా నష్టము వచ్చిందా అనే వివరాలు చెప్పాలి.

శ్రీ జి రామారావు :- అటువంటివి యేమైనావుంటే, మీరు వ్రాతపూర్వకముగా యిస్తే, దానిని పరిశీలించి తప్పకుండా యాక్షన్ తీసుకుంటాను.

శ్రీ కె. బుజ్జి (భద్రాచలము) :- విశాఖ గిరిజన సహకార సంస్థకు ఒక ప్రక్కన నష్టము వస్తుంది. మరొకప్రక్క గిరిజనుడికి నష్టము వస్తుంది. డిపార్ట్‌మెంట్‌కి నష్టము వస్తుందని మంత్రిగారు అంటున్నారు. అడవిలో లభ్యమయ్యే చింతపండు, ఇప్పపువ్వు, కరక్కాయలు, తేనె, జిగురు — ఇటువంటివాటిని కారుచౌకగా తక్కువ ధరకు కార్పొరేషన్ వారు తీసుకుంటున్నారు. బయట దళారులు కొంచెము యెక్కువ రేటుకు తీసుకోవడమువల్ల సంస్థకి నష్టము వస్తుంది. గిరిజనుడు అమ్ముకొనే దానికి నష్టము వస్తుంది. దీనిని సరి చేయడానికి, గిరిజనుని అభివృద్ధిపరచడానికి మంత్రిగారు యేమైనా ప్రభుత్వము తరఫున కార్యక్రమము సూచిస్తారా ?

శ్రీ జి. రామారావు :- అటువంటిది వ్రాస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము నేను పరిశీలించి, దానిమీద యాక్షన్ తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బుజ్జి :- ఈ వేళ గిరిజనుడు అమ్మినవాటితో, ఆ సొమ్ములతో వేరే సరుకులు కొనుక్కోవాలి. గిరిజన స్టోర్స్‌లో బియ్యము అందడము లేదు. హైదరాబాదు వచ్చి సెక్రటరీగారితో ఈ విషయము చెప్పాము. మేము ప్రత్తి కొన్నాము, కరీంనగర్ జిల్లాలో నష్టము వస్తుంది అన్నారు. గిరిజన స్టోర్స్‌లో రెండు రూపాయలు కేజీ బియ్యము అందడము లేదని చెప్పి రిపోర్టులు వచ్చాయి. మంత్రిగారు సరిచేస్తారా ?

శ్రీ జి. రామారావు :- అధ్యక్షా, మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా చర్య తీసుకుంటాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :- అధ్యక్షా, మంత్రిగారు ఒకే సమాధానము పునశ్చరణ చేస్తున్నారు. అసలు విశాఖ గిరిజన సహకార సంఘము, అలాగే యితర గిరిజన సహకార సంఘాలు తప్పనిసరిగా నష్టాలలో నడుస్తున్నాయి. ఈ సంఘము నష్టాలతో పేరుకునిపోయి, ఇప్పటికి రు॥ 2 కోట్లు అయింది. మిగరావిహూడా రు॥ 1 50 కోట్లను నష్టము కలిగివున్నాయి వెనుకటినుంచికూడా గిరిజనులవద్ద మధ్యదళారులు చౌకధరకు వారి ఉత్పత్తులను కొని, మార్కెటులో యెక్కువ ధరకు అమ్ముతూ వుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వము గిరిజన సహకార సంఘాల పనితీరుపట్ల ఉన్నతాధికారులలో ఎంక్వయిరీ చేయించి, సాధ్యమైనంతవరకు త్వరలో ఒక రిపోర్టు సమర్పించే యేర్పాటుచేస్తారా ? చర్య తీసుకోకపోతే మాత్రము దళారీలే అధికారములో కొనసాగే అవకాశము వుంది.

శ్రీ జి. రామారావు :- తప్పకుండా తగుచర్య తీసుకుంటానని మనవిచేస్తున్నాను.

Drinking Water to Nalgonda Town

252—

*1027-Q. — Sarvasri Ch. Vidyasagara Rao (Metpally) and A. Narendra (Himayatnagar) :- Will the Minister for Municipal Administration be pleased to state :

(a) whether it is a fact that a scheme at a cost of Rs 2 crores was prepared for drinking water to Nalgonda from Nagarjunasagar;

(b) whether it is also a fact that construction of tanks laying pipe lines etc., is over; and

(c) if so, the reasons for the delay in supplying water?

మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి (శ్రీ కె. కళా వెంకటరావు) :

ఎ) అవునండి. 1981 డిసెంబరులో ఆ పథకానికి రూ॥ 287.06 లక్షలు మంజూరు చేశారు.

బి) లేదండి. ఇంకా పనులు జరుగుతున్నాయి.

సి) నిధులు చాలినంతగా లభ్యముకానందున ఆ పథకము పూర్తి చేయడానికి వీలుకాలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, ఇంతవరకు యెంత డబ్బు ఖర్చు చేశారు? ఖర్చు పెట్టారన్న డబ్బులో యే యే కార్యక్రమాలు చేపట్టారు? ట్యాంకులు, పైప్ లైన్స్ వేయడము పూర్తి కాలేదన్నారు. మరి దేనికోసము ఖర్చు చేశారు? ఈ సంవత్సరము కేటాయింపు యెంత? మంచినీటి సప్లయి నల్గొండకు యెన్ని రోజులలో పూర్తిచేస్తారు?

శ్రీ కె. కళా వెంకటరావు :- ఈ స్కీము మొత్తానికి రు॥ 2 కోట్ల 87 లక్షలకు పైన అవుతోంది. దానికి పంచాయతీరాజ్ నుంచి రు॥ 50.36 లక్షలు యిస్తున్నారు. గవర్నమెంటు గ్రాంటు రు॥ 80 లక్షలు యిస్తున్నారు. సింటెక్స్ ఛార్జెస్ రు॥ 37.63 లక్షలు తీసుకుంటున్నారు. గవర్నమెంటులో రు॥ 45.05 లక్షలు, ఎల్.ఐ.సి. నుంచి రు॥ 80 లక్షలు — మొత్తము రు॥ 287.06 లక్షలు వస్తుంది. గౌరవ సభ్యులు అడిగినట్లు యింతవరకూ గవర్నమెంటు నుంచి రిలీజు అయినది —

1981-82 లో రు॥ 5 లక్షలు, 1982-83 లో రు॥ 20 లక్షలు, 1983-84 లో రు॥ 40.76 లక్షలు, 1985 మార్చిలో రు॥ 39.32 లక్షలు, మార్చి 23, 1985 న ఎల్ ఐ సి. నుంచి రు॥ 40 10 లక్షలు లోన్‌గా మొత్తము రు॥ 145 లక్షలకు పైన యీ స్కీముకిగాను యింతవరకూ డబ్బు రిలీజు చేయడము జరిగింది. ఇంతవరకూ యెంత ఖర్చు అయిందన్నారు. మార్చి 1985 న రు॥ 35.90 లక్షలు బిల్స్‌కి పేమెంటు అయింది. మిగతా వర్క్స్ ప్రోగ్రెస్‌లో వున్నాయి. ఈ యేడాది చివరకు పూర్తిగా చేయడము జరుగుతుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, ఖర్చుచేసిన సొమ్ముతో యే పని చేశారని అడుగుతున్నాను. ఇన్ని లక్షలు ఖర్చుచేసి ట్యాంకులు కట్టారా ? పైప్ లైన్స్ వేశారా ?

శ్రీ కె. కళా వెంకటరావు :- అధ్యక్షా, ఇంతవరకూ జరుగుతున్న పనులు — లతీఫ్ సాహెబ్ గుట్టనుంచి ట్రాన్స్‌మిషన్ లైన్స్, డిస్ట్రిబ్యూషన్ లైన్స్ వేయడము, స్టాఫ్ క్వార్టర్స్ కట్టడము 80 శాతము పూర్తి అయింది. ఎర్రబల్లి, ఫకీర్ గుట్టనుంచి సర్వీస్ రిజర్వాయర్స్ టేకప్ చేయడము జరిగింది. దానికికూడా పైప్ లైన్స్ వేస్తున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- ఎప్పటికి పూర్తిచేస్తారు ? సంవత్సరాంతము లోగా చేస్తారా ?

శ్రీ కె. కళా వెంకటరావు :- అధ్యక్షా, రు॥ 145 లక్షలు శాంక్షన్ అయింది. ఈ యేడాది మార్చిలోగా ఖర్చు చేయడము జరుగుతుంది.

శ్రీ ఎ. నరేంద్ర :- అధ్యక్షా, నల్గొండకు నీటి ఆవశ్యకత చాలా వుంది. నీరు లేదు. నాగార్జునసాగర్‌లో నీరు లేదనడము శోచనీయము. రు॥ 145 లక్షలు యిప్పటికి కేటాయించారు. అందులో రు॥ 30 లక్షలు ఖర్చు చేశారు. పైప్ లైన్స్ యింతవరకూ వేయకపోతే, ఈ సంవత్సరము నల్గొండకు నీరు యెట్లా యిస్తారు ? డబ్బు మీ దగ్గర వుందా ? కేటాయించిన సంస్థలవద్ద వుందా ? డబ్బు యిచ్చినా, పని జరగకపోవడానికి కారణము యేమిటి ? ఎప్పటిలోగా పూర్తిచేస్తారు అనేది ఖచ్చితముగా చెపుతారా ?

శ్రీ కె. కళా వెంకటరావు :- అధ్యక్షా, ఇన్నర్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ కోసము పైప్ లైన్స్ వేస్తున్నారు. ఇంతవరకూ రిలీజు అయిన మొత్తము యీ యేడాది అంతా నికి ఖర్చు చేయడము జరుగుతుంది. నిధుల లభ్యాన్నిబట్టి వీలయినంత త్వరగా పూర్తి చేయగలము.

శ్రీ ఎ. నరేంద్ర :- వచ్చే ఎండాకాలములోగా నల్గొండకు నీటి సౌకర్యము కల్పిస్తారా ? రు॥ 145 లక్షలు కేటాయించారు. ఖర్చుచేసినది రు॥ 40 లక్షలు. 1981లో మొదలుపెట్టారు. 1985 వరకు ప్రోగ్రెస్ వుందంటే యేమి అర్థము ? రు॥ 145 లక్షలకు రు॥ 40 లక్షలు ఖర్చు చేసినా రు॥ 1 కోటి వుందికదా ? ఇంత కుంటి నడక నడుస్తుంటే యెట్లా ?

శ్రీ కె. కళా వెంకటరావు - అధ్యక్షా, రు॥ 1 కోటి 45 లక్షలలో రు॥ 40 లక్షలు 1985 మార్చిలో, రు॥ 39 లక్షలు 1984 లో. ఎల్.ఐ.సి. నుండి లోన్‌గా రు॥ 40 లక్షలు మొన్న మార్చిలో వచ్చింది. వర్క్ ప్రోగ్రెస్‌లో వుంది. మొత్తము ప్రాజెక్టు పెట్టుబడి రు॥ 3 కోట్లు. 1981 లో మొదలయింది. నిధులు మాత్రము 1984 నుంచి యెక్కువగా రిలీజు అవుతున్నాయి. ఎక్స్‌టెన్షన్ ఛార్జెస్ వుంటాయి పంచాయతీ రాజ్ క్రింద 13 గ్రామాలున్నాయి. నాగార్జునసాగర్ కెనాల్‌కి సంబంధించి, ఈ 13 గ్రామాలు యిచ్చే మొత్తము, గవర్నమెంటు ద్వారా యిప్పించలిసింది, ఎల్.ఐ.సి. నుండి వచ్చేది అంతా త్వరలో తెప్పించి, పూర్తిచేయడానికి ప్రభుత్వము సిద్ధముగా వుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, ఎండాకాలములోగా పూర్తిచేయాలని కోరుతున్నాను.

శ్రీ జె సి. దివాకరరెడ్డి (తాడిపత్రి) :- అధ్యక్షా, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ప్రారంభము చేస్తామంటారు. రిజర్వాయరు నుంచి పైప్ లైన్స్ వేయకుండా యెట్లా ? రిజర్వాయరు నుంచి నల్గొండకి వాటర్ తెచ్చి, పైప్స్ ద్వారా సప్లయి చేయాలి. మరి ముందు యేది చేస్తారు ?

శ్రీ కె. కళా వెంకటరావు :- అధ్యక్షా, పైప్ లైన్స్ వేయడము జరుగుతుందని మనవి చేస్తున్నాను వర్క్ ప్రోగ్రెస్‌లో వుంది. సమ్మర్‌లోగా రావడము కష్టము. పూర్తిగా జరిగినప్పుడే నల్గొండకు వస్తుంది. ప్రస్తుతము 7 లక్షల గ్యాలన్లకు నీరు సప్లయి అవులోంది. ప్రాజెక్టు పూర్తి అయితే, 26 లక్షల గ్యాలన్లకు పైగా నీరు వస్తుంది ఇప్పటికి రు॥ 40 లక్షలు ఖర్చు చేయడము జరిగింది మిగతా మూడు కోట్ల రూపాయలతో అయితే తప్ప సాధ్యమూకాదు స్పెసిఫిక్‌గా యిలాగా పైము అని చెప్పలేను కాని వీలయినంత త్వరగా పూర్తిచేయడానికి ప్రయత్నము చేస్తామని మనవిచేస్తున్నాను.

Reclamation of Land from Hussain Sagar

253—

***784-Q. — Sri M B. Chowhan (Devarakonda)** :- Will the Minister for Municipal Administration be pleased to state :

(a) the extent of land reclaimed by HUDA for amusement park, Vemana Cultural Centre and shopping arcade etc., from Hussainsagar; and

(b) whether it is a fact that Engineers have advised that the water may over flow the bund during heavy rains due to reclamation; and

(c) if so, the steps taken by the Government in this regard ?

మున్సిపల్ పరిపాలనాశాఖ మంత్రి (శ్రీ కె కళా వెంకటరావు) :

(ఎ) 1) అమ్యూజ్‌మెంటు పార్కుకు — 7.5 ఎకరాలు

2) సాంస్కృతిక కేంద్రానికి — 3 50 ఎకరాలు

3) షాపింగు ఆర్కేడుకోసము యే భూమిని బాగుచేయలేదు.

(బి) కాదండీ.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ డి. చిన మల్లయ్య (ఇందుర్తి) :- వర్షాలు పడినపుడు గట్టుమీద నుంచి నీరు ప్రవహిస్తుందా అని అడిగాము. గట్టుమీద నుంచి నీరు ప్రవహిస్తే, బాగుచేయించిన ఫలితము లేకుండాపోయే ప్రమాదము వుంది. కాబట్టి అలా మునగకుండా వుండే ప్రయత్నము వుందా ?

శ్రీ కె. కళా వెంకటరావు :- మొత్తము హుస్సేన్‌సాగర్ 1400 యెకరాల పైన వుంది. అనుకొన్న ప్రకారము పూర్తిచేస్తే, 148 యెకరాలు మొత్తము రిక్లమేషన్ చేయవలసి వుంటుంది. ఇంతవరకు 12 యెకరాల పైన చేయడము జరిగింది. చుట్టూ

రింగ్ రోడ్ వేసేటప్పటికి 143 యెకరాలు అవుతుంది. దీనిలో 10 శాతము కవర్ అవు తుంది. దీనివల్ల ప్రమాదము లేదని టెక్నికల్ కమిటీవారు చెప్పారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :- ఒకవైపున హైదరాబాదు సిటీని శుభ్రముగా వుంచాలనుకొంటున్నారు చెరువులో నీరు వుండుటవల్ల, నేచురల్ హీట్‌ని తగ్గించడానికి వీలవుతుంది. అమ్యూజ్‌మెంటు పార్క్, సాంస్కృతిక కేంద్రము సిటీకి దూరముగా పెట్టడమువల్ల యేమి నష్టము వుంది ? 143 యెకరాలలో 10 శాతము అంటే తక్కువగా అంచనా వేస్తున్నారు. ఇంకా తక్కువ భాగము చేయడానికి ప్రయ త్నము చేస్తారా ?

శ్రీ కె కళా వెంకటరావు :- బ్యూటిఫికేషన్ స్కీము క్రిందనే ప్రభుత్వము యీ స్కీమును కలపెట్టింది మనము యెంతయితే బ్యూటిఫికేషన్ చేయాలనుకుంటు న్నామో అంతకం యెక్కువగా ఎన్‌క్రోచ్‌మెంట్స్ రావడము జరుగుతోంది. దానిని ఆపడానికి వేసే ప్రయత్నములో, బుద్ధ పూర్ణిమ పేరుతో బ్యూటిఫికేషన్ తీసుకురావా లనేది తలంపు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఒకటి చేయకాపోతే యింకోటి చేస్తామనడము యేమిటి ? ఎన్‌క్రోచ్‌మెంట్స్‌ని ఆపడానికి చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టాలి. ఉన్న చెరు వును యెందుకు పూడుస్తున్నారు ? బ్యూటిఫికేషన్‌కు యిది విరుద్ధము కాదా ? ఇప్పటికైనా సరియైన పద్ధతిలో ఆలోచిస్తారా ?

శ్రీ కె. కళా వెంకటరావు :- చెరువును పూడ్చడము కష్టము. చెరువుకు ఆను కొనివున్న యేరియాలను పూడ్చి అమ్యూజ్‌మెంట్ పార్క్, కమర్షియల్ కాంప్లెక్స్, తెలుగు విజ్ఞాన పీఠము తీసుకురావాలనేది ఉద్దేశ్యము

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- చెరువును పూడ్చే పనిని చేపడుతున్నారా ? నీరు నిల్వలేని భాగాన్ని ముట్టుకోమని హామీ యిస్తారా ?

శ్రీ కె. కళా వెంకటరావు :- పరిశీలిస్తాము. బ్యూటిఫికేషన్‌కోసము గట్టును బాగుచేయవలసి వుంటుంది. 1400 యెకరాలలో 40 యెకరాలు పోయినందువల్ల యేమీ నష్టము వుండదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్) :- బుద్ధ పూర్ణిమ యెన్ని రోజులలో పూర్తి అవుతుంది ? అసలు మొదలైనదా ? దానిపైన యెంత ఖర్చు అవుతుంది ?

శ్రీ కె కళా వెంకటరావు :- ఈ ప్రశ్న ఉత్పన్నమవదు.

Land Ceiling Cases Pending in Courts

254—

* 882 - Q. — Sri C. Vittal Reddy (Narsapur) :- Will the Minister for Revenue be pleased to state :

(a) the number of cases (landlords) which are pending without being settled in the High Court, Sessions Court and Tribunal together with the extent of land that can be acquired in the State through Land Ceiling Act; and

(b) the action to be taken for disposing of the pending cases ?

రెవెన్యూశాఖ మంత్రి (శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి) :

ఎ) హైకోర్టు — 2,019

భూ సంస్కరణల అప్పిలేటు ట్రిబ్యునలు — 1,454

ప్రాథమిక ట్రిబ్యునళ్ళు — 1,233

స్వాధీనము చేసుకోవలసిన భూమి విస్తీర్ణము — సుమారు 3 లక్షల 60 వేల యెకరాలు.

బి) హైకోర్టులోని ప్రభుత్వ ప్లీడరు కార్యాలయములోని ప్రత్యేక అధికారిని, సుప్రీమ్ కోర్టులోని అడ్వకేట్ ఆన్ రికార్డు కార్యాలయములోని ప్రత్యేక అధికారిని — భూ సంస్కరణల కేసులను సత్వరముగా పరిష్కరింప చేసేందుకు చర్య తీసుకోవలసిం దిగా కోరుతూ, అప్పుడప్పుడూ వారికి లేఖలు వ్రాయటము జరుగుతున్నది. హైకోర్టు పరి ష్కరించిన కేసులను పరిశీలించేందుకు, సుప్రీమ్ కోర్టుకు అప్పీళ్ళను దాఖలు చేసేందుకు లేదా యితర విధముగా చర్య తీసుకొనేందుకుగాను ప్రభుత్వము ఒక సంఘాన్ని యేర్పాటుచేసింది.

శ్రీ సి.హెచ్. విఠలరెడ్డి :- నా నియోజకవర్గము నర్సాపూర్‌లో దొంతి దేశముఖ్, అన్నారం దేశముఖ్, వావిలాల దేశముఖ్ మొదలైనవారు తమ డిక్లరేషనులో భూములు చూపించకుండా తప్పుడు లెక్కలు ఇచ్చారు. సరియైన ఫోటోస్టాట్ సేకరించి ట్రిబ్యునల్‌కి సరియైన ఫోటోస్టాట్ ఇచ్చి వెంటనే డిస్పోజ్ ఆఫ్ చేయించడానికి చర్యలు తీసుకొంటారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- రిప్రజెంటేషన్ ఇస్తే, వివరాలు వ్రాసిఇస్తే తప్పకుండా విచారణ చేయిస్తాను. ఇవి ఒక గ్రామానికి సంబంధించినవి. ఇప్పటికిప్పుడే నోట్ చేసుకొనడము కష్టము వివరాలు రిప్రజెంటేషన్ రూపములో ఇస్తే దానిపైన ఒక అధికారిచేత ప్రత్యేకముగా విచారింపచేయడానికి ఆదేశాలిస్తాము.

శ్రీ సి.హెచ్. విఠలరెడ్డి :- దొంతి దేశముఖ్, అన్నారం, వావిలాల దేశముఖ్‌లు తప్పుడు లెక్కలిచ్చారు. ట్రిబ్యునల్ ముందు కేసువుంది. మన వైపునుంచి సమాధానము ఇవ్వడానికి ఏమి ఆదేశాలు కమీషనరుకు ఇస్తారు ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- వివరాలు అందచేస్తే తప్పకుండా ఇస్తాను. వివ రాలు వ్రాసిఇస్తే ఎంక్వయిరీకి పంపిస్తాను.

శ్రీ సి.హెచ్. విఠలరెడ్డి :- ట్రిబ్యునల్ ముందు కేసులు పెండింగ్‌లో వున్నాయి. విచారణ ప్రారంభించడానికి స్పష్టమయిన ఉత్తర్వులిస్తారా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- అలాగేనండి.

శ్రీ బి. రామభూపాలచౌదరి (కర్నూలు) :- 3 లక్షల 70 వేల ఎకరాల మిగులు భూమి వుందన్నారు. రెవెన్యూ మండలాలు ఏర్పాటయిన తరువాత ప్రభుత్వము దగ్గర రికార్డులు వున్నాయా ? ఎంత త్వరగా ఈ భూమిని పంచటానికి ప్రయత్నము చేస్తారు ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- ఈ భూమికి సంబంధించిన కేసులు సుప్రీమ్ కోర్టు, హైకోర్టు, ట్రిబ్యునల్స్ ముందు వున్నాయి. పరిష్కారము కాగానే పంచిఇస్తాము.

రికార్డులు తాలూకా ఆఫీసులనుంచి మండల ఆఫీసులకు ట్రాన్స్‌ఫర్ చేయాలని ఆదేశాలిచ్చాము.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :- 3 లక్షల 60 వేల ఎకరాలకు సంబంధించి కేసులు కోర్టులలో పెండింగ్‌లో వున్నాయన్నారు. రెవెన్యూ డిమాండ్‌పైన మాట్లాడుతూ దాదాపు 4 లక్షల ఎకరాలు లోపల భూమిని స్వాధీనము చేసుకొన్నాము. పంపకము చేయగలుగుతామన్నారు. మనము సాధించాలనుకొంటున్న భూసంస్కరణల అమలులో పావలా వంతుకూడా సాధించడము లేదు. సుప్రీమ్‌కోర్టు తీర్పు వెలుతురులో చట్టమును సంస్కరించి అమలుచేస్తామని అనేక సందర్భాలలో ముఖ్యమంత్రిగారు వాగ్దానము చేశారు. చట్టానికి సవరణలు ఎప్పుడు తీసుకువచ్చి అమలుచేస్తారు? సవరణ ఈ సెషన్‌లో తెచ్చే ఆలోచన వుందా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :- రీఓపెనింగ్ ఆఫ్ కేసెస్ గురించి వారు చెబుతున్నారనుకొంటున్నాను. ఈ విషయము ప్రభుత్వ పరిశీలనలో వుంది. ముఖ్యమంత్రిగారి దగ్గర మీటింగ్‌ని ఏర్పాటు చేశాము. పోస్ట్‌పోన్ అయినది. ఆ మీటింగ్ తరువాత డెసిషన్ తీసుకొంటాము. ముఖ్యమంత్రిగారి దగ్గర ఒక మీటింగ్‌ని ఏర్పాటు చేసుకొని ఒక నిర్ణయానికి వస్తాము.

శ్రీ సి.హెచ్. విఠలరెడ్డి :- మెదక్‌లో ట్రిబ్యునల్‌ని ఎత్తివేశారు. ప్రక్క జిల్లాలో అప్పీల్స్ నడుస్తున్నాయి. 10 వేల ఎకరాల భూమి దొరకవలసి వుంది. ట్రిబ్యునల్‌ని ఎత్తివేశారు.

మిస్టర్ స్పీకర్ :- డిస్పోజ్ చేయవలసిన లాండ్ గురించి ఆలోచించండి.

Commemoration Postal Stamp of Sir Arthur Cotton

255—

* 1051- Q. — Sri K. Prabhakara Rao (Amalapuram) :- Will the Minister for Transport, Roads and Buildings be pleased to state :

(a) whether it is a fact that East Godavari Zilla Parishad has represented to the Government for issue of the commemoration postal stamp in memory of "Sir Arthur Cotton"; and

(b) if so, tho action taken thereon ?

పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదలశాఖ మంత్రి (శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి) :

ఎ) లేదండి.

బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :- సుమారు 14 సంవత్సరాల క్రితము తూర్పు గోదావరి జిల్లా పరిషత్తు ఒక రిజల్యూషన్‌ని పాస్‌చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని అర్థించడము జరిగింది. అన్నపూర్ణగా పేరున్న ఆంధ్రప్రదేశ్‌లోని ఉభయ గోదావరి జిల్లాలలో 10 లక్షల ఎకరాలకు నీటి వసతి కలిగిందంటే మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారు ఎట్లా అయితే

భారతదేశములో గొప్ప ఇంజనీరో, అట్లాగే విదేశీయుడైనప్పటికీ కాటన్ మహాశయుని తల వనివారు వుండరు. ఇండియాలో అనేక ఆనకట్టలు నిర్మించారు. కాటన్ మహాశయుని జ్ఞాపకార్థము స్టాంప్ ఇస్యూ చేయడానికి కేంద్ర ప్రభుత్వాన్ని మరొకసారి కోరుతారా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- 14 సంవత్సరాల క్రితం రిజల్యూషన్ పంపించారని చెప్పారు. దాని విషయము నాకు తెలియదు. 3-5-1985, 4-5-1985 న ముఖ్యమంత్రి గారు తూర్పుగోదావరిజిల్లా శాసనసభ్యులలో జరిపిన చర్చలలో కాటన్ పేర స్టాంప్ విడుదల చేయించాలని కోరినమీదట రాష్ట్రప్రభుత్వము 17-6-1985 న గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు లెటర్ వ్రాయడం జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు 5-8-1985న మాకువారి లేఖద్వారా ఈ విషయము తెలియజేశారు. గోదావరి బరాజ్‌కు సర్ ఆర్థర్ కాటన్ బరాజ్ అని పేరుపెట్టడము జరిగింది వారి జ్ఞాపకార్థము పేరు పెట్టుకొనడము జరిగింది. ఆకాలములో బ్రిటిష్ ఇంజనీర్లు ఇర్రిగేషన్ డెవలప్‌మెంటుకు పాటుపడ్డారు. అందరి పేర స్టాంప్స్ వేయడము అసాధ్యము అవుతుందేమో అని సూచించారు. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత నాగార్జునసాగర్, శ్రీశైలం లాంటి ప్రాజక్టులను మన ఇండియన్ ఇంజనీర్స్ కట్టారు. వారిపేరు సూచిస్తే బాగుంటుందని సూచించారు. గౌరవసభ్యులు చెప్పినట్లు కాటన్ మహాశయుడిని ఎవ్వరూ మరచిపోకూడదు రీకన్సిడర్ చేయాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ఉత్తరము వ్రాస్తాము.

'Own Your Own Rickshaw' Scheme

256—

* 1181 - Q. — Sarvasri A. Narendra, Baddam Bal Reddy (Karwan) and Jakka Venkaiah (Allur) :- Will the Minister for Social Welfare and Tourism be pleased to state :

(a) the number of persons to whom rickshaws have been provided so far under "Own your own Rickshaw" Scheme; and

(b) the criteria adopted to provide the rickshaws under the said scheme ?

సాంఘిక సంక్షేమశాఖ మంత్రిణి (శ్రీమతి కె. ప్రతిభా భారతి) :

ఎ) 10 వేల 26 రిక్షాలను యిచ్చారండి.

బి) "మీ రిక్షాను మీ స్వంతము చేసుకోండి పథకము" క్రింద వాస్తవముగా స్వంత రిక్షాలు లేకుండా అద్దెకు తీసుకొని రిక్షా లాగేవారు ఆర్థిక సహాయానికి అర్హులు.

శ్రీ ఎ. నరేంద్ర :- ఈ రిక్షా స్కీముక్రింద ప్రభుత్వము కేటాయించిన డబ్బు ఎంత ? ఈ సంవత్సరము ఏమైనా కేటాయించారా ? వారు మార్జిన్ మనీ కట్టకున్నా బ్యాంకులే ఇస్తున్నాయా ? ప్రభుత్వ పెట్టుబడి ఎంత ?

శ్రీమతి కె ప్రతిభాభారతి :- సబ్సిడీక్రింద 20 శాతము, 80 శాతము బ్యాంక్ లోను ఇవ్వడము జరిగింది. 13-11-1984 కి 90 లక్షలు మంజూరు చేశాము. 21-1-1985 న 10 లక్షలు, 28-5-1985 న 50 లక్షలు మొత్తము రు॥ 150 లక్షలు మంజూరు చేశాము.

శ్రీ బద్దం బాలిరెడ్డి :- రిక్షా కార్మికులకు ఇచ్చిన రిక్షాల సంఖ్య ఎంత ?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :- 10 వేల 26 రిక్షాలివ్వడము జరిగింది.

శ్రీ జక్కా వెంకయ్య :- రిక్షాను సొంతము చేసుకొనే కార్యక్రమములో సుద్య దళారులు తీసుకొనే అవకాశము వుంది. రిక్షా కార్మికులకే ఇచ్చే శ్రద్ధ తీసుకొంటారా ?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :- తప్పకుండా చూస్తాము.

శ్రీ ఎ. నరేంద్ర :- 20 శాతము సబ్సిడీ ఇవ్వకుండా డైరెక్ట్‌గా బ్యాంక్స్‌నుంచి డబ్బు రిలీజ్ చేయిస్తున్నారు. రిక్షాలకు ఎంతమంది అప్లయి చేశారు ? ఎప్పటిలోగా ఇవ్వాలనుకొంటున్నారు ? వారే సొంతముగా కట్టుకొంటున్నారు తప్ప సబ్సిడీ రావడములేదు.

శ్రీమతి కె. ప్రతిభాభారతి :- హైదరాబాదు జంట నగరాలలో మొదటి విడత రు॥ 40 లక్షలు, రెండవ విడత రు॥ 2.24 లక్షలు, మూడవ విడత రు॥ 5 లక్షలు విడుదల చేయడము జరిగింది. ఎంతమంది అప్లికెంట్స్ వున్నారో సమాచారము లేదు. 20 శాతము సబ్సిడీ యివ్వడము జరుగుతుంది.

శ్రీ ఎ. నరేంద్ర :- ఎంతమంది అప్లయి చేశారో తెలియకుండా శాంక్షన్ చేసడము జరుగుతున్నదా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- ఆ సంఖ్య వివరాలు సభ్యులకు అందజేస్తాను. గౌరవ సభ్యులు నరేంద్రగారు అడిగారు. 658 బెనిఫిషియరీస్‌కి యివ్వడము జరిగిందని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించి అడిగారు తూర్పు గోదావరి జిల్లాలో మొదటి విడతగా రు. 3 లక్షలు, తరువాత రు. 0.33 లక్షలు, మూడవ విడతగా రు. 3 లక్షలు యివ్వడము జరిగింది. మొత్తము రు. 6.33 లక్షలు యివ్వడము జరిగింది.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :- ఏ ప్రాతిపదికమీద యిచ్చారు ? అన్ని జిల్లాలకు సమానముగా పంచారా లేదా ? తూర్పు గోదావరి జిల్లాకు యెక్కువగా యిచ్చారా ? ప్రతి జిల్లాకు సమానముగా పంచారా లేదా ? (సి) కి సరయిన సమాధానము రాలేదు అది క్లియర్‌గా తెలిపితే, ఏమైనా అవకతవకలు జరిగాయా అన్నది తెలియజేయవచ్చు.

శ్రీమతి కె ప్రతిభా భారతి :- ప్రత్యేకమైన అర్హతలు లేవు. అద్దె రిక్షాలలో జీవనము గడుపుతున్నవారికి, రిక్షాలు లేనివారికి యివ్వడము జరిగింది. ప్రత్యేకముగా అర్హతలు అనేటువంటివి లేవు.

శ్రీ జె సి. దివాకరరెడ్డి :- దీనినిబట్టి ప్రభుత్వ అధికారుల దయాదాక్షిణ్యాలమీద ఆధారపడి యిచ్చారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- అటువంటిది యేమీ లేదు.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :- ఈ రిక్షాలు సెట్విన్ ద్వారాను, వికలాంగుల సంస్థ ద్వారాను కావాలని చెప్పి నిబంధనలు వున్నాయి. అందువల్ల మంచి మెటీరియల్ రావడము లేదు. దీనివల్ల రిక్షా పుల్లర్స్ నష్టపోతున్నారు. దీనికొరకు యేమైనా చేయబోతున్నారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- సెట్విన్ ద్వారా ట్విన్ సిటీస్‌లో తీసుకోవాలన్న మాట వాస్తవమే. గౌరవ సభ్యులు చెప్పిన సూచన పరిశీలిస్తాము.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- ట్విన్ సిటీస్‌కి జిల్లాల నుంచి – ముఖ్యముగా మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలనుంచి వచ్చినవారు రిక్షాలు తొక్కుతున్నారు వారికి వచ్చే కిరాయి అద్దె, వడ్డీ కట్టడానికే సరిపోవడము లేదు. ఈ ప్రభుత్వము "దున్నేవానిదే భూమి" అన్న విధముగా "తొక్కేవాడిదే రిక్షా" అనే సంక్షేమ పథకానికి సంబంధించిన కార్యక్రమము యేదైనా తీసుకోబోతున్నారా ?

శ్రీమతి కె ప్రతిభాభారతి :- "మీ రిక్షాను మీరు స్వంతము చేసుకోండి" అనే భావముతో ఏర్పాటు చేయడము జరిగింది. ఇట్ మేక్స్ నో డిఫరెన్స్ అనుకుంటాను. ట్విన్ సిటీస్‌కి ఎక్కువ డబ్బు మంజూరు చేయాలని చెప్పి చెపుతున్నాను.

శ్రీ ఎన్. విజయరామరాజు (నాగూరు) :-

Expunged as ordered by the Chair.

Mr. Speaker :- This question should not go on record.

శ్రీమతి కె. ప్రతిభాభారతి :- ఫ్రాడ్ జరుగుతుందనేటటువంటి ఆలోచన లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :- మానవహక్కుల ఒక మనిషి రిక్షాలో కూర్చుంటే ఇంకో మనిషి రిక్షా లాగడము అనేటటువంటిది ఈరోజులలో మంచిదికాదు. దీనికి బదులు ఆటో రిక్షాలు సబ్సిడీ ఇచ్చి ప్రభుత్వము ఇచ్చే ఏర్పాటు చేస్తుందా ?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :- ప్రస్తుతానికి వున్నది ఈ రిక్షాస్కీమ్. కార్పొరేషన్స్ వున్నాయి. కార్పొరేషన్స్‌లో 20 శాతము మార్జిన్‌మనీ వుంది. దానిలో తీసుకొనే వారు తీసుకోవడము జరగుతోంది.

గౌరవసభ్యుడు :- లోన్స్ శాంక్షన్ అయినా గ్యారంటీ లేదని బ్యాంకర్స్ ఇవ్వడము లేదు. పేదవారికి రాష్ట్ర ప్రభుత్వము హామీలేకుండా ఇప్పించి రిక్షాలు సమకూర్చుకొనే దానికి ఏమైనా ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేస్తారా ?

శ్రీమతి కె ప్రతిభాభారతి :- అందుకే 20 శాతము సబ్సిడీ ఇవ్వడము జరుగుతోంది.

గౌరవసభ్యుడు :- ఎస్.టి., ఎస్.సి. ఫైనాన్స్ కార్పొరేషన్స్ ద్వారా ఈ రిక్షాలు ఇచ్చే కార్యక్రమము ఏర్పాటు చేస్తారా ? మార్జిన్ మనీ వారు ఇస్తున్నారు.

శ్రీమతి కె. ప్రతిభాభారతి :- ట్విన్ సిటీస్‌లో సెట్విన్ ద్వారా ఇవ్వడము జరుగుతోంది.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి :- గత కాంగ్రెసు ప్రభుత్వములోకూడా ఈ 20 శాతము సబ్సిడీ ఇవ్వడము, 80 శాతము బ్యాంకులు ఇవ్వడము జరిగింది ఇప్పుడు తెలుగు దేశము ప్రభుత్వము కొత్తగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టామంటున్నారు.

శ్రీమతి కె. ప్రతిభాభారతి :- గత ప్రభుత్వము ఇచ్చినది మార్జిన్ మనీయే కాని సబ్సిడీ కాదు, మార్జిన్ మనీ వారు ఇస్తే బ్యాంకులు 80 శాతము లోన్స్ ఇవ్వడము జరిగింది కాని ఇప్పుడు ఇచ్చేది సబ్సిడీ అని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

Teacher-Pupil Ratio in Elementary Education

257—

* 236-Q. — Sri K. Nageswara Rao (Kothagudem) :- Will the Minister for Education be pleased to state :

(a) whether it is a fact that the teacher and pupil ratio in the elementary stage of education in the State is 1 : 52, whereas the national ratio is 1 : 40; and

(b) if so, what are the remidies proposed to be taken by the State Government to reduce the ratio on par with the national ratio ?

విద్యాశాఖ మంత్రి (శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు) :

ఎ), బి) నియమావళి ప్రకారం ఉపాధ్యాయులు, విద్యార్థుల నిష్పత్తి 1 : 50 వుండాలి. ప్రాథమిక విద్యను సార్వత్రికం చేయడంవల్ల, పాఠశాలలో చేర్చుకున్న విద్యార్థుల సంఖ్య బాగా పెరిగిపోయింది. 1 : 40 నిష్పత్తిని పాటించాలంటే, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో అవసరం అవుతారు. ఉపాధ్యాయులను అదనంగా సమకూర్చే విషయాన్ని ప్రభుత్వం దశలవారీగా చేపట్టింది.

శ్రీ కె. నాగేశ్వరరావు :- అసలు మన రాష్ట్రములో ప్రాథమిక విద్యకు సంబంధించి ఎంతమంది విద్యార్థులు వున్నారు, ఎంతమంది ఉపాధ్యాయులు వున్నారు? ఏ రేషియోలో వున్నారు?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- 5-13 సంవత్సరాల మధ్య 77,46,000 మంది విద్యార్థులు వున్నారు. ఉపాధ్యాయులు 1,34,470 రేషియో వచ్చి 1 : 57.

గౌరవసభ్యుడు :- మంత్రిగారు 1 : 57 రేషియో అంటున్నారు. గ్రామాలలో ప్రాథమిక పాఠశాలల్లో చూసినట్లయితే విద్యార్థులసంఖ్య రోజురోజుకి పెరిగిపోతూ వుంది. ఒక్కొక్క ఉపాధ్యాయునికి 100 నుంచి 150 మంది విద్యార్థులు వున్నారు ఉపాధ్యాయుల పోస్టులు మంజూరుకాని పాఠశాలలు వున్నాయి. వాటికి ఉపాధ్యాయులను మంజూరు చేసే ప్రతిపాదన ఏమైనా వుందా 200, 300, 400 పాపులేషన్ వున్న గ్రామాలలో పాఠశాలల సౌకర్యాలు లేకపోవడంవల్ల బలహీనవర్గాలకు చెందిన పిల్లలు దూరప్రాంతాలకు చదువుకుందుకు పోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. అందుకని అటువంటివాటికి పాఠశాలలు పెట్టే ప్రతిపాదన ఏమైనా వుందా? ఎన్ని రోజులలో చేపడతారు?

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు :- గతసంవత్సరం 14 వేల స్పెషల్ టీచర్స్‌ను నియమించడం జరిగింది. సింగిల్ టీచర్ స్కూల్స్‌ను, డబుల్ టీచర్స్‌గా చేసాము. 2,500 మంది స్పెషల్ లాంగ్వేజి పండిట్సును నియమించడం జరిగింది. 750 పీడీ టీచర్స్‌ను నియమించడం జరిగింది ఈ సంవత్సరం ఎనిమిదవ ఫైనాన్సు కమిషను క్రింద 1900 మందిని, ఉమెన్ టీచర్స్‌ను 2000 మందిని, స్ట్రెంగ్తనింగు ఆఫ్ ఎగ్జిస్టింగు ప్రైమరీ స్కూల్సులో 1000 మందిని ఉమెన్ టీచర్స్ అండర్ ఎస్.టి. ప్లాన్ 50 మందిని, ఎస్.జి.బి.టి. పోస్టులు అండర్ ఎస్.సి. ప్లాను 100 మందిని నియమించడం జరుగుతుంది. ఈ సంవత్సరం 3,670 ఎలిమెంటరీ స్కూల్సును ఎస్టాబ్లిష్ చేయడం జరుగుతుంది.

దీనివల్ల స్టూడెంట్సు — టీచర్ రేషియో కొంతవరకు తగ్గడానికి అవకాశంవుంది. క్రమేణా స్టూడెంట్సు — టీచర్ రేషియో తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ వి రంగారావు (బందరు) :- ఒక్కొక్క ప్రైవేటు ఎలిమెంటరీ పాఠశాలలో 100 మంది విద్యార్థులకు ఒక టీచర్ చొప్పున వుంటున్నారు. వారికి గ్రాంట్సు లేవు. ఈ పరిస్థితులలో కాన్వెంట్సును పెట్టి, ఎంతో డబ్బు సంపాదిస్తున్నారు. అందుచేత 1 : 50 నిష్పత్తి నికరం చేసుకొని, ఆ విధంగా ఉపాధ్యాయులను కలుగజేసి, నిర్దుష్టమైన ప్రణాళిక అమలుపరుస్తారా ?

(జవాబు లేదు)

శ్రీ కె. వి సుబ్బారెడ్డి (నెల్లూరు) :- ఇప్పుడు మంత్రిగారు చెప్పిన నిష్పత్తి కాకుండా చాలా అధికంగా వున్నారు దానిని ఆలోచించి 1 : 60 కి అయినా పెట్టి, టీచర్సు సంఖ్యను పెంచి, విద్యార్థులకు సరయిన విద్యను యిచ్చుటకు ప్రయత్నము చేస్తారా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- మన రాష్ట్రంలో 1977లో పాస్ చేసిన ఎడ్యుకేషను రూల్సు ప్రకారంగా 1 : 50 రేషియోను మనం ఏర్పాటు చేసుకున్నాము. ఇప్పుడు 1 : 57 రేషియోలో వున్నారు క్రమేణా యీ నిష్పత్తిని తగ్గించడానికి చాలా అవకాశాలు వున్నాయని మనవిచేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- ఈ వేళ ప్రాథమిక విద్యా ప్రమాణాలు చాలా తక్కువగా వున్నాయి. నేను యే గవర్నమెంటును బ్లేమ్ చేయడంలేదు. రేషియోకన్నా క్లాసుకు ఒక టీచర్‌ను పెట్టే ప్రతిపాదన ఏమైనా వుందా ? ఈ వేళ ప్రతి ఎలిమెంటరీ స్కూలుకు యిద్దరు టీచర్సును యిస్తున్నారు అందుచేత క్లాసుకు ఒక టీచర్‌ను యిచ్చే ప్రతిపాదన యేమైనా వుందా ? లేకపోతే దానిని పరిశీలిస్తారా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు - ఏడవ పంచవర్ష ప్రణాళికలో 5,973 మందిని వేసుకొంటున్నాము క్లాసుకు ఒకటి అంటే ఎక్కువమంది టీచర్సును వేసుకోవలసి వస్తుంది. దీనికి బడ్జెటు ఎక్కువ అవుతుంది. బడ్జెటునుబట్టి, రిసోర్సెస్‌నుబట్టి దీనిని క్రమేణా పెంచుకోవాలి ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతివరకు సబ్జక్టులను దృశ్య, శ్రవ్య మార్గాలద్వారా ఏర్పాటుచేయాలని, ఆ విధంగా ఎడ్యుకేషను సిస్టమును మార్చాలనే యోచనలో వున్నామని నేను నా ఎడ్యుకేషను డిమాండు సందర్భంలో చెప్పడం జరిగింది.

శ్రీ పి శివారెడ్డి (జమ్మలమడుగు) :- స్పెషల్ టీచర్సును కన్‌సాలిడేటెడ్ పే మీద అప్పాయింటు చేయడం జరిగింది. దానిలో బి ఇడి. చదువుకున్నవారు వున్నారు, విద్వాన్ పాస్ అయినవారు వున్నారు. వారందరినీ వారి అర్హతలనుబట్టి రెగ్యులరైజుచేసి పే స్కేల్సు ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా వుందా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- ట్రెయిన్డు అయినవారు ఎవరైతే స్పెషల్ టీచర్సుగా వున్నారో వారిని రెగ్యులర్ వెకెన్సీస్ వచ్చినప్పుడు రిక్రూట్ చేసుకుంటాము.

శ్రీ పి. శివారెడ్డి :- అందులో బి ఇడి. చదువుతున్నవారు, విద్వాన్ పాస్ అయిన వారు వున్నారు. వారి అర్హతలనుబట్టి వారికి పే స్కేల్సు ఇస్తారా ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- ఎప్పుడైతే రెగ్యులర్ వెకెన్సీ వస్తుందో అప్పుడు వారిని రిక్రూట్ చేసుకొనడం జరుగుతుంది. వారికి ఇప్పుడు పే పెంచే యోచన లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి :- ఇప్పుడు టీచర్ పోస్టులు చాలా ఖాళీగా వున్నాయి. అందు వల్ల ఉపాధ్యాయుల సంఖ్య చాలావరకు తగ్గిపోయింది. ఆ ఖాళీ పోస్టులను తొందరలో ఫిలప్‌చేసే పథకం ఏమైనా వుందా ? ఉంటే ఎప్పటికి ఆ పోస్టులు భర్తీ చేస్తారు ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- అటువంటిది ఏమీ లేదు. ప్రతిసంవత్సరం డిస్ట్రిక్టు సెలక్షను కమిటీవారు రిక్రూట్ చేసుకొంటున్నారు. అటువంటిదేమైనా వుంటే ఆ కలెక్టర్లకు చెబితే రిక్రూట్ చేస్తారు. ఇబ్బంది ఏమీ వుండదు. ప్రతిసంవత్సరం జరుగు తూనే వుంది, ఈ సంవత్సరంకూడా జరుగుతుంది. సభ్యులు ఏమైనా చెబితే అక్కడ రిక్రూట్ చేయాలని మేము ఆదేశం ఇస్తాము.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్) :- స్కూల్సులో కన్‌జీనియల్ ఎట్ మోస్ఫియర్ ఒకటి వుండాలి. అదేవిధంగా స్టాండర్డ్సు కూడా పెంచాలి. ఒకేటీచర్ అష్టావ ధానం చేయడం మనం చూస్తున్నాము. ఒకేటీచర్ 5 క్లాసులు బోధించకుండా టీచర్స్‌ను పెంచే అవకాశం ఏమైనా వుందా ? ఆంధ్రప్రదేశ్ స్టాండర్డ్సును నేషనల్ స్టాండర్డ్సుకు తీసు కొనిపోయే ఆలోచన ఏమైనా వుందా ?

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు :- లాస్ట్ఇయర్ 14 1/2 వేల స్పెషల్ టీచ ర్స్‌ను సింగిల్ టీచర్ స్కూల్సుకు డబుల్ టీచర్స్‌గా చేయడం జరిగింది. ఎలిమెంటరి స్కూలు బిల్డింగ్సు వార్‌పుటింగు బేసిస్‌మీద కన్‌స్ట్రక్షను జరుగుతున్నది. ఈ విద్యా ప్రమాణాలు పెంచాలని ఈ ప్రభుత్వం కృతనిశ్చయంలో వుంది.

శ్రీ ఎమ్. నరసింహారెడ్డి (ర్యాంపేట) :- ప్రయిమరీ స్కూల్సులో 5 క్లాసులు వుంటే ఇద్దరు టీచర్స్ మాత్రమే వుంటున్నారు. 5 క్లాసులకు ఇద్దరు టీచర్స్ ఏవిధంగా చెబుతారు ? హైస్కూల్సులో ఎన్ని సబ్జక్ట్సు వుంటే అంతమంది టీచర్స్‌ను ఇస్తారా ? ప్రయి మరీ స్కూల్సులో ఎన్ని క్లాసులు ఉంటే అంతమంది టీచర్స్ ప్లస్ ఒక హెడ్‌మాస్టర్ ఉండాలి. ఆపద్ధతి ఎందుకు ఇంట్రొడ్యూస్ చేయరు ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- హైస్కూల్సులో వారు చెప్పిన పద్ధతి ఉంది. లేకపోతే గ్రాంటు ఇన్ ఎయిడ్ ఎడ్మిట్ అయిన తరువాత ఆ పద్ధతి ప్రకారం రిక్రూట్ చేయడం జరుగుతుంది. ఇదివరకు దాదాపు 20 వేల సింగిల్‌టీచర్ స్కూల్సు ఉండేవి. ఇప్పుడు మేము 16 వేల స్కూల్సును డబుల్ టీచర్స్‌గా మార్చాము. ఇంకా 4, 5 వేలు ఉన్నాయి. అవి క్రమేణా మారుస్తామని చెబుతున్నాను. క్లాసుకు ఒక టీచర్‌ను వేయాలంటే అది తొందరగా అయ్యే పరిస్థితి కాదు. క్రమేణా అది ఇంట్రడ్యూస్ చేసుకుంటూ పోవాలి. ఒకరోజులో వీలుపడేది కాదు.

Pulivendla Branch Canal

258—

*630-Q. — Sarvasri Y.S. Rajasekhara Reddy (Pulivendula), M V. Mysura Reddy (Kamalapuram) :- Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

(a) whether it is a fact that the work of Pulivendla Branch Canal which was started in the year 1972, has come to a stand still;

(b) whether it is also a fact that originally the canal was designed to irrigate 60,000 acres and only 20,000 acres is being irrigated now; and

(c) if so, the reasons therefor ?

పెద్ద తరహా, మధ్య తరహా నీటిపారుదలశాఖ మంత్రి (శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి) :

ఎ) లేదండీ. పులివెందల బ్రాంచి కాలువ పని ప్రారంభించినప్పటినుండి కొనసాగుతున్నది.

బి) ఆ కాలువ క్రింద ప్రతిపాదించిన ఆయకట్టు విస్తీర్ణం 60 000 ఎకరాలు కాగా, అందులో 29,857 ఎకరాలకు నీటిపారుదల సదుపాయం కల్పించారు. ఆ విస్తీర్ణం 1984 ఖరీఫ్ కాలంలో సాగుచేశారు.

సి) మిగతా విస్తీర్ణానికి ప్రధాన కాలువ డీప్ కట్ పని, పంపిణీ కాలువలు, పంట కాలువల పని పూర్తి అయిన తరువాత, నీటిపారుదల సదుపాయం లభిస్తుంది.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- పులివెందల బ్రాంచి కెనాలుకు 1975 సంవత్సరంలో ఎలాట్ చేసిన డబ్బు ఎంత ? అది సంవత్సరం వారీగా చెబుతారా ? 1985-86 కు ఓట్ ఆన్ అకౌంటులో ఎలాట్‌చేసిన 60 లక్షల పైన మేము రిప్రజంట్‌చేస్తే ఇంకో రు॥ 40 లక్షలు పెంచుతామని అన్నారు. అదీ చాలదని అడిగితే మళ్ళీ మరొక రు॥ 60 లక్షలు ఇస్తామని అన్నారు. మొత్తం రు॥ కోటి 60 లక్షలు ఇస్తామని అన్నారు. కాని బడ్జెటు ప్రపోజల్సులో రు॥ 60 లక్షలు కేటాయించినట్లు వుంది. 1985-86 వ సంవత్సరానికి ఎంత కేటాయించడమైంది ? ఎంత ఖర్చు చేస్తున్నారు ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- ఎక్స్‌పెండిచరు డిటెయిల్సు వున్నాయి. ఎలొకేషను డిటెయిల్సు లేవు నాదగ్గర. ఎక్స్‌పెండిచరు డిటెయిల్సు కావాలని అంటే ఇస్తాము. ఈ సంవత్సరం రు॥ 60 లక్షలు మాత్రమే మొదట ఇవ్వడం జరిగింది. తరువాత రిప్రజంటేషను వచ్చిన తరువాత దీనిని ఎక్కువ చేయాలనే ఆలోచన కలిగింది. ఈ సంవత్సరం ప్రాజెక్టు వర్కింగు కమిటీలో దాదాపు రు॥ 60 లక్షలు ఎక్కువ చేయాలనే ప్రతిపాదన తీసుకున్నాము. ఇంకా వర్కు జరిగితే ఇంకా ఎక్కువ చేయడానికి ప్రభుత్వం ఏమాత్రం వెనుకాడదని మనవిచేస్తున్నాను.

డా॥ వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- ఎంత యెక్కువ చేయాలనుకొన్నారు ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- ప్రస్తుతం రు॥ 60 లక్షలు కాక యింకో రు॥ 60 లక్షలు యెక్కువ చేయాలనుకొన్నాము.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- ఎక్కువ చేయాలనుకున్న రు॥ 60 లక్షలు బడ్జెట్‌లో పెట్టారా ? 6 టి.ఎమ్.సి. ల నీరు యిస్తున్నారా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- బడ్జెటులో రు॥ 60 లక్షలు పెట్టాము. ఇంకో రు॥ 60 లక్షలు చేయడానికి తీర్మానించుకున్నాము. పని కొనసాగితే, ఇంకా యెక్కువ చేయడానికి ప్రభుత్వం వెనుకాడదు

డా॥ ఎమ్. వి. మైసూరారెడ్డి :- తుంగభద్ర ఎగువ కాల్వ పథకంకు ప్రణాళికా సంఘం డబ్బు అప్రూవ్ చేస్తూ వచ్చారు. ఆ డబ్బు రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా ఖర్చు పెడుతూ వచ్చింది. బ్రాంచి కాల్వకు 500 క్యూసెక్స్ నీరు రిలీజు చేయాలి — అది సక్రమంగా ప్రతి సంవత్సరం రిలీజు చేస్తున్నారా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- పులివెందుల బ్రాంచి కాల్వను మీడియమ్ ప్రాజెక్టుగా చేపట్టి చేయడం జరుగుతుంది. హెచ్.ఎల్.సి. విషయం వారు అడిగిన సమాచారం వేరే ప్రశ్న వేస్తే చెపుతాను. 6 టి.ఎమ్.సి. మాత్రం యీ బ్రాంచి కాల్వకు యివ్వబడుతుంది. ఇకముందు బ్రాంచి కాల్వ పని పూర్తయ్యాక పూర్తి నీరు యివ్వబడుతుంది.

శ్రీ పి. శివారెడ్డి :- ఈ ప్రశ్నకు సంబంధం లేకపోయినా — మైలవరం రిజర్వాయరు టి.బి.పి. స్టేజ్-2 క్రింద వుంది. నార్త్ కెనాల్ క్రింద 52 వేల యెకరాలు, సౌత్ కెనాల్ క్రింద 50 వేల యెకరాలు ఆయకట్టు వుంది — అందులో డెవలప్ చేసింది యెంత ? జి.ఓ. నెం. 177, తేదీ 13-11-67 లో 4.2 టి.ఎమ్.సి. నీరు తుంగభద్ర నుంచి మైలవరంకు యివ్వాలని చెప్పారు. ఇది రైతులకు ఆందోళన కలిగిస్తున్న సమస్య. మంత్రి చూస్తాము అనకుండా — ఈ సంవత్సరం వర్షాలు లేక, ఇవ్వవలసిన 4 టి ఎమ్ సి నీరు యివ్వకపోవడంవల్ల, రైతులకు చాలా కష్టంగా వుంది కాబట్టి తప్పకుండా ఆ నీరు యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- సభ్యులే చెప్పారు — దీనికి సంబంధం లేదని.

Misappropriation of Funds in Weaker Section Housing Scheme

259—

* 890 - Q — Sri Md. Rajab Ali :- Will the Minister for Endowments and Housing be pleased to state :

(a) whether it is a fact that an amount of Rs. 30 lakhs 50 thousands has been sanctioned for a Housing Scheme for harijans and weaker section people at Bhadrupalem village of Epuru Taluq Guntur District;

(b) whether it is also a fact that the said amount was misappropriated by the B.D.O. colluding with a Contractor;

(c) whether the Commissioner of State Housing Board has enquired into the allegations in this regard; and

(d) the action taken against the persons responsible therefor ?

దేవాదాయ, గృహనిర్మాణ శాఖామంత్రి (శ్రీ ఎన్. యతిరాజారావు)

ఎ) లేదండి. గుంటూరు జిల్లా, ఈపూరు తాలూకా, భద్రుపాలెం గ్రామంలో 1981-82 లో బలహీన వర్గాలకోసం గృహనిర్మాణ కాలనీ ఒకదాన్ని మంజూరు చేయడమైంది. దానిలో 116 ఇండ్లు నిర్మిస్తారు. దానికయ్యే మొత్తం వ్యయం రూ|| 3.19 లక్షలు.

బి) లేదండి. ఈ ఇండ్లను ప్రయోజనదారులే నిర్మించుచున్నారు. ఈ పనిని ఏ కంట్రాక్టరుకు అప్పగించలేదు.

సి, డి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ మహమ్మద్ రజబలీ :- చాలా తప్పు ప్రకటన చేశారు. క్రిందివారు వ్రాసిందే వారు చెప్పారు హరిజనుల ఇళ్ళమీద ఒక్క సప్లిమెంట్ అనుమతి ఇవ్వండి. ఇది చాలా అన్యాయమైన విషయం.

మిస్టర్ స్పీకర్ :- సప్లిమెంటరీస్ ఎలా చేయను.

శ్రీ మహమ్మద్ రజబలీ :- దయచేసి ఒక్కటి అడగనివ్వండి.

మిస్టర్ స్పీకర్ :- ఏ సభ్యుడు రూల్స్ వైలేట్ చెయ్యడాన్ని నేను ఎలౌచేయను.

Arrears of Excise Revenue and Estate Duty

260—

* 730 - Q. — Sarvasri N. Raghava Reddy (Nakkrekal), A. Lakshminarayana (Miryalaguda) and P. Venkatapathy (Sattenapalli) :- Will the Minister for Excise be pleased to state :

(a) the amount of excise revenue and estate duty due from the management of M/s. Andhra Sugar Limited, Tanuku, West Godavari district from 1974-75 onwards;

(b) the reasons for allowing the company to accumulate crores of excise revenue and estate duty; and

(c) the action proposed to be taken to recover the dues from Messrs. Andhra Sugars Limited ?

ఆబ్కారీశాఖా మంత్రి (శ్రీ ఎమ్. పద్మనాభం) :

ఎ) 21-4-1978 తేదీ నుండి 1984, ఆగష్టు వరకు తణుకులోని ఆంధ్ర షుగర్స్ వారు వాడుకున్న ఆల్కాహాలు కోసం ఎక్సైజు డ్యూటీ క్రింద రూ|| 1,02,19,889-36 లు (ఒక కోటి రెండు లక్షల పంతొమ్మిది వేల ఎనిమిది వందల ఎనభై తొమ్మిది రూపాయల ముప్పై ఆరు పైసలు) బకాయి పడింది. 1978 ముందు కాలానికి బకాయిలు ఏమీలేవు.

బి) పారిశ్రామిక ఆల్కాహాలుపై ఎక్సైజు డ్యూటీ విధింపును సవాలుచేస్తూ - హైకోర్టులోను, ఆ తర్వాత సుప్రీమ్ కోర్టులోను రిట్ పిటీషన్లు దాఖలుచేసి, స్టే ఉత్తర్వులు పొందింది.

సి) 16-11-1984 న సుప్రీమ్ కోర్టు యిచ్చిన ఉత్తరువులో కంపెనీకి అనుకూలంగా స్టే ఉత్తరువులు మంజూరు చేయటానికి తిరస్కరించి, మొత్తం బకాయిలను నెలకు రూ|| 5 లక్షల చొప్పున చెల్లించవలసిందిగా కంపెనీని ఆదేశించింది. కంపెనీ

యిప్పటికి రూ॥ 35 లక్షలు చెల్లించింది. సుప్రీమ్ కోర్టు ఆదేశాల మేరకు మిగిలిన మొత్తాన్నికూడా రాబట్టడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి :- అధ్యక్షా, 259 ప్రశ్నమీద నన్ను కొంత చెప్ప నివ్వండి అక్కడ యిప్పుడు లేవు - యిళ్ళు కట్టలేదు - వున్నాయని చెపుతున్నారు.

మిస్టర్ స్పీకర్ :- నేను ఎలా చేయడంలేదు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :- ఏదో మాకు తెలియని కారణంవల్ల యిలా జరిగింది - ముఖ్యమైన ప్రశ్నలు వెనక్కు రావచ్చు. ఈ రెండు ప్రశ్నలు చాలా ముఖ్యమైనవి - కుంభకోణాలకు సంబంధించినవి. దయచేసి పోస్ట్‌పోన్ చెయ్యండి.

మిస్టర్ స్పీకర్ :- ప్రతిపక్ష నాయకులమీద నాకు చాలా గౌరవం వుంది. రజబ్ అలీ గారంటేకూడా నాకు యెంతో గౌరవము వుంది. కానీ వారు యెందుకు వత్తిడి చెయ్యాలి ? నేను రూల్స్ వైలేట్ చేయలేను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి (జహీరాబాద్) :- మేము ఒప్పుకుంటున్నాము - మీరు పోస్ట్‌పోన్ చేస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :- నాకు రజబ్ అలిగారి మీద గౌరవం వుంది. వారు యీ విషయము అంత ముఖ్యమైనది అనుకుంటే - అది ప్రస్తావన చేయడానికి వేరే మెథడ్స్ వున్నాయి. వారిని నోటీసు యివ్వమనండి - నేను ఎలా చేస్తాను. నేను అప్పుడు దాని మీద చర్చించడానికి అవకాశం యిస్తాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :- ఈ రెండు ప్రశ్నలు పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ స్పీకర్ :- నేను పోస్ట్‌పోన్ చెయ్యను. వారిని నోటీసు యివ్వమనండి - 25 సెప్టెంబర్ లోపల దానిని ఎలా చేస్తాను.

శ్రీ ఎన్. యతిరాజారావు :- సోషల్ వెల్‌ఫేర్ డిమాండు యివాళ్ళ వుంది - అందులో వారు చర్చించవచ్చు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఇదివరకు దీనికి సంబంధించిన ప్రశ్న చివరకు వచ్చి పోయింది ఇదికూడా పోయింది. మొత్తం యీ కుంభకోణాలకు సంబంధించినవి యిలాగే పోతున్నాయి దీనిని పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ స్పీకర్ :- మీరు మాకు సలహా యిచ్చేదిపోయి మీరే యిటువంటి ప్రశ్నలు వేస్తే యెట్లాగ ? ఈ సెషన్‌లో ఎన్ని కుంభకోణాల గురించి అయితే డిస్కషన్‌కి వచ్చిందో I don't think, in any session, it has been discussed.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- దీనికి సంబంధించినది యివరకు ఒకసారి వచ్చి పోయింది. ఈ తణుకు షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన దానిని దయచేసి పోస్ట్‌పోన్ చేయండి

శ్రీ ఎమ్. బాగారెడ్డి :- అధ్యక్షా.........

Mr. Speaker :- I have already told Bagareddy garu you, come and talk to me. I will do the needful.

రెడ్డి గారు మీరుకూడా ఛాంబర్స్‌కి రండి.

You please come to the Chambers.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఇప్పుడు మన రూల్స్ 43 (6) ప్రకారము యీ క్వశ్చన్ 311 అడ్మిజబిలిటీ వుందా లేదా అనేది ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను

Mr. Speaker :- Already once admitted - now the question of reconsideration does not arise.

L.A Qs Postponed from 6-9-1985

Promotional Avenues to E Os in Child Welfare

173—

*211-Q. — Sri Koneru Nageswara Rao :- Will the Minister for Social Welfare and Tourism be pleased to state :

(a) whether it is a fact that the E. Os. (Mukhya Sevikas) working in the thirteen Family and Child Welfare Projects are not provided with promotion facilities, while the E Os. under the Blocks with lesser qualification are provided promotion facilities as CDPOs and District Women and Child Welfare Officers, though both the categories are working under the same department (i.e. Women and Child Welfare) having same scale of pay almost with identical duties;

(b) whether the Government propose to fix a common seniority list for the E. Os. under the FCW Projects and E. Os. in the Blocks on the basis of their qualification and experience to enable them for promotion; and

(c) whether the Government will provide a quota for the promotion of E Os. of the projects while the APPSC directly recruits candidates for the posts of CDPOS (Child Development Project Officers) of Integrated Child Development Service Schemes (ICDS) and District Women and Child Welfare Officers ?

సాంఘిక సంక్షేమ, పర్యాటకశాఖ మంత్రిణి (శ్రీమతి కె. ప్రతిభా భారతి) :

ఎ) శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికార్ల, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికార్ల ఉద్యోగాలకు ప్రమోషన్లు సీనియారిటీ ప్రాతిపదికపై యివ్వడము జరగుతున్నది. 13 కుటుంబ స్త్రీ సంక్షేమ ప్రాజెక్టులలో పనిచేస్తూ, విస్తరణ అధికారులుగా విలీనము చేసుకున్న ముఖ్య సేవికల సీనియారిటీని, సంబంధిత పంచాయతీ సమితులలో వారిని విలీనము చేసుకున్న తేదీల నుండి నిర్ణయించడము జరుగుతుంది.

బి) కుటుంబ, శిశు సంక్షేమ ప్రాజెక్టులలో పనిచేస్తున్న ముఖ్య సేవికలను విస్తరణ అధికారులుగా విలీనము చేసుకొని, నియమించినపుడు వారి సీనియారిటీని సంబంధిత పంచాయతీ సమితులు ఆ ప్రాజెక్టులను స్వాధీనము చేసుకొన్న తేదీ నుండి పరిగణనలోకి తీసుకోవడము జరుగుతుంది.

సి) జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారుల / శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారుల ఉద్యోగాలకు సంబంధించి 75 శాతము ఖాళీలను విస్తరణాధికారులను ప్రమోట్ చేయడము ద్వారాను, మిగతా 25 శాతము ఖాళీలను రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ ఎంపిక చేసే అభ్యర్థుల నేరు నియామకము ద్వారాను భర్తీచేయడము జరుగుతుంది.

శ్రీ కె నాగేశ్వరరావు :- పదమూడు కుటుంబ, శిశు సంక్షేమ ప్రాజెక్టులలో 1973 నుంచి పనిచేస్తున్న ముఖ్య సేవికలకు ప్రమోషన్స్ కల్పించడము లేదు. అయితే, బ్లాకులలో విస్తరణాధికారులుగా పని చేస్తున్నవారికి తక్కువ అర్హతలు వున్నప్పటికి ప్రమోషన్స్ యిస్తున్నారు. వీరికి 10 సంవత్సరాలనుంచి ప్రమోషన్స్ యివ్వలేదు. కాబట్టి వీరందరికి కామన్ సీనియారిటీ యిస్తారా?

శ్రీమతి కె ప్రతిభా భారతి :- ఇదివరకు సోషల్ వెల్ఫేర్ బోర్డు నిర్వహణలో వున్నవారిని తీసుకోవడము జరిగింది, వారు గవర్నమెంట్ ఎంప్లాయీస్‌గా వున్నారు. వారిని 1976 లో గవర్నమెంట్ ఎంప్లాయీస్‌గా ఎబ్‌సార్బ్ చేసుకోవడము జరిగింది. అప్పటినుంచి సీనియారిటీ చూస్తామని గౌరవ సభ్యులకు తమద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీమతి పి. మణెమ్మ (పెనుగొండ) :- 10 సంవత్సరాల నుంచి ప్రాజెక్టులలో పనిచేస్తున్న విస్తరణాధికారులకు ప్రమోషన్స్ యివ్వడము లేదు. బ్లాకులలో పనిచేస్తున్న వారికి మాత్రమే యిస్తున్నారు. దీనిని మార్చి అందరికి కామన్ సీనియారిటీ యిస్తారా? ఈ ప్రాజెక్టులలో పనిచేసే సూపర్‌వైజర్స్‌కి ప్రమోషన్స్ యివ్వకుండా వుంచడానికి కారణాలు యేమిటి?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- డిపార్ట్‌మెంట్‌లో వీరిని 1976 లో ఎబ్‌సార్బ్ చేసుకోవడము జరిగింది. అప్పటినుంచి అంతకుముందు పనిచేస్తున్నవారికి, వీరికి సీనియారిటీ నిర్ణయించడము జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(Sri C. Narsi Reddy in the Chair)

Short Supply of Alcohol to Industries

180—

*976-Q. — Sarvasri Ch. Vidyasagar Rao and A. Narendra :- Will the Minister for Excise be pleased to state :

(a) whether it is a fact that about 40 alcohol based industries in Andra Pradesh are in dire setback for the shortage of industrial alcohol due to the diversion of most of 90% of alcohol for the manufacture of arrack; and

(b) if so, the steps taken by the Government to provide 35 million litres alcohol per annum and to stop diversion?

అబ్కారీశాఖ మంత్రి (శ్రీ ఎమ్. పద్మనాభం) :

ఎ) పరిశ్రమలకు ఉద్దేశించిన ఆల్కహాలును సారా తయారీ కోసము మళ్ళిస్తున్నారనడము నిజము కాదు. రాష్ట్రములో ఆల్కహాలు కొరత తీవ్రముగా వున్నందువలన పరిశ్రమలకు ఆల్కహాలును కేటాయించడానికి వీలుకావడము లేదు.

బి) రాష్ట్రములో ఆల్కహాలు కొరతవున్న దృష్ట్యా, విదేశాల నుండి డీనేచర్డ్ ఆల్కహాలును 140 లక్షల బల్కు లీటర్ల మేరకు దిగుమతి చేసుకోడానికి ఆక్షేపణ లేదని తెలుపుతూ, 37 యూనిట్లకు ధృవపత్రాలను జారీచేయడము జరిగింది. భారత ప్రభుత్వము, సెంట్రల్ మొలాసిస్ బోర్డు చేసిన కేటాయింపు ప్రకారము మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల నుండి ఆల్కహాలును దిగుమతి చేసుకోవడానికి కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవడము జరుగుతున్నది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- ఇండస్ట్రియల్ ఆల్కహాల్ లేని కారణాన యిక్కడ ఇండస్ట్రీస్‌లో లైఫ్ సేవింగ్ డ్రగ్స్‌కి — ఐసోనైడ్ ఐపి డ్రగ్స్ ట్యూబర్‌క్యులోసిస్ వ్యాధిని నివారించడానికి ఉపయోగపడేది అదే విధముగా సర్జికల్ ఆపరేషన్స్‌లో అనస్తీసియాకి యీ ఆల్కహాల్ సప్లయి లేక తయారుచేయబడడము లేదు. సర్ సిల్కు, ఆంధ్ర షుగర్స్, హిందూస్తాన్ పాలిమర్స్, ఏషియాటిక్స్, ఐ డి పి ఎల్ కి 1984 సెప్టెంబర్ నుంచి సప్లయి ఇవ్వనిమాట వాస్తవమేనా? వీటికి ప్రాథమికంగా ఆత్మరక్షణ ఉపయోగించే డ్రగ్స్ తయారుచేసేవారికి ప్రొవైడ్‌చేయడానికి ఏమి స్టెప్స్ తీసుకుంటున్నారు?

శ్రీ ఎమ్. పద్మనాభం :- ఆల్కహాల్ కొరత వుండడమువల్ల ఆంధ్రా షుగర్స్, సర్ సిల్కు, ఐ డి పి ఎల్ తీసుకోలేదు స్టేట్‌లో స్కేర్‌సిటీ వున్నందువల్ల, ఇతర ఇతర రాష్ట్రాలనుంచి తెచ్చుకోడానికి అభ్యంతరము లేదని, వారికి సర్టిఫికేట్స్ ఇవ్వడము జరుగుతున్నది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- ఈ టి.బి. నివారించేదానికి తయారుచేసే డ్రగ్సుకి ఆల్కహాల్ సప్లయి లేకపోయినా, ప్రభుత్వపరముగా యీ అరక్ తయారు చేయడానికి వస్తోంది. మందుల ఉత్పత్తిలో కావలసిన ఆల్కహాల్‌ను ప్రొవైడ్ చేసుడానికి అత్యవసర చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎమ్. పద్మనాభం - మందులు తయారుచేసేదానికి కొంతవరకు ఇవ్వడానికి ప్రయత్నము చేస్తాము.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :- అరక్ తయారు చేసేదానికి ఆల్కహాల్ దొరుకుతోంది. కాని మందులు చేసే ఇండస్ట్రీస్‌కి రావడము లేదు. ఇందులో షుగర్‌కేన్ గ్రోయర్స్‌ని ఎంకరేజు చేయవలసిన అవసరము వుంది. వారికి సబ్సిడీ ఇచ్చి, పెస్టిసైడ్స్, మెన్యూర్స్ ఇచ్చి, ఆ రకముగా ఎంకరేజుచేసి, షుగర్‌కేన్‌ను యెక్కువ చేసేదానికి ఎంకరేజుచేస్తే, ఈ ఆల్కహాల్ షార్టేజి తగ్గుతుంది. అలా వారిని ఎంకరేజుచేసి, త్రాగుడికి సంబంధించిన వాటికి తగ్గించి, మందులు తయారుచేసే ఇండస్ట్రీస్‌కి ప్రాధాన్యము ఇవ్వడానికి అవకాశము వుంది. కాబట్టి అలా చేస్తారా?

శ్రీ ఎ. నరేంద్ర :- మన రాష్ట్రము అసలె పేద రాష్ట్రము. మీరు ఇచ్చే ఆల్కహాల్ పేదవారు త్రాగడానికి అరక్ తయారుచేసేందుకు ఉపయోగపడుతున్నది. అరక్ తయారు చేయడానికి యిచ్చే బదులు యెంతోమందికి పనికివచ్చే మందులు తయారు చేసే ఇండస్ట్రీస్‌కు యివ్వడానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నదా? ఎంత ప్రొడక్షను?

ఇండస్ట్రీస్‌కు యెంత పర్సంటేజు ఇస్తున్నారు ? ఎంత కన్‌సంప్షను వుంది ? ఆ కన్‌సంప్షన్‌లో యెంత పర్సంటేజు ఇస్తున్నారు ?

శ్రీ ఎమ్. పద్మనాభం :- 390 లక్షల బేల్స్ కావాలి. మొలాసిస్ షార్టేజి వలన తక్కువగా ఇవ్వడము జరుగుతున్నది. పల్లపల్లి షుగర్ ఫ్యాక్టరీ ద్వారా డైరెక్టుగా తీసుకొని రావడానికి ప్రభుత్వ పరిశీలనలో వుందని, మొన్న ఇండస్ట్రీస్ డిమాండ్సుపైన ముఖ్యమంత్రిగారు సమాధానము చెబుతూ, ఈ విషయము పరిశీలనలో వుందని చెప్పడము జరిగింది. పల్లపల్లి షుగర్ ఫ్యాక్టరీ నుంచి రావడము మొదలైన తరువాత యీ కొరత తీరుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :- తూర్పు గోదావరి జిల్లాలో స్పిరిట్ షార్టేజి వుంది. అచ్చట కర్రపెండలము బాగా పండుతుంది. కర్రపెండలము నుంచి స్పిరిట్ తయారు చేయవచ్చును. దాని నుంచి స్పిరిట్ తయారుచేసే ఇండస్ట్రీస్ నుంచి కొంతమంది లైసెన్సులు కోరుతూ దరఖాస్తులు ప్రభుత్వానికి పంపారు.

శ్రీ ఎమ్ పద్మనాభం :- 10, 12 దరఖాస్తులు వచ్చినవి. వాటి విషయములో పరిశీలన చేస్తున్నాము

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :- ఇండస్ట్రీస్‌లో ఉపయోగించడానికి యెక్కువ కోటా యిస్తారా అని అడిగితే, ప్రభుత్వము ఆలోచిస్తుందని మంత్రిగారు సమాధానము చెబుతున్నారు. డిక్షనరీలో ప్రభుత్వము ఆలోచిస్తున్నది అని అంటే — అది "కుంభకర్ణ నిద్ర" లాంటిది. మీరు ఆలోచిస్తామని చెప్పే బదులు ఒక డెడ్ లైను పెట్టండి. ఫలానా తేదీలోగా చేస్తామని చెప్పండి. షుగర్ కేన్ రేటు పెంచుతారా అంటే, ఆలోచిస్తామని రాజుగారి ప్రశ్నకు సమాధానము చెబుతున్నారు. వ్యవసాయ శాఖామాత్యులు, ఇండస్ట్రీస్ మినిష్టర్‌గారు కూర్చొని డిస్కస్‌చేసి చెప్పవలసిన విషయము అది. దాని ప్రభుత్వ పరిశీలనలో వుందని చెప్పడము జరిగింది.........

ఛైర్మన్ - నెక్స్ట్ క్వశ్చను.........

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) :- వెనుక బెంచీలో వున్నవారిని మమ్ముల్ని కూడా చూడండి. మీరు మా మధ్య నుంచి అక్కడకు వెళ్ళినవారు. మాకు చేతులెత్తినా కూడా అవకాశము ఇవ్వడము లేదు మైకు వుంది. మమ్ముల్ని రోజూ 8-30 గంటలకు ఇక్కడకు వచ్చి, ప్రశ్నలు అడగకుండా వెళ్ళమని మీ ఉద్దేశ్యమైతే, అట్లాగే చేస్తాను.

శ్రీ ఎ. నరేంద్ర :- నేను అడిగింది ఒకటి, వారు ఆన్సరు చెప్పింది ఒకటి. నాకు సరియైన ఆన్సర్ మంత్రిగారి దగ్గరనుంచి రాలేదు. సరియైన ఆన్సర్ మంత్రిగారిచేత చెప్పించే బాధ్యత తమరిమీద వున్నదా ? లేదా ?

ఛైర్మను :- దానికి నేను ఏమి చెప్పలేను. రామచంద్రారెడ్డిగారికి ఛాన్సు యిస్తున్నాను ...

శ్రీ పి. రామచంద్రారెడ్డి :- మీరు మా మధ్యనుంచి పేనల్ ఆఫ్ ఛైర్మనుగా అక్కడకు వెళ్ళి కూర్చున్నారు. నేను చేయిచూపి ప్రశ్న వేయాలి అనుకున్నాను. నేను

ఎప్పటినుంచో చేయి ఎత్తి చూపించాను అనే విషయము మీకు చెప్పదలచుకున్నాను. అంతే, ఇప్పుడు నేను ప్రశ్న అడగదలచుకోలేదు.

శ్రీ కె. బాపిరాజు :- నేను క్వశ్చను వేశాను. వారు సరియైన ఆన్సర్ చెప్పలేదు. వారు సరియైన ఆన్సర్ చెప్పలేదు అంటే నేను ఏమీ చేయలేను. అది మా దురదృష్టమో, మీ దురదృష్టమో చెప్పలేను కాని ... వారిచేత సరియైన ఆన్సర్ చెప్పించండి అంటే మేము నిస్సహాయులము అని మీరు అంటే ఎట్లాగండి; ఇంక అట్లాగ అంటే మేము ఏమీ చెప్పలేము.

చైర్మను :- మీకు ఆన్సర్ యిచ్చే బాధ్యత ప్రభుత్వానిది.

శ్రీ కె. బాపిరాజు :- నేను లోగడ ఐదు యేండ్లనుంచి శాసనసభ్యుడిని. మేము అడిగే క్వశ్చనుకు మీదగ్గరనుంచి ఆన్సర్ రాబట్టేటంత పూర్వత్వంలో లేము. మేము అడిగే క్వశ్చనుకు కనీసము దగ్గర్లో వుండే వాతావరణానికి వస్తారేమో అని అనుకున్నాము. మేము అడిగే క్వశ్చన్సు వారు అట్లా దగ్గరగా వచ్చే సమాధానములు చెప్పడములేదు. సభ్యులు యేదైనా ప్రశ్న వేస్తే దానికి తగిన సమాధానాలు తీసుకుని సమాచారము సేకరించుకుని వచ్చి సమాధానము చెబితే బాగుంటుంది. మంత్రిగారు యిచ్చిన సమాధానంతో మీరు శాటిసిఫై అయ్యాను అంటారా ? ఇంక అడిగేది లేదు ...

చైర్మను :- ఈ సభను క్రమశిక్షణతో నడపవలసిన బాధ్యత, సభ్యుల హక్కుల కాపాడవలసిన బాధ్యత నాపైన వుంది. మీరు కోరిన ప్రశ్నలకు మీకు తగిన సమాధానాలు ఇప్పించవలసిన బాధ్యత నా మీద వుందనుకోవడము లేదు. సభ్యులకు అడిగే హక్కు వుంది. మీకు సమాధానము చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వముపైన వుంది. నేను మధ్యలో రావలసిన అవసరము లేదు. నాకు తోచినది చెబుతున్నాను.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :- గత సంవత్సరము 1984 నుంచి యే ఇండస్ట్రీకి పూర్తిగా ఇవ్వడములేదు. అరక్ తయారుచేయడానికి ప్రభుత్వము ఉపయోగిస్తున్నది. మందులు తయారుచేసే ఫ్యాక్టరీకి ఇచ్చే విషయము పరిశీలిస్తారా ? వాటికికూడా కొంత కేటాయించండి. అరక్ తయారుచేయడానికి తక్కువ చేయండి. మందులు తయారుచేసే వారికికూడా ఇవ్వండి. ఆవిధంగా ఇస్తే జబ్బులు క్యూర్ అవడానికి వీలు వుంటుంది. మందులు తయారుచేసే ఇండస్ట్రీస్‌కుకూడా కొంత పర్సంటేజ్ ఇస్తున్నామని చెప్పండి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :- రాష్ట్రములో – తూర్పుగోదావరి జిల్లాలో హాస్పిటల్స్‌లోను, క్లినిక్స్‌లోను స్పిరిట్ దొరకక బజారులో మూడు రూపాయలువుండే స్పిరిట్ 8 రూపాయల నుంచి 10 రూపాయల వరకు కొంటున్నారు. అక్కడ మెడికల్ ప్రాక్టీషనర్‌కు కొంత స్పిరిట్ కేటాయించే ప్రతిపాదన చేస్తారా ?

శ్రీ యం. పద్మనాభం :- హాస్పిటల్స్‌లో స్పిరిట్ కొరత లేకుండా చూడవలసిందిగా అన్ని జిల్లాల హెడ్‌క్వార్టర్స్ సూపరింటెండెంట్లకు ఆదేశాలు ఇవ్వడము జరిగింది.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

260—A

Ill Treatment of Head Master to make Harijan Students to sit outside the Class Room at Polkampeta Village

SNQ. 1350-X : Sri K. Jayaram (Singanamala) :- Will the Minister for Education be pleased to state :

(a) Whether it is a fact that the Head Master of Primary School in Polkampeta Village, Yellareddy taluk has made the Harijan students to sit outside the class room;

(b) If so, the action taken against the Head Master?

Minister for Education (Sri G. Muddu Krishnama Naidu) :

(a) No

(b) Does not arise.

శ్రీ కె. జయరాం :- ఎల్లారెడ్డి తాలూకా పోల్కంపేట గ్రామములోని ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు హరిజన విద్యార్థులను తరగతి గది బయట కూర్చోబెట్టిన విషయము వాస్తవమే. మంత్రిగారి దగ్గర నుంచి సరియైన సమాధానము రాలేదు. నిందితులను కఠినముగా శిక్షించవలసిన అవసరము వుంది. మంత్రిగారిని దీనిపై తగునైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- విద్యార్థులను, ఉపాధ్యాయులను ఎంక్వైరీ చేయించాము. కాని సభ్యులు అటువంటిది జరిగిందని అంటున్నారు. డి.ఇ.ఓ. ను రిపోర్టు పంపమని కోరినాము. ఏదైనా జరిగితే, వారిమీద చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వము వెనుకాడబోదని సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. నరశింహులు :- నాకుకూడా సమాచారము అందింది వాస్తవానికి అక్కడున్న ప్రధానోపాధ్యాయుడు హరిజన బాలురను బయట కూర్చోబెట్టినట్లు మాకు సమాచారము వుంది. అక్కడ హరిజన బాలురను స్కూలుకు పంపడము లేదు అనే ఇన్ఫర్మేషను నా దగ్గర వుంది. దీని విషయము గురించి మరల ఎంక్వైరీ చేయించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- తప్పకుండా రీ ఎంక్వైరీ చేయిస్తాను. 10.00 a.m.
ఆ విధముగా జరిగివుంటే, కఠినమైన చర్యలు తీసుకోవడము జరుగుతుంది. క్షమించే ప్రశ్నే లేదు

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) :- 'ఎ' కు సమాధానముగా 'కాదని', రెండవ ప్రశ్నకు 'తావు లేదు' అన్నారు. మరల జవాబు చెప్పేటప్పుడు మేము తిరిగి ఎంక్వైరీ చేయిస్తామని అన్నారు. చర్య తీసుకొంటానని ముందే అనివుంటే, ఇన్ని సప్లిమెంటరీస్ వేయవలసిన అవసరము వుండేది కాదు. ఇపుడు సమయము వృధా అయింది. జయరాం గారు, నరశింహులుగారు చెప్పిన తరువాత, రీ-ఎంక్వైరీ చేయిస్తానని అన్నారు. వారు చెప్పి

నట్లుగా హరిజన పిల్లలను బయట కూర్చోబెట్టిన సంఘటన — ఇది చిన్న విషయముకాదు. ఇది మానవ జాతికే అవమానము. విద్యాశాఖ మంత్రిగారు తిరిగి ఎంక్వైరీ చేయిస్తాననవలసిన అవసరంకూడా లేదు. ఈ ప్రశ్న పంపినప్పుడే దీనిపై చర్య తీసుకొని వుండాలి. ఇంత సమయము వృథా అయివుండేది కాదు. పిల్లలను ఉన్నత స్థితికి తీసుకొనివచ్చే హెడ్మాష్టరు, ఈ విధముగా అమర్యాదగా ప్రవర్తించకూడదు. దీనిపై కాంక్రీట్‌గా వారము లోపల పూర్తి సమాధానము తెప్పిస్తారా?

శ్రీ ఓ. పుష్ప కృష్ణనాయుడు :- అక్కడ టీచర్లు, విద్యార్థులు, సర్పంచ్, గ్రామస్థుల సమక్షంలో ఎంక్వైరీ చేయించడము జరిగింది. ఆ గ్రామస్థులు అటువంటిది యేమీ జరగలేదని అన్నారు. గౌరవ సభ్యులు ఇపుడు జరిగింది, వాస్తవమని అంటున్నారు కాబట్టి, రీ-ఎంక్వైరీ చేయిస్తాను. ఎవేడింగ్ యేమీ లేదు. వారు ఆ విధముగా చేసినట్లు నిర్ధారణ అయితే, తప్పకుండా కఠినమైన చర్య తీసుకుంటానని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

శ్రీ బి. పంపరి (జుక్కల్) :- ఇది నిజామాబాదు జిల్లాలో జరిగింది. నేను ఆ జిల్లా హరిజన ఎం.ఎల్.ఏ. గా వున్నాను. 8-9-1985న జరిగిన మాట వాస్తవము— మంత్రిగారు చెప్పింది అబద్ధం. ఎల్లారెడ్డి ఎం.ఎల్.ఏ. శ్రీనివాసరెడ్డిగారు రాలేదు. వారిముందే జరిగినమాట వాస్తవం. స్వాతంత్ర్యం వచ్చి 40 సంవత్సరాలైనాకూడా, గౌరవ పదవిలోవున్న హెడ్మాష్టరు యీ విధంగా ప్రవర్తించడం క్షమించరానిది — తగిన చర్య అతనిపై వెంటనే తీసుకోవలెనని కోరుతున్నాను.

శ్రీ మసాల ఈరన్న :- హరిజనుల విషయములో ప్రభుత్వము వెనుకాడదని తప్పక చర్య తీసుకొంటుందని, ఇపుడే మంత్రిగారు జవాబు చెప్పారు. గ్రామ స్థాయిలో హరిజన విద్యార్థులను గుడిలో కూర్చోబెట్టరు — చదువు చెప్పరు. ఈ ప్రభుత్వము హరిజనులకు తోడ్పడవనేది బాగా క్లియర్‌గా కనబడుతున్నది. అంటరానితనాన్ని యీ ప్రభుత్వము ఇంకా యెక్కువగా పోషిస్తున్నది. ఏమీ చర్యలు తీసుకోవడము లేదు, అంటరాని తనము జరిగినచోట్ల. హరిజనుల గొంతు కోస్తున్నది యీ ప్రభుత్వము. సర్పంచ్ అక్కడ గ్రామానికి గొప్ప కాదు. అక్కడి పరిస్థితులను ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. హరిజన విద్యార్థులు గుడిలోకి, బడిలోకి వెళ్ళేటట్లు ప్రభుత్వము తగు కఠినమైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. నరశింహులు (ఆచేరు) :- హరిజన పిల్లలను చెట్ల క్రింద కూర్చోబెట్టిన హెడ్మాష్టరును వెంటనే అరెస్టు చేయాలి. లేకపోతే, ఇలాంటి సంఘటనలు ఇంకోచోట జరిగే అవకాశముంది. ఇకమీదట హరిజన పిల్లలు స్కూళ్ళకు వెళ్ళరు. వాళ్ళను ఇంకా అనేక రకాలుగా ఇబ్బందిపెట్టే ప్రమాదముకూడా వుంది. అంటరానితనము క్రింద వెంటనే అరెస్టు చేస్తారా? ముందు హెడ్మాష్టరును సస్పెండుచేసి, తరువాత ఎంక్వైరీ చేయండి.

'గౌరవ సభ్యుడు :- వెంటనే హెడ్మాష్టరును సస్పెండులోపెట్టి, ఎంక్వైరీ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- ఇపుడు వచ్చిన రిపోర్టులో, ఆ విధముగా చేసినట్లు యేమీ రాలేదు. ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, సర్పంచికూడా ఎవిడెన్సు ఇచ్చారు. గౌరవ సభ్యులు ఇపుడు అనుమానము వ్యక్తము చేస్తున్నారు. కాబట్టి, తిరిగి పూర్తిగా ఎంక్వైరీచేసి తెలుసుకొన్న తరువాతనే, తప్పుంటే సస్పెండుచేయాలి. తప్పుంటే తప్పకుండా సస్పెండు చేస్తాము. కఠినమైన చర్య తీసుకొంటాము.

శ్రీ టి. సీతారాం (ఆముదాలవలస) :- ఎంక్వైరీ చేశాము, అలాంటి ఎవిడెన్స్ లేదని అన్నట్లు మంత్రిగారు అన్నారు. జనరల్‌గా గ్రామాల్లోని వాతావరణము మీ విషమగా వుంటుందంటే – ప్రతి గ్రామములో రాజకీయముగా గ్రూపులు, ఆర్గనైజేషన్స్ వున్నాయి. హెడ్మాష్టరు స్థానికముగా వుండడమువల్ల, రాజకీయాలకు అతీతముగా వుండలేనిది వాస్తవమే. అది ఇక్కడ క్లియర్‌గా తెలుస్తున్నది. ఆ నియోజకవర్గ శాసన సభ్యులు చెప్పే, ఆందోళనను దృష్టిలో వుంచుకొని మరొకసారి ఎంక్వైరీ చేయించండి. కులాలు, మతాలు అన్న ఆలోచనను పసిపిల్లలతో ప్రేరేపించడము ముద్ర వేయడము బాధ్యతగల హెడ్మాష్టరుకు తగదము చాలా దురదృష్టకరము. ఇది [illegible]. తగిన చర్యలు తీసుకోవలెనని మనవిచేస్తున్నాను.

260—B

Collapse of Water Tank and a School Building During Construction Itself in Kakinada Municipality

SNQ. 1364-W : Sarvasri M.V.V. Rama Rao (Ramachandrapuram) and M. Gopalakrishna (Kakinada) :- Will the Minister for Municipal Administration be pleased to state :

(a) Whether it is a fact that a water tank and school building collapsed during construction itself in Kakinada Municipal area;

(b) If so, the action taken against the concerned ?

మునిసిపలు పరిపాలనా శాఖ మంత్రి (శ్రీ కె. కళావెంకటరావు) :-

ఎ) నీళ్ళట్యాంకు కప్పుభాగం, పాఠశాల భవనములో వరండాభాగము, నిర్మాణ దశలో వుండగా కూలిపోయినాయి.

బి) ఈ రెండు కేసుల్లోను, సంబంధిత కంట్రాక్టర్లు పూర్తి బాధ్యతను అంగీకరించి, కూలిపోయిన భాగాలను తమసొంతఖర్చుతో తిరిగి నిర్మించేందుకు అంగీకరించారు.

శ్రీ టి. ఎన్. ఎల్ నాయకర్ (సంపర) :- అదికాకుండా, అక్కడ ఓవర్ హెడ్ ట్యాంక్, ఎలిమెంటరీ బిల్డింగు కూలిపోవడము యదార్థము. కూలిపోయిన భాగాలను తిరిగి నిర్మాణము చేయటానికి సెలవిచ్చారు. అందువల్ల ఆ కంట్రాక్టరును బ్లాక్ లిస్టులో పెట్టడానికి యెందుకు వెనకాడతారు ?

శ్రీ కె. కళావెంకటరావు :- వాటరు ట్యాంకునకు సంబంధించిన అనేకమైనపనులు మునిసిపల్ డిపార్టుమెంటులో ఆ కంట్రాక్టరు చేపట్టినారు. ఇపుడు కూలిపోవడానికి. కారణము, క్యూరింగ్ పూర్తి చేయకుండానే కాంట్రాక్టు ఫీల్డు స్టాఫు తాలూకు 15 రోజులకే

సెంటరింగ్ తీసివేసినారు. అందువల్ల కూలిపోయిన పరిస్థితి యేర్పడింది. ఆ కంట్రాక్టరు తిరిగి నిర్మాణంచేస్తామని అన్నారు. ఇంతకుముందు అనేక పనులు చేశారు కాబట్టి, ప్రభుత్వం ఆయననే తన స్వంతఖర్చులతో నిర్మించాలని చెప్పి, అందుకు అంగీకరించింది.

శ్రీ టి. ఎన్. ఎల్. నాయకర్ :- రెండు స్కూలు బిల్డింగులు ఆ మునిసిపల్ యేరియాలోనే కూలిపోయాయి ఆ కంట్రాక్టరుకు తిరిగి పనిచేయకుండా బ్లాక్ లిస్టులో పెట్టడానికి చర్య తీసుకొంటారా ?

శ్రీ కె. శివాజీవెంకటరావు :- గౌరవసభ్యులు చెప్పింది దృష్టిలో వుంచుకొని, మరొకసారి ఎంక్వయిరీ చేసి తగినచర్య తీసుకొంటాను.

BUSINESS OF THE HOUSE

ఛైర్మన్ :- ఇప్పుడు రూలు 329 తీసుకుంటున్నాము.

శ్రీ వి. శ్రీరాములు :- మేము రూలు 60 క్రింద యిచ్చిన నోటీసు యేమి అయిందో చెప్పలేదు.

ఛైర్మన్ :- అది 329 తరువాత మాట్లాడుకుందాము.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- మేము 304 నోటీసు యిచ్చాము. రాజ్‌రెడ్డిగారిని హత్యచేశారు. స్పీకర్‌గారు ఎడ్మిట్ చేస్తాను అన్నారు. రాజ్‌రెడ్డిగారిని దారుణముగా హత్య చేశారు. 16 మంది ఇంటి మీదకుపోయి దాడిచేశారు. 304 క్రింద ఎడ్మిట్ చేస్తామ అన్నారు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :- మేము ఒక ఎడ్జార్న్‌మెంటు మోషన్ యిచ్చామ డ్రౌటును గురించి.

ఛైర్మన్ :- అది బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో డిస్కస్ చేయబోతున్నారట.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- డ్రౌటును గురించి మేము ఎడ్జార్న్‌మెంట మోషన్ యిచ్చాము.

ఛైర్మన్ :- 329 క్రింద దానిని ఎడ్మిట్ చేయలేదు. ఎడ్జార్న్‌మెంటు మోషనుగ కూడా దానిని ఎడ్మిట్ చేయలేదు. దానిని గురించి బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో స్ యిస్తారు.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- ఎడ్జార్న్‌మెంటు మోషన్ ఎడ్మిట్ చేయకపోత కారణాలు చెప్పాలి. ఎందుకు ఎడ్మిట్ చేయలేదో చెప్పవలసిందిగా కోరుతున్నాన స్పీకర్‌గారిని రానీయండి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :- అంతకన్నా యింపార్టెంటు సబ్జెక్ట్ యేమీ లేద స్టేట్‌లో. తినడానికి తిండి లేదు.

(చాలామంది సభ్యులు లేచి నిలుచున్నారు)

శ్రీ టి. సీతారామ్ :- డ్రౌటుమీద మేముకూడా యిచ్చాము.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- మేము 50 మంది ఎం.ఎల్.ఏ. లము యిచ్చామ తెలుగుదేశము ఎం.ఎల్.ఏ. లు, మా పార్టీ ఎం.ఎల్.ఏ. లు అందరమూ యిచ్చాము.

ఛైర్మన్ :- దయచేసి మీరు కూర్చోండి. ఒకేసారి యింతమంది లేచి నిలబడితే కష్టము. ఒకరి తరువాత ఒకరు మాట్లాడాలి.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి (వాయల్పాడు) :- అధ్యక్షా, ప్రభుత్వమే అంగీకరించింది. వారి అగ్రికల్చర్ డిమాండులోనే తీవ్ర అనావృష్టి మూలముగా వరి, జొన్న యెండిపోయింది అని ప్రభుత్వము అంగీకరించింది. అందుకు ఎడ్జార్న్‌మెంటు మోషను యిచ్చాము. ఇది చాలా యింపార్టెంటు. నెక్స్ట్ నో కాన్ఫిడెన్సు మోషన్. త్వరితముగా దీనిని గురించి నిర్ణయము తీసుకోవాలి.

డా॥ శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- ఈ హవుసు మీన్ అయ్యేటప్పుడు అంటే ఉదయము గం॥ 8-30 కి ముందు యిచ్చినా, అది ఆ రోజే హవుసులో ప్లేస్ చేయబడాలి. ఐనా యిది మేము మొన్ననే యిచ్చాము. కాబట్టి దీనిని గురించి ఇచ్చినట్టైన నిర్ణయము వెంటనే యివ్వవలసిన అవసరము యెంతైనా వుంది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :- ఈ ప్రొటుని చాలా సీరియస్‌గా తీసుకోవలసిన అవసరము యెంతైనా వుంది. ముఖ్యముగా కర్నూలుజిల్లా, అనంతపూరు జిల్లా, మహబూబ్ నగర్ జిల్లాలలోనూ, రాష్ట్రవ్యాపితముగాను కరవు వుంది

(ఇంటరప్షన్సు)

కర్నూలు జిల్లాలోని ఆలూరులోను, ముఖ్యమంత్రిగారి నియోజకవర్గము అయిన అనంతపూరులోను మంచినీటి సమస్యకూడా ఉత్పన్నమైంది. ఇవి అన్నీ దృష్టిలో పెట్టుకొని, ప్రొటును గురించి డిస్కషన్ ఎలా చేయాలని కోరుతున్నాను.

హోమ్ మరియు శాసన నిర్మాణ వ్యవహారాలశాఖ మంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు) :

దీనిని రెండు గంటల డిస్కషన్‌కి ఎలా చేయాలని ప్రభుత్వమే ఆలోచిస్తున్నది. బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో నిర్ణయము జరుగుతుంది. ఇది యెట్లాగు రెండు గంటల చర్చకు వస్తుంది కాబట్టి వేరే విధముగా అవసరము లేదు

డా॥ వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- ఎడ్జార్న్‌మెంటు మోషన్‌కి బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీకి సంబంధము లేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- రాష్ట్రములోని తీవ్ర అనావృష్టి పరిస్థితిని గురించి రాష్ట్ర ప్రభుత్వము శాసనసభలో టు అవర్స్ డిస్కషన్ కొరకు బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీకి పోతున్నాము. అక్కడ నిర్ణయము చేసిన తరువాత మాట్లాడుదాము.

(ఇంటరప్షన్సు)

ఛైర్మన్ :- దయచేసి అందరు కూర్చోండి. నేను పిలిచినవారు మాట్లాడండి.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- అధ్యక్షా, గౌరవనీయులైన తెలుగుదేశం ఎం. ఎల్. ఏ. లు, కాంగ్రెస్ ఎం. ఎల్. ఏ.లు, కమ్యూనిస్టుపార్టీ మొత్తము ప్రతిపక్షపార్టీ ప్రభుత్వ పార్టీవారు అందరు ఈ సందర్భములో సంతకముపెట్టి కరువు పరిస్థితిపైన చర్చించాలని మేము ఇచ్చాము. మరి ఇంతవరకు ఆ విషయములో ఏమీ నిర్ణయము తీసుకోలేదు. వెంటనే నిర్ణయము తీసుకోవలసిన అవసరము వుంది. అవసరమైతే ఒకటి రెండు రోజులు చర్చించవలసిన అవసరము వున్నది. ఇది ఒక జిల్లా సమస్యకాదు, మొత్తము రాష్ట్ర సమస్య.

రెండవది, చాలా దారుణమైన సంఘటన మన ఎసెంబ్లీ సభ్యుడు రాజిరెడ్డిగారిని 16వ తేదీన హత్యచేస్తామని బెదిరించారు దానికి నేను నోటీసు ఇచ్చాను ఆ విషయము ఈ హౌస్‌లో ప్రస్తావనకు రాలేదు. ఆ నోటీసు విషయము యేమైందో తెలుపవలసిందిగా కోరుతున్నాను

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :- వారము క్రిందట మేము నోటీసు ఇచ్చాము. డెల్టా ఏరియాలో కూడా మంచినీటి పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. కాబట్టి దానిమీద డిస్కషన్‌కు ఎలాచేస్తే అన్ని విషయాలు ఎసెంబ్లీలో చర్చకు వస్తాయి. కాబట్టి నా నోటీసుకు యెపుడు అనుమతి ఇచ్చి ఈ హౌస్ ముందుకు తీసుకువస్తారు ?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి రామారావు) :- ఈనాడు ప్రభుత్వము తన బాధ్యతను గుర్తించి యీ సమస్యను శాసనసభ్యులు అందరితోనూ చర్చించి వారి విలువైన అభిప్రాయాలను తీసుకొని జాగ్రత్తగా వ్యవహరిస్తున్నది ఈ విషయము చర్చకు తీసుకునేందుకు టైము ఎలాటుమెంటుకొరకు బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీముందు ఉంచబోతున్నాము. ఇపుడు ఇక్కడ శాసనసభ్యులు అందరూకూడా తమ ప్రాంతాలకు సంబంధించిన వాటిమీద చర్చించమని అడుగుతున్నారు. కాని మొత్తము రాష్ట్రంలోని దుర్భిక్ష పరిస్థితిని ప్రభుత్వము గుర్తించి వాటి గురించి శ్రద్ధతీసుకొని వ్యవహరిస్తున్నదని తమద్వారా సభ్యులకు మనవిచేస్తున్నాను.

(చాలామంది సభ్యులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చడానికి లేచినారు. ఎడ్‌జర్న్మెంటు మోషన్‌ను ముందుగా చర్చకు తీసుకోవాలని పట్టుపట్టారు.)

శ్రీ వి. ధర్మారావు (దుగ్గిరాల) :- నేను తెనాలి మునిసిపాలిటీనుంచి సెప్టిక్‌ట్యాంకు గురించిన రిప్రజెంటేషన్ విషయము మాట్లాడవలనుకున్నాను.

ఛైర్‌మెన్ :- ఎడ్‌జర్న్మెంటు మోషన్స్ కాని, ఇతర మోషన్స్ విషయముకాని ముఖ్యమంత్రిగారు ఇక్కడవున్న ఆఫీసర్లతో సంప్రదించి ఎపుడు చర్చకు తీసుకోవాలనేది బిజినెస్ కమిటీముందు వుంచుతారు. కాబట్టి ఇపుడు ఇక్కడ డిస్కషన్‌ను ఎలా చేయవలసిన అవసరము లేదు

డా॥ వై. ఎస్ రాజశేఖరరెడ్డి :- నేను యీ రాయలసీమ ప్రాంతము విషయము చర్చకు తీసుకోమని చాలాసార్లు స్పీకరుగారిని రిక్వెస్టు చేయడము జరిగింది. మూడవ తేదీన బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో పెట్టి చర్చకు తెస్తామన్నారు. ఇపుడు యీ అనావృష్టి పరిస్థితి చూస్తే 90 లక్షల ఎకరాలనుంచి కోటి ఎకరాల వరకూ నీరు అందక పైర్లు పూర్తిగా యెండిపోయిఅయిదు, ఆరు వందల కోట్ల రూపాయలదాకా నష్టము వస్తుంది దాని గురించి మేము ఎడ్‌జర్న్మెంటు మోషన్ ఇచ్చాము. దానిని తీసుకోకపోవడానికి కారణాలు యేమిటి ?

ఛైర్‌మెన్ :- ఇపుడు రాజశేఖరరెడ్డిగారు చెప్పినట్లు ఎడ్‌జర్న్మెంటు మోషన్ ఇచ్చినమాట వాస్తవమే. ఇపుడు దానిని చర్చకు తీసుకోవాలని దానికి కారణాలు, వారి వారి భావాలను వ్యక్తము చేశారు. ముఖ్యమంత్రిగారు ఇపుడు చెబుతున్నది యేమిటంటే యీ సమావేశము ముగిసేలోపల దీనిని చర్చకు తీసుకోవడానికిగాను, ప్రతిపక్ష సభ్యులు

అందరితో కలిపి ముందుగా చర్చించి తరువాత ఇక్కడ చర్చను తీసుకుందామని అంటున్నారు. కాబట్టి యీ ఎడ్జర్న్మెంటు మోషన్ను ఇపుడు తీసుకోవలసిన అవసరములేదు, కాబట్టి ఇపుడు 329 నోటీసు 1 ని తీసుకుంటాను.

(కాంగ్రెసు బెంచిసుంచి, బి.జె పి. బెంచిసుంచి సభ్యులు చాలామంది లేచి ఇంటరెప్ట్ చేశారు.)

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :- అధ్యక్షులవారు తప్పక డైరెక్షన్ ఇవ్వాలి. గౌరవ సభ్యుడు రాజిరెడ్డిగారు ప్రాణభయంలో వున్నారని చెప్పినాకాని ఇంకా యీ ప్రభుత్వము యాక్షన్ తీసుకోలేదు దానిమీద మేము నోటీసు ఇచ్చాము. దానికి స్పీకరుగారు యేమి యాక్షన్ తీసుకున్నారు? ఆ విషయములో ఇక్కడ హోమ్ శాఖామాత్యులు ప్రకటన చేయాలని కోరుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- అటువంటి పరిస్థితులు జరిగితే ప్రభుత్వము ఊరకోదు దానిమీద యాక్షన్ తీసుకుంటాము.

(అంతరాయము)

అధ్యక్షా, దీనిపైన దీర్ఘమైన చర్చ జరిగింది. ఆ సందర్భములో అక్కడవున్న స్థానిక ఎస్.ఐ. ని అయినా ట్రాన్స్ఫర్ చేయమని చెప్పారు.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- ఎస్.ఐ.నీ, సి.ఐ.నీ ట్రాన్స్ఫర్ చేయమన్నారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- ఆ డైరెక్షన్ను దృష్టిలో పెట్టుకొని పరిశీలనచేసి చర్య తీసుకొంటున్నాము. We are at it.

(అంతరాయము)

శ్రీ యం. బాగారెడ్డి :- ఇప్పటికే సుమారు 20, 25 రోజులు అయిపోయింది. సామాన్యముగా అధ్యక్షులవారు డైరెక్షన్ ఇవ్వడమంటూ జరగదు. అలాంటప్పుడు వారు డైరెక్షన్ ఇచ్చిన తరువాత ఇన్నిరోజులుచేస్తే ఎలా? వారంరోజులలో సమావేశాలు ముగుస్తాయి, సమావేశాలు ముగిసేలోగా ఈ విషయమై ప్రభుత్వము నిర్ణయము తీసుకోకపోతే ఆ తరువాత ఎవరి దృష్టికి తెస్తే ఇది జరుగుతుంది? దీనిపై మంత్రి తగినచర్య తీసుకొని ఇంప్లిమెంట్ చేస్తారని మేము ఎక్స్పెక్ట్ చేశాం. ఎందుకంటే అధ్యక్షులప్ల గౌరవము వుంటుంది. కాబట్టి వారు చెప్పింది త్వరగా చేస్తారనుకొన్నాం. ఈ విషయములో యేమి చేస్తారు? ఎన్నిరోజులలోగా చేస్తారు? ఈ అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోగా చేస్తారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :- ట్రాన్స్ఫర్ చేయమని అధ్యక్షులవారు చెప్పారు. అందుకు చర్య తీసుకొంటామని చెపుతున్నాను.

I am giving an assurance to the House through the Hon'ble Speaker.

అధ్యక్షులవారు ఇచ్చిన డైరెక్షన్ను నేను పరిశీలించి చర్య తీసుకొంటాను.

(అంతరాయము)

Sri M. Baga Reddy :- This is vague.

Sri Kudupudi Prabhakara Rao :- Where is the sanctity for the direction of the Speaker ?

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ అధ్యక్షులవారు మనకు వున్న నిబంధనలకు లోబడి అనేకానేక సమస్యలపై ప్రభుత్వానికి డైరెక్షన్స్ ఇవ్వవచ్చు. అయితే దానిని గౌరవించి తొందరలో చర్చ తీసుకొంటామని అనవచ్చు తప్ప అధ్యక్షులవారు ఇచ్చిన డైరెక్షన్‌ను పరిశీలిస్తామని అనడము న్యాయానికి విరుద్ధము అవుతుంది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- నేను పొరపాటున మాట్లాడిన పదాలు వుంటే, విత్‌డ్రా చేసుకొంటాను. గౌరవ స్పీకర్‌గారిపట్ల నాకు చాలా గౌరవం వుంది. స్పీకర్ గారి డైరెక్షన్‌ను తప్పకుండా మేము గౌరవిస్తాం.

శ్రీ ఎన్.టి. రామారావు :- అధ్యక్షా, గౌరవనీయులైన అధ్యక్షులవారు ఆదేశం యిచ్చిన తరువాత, దానిని అమలుపరుస్తామనడంతో — మా బాధ్యత మేము నెరవేర్చినట్టు అవుతుంది. రాష్ట్ర విషయాన్ని తప్పకుండా గౌరవించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

(అంతరాయము)

గౌరవ సభ్యులు :- ఎప్పుడు ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :- ముఖ్యమంత్రిగారు ఎస్యూరెన్స్ యిచ్చాక యిదేమిటి ?

శ్రీ నాయిని నరసింహారెడ్డి :- వారు ఎస్యూరెన్స్ యిస్తే, మేము అడగవద్దా ? హోమ్ మినిస్టర్‌గారు, ముఖ్యమంత్రిగారు పోలీసువారిపట్ల యీ విధంగాచేస్తే బయట మాకు రక్షణ వుండదు; సామాన్య ప్రజలు బ్రతకడం చాలా అధ్వాన్నమవుతుంది. ఈ విధంగా ఆలోచిస్తామని వారిని వెనక వేసుకువచ్చే పరిస్థితి వస్తే, చాలా ప్రమాదకరమైన పరిస్థితిలో పడతాము. అందువల్ల ముఖ్యమంత్రిగారు — నేను యీ విషయమైన చర్చ తీసుకొంటానని యిప్పుడే, యిక్కడే డిక్లేర్‌చేస్తే బాగుంటుంది. సభకుకూడా గౌరవప్రదంగా వుంటుందనీ మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చర్చ తీసుకుంటామన్నారు. బాగానే వుంది. రాని ఫలానా టైమ్ లోగా తీసుకుంటామని చెప్పకపోవడంవల్ల వేగ్‌గా వుంది. అది యెంత వేగ్‌గా వుందంటే — ఒక సంవత్సరం పట్టవచ్చు, రెండు సంవత్సరాలు పట్టవచ్చు, ఆరు నెలలు పట్టవచ్చు లేదా నాలుగు నెలలు పట్టవచ్చు. ఈ సందర్భములో ముఖ్యమంత్రిగారికి మనవి చేయదలచుకొన్న మరొక విషయం యేమిటంటే — ఆయన దగ్గరవున్న గార్డ్‌నుకూడా తీసివేసారు. ఇక్కడ యింత చర్చ జరిగిన తరువాత ఒక గౌరవ సభ్యుడికి మర్డర్ రిస్క్ వుందని చెప్పిన తరువాతకూడా ఆయన దగ్గర అదివరకు వున్న గార్డును విత్‌డ్రా చేసారు. ఆయనకు ప్రాణాపాయం వుందనే యిది చెపుతున్నాము తప్ప వవిలేక చెప్పడం లేదు. అయనదగ్గరవున్న గార్డ్‌నుకూడా తీసివేస్తే, ఇక ఆయనకు రక్షణ యెట్లా కలుగుతుంది ?

శ్రీ ఎన్. టి. రామారావు :- సభా గౌరవాన్ని కాపాడడానికి, అధ్యక్షులవారు ఇచ్చిన ఆదేశాన్ని పాటించడం మా ధర్మమని ముందే మనవిచేసాను. వెంటనే అది అమలు

పరచడం జరుగుతుంది. ఇక గౌరవ సభ్యుడికి రక్షణ కల్పించడంకూడా జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :- ఈ సందర్భంలో మరో క్లారిఫికేషన్ అడగదలచుకొన్నాను. అదేమిటంటే తాడిపత్రి మునిసిపల్ కమీషనర్ ట్రాన్స్‌ఫర్ విషయంలో స్పీకర్‌గారు చెపితే హామీకూడా యిచ్చారు దానిగురించి యేమి చేస్తారు ?

(సమాధానం లేదు)

(Number of Members from Opposition tried to speak)

Chairman :- Nothing will go on record. You are raising without my permission. I am not allowing anybody.

Sri Kudupudi Prabhakar Rao :- Sir, I am on a point of order and you have to give priority to me.

ఇక్కడ ఒక సాంప్రదాయం వుంది. లీడర్ ఆఫ్ అపోజిషన్ ఒక ఇష్యూను రైజ్ చేసిన తరువాత, దానికి సంబంధించి ప్రాపర్‌గా సమాధానం చెప్పవలసిన అవసరంవుంది. లీడర్ ఆఫ్ అపోజిషన్ అయిన బాగారెడ్డిగారు తాడిపత్రి మునిసిపల్ కౌన్సిల్ విషయంలో ప్రభుత్వం యిచ్చిన హామీపై యేమి చర్య తీసుకొన్నారని అడిగితే దానికి సమాధానం చెప్పకుండా దాటవేయడం మంచిది కాదు.

What is the sanctity for the Leader of Opposition here and his words ?

చైర్మన్ :- ఎస్యూరెన్స్ అప్పుడప్పుడు యివ్వవచ్చు ఐ యామ్ సారీ — ఏది అడిగితే దానికి సమాధానం చెప్పమంటే సాధ్యమయ్యే పనికాదు. రాంభూపాల్ చౌదరిగారి విషయం అడిగితే అనుమతించాను. ఇప్పుడు యిది అడుగుతున్నారు.

Sri Kudupudi Prabhakar Rao :- What is the role of the Leader of the Opposition ? It is an assurance given by the Government and he is seeking clarification.

Chairman :- I am not going to deviate from the business.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :- ప్రభుత్వం యిచ్చిన హామీకి సంబంధించే క్లారిఫికేషన్ అడుగుతున్నాం. మీరు అపార్థం చేసుకొంటున్నారు.

It is an assurance given by the Government and the Leader of the Opposition is asking for a clarification. The Government is bound to give an answer.

(Interruptions)

Chairman :- without my permission you cannot ask anything. I am sorry. I have not permitted you.

ఒక్కసారే పదిమంది మాట్లాడితే నాకు యెలా అర్థమవుతుంది ?

శ్రీ వడిపూడి ప్రభాకరరావు :- ఇట్ యీజ్ ఎస్యూరెన్స్ గివెన్ బై ది గవర్నమెంట్.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :- తమరికి క్లారిఫికేషన్ చెప్పుకోవలసిన బాధ్యత నాది కాదని నేను మనవిచేస్తున్నాను. ఇదే సభలో వారం, పది రోజుల క్రింద తాడిపత్రి మునిసిపాలిటీ అక్కడ వున్నటువంటి కమీషనర్‌ను ట్రాన్స్‌ఫర్ చేయాలని రెజొల్యూషన్ పాసుచేసినారు. ఏక్టు అండ్ రూల్సు ప్రకారంగా (మునిసిపల్ కౌన్సిల్) రెజొల్యూషన్ పాసు చేసినపుడు మరి ట్రాన్స్‌ఫర్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. ప్రభుత్వం చేయాలని అధ్యక్షులవారు డైరెక్షన్ యిచ్చారు. ఆ డైరెక్షన్ యేమి అయిందని అడుగుతున్నాను.

చైర్మన్ :- ఎవరికి యిచ్చారండి? ఆ డైరెక్షన్ — మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ మినిస్టర్‌గారికా.........

శ్రీ కె. కళా వెంకటరావు :- ఆ విషయం మాకు యింతవరకు రాలేదు.

శ్రీ జె సి. దివాకర్‌రెడ్డి :- స్పీకర్‌గారు ఓపెన్ హౌసులో చాలామంది లేవదీసినపుడు ప్రభుత్వానికి యిచ్చారు.

చైర్మన్ :- ఇపుడు నేను మీకు చెప్పిన విషయం — నేను అయితే లేను. నేను డైరెక్షన్ యివ్వలేదు. ఆ యిచ్చిన స్పీకర్ యిక్కడ లేరు ఆ మినిస్టర్ నాకు అందలేదు అంటారు. దీనికి అంతా రికార్డు తెప్పించి చూడాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- పాయింట్ ఆఫ్ ఆర్డర్ — అధ్యక్షా, ఈ హౌసులో ఎవరైనాసరే డైరెక్షన్స్‌గానీ, వాగ్దానాలుగానీ ఇచ్చిన తరువాత, ఎస్యూరెన్స్ కమిటి దాన్ని కోట్‌చేసి, వాటిని సంబంధిత డిపార్టుమెంట్‌కు పంపిస్తుంది. పంపించిన తరువాత ఎస్యూరెన్సు కమిటీ యిది యిప్లిమెంటు చేశారా లేదా అని, ఎందుకు చేయలేదని అది ప్రశ్నించి దానియొక్క రిపోర్టు తిరిగి యిదే హౌసులో పెడుతుంది. కాబట్టి, స్పీకర్ డైరెక్షన్ యివ్వడం, మంత్రిగారు వాగ్దానం చేయడం, ఎస్యూరెన్సు యివ్వడం అన్నీ వున్నాయి. వీటన్నిటినీ కూడా మళ్ళీ మన లెజిస్లేచర్ డిపార్టుమెంటు సంబంధిత డిపార్టుమెంటుకు ఎస్యూరెన్సు రూపంలో పంపిస్తుంది. పంపించిన తరువాత ఎస్యూరెన్సు యింప్లిమెంటు చేయకపోతే —

Again we can raise a Privilege Motion here itself. We can talk again; we can discuss again anything here unless and until that committee goes through it.

Sri M. Baga Reddy :- There is lot of difference between assurance given by the commissioner and direction given by the Speaker. Here in this case, direction is given by the Hon. Speaker ఎస్యూరెన్సు కమిటీకి పోవలసి వుంటుంది.

శ్రీ కె. కళా వెంకటరావు :- ఎడ్జర్న్‌మెంట్ మోషన్ అధ్యక్షులవారు అనుమతించినది. వారు మూవ్ చేసేటపుడు మినిస్టరుగా యీ సభలోకూడా యిక్కడలేను. తరువాత ఆ విషయం తెలిసింది. మరి ఎస్యూరెన్సు యిచ్చారా లేదా అనే విషయంకూడా యింతవరకు తెలియదు అధ్యక్షా.

ఛైర్మన్ :- అది యేమైనా ఎస్యూరెన్సుగానీ, డైరెక్షన్‌గాని రికార్డ్సు చూసి తరువాత నిర్ణయించబడుతుంది. మీరు అంతా దయచేసి వినండి. నేను 329 కి పోవుచున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- మీ దృష్టికి ఒక విషయం తీసుకురావడం జరుగుతున్నది అధ్యక్షా, యీ నాడు ఒక మతానికి సంబంధించిన భగవంతుడిని వ్యంగ్యంగా, అసహ్యంతరకరంగా ఒక సితార పత్రికలో చిత్రించడం మంచిదికాదు. దీనికి పోలీసు కమీషనర్‌కు సీజ్ చేయమని ఆర్డరు యిచ్చినప్పటికీ, సిటీలో యీ పత్రిక ప్రజల మధ్యలో పోతుంది. కాబట్టి యీ సితార పత్రిక 22-9-1985 తేదీది – ప్రభుత్వం వెంటనే సీజ్ చేయాలని కోరుతున్నాను. దీని విషయంలో హోమ్ మంత్రిగారు తెలుపాలని కోరుతున్నాను.

(ఇంటరప్షన్)

హైదరాబాదు నగరములో హీనాతిహీనంగా జరుగున్న విషయము మీ దృష్టికి తెచ్చాను. ఈ యొక్క పత్రికను వెంబడే సీజ్ చేయవలసిన బాధ్యత వుంది. మరి ప్రభుత్వం యెందుకు చర్య తీసుకోవడంలేదు ? అనుమానం వుంది. పోలీసు కమీషనర్ గారు వారికి సీజ్ చేయాలని ఉత్తర్వులు యిచ్చినా, ఎందుకు పాటించడంలేదు ?

(ఇంటరప్షన్)

డా॥ ఎమ్. వి. మైసూరారెడ్డి :- దాని గురించి యింతవరకు యేమీ నిర్ణయం చేయలేదు. ఏమి చెపుతారో చెప్పండి.

ఛైర్మన్ :- బాగారెడ్డిగారు మీరు నాయకులు. ముఖ్యమైన విషయంలో మెంబరు అంటే చెపుతాను కానీ.........

శ్రీ ఎమ్. బాగారెడ్డి :- ఐ యామ్ వెరీ సారీ ఫర్ ది రిమార్క్సు ఆఫ్ ది ఛేర్. ఛైర్మన్‌గారు, నేను క్లారిఫై చేయాలంటే, ఇది జీరో అవర్‌లో కొన్ని ఇంపార్టెంటు విషయాలు అడిగే అవకాశం సభ్యులకు వుంది. కర్బ్‌చేసి, అడగకుండా చేయాలనే పద్ధతి యేది అయితే వుందో అది సరియైనది కాదని మనవిచేస్తున్నాను.

డా॥ ఎమ్. వి. మైసూరారెడ్డి :- అడగడానికి హక్కు వుంది.

Sri R. Ravindra Reddy :- Speaker Sir, one more glaring incident that happened in Mahaboobnagar District.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :- అధ్యక్షా, మీ రిమార్క్సు ప్రకారంగా వారు గమ్మున కూర్చున్నారు. ఇబ్బంది యేమీ లేదు. శాంతిగా నేను అడగదలచుకున్నాను. తెలుగుగంగ గురించి డిస్కషన్ చేయాలని స్పీకర్‌గారు ఎస్యూరెన్సు యిచ్చారు. అది యెపుడు తీసుకుంటారని అడుగుతున్నారు. దానికి ఫలానా టైమ్ ఫిక్స్ చేస్తామంటే, సరిపోతుంది. ఇంత గొడవ యెందుకు ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :- అధ్యక్షా, యిపుడు 11-00 గంటలకు బిఏసి మీటింగు అవుతుంది. హానరబుల్ అపోజిషన్ లీడరుకూడా వస్తారు. మనం అక్కడ ఫిక్స్ చేసుకుందాం అధ్యక్షా.

MATTERS UNDER RULE 304

Re: Murder of Sri Ali Saheb in Police custody by hurling bombs on him in Alampur town of Mahaboobnagar district on 8th September, 1985.

Sri R. Ravindranath Reddy :- There is one more glaring example of the Police inefficiency in Mahaboobnagar District, Alampur town. 8 వ తేదీ నాడు మిట్టమధ్యాహ్నం అలి సాహెబ్ పోలీసు కస్టడీలో వుండగా, ఒక చేతికి బేడీ వుండగా, పోలీసులు చుట్టూ వుండగా మరి అతనిమీద బాంబువేసి చంపడం యెంతో దారుణమైన విషయం. ఈ మధ్య మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన యిటువంటి విషయాలు గిన్నీస్ బుక్‌లోకి యెక్కవలసిన అవసరం యెంతో వుందని మనవిచేస్తున్నాను. ఆలీ సాహెబ్ ఏంటిసిడెంట్స్ గురించి చెప్పవలసిన అవసరము వుంది. ఎక్కడైనా మనము క్రికెట్‌లో సెంచరీస్ చేశారని విన్నాము కాని అలీ సాహెబ్‌గారు మర్డర్స్‌లో సెంచరీస్ సాధించిన వ్యక్తని మాకు తెలుసు. ఆయనంటే ప్రజలలో భయాందోళనలు వున్నాయి. మరి అలీ సాహెబ్ చనిపోతే, యెన్నో గ్రామాలలో పండుగలు, ఉత్సవాలు చేసుకొన్నారు. కాని పోలీసులు మాత్రం బాధపడుతున్నారని మనవిచేయక తప్పదు. కారణము మీ అందరికీ తెలిసినదే. గత ఆరు సంవత్సరాల నుంచి యీ అలీ సాహెబ్ ఒక బందిపోటు దొంగికన్నా అన్యాయముగా ప్రవర్తిస్తూ, పోలీసులతో లాలూచీపడి, తనకు వచ్చే మామూళ్లలో వాళ్లకి పంచి యిచ్చి, ఆ విధముగా తను చేసిన నేరాలను కప్పిపుచ్చుకోడానికి ప్రయత్నము చేశాడు. అతనిమీద యెన్నో కేసులు వుంటే, 10 కేసులు మాత్రమే రిజిస్టర్ అయ్యాయి. కొన్ని అలంపూర్ టౌన్‌లో, కొన్ని కర్నూలు టౌన్‌లో రిజిస్టరు అయ్యాయి. ఆ సందర్భములో అలీ సాహెబ్‌ను అలంపూర్ తీసుకొని రావడము జరిగింది. పోలీసు కస్టడీలో చేతులకు బేడీలువేసి తీసుకువచ్చారు. అతని వెంబడి 10 మంది పోలీసులు వున్నారు. కోర్టులోకి హాజరుపరిచాక, కోర్టు ఎడ్‌జరన్ అయిన తరవాత, కోర్టు నుంచి బయటకు వచ్చాక యీ అలీ సాహెబ్ పోలీసులతో కలిసి ఒకే హోటల్‌లో భోజనము చేశారు. మధ్యాహ్నము 2-30 గంటలకు బయటకు వచ్చిన తరువాత, పోలీసులు ప్రక్కనే వున్నారు. ఒక పోలీసు పాన్ తీసుకొని రావడానికి వెళ్లాడు. ఒక పోలీసు బహిఃప్రాంతానికి వెళ్ళాడు పర్మిషన్ తీసుకొని. ఒక పోలీసు కానిస్టేబుల్ అతని ప్రక్కనే వున్నాడు. చేతికి బేడీ వేసి వుంది.

మధ్యాహ్నం 2-30, 3-00 గంటల మధ్యలో అతనిమీద రెండు బాంబులు విసరడము జరిగింది. ఒక బాంబు తొడమీద పడితే ఇంకొకబాంబు కడుపుమీద పడ్డ తర్వాత అతని ప్రేగులు బయటకు రావడము, ఆ తరువాత మనము ఆశ్చర్యపడవలసిన విషయము ఎంతైనా వుంది. అక్కడ బాంబులు పడితే తక్షణమే ప్రజలు భయాందోళనలతో పారిపోయారు. వారివెంబడి పోలీసులుకూడా కనపడకుండా పారిపోయారు. పోలీసులు చుట్టుప్రక్కల కనపడలేదు. అక్కడికి పోలీసుస్టేషన్ 10 గజాల దూరములో మాత్రమే వుంది. అక్కడ సుమారుగా 10, 15 పోలీసులు, ఒక ఎస్‌ఐ వున్నారు. ఇందరూ వున్నారు కాని బాంబు వేసిన వ్యక్తి ఎవరో గుర్తించలేకపోయారు. బాంబు వేసిన వ్యక్తి

తాపీగా, హాయిగా షికారుచేస్తూ వెళ్ళిపోయాడు. ఇంతవరకు పట్టుబడలేదని మాకు సమాచారము. ఇటువంటి దీనావస్థలో పోలీసు వ్యవస్థ పనిచేస్తున్నది అంటే క్రిమినల్స్‌తో లాలూచీపడే ఈ విధముగా జరగుతూవుంది అంటే మనము చాలా బాధపడవలసిన విషయము. మనము మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు వ్యవస్థను ఒకసారి మననం చేసుకుంటే, గత రెండు నెలల విషయము తీసుకుంటే లా అండ్ ఆర్డర్ చక్కగా మెయిన్‌టెయిన్ అవుతోంది అని అర్థము అవుతుంది. ఎస్ పి గారు అడ్మినిస్ట్రేషన్ చాలా క్లీన్‌గా వుంచారు అని మీకు రిపోర్ట్స్, రికార్డ్సుకూడా వుండవచ్చు. కాని కమ్యూనల్ రైట్స్ అనే పేరుతో పార్టీ వర్కర్స్ తల గుండ్లు కొట్టించి రోడ్డుమీద బనీను, పెట్టలో తిప్పిన ఎస్ పి కార్యక్రమాలు వున్నాయి. ఎస్ పి గారు క్రింది కానిస్టేబుల్స్‌కి, ఇన్‌స్పెక్టర్స్‌కి ఆర్డర్స్ ఇచ్చి చర్యలు తీసుకోవడము జరుగుతుంది కాని ఈ ఎస్ పి గారు స్వయముగా బట్టలు విప్పి ఎమ్మెల్యే మీద వీరవిహారం, స్వైరవిహారం చేసి వారితోలు బయటకు వచ్చేటట్లు ఏర్పాటు చేశాడు. ఇటువంటి కేసు ఈమధ్యనే జరిగింది. కొండుర్గ ఎస్ ఐ ఒక ఎమ్మెల్యే మీద దాడిచేసి నానా చిత్రహింసలు పెడితే అతనిని మేజిస్ట్రేట్ కోర్టుకి హాజరపరిస్తే మేజిస్ట్రేట్ ఎస్ ఐ ని సస్పెండు చేయమని ఆర్డర్స్ ఇచ్చారు. ఆదేవిధంగా కమ్యూనల్ రైట్స్ అని చెప్పి స్త్రీలను తీసుకువచ్చి — చెరపట్టారు అంటే చాలా బాగుంటుంది — చెరపట్టి తీసుకువచ్చి వారంరోజులు పోలీసు కస్టడీలో వుంచి వారిని హైదరాబాదు, సికింద్రాబాదు తిప్పి వారిని మానభంగమునకు దగ్గరికి తీసుకువెళ్ళాడు చీరలను విప్పించారు. వారిని — — చిత్రహింసలు పెడితే ఈనాడు మరి వారి భర్తలు ఆ స్త్రీలను ఏలుకొనే పరిస్థితి లేదు ఆటువంటి హీనమైన చర్యలు మహబూబ్‌నగర్ జిల్లా ఎస్ పి చేస్తున్నాడు. బాంబులు అన్నీ సీజ్ చేశాము, మహబూబ్‌నగర్ మొత్తము క్లీన్ చేశానని అతను ఈమధ్య చెప్పుతున్నాడు. ఎక్కడో ఎం ఎల్ ఏ ఇంటిమీద దాడిచేశాము బాంబులు దొరికాయని చెప్పాడు.

మరి ఆలీసాహెబ్‌మీద బాంబులు వేసిన అతని ఇంటిమీద దాడిచేసి బాంబులు సీజ్ చేయలేదేమని అడుగుతున్నాను. ఈ ఎస్ పి బలహీనవర్గాలనుంచి వచ్చిన వ్యక్తి అయినా బలహీనవర్గాలకు సహాయము చేయడము లేదు. ఒక హెడ్ కానిస్టేబుల్ ఇంటిలో ఒక స్త్రీ హత్యచేయబడితే ఆ కప్పిపుచ్చి ఆ స్త్రీ శవాన్ని వారి బంధువులకు అప్పగించకుండా పూడ్చిపెట్టడము జరిగింది ఈ విధముగా ఈ విషయాలను చెపుతూపోతే, ఎట్ ది హెల్మ్ ఆఫ్ ఎఫెయిర్స్, ఈ ఎస్ పి మహబూబ్‌నగర్ జిల్లాలో వున్నాడు. ఆయనపేరు చెప్పుకొని, ఆయన కులంపేరు చెప్పుకొని పోలీసులు, హెడ్‌కానిస్టేబుల్స్ కూడ ఎస్ పి అండగా వున్నారని చెప్పి ప్రజలను ఎన్నోవిధాలుగా ఏడిపించడం, మామూలు వసూలు చేసుకోవడము జరుగుతోంది. ఈవిధమైన పరిస్థితులలో ఈనాడు మహబూబ్‌నగర్ జిల్లా ప్రశాంతముగా వుందని మీరు చెబితే అక్కడ ప్రశాంతత కాదు అక్కడ స్మశాన ప్రశాంతత వుందని చెప్పక తప్పదు. 400 మంది యువకులను మహబూబ్‌నగర్ పట్టణము నుంచి తరిమివేశారు. వారు ఊళ్ళోకి వస్తే కాళ్ళు చేతులు విరగగొడతాము అంటున్నారు. వారిని నానా చిత్రహింసలు పెట్టి బయటికి పంపించారు. మరి ఆటువంటి పరిస్థితులలో

Re : Murder of Sri Ali Saheb in Police custody by hurling bombs on him in Alampur town of Mahaboobnagar district on 8th September, 1985

వారు ఇక్కడ లేనందువల్ల వారికి జీవనోపాధి గడవడం రోనాడు కష్టంగా ఏర్పడుతోంది. ఇటువంటి పరిస్థితులలో ఆలీసాహెబ్ చనిపోయినందుకు ప్రజలు సంతోషపడవచ్చు. కాని ఎస్ పి ఇటువంటి చర్యలు జరుపుతున్నాడు. నేరాలు పెరిగిపోతున్నాయి, దొంగతనాలు పెరిగిపోతున్నాయి, రేప్స్ పెరిగిపోతున్నాయి, డెకాయిటీస్ పెరిగిపోతున్నాయి, బస్ దోపిడీలు పెరిగిపోతున్నాయి. గతసంవత్సరము కన్నా ఈ సంవత్సరము ఈ ఎస్ పి వచ్చాక ఇంకా మితిమీరి పోతున్నాయి. ఎస్ పి గారికి హోమ్ మినిస్టర్‌గారి రక్షణ వుందనికూడా ప్రచారములో వుంది. మరి అది ఎంతవరకు వాస్తవమో తెలియడము లేదు. ఈ విధముగా పార్టీ కార్యకర్తలకు గుండ్లు కొట్టించి బజారులో తిప్పే ఆచారము, ఇప్పుడు పోలీసులకు ఆర్డర్స్ ఇచ్చారా అని అడుగుతున్నాను. ఏదైనా వుంటే చట్టప్రకారము వారిని అరెస్ట్‌చేసి కోర్టుకి పంపించి కోర్టుద్వారా వారికి శిక్ష ఇప్పించాలి కాని ఈ విధముగా వారి వస్త్రాలు విప్పి నానా హింసలు పెట్టడము మంచి చర్య కాదు ఇటువంటి ఎస్ పి గారిని సస్పెండ్ చేస్తారా ? వారిమీద ఎటువంటి యాక్షన్ తీసుకుంటారు ? మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు యంత్రాంగాన్ని రీవాంప్ చేయమని కోరుతున్నాను.

శ్రీ వి శ్రీరాములు :- అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన యీ సంఘటనతో, మొత్తము ఆ జిల్లా పోలీసు యంత్రాంగము విఫలమైనట్లు కనపడుతున్నది గతములోకూడా, ఆ జిల్లా ఎస్ పి నాయక్‌గారు చేస్తున్న దుస్సంఘటనలు, ఆయన దుశ్చర్యలు — ముఖ్యముగా బిజెపి, టిడిపి కార్యకర్తలమీద అనేక రకాల దుష్టచర్యల గురించి పేపర్స్ ద్వారా వచ్చింది ఆ జిల్లా లెజిస్లేటర్స్ అనేకమంది వీటి విషయములో హోమ్ మినిస్టర్‌గారికి ముఖ్యమంత్రిగారికి ఆయనమీద కంప్లయింటు యిచ్చినా వారియొక్క దుశ్చర్యలు ఆగడము లేదు మహబూబ్‌నగర్ జిల్లా ఎస్ పి. గారికి హోమ్ మినిస్టర్‌గారు యేమైనా స్పెషల్ పవర్స్ యిచ్చారా ? అక్కడక్కడ కొంతమంది పోలీసువారికి యేమైనా స్పెషల్ ఇన్‌స్ట్రక్షన్స్ హోమ్ మినిస్టర్‌గారు యిస్తున్నారా అన్న అనుమానము వస్తోంది. ఎందుకంటే నిన్న కాక మొన్న సంగారెడ్డిలో ఆల్విన్ ఫ్యాక్టరీ ముందు కొంత మందిని బట్టలు విప్పించి, పోలీసువారు బజారులో తిప్పిన సంఘటన వుంది. మహబూబ్‌నగర్ జిల్లాలో అలీ సాహెబ్ మర్డర్ వివరాలు — యింతకుముందు మిత్రుడు రవీంద్ర రెడ్డిగారు చెప్పారు. కోర్టునుంచి బయటికి వచ్చాక, పోలీసులు వుండగా, ఏ విధముగా బాంబులు వేశారో, అక్కడ పోలీసు యంత్రాంగము యే విధముగా విఫలమైందో — హోమ్ మినిస్టర్‌గారి దృష్టికి తేవడానికి ప్రయత్నము చేస్తున్నాను. అక్కడ ఘోరమైన సంఘటనలు జరుగుతున్నాయనీ — అక్కడి ఎస్ పి. ఎక్సెసివ్‌గా, ఆర్బిట్రరీగా, లాకి వ్యతిరేకముగా అనేకమంది రాజకీయ కార్యకర్తలను నానా యిబ్బందులు పెడుతున్నారనీ, అక్కడి పోలీసు యంత్రాంగము క్రిమినల్స్‌తో కొల్యూడ్ అయి — అమాయకులను చంపడానికి ప్రయత్నము చేస్తున్నారని హోమ్ మినిస్టర్‌గారికి అనేక విన్నపాలు యివ్వడము జరిగింది. వీటి విషయములో హోమ్ మినిస్టర్‌గారు వెంటనే అక్కడవున్న ఎస్ పి. మీద సరైన చర్య తీసుకోవాలి. వారిని తక్షణమే ట్రాన్స్‌ఫర్‌చేసి — ఎంక్వైరీ వేసి,

Re: Murder of Sri Ali Saheb in Police custody by hurling bombs on him in Alampur town of Mahaboobnagar district on 8th September, 1985

అవసరము అయితే సస్పెండు చేయాలసి సభాముఖముగా కోరుతూ, దీనికి వారు సరైన సమాధానము యివ్వాలని కోరుతున్నాను.

హోమ్ మరియు శాసన నిర్మాణ వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ వసంత నాగేశ్వర రావు) :- అధ్యక్షా, వారు వేసిన ప్రశ్న 304 క్రింద అలీ సాహెబ్ హత్యకు సంబంధించినది. ఈ అలీ సాహెబ్‌ను కర్నూలు నుంచి తీసుకురావడము జరిగింది. కర్నూలు జిల్లా ఆరమ్డ్ రిజర్వ్ పోలీసుకు సంబంధించిన విషయము ఇది మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు యంత్రాంగానికి, అక్కడవున్న ఎస్. పి. గారికిగాని సంబంధము లేదు. ఇది మొట్టమొదటగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ అలీ సాహెబ్ మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ వాస్తవ్యుడు ఆయన విచారణలోవున్న ఖైదీ. అలంపూర్ పోలీసు స్టేషన్‌లో ఐపిసి 302 సెక్షన్ క్రింద 1982 లో నేరానికి సంబంధించి ఆయనను, ఆయన అనుచరులు ఆరుగురిని జుడిషియల్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్ కోర్టు, అలంపూర్‌లో హాజరుపరచేందుకు కర్నూలు సబ్-జైల్ నుంచి 6-9-1985 వ తేదీన తీసుకొని రావడము జరిగింది. అలంపూర్ మేజిస్ట్రేట్ కోర్టులో అలీ సాహెబ్‌ను, ఆయన అనుచరులను హాజరుపరచి – మరల వారిని కర్నూలు సబ్-జైల్‌కు వాపసు తీసుకు వెళ్ళడానికి సాయుధ రిజర్వ్ పోలీసులు అలంపూర్ బస్ స్టాండుకి తీసుకువచ్చారు. మధ్యాహ్నము సుమారు 12-30 గంటలకు బస్ స్టాండ్‌కి వచ్చివున్న సమయములో, కొందరు దుండగులు రెండు నాటు బాంబులను అలీ సాహెబ్‌పై విసిరారు. వాటి మూలంగా ఆయన పొట్టలో తీవ్రమైన గాయాలు తగిలాయి. ఆ సమయములోనే ఆ దారిన వెళుతున్న కోమటి వెంకట్రాములు అనే 9 సంవత్సరాల బాలునికి దెబ్బలు తగిలాయి. అట్లానే – మా ఆరమ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ వేణుగోపాలాచారికి దెబ్బలు తగిలాయి. వీరందరినీ చికిత్స కోసము తీసుకు వెళ్ళడము జరిగింది. ఐపిసి 307 సెక్షను క్రింద అలంపూర్ పోలీసు స్టేషనులో కేసు రిజిస్టర్ చేయడము జరిగింది. తరువాత కర్నూలు త్రీ టౌను పోలీసు స్టేషనులో – స్టేషను హవుసు ఆఫీసరు అలీ సాహెబ్ మరణ వాంగ్మూలము తీసుకోవడము జరిగింది. ప్రేలుడు పదార్థాల క్రింద 3, 5 సెక్షన్ క్రింద 329/85 గా కేసుకూడా రిజిష్టరు చేశారు. తరువాత యీ కేసును అలంపూర్ పోలీసు స్టేషన్‌కి బదలీ చేశారు. అక్కడ పోలీసు స్టేషనులో 119/85 లో దీనిని నమోదు చేయడము జరిగింది. ఈ అలీ సాహెబ్ 9-9-1985 న 7-20 గంటలకు కర్నూలు జనరల్ హాస్పిటల్‌లో చనిపోయారు. దానిని 302 సెక్షను క్రింద రిజిస్టర్ చేయడము జరిగింది. గాయాలు తగిలిన కోమటి వెంకట్రాములు కోలుకోవడము జరిగింది. అలీ సాహెబ్ తన మరణ వాంగ్మూలములో – బైరాంపల్లికి చెందిన రామచంద్రనాయుడు, అలంపూర్‌కి చెందిన సైకత్ అలి, కంటి శేషన్న తనపైన జరిగిన దానికి కారకులని చెప్పడము జరిగింది. కేసు దర్యాప్తులో వుంది. ఈ కేసుకి సంబంధించిన నిందితులను అరెస్టు చేయడము కోసము ఒక ప్రత్యేక దళాన్ని యేర్పాటు చేయడము జరిగింది. ఈ అలీ సాహెబ్ గురించి యిందాక రవీంద్రనాథ్ రెడ్డిగారు చెప్పారు. ఆయన పేరుమోసిన ఖూనీకోరు. ఆయన మహబూబ్‌నగర్,

Re: Murder of Sri Ali Saheb in Police custody by hurling bombs on him in Alampur town of Mahaboobnagar district on 8th September, 1985

కర్నూలు జిల్లాలలో జరిగిన అనేక ఖూనీ కేసులలో. అదే రకముగా బలవంతముగా డబ్బులు గుంజిన కేసులలో, ప్రేలుడు కేసులతో సంబంధాలు వున్నాయి. ఆయనకు అనేకమంది ప్రత్యర్థులు మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాలలో వున్నారు. మీకు తెలిసిన విషయమే. కోర్టులో హాజరుపరచడానికి, ఆరుగురు కర్నూలు జిల్లా ఆరమ్డ్ పోలీసులు తీసుకువచ్చి, తరువాత తిరిగి తీసుకు వెళ్ళడానికి బస్ స్టాండుకు తీసుకువచ్చి చేస్తున్న ప్రయత్నములో — దుండగులు ఆ రోజున యితనిని కోర్టులో హాజరుపరుస్తారు పోలీసులు అని తెలుసుకొని బస్ స్టాండులో ప్లానుడుగా వేసినటువంటిది.

దీనిని చూసే అదుపు చేసే పరిస్థితి సంభవం అంటే ఎదుటివారు ఏమి చేస్తారో అనేటువంటిది ఊహించుటకు కష్టతరమైనది. అక్కడ చేసినదానికి నిందితుల జాడ తెలుసుకొని అరెస్టు చేయడానికి తీవ్రమైన ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది కేవలము కర్నూలు సబ్ జైల్ నుంచి తీసుకువచ్చిన పరిస్థితి. దానిని సరి కంప్లీట్‌గా మహబూబ్ నగర్ పోలీసు యంత్రాంగాన్ని అక్కడి ఎస్ పి ని సస్పెండ్ చేయాలని, ఇతర విషయాలను గౌరవ సభ్యులు ప్రస్తావించారు. అది దీనికి అసంబద్ధమని నేను భావిస్తున్నాను. అలీ సాహెబ్ హత్యకు సంబంధించిన నిందితుల జాడ తెలుసుకోవడము కోసము మహబూబ్ నగర్ జిల్లా ఎస్ పి గారికి ఆదేశకంగా ఇతర జిల్లాల వారికి ఆదేశాలు ఇవ్వడము జరిగింది. నిందితులను వెంటనే అరెస్టు చేయమని ఆదేశాలు ఇచ్చాము. దీనిపైన ప్రత్యేకమైన దళాలను యేర్పాటుచేస్తూ వున్నాము. ఈ అలీసాహెబ్‌కు కొన్ని పంచల నేరాలతో సంబంధము వుంది కనుక అనేక మంది ప్రత్యర్థులు వున్నారు సమయము కోసము వేచియున్నారు పోలీసు కస్టడీలో వున్నప్పటికైనా హత్య చేయాలనే కృత నిశ్చయముతో అతనిని ఇలా చేయడము జరిగింది. ఇంతకు రవీంద్రరెడ్డిగారు ఆయన చచ్చిపోయిన సందర్భములో ప్రజలు పండుగలు ఆ రెండు జిల్లాలలో చేసుకున్నారని చెప్పారు. అతడు పేరుమోసిన [illegible] అయిన బయటకు వస్తే ఇంకా ప్రమాదాలు జరుగుతాయని ఆయన ప్రత్యర్థులు వేచివుండి హత్యను ప్రణాళిక చేయడము జరిగింది. అయినా నిందితులను పట్టుకోడానికి తీవ్రమైన కృషి చేస్తున్నామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్) :- మన మంత్రిగారు మాట్లాడుతూ సభ్యులు మహబూబ్‌నగర్ పోలీసు విషయాల గురించి మాట్లాడారు ఇది మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించినది కాదు, కర్నూలు జిల్లా పోలీసులకు సంబంధించినది అన్నారు. కర్నూలు జిల్లా పోలీసులకు సెపరేటు హోమ్ మినిస్టర్ వున్నారా, నాకు అర్థము కాదు.

ఏ పోలీసు అయినా కూడా పేరుమోసిన నేరస్థుడిని, అందులో మంత్రిగారే స్వయముగా చెబుతున్నారు అతడు పేరుమోసిన నేరస్థుడని అతనిని చంపటానికి ప్రయత్నము చేస్తున్నారని, అటువంటి వ్యక్తిని బేడీలువేసి, పట్టపగలు నడిబజారులో నిలబెడితే జరిగేది అదే. యెందుకు వ్యాన్‌లో తీసుకురాలేదు ? అలీసాహెబ్‌కానీ మరెవరయినా కానీ ఈ రకముగా జరిగే అవకాశము వుంటుంది. నాలుగు సంవత్సరాల క్రితము గద్వాల పోలీసు స్టేషన్ పరిధిలో వున్న నిందితులు కొందరిమీద కొంతమంది దుండగులుపడి దారుణముగా

ముగ్గురిని హత్యచేశారు. ఆరకంగా జరిగినాకూడా ఇంత నిర్లక్ష్యంగా వుంటే పోలీసువారికి చెడ్డపేరు రాదా ? యెందుకు జాగ్రత్త తీసుకోలేదనేది ముఖ్యమైనది. వారము రోజులనుంచి మహబూబ్‌నగర్‌లో కొన్ని సంఘటనలు చూస్తున్నాము ఒక పోలీసు స్టేషను క్వార్టర్సులో ఒక లేడీని హత్యచేస్తే కేసుకూడా లేకుండా చేశారు. హెడ్ కానిస్టేబుల్ చేశారనే రూమర్ వుంది. అదేవిధంగా మరొకచోట ఒక స్త్రీ తనసొమ్ము పోయిందని కంప్లయింట్ చేస్తే ఒక కానిస్టేబుల్‌ని విచారణకుగాను పంపారు ఆమె యెంతో సంతోషపడి పోలీసులకి కోడికోసి విందుచేసి, సారాయిపోస్తే ఆవిడనే పట్టుకున్నారు. ఈ రకంగా వుంది. యెందుకు ఈ రకంగా నెగ్లెక్టు చేశారు. సుప్రీం కోర్టులో కృష్ణయ్యర్‌గారు ఒక తీర్పునిచ్చారు నేరము ఋజువుకాకుండా బేడీలువేసి కోర్టుకు హాజరుపరచరాదన్నారు. అత్యున్నత న్యాయస్థానము ఆరకంగా తీర్పుఇచ్చినా యెందుకు బేడీలు వేస్తున్నారు ? కోర్టుకు తెస్తున్నారు ? ఆరకంగా బేడీలు వేయకుండా 15 మంది పోలీసు ఎస్కార్టుతోనయినా వ్యాన్‌లో తీసుకురావాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా యెవరైనాకానీ నేరము ఋజువుకాకుండా నేరస్థుడుకాడు. ఈరకంగా జరిగితే ఇంకా యెన్నో జరిగే అవకాశము వుంటుంది. పగలు అందరికీ వుంటాయి. కనుక హోమ్‌మంత్రిగారు పోలీసు డిపార్టుమెంటుకి ఆ శాంక్షనిచ్చి, ఇకముందు బేడీలు వేయకుండా, వ్యాన్‌లో తీసుకువచ్చే యేర్పాటు చేయాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చంద్రశేఖర్‌గారు చేసిన సూచనలతో ఏకీభవిస్తున్నాను. ఆయనను ప్రత్యేకంగా వ్యాన్‌లో తీసుకువస్తే బాగుండేది. ఆరకంగా కాకుండా బస్సులో 6 కాన్‌స్టేబుల్స్ సహకారంతో తీసుకురావడమైనది. ఇంత మంది ప్రత్యర్థులున్నప్పుడు ప్రత్యేకంగా వ్యాన్‌లోతెస్తే బాగుండేది ఇక బేడీలు వేసిన విషయము గురించి అలీసాహెబ్ పాత నేరస్థుడు. యెన్నో నేరాలతో సంబంధము వున్న వాడు. కనుకనే ఆరకంగా జరిగింది. అసలు విషయాన్ని వదలిపెట్టి మహబూబ్‌నగర్ సూపరింటెండెంటుమీద పడుతుంటే సంబంధము లేదని చెప్పాను. కానీ నేను ఈరాష్ట్రము మొత్తమునకే హోమ్ మంత్రిని, పోలీసులందరికీ మంత్రినే. ఏఒక్కరికో, కొంతమందికో సంబంధించిన వాడిని కాదు. ఇకముందు అటువంటివి జరగకుండా జాగ్రత్త పడతాను. ప్రొసీజర్ విషయములో జాగ్రత్త వహిస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రనాధ్‌రెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు హత్య కర్యాలు పోలీసు స్టేషనుకు సంబంధించినది, వారి ద్వారానే కోర్టుకు రాబడిస్తున్నారు. ఈ సంఘటన బస్ స్టాండులో జరిగింది. బస్ స్టాండుకి, పోలీసు స్టేషనుకి 10 గజాల దూరము మాత్రమే వుంది. ఈ సంఘటన జరిగిన సమయములో అలంపూర్ పోలీసులు ప్రేక్షకులవలె చూస్తూ నిలబడ్డారు కానీ, ఏ చర్యా తీసుకోలేదు. మహబూబ్‌నగర్ పోలీసులకి బాధ్యత వుందా లేదా ? దుండగులు బాంబువేసి పారిపోతుంటే, ఏ చర్యా తీసుకోలేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- విషయము తెలుసుకుని వివరాలు పరిశీలించి తెలుసు కుంటాను.

Re: Murder of Sri Ali Saheb in Police custody by hurling bombs on him in Alampur town of Mahaboobnagar district on 8th September, 1985

శ్రీ బి. బాల్‌రెడ్డి :- అధ్యక్షా, హోమ్‌శాఖ మంత్రిగారు అలీ సాహెబ్ విషయము చెప్పారు. ఒక గజదొంగను మామూలు ఆర్మ్‌డ్ పోలీసులతో, వ్యాన్‌లో తెచ్చే బాధ్యత వున్నా, ఆ రకముగా తేకుండా, ఎందుకు బస్సులో తెచ్చారు? కారణము యేమిటి? ఆ గజదొంగ పోలీసులతో లాలూచీపడి, వారికి 75 శాతము వాటా యిస్తూ వచ్చాడు. మహబూబునగర్ విషయము యెందుకు తీసుకువస్తారని మంత్రిగారంటున్నారు. కానీ, అక్కడవుండే ఎస్.పి., డి ఎస్.పి, సర్కిల్, పోలీసు సిబ్బందికి కానీ అలీ సాహెబ్‌తో లాలూచీలున్నాయి. బిజినెస్ వుంది. అవి బయటపడతాయని భయముతో పోలీసులే మారువేషముతో హత్యచేశారని అనుమానము వుంది. అధ్యక్షా, తమరు మహబూబునగర్ వాస్తవ్యులు. అన్ని విషయాలూ తెలుసు. పోలీసువారు దొంగల వెనుకవుండి, ఏ రకముగా మంచివారిని చిత్రహింసలు పెడుతున్నారో — దానిని ఆపడము కర్తవ్యము. అమన గల్లులో ఒక స్త్రీ వుంది...

చైర్మన్ :- ఆ విషయము యిక్కడ సంబంధము లేదు.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి :- అధ్యక్షా, చేర్యాలలో ఒక గజదొంగకు పోలీసులతో ఇన్వాల్వ్‌మెంటు వుంది ఆరుగురు పోలీసులుంచే, పోలీసు స్టేషనులో వుండేవారు అతనిపై బాంబులు వేశారు. ఏ రకముగా జరిగిందో తెలుసుకొనవలసిన బాధ్యత, రక్షణ కల్పించవలసిన బాధ్యత పోలీసులకు లేదా? అలీ సాహెబ్‌కానీ, ఎవరైనాకానీ ఆ రకముగా ప్రవర్తించిన పోలీసులపైన వెంటనే చర్య తీసుకున్నారా? వెంటనే సస్పెండ్ చేయాలి. దొంగ అయినాకానీ పోలీసు కస్టడిలోవుండే వ్యక్తిని కాపాడవలసిన బాధ్యత పోలీసులకి వుంది. అటువంటి పోలీసులు నిర్లక్ష్యముతో ప్రవర్తిస్తే, ఆ ఆరుగురు పోలీసులని వెంటనే సస్పెండు చేయాలి. ఇకముందు యీ రకమైన సంఘటనలు జరగకుండా చూడాలని కోరుతున్నాను

డా॥ ఎ. బాలకృష్ణయ్య (వనపర్తి) :- అధ్యక్షా, ఈ అలీసాహెబ్ పేరుగాంచిన నేరస్థుడు. యెన్నో హత్యలు చేశాడు. దానిగురించి తీవ్ర అందోళన వుంది. కానీ ప్రభుత్వ కస్టడీలో వున్నప్పుడు, ఇంత దారుణముగా హత్య కావించబడడము శోచనీయమైనది, గర్హించదగినది. ఈ సంఘటన ప్రప్రథమముగా జరగలేదు. బాంబులు వేయడము చాలా సార్లు అయింది. హోమ్ మంత్రిగారు బాంబులను పూర్తిగా నిర్మూలిస్తామని అన్నారు. ఇవి కర్నూలునుంచి ఇంపోర్ట్ అవుతున్నాయా? వనపర్తి తాలూకాలో నాగమ్మత్యము అనే సర్పంచిని నడిబజారులో బాంబులువేసి చంపడము జరిగింది. ఇంతవరకూ కేసు తేలలేదు. నిందితులు నిర్ణయము కాలేదు. ఈమధ్యనే రెండు పార్టీల మధ్య ఘర్షణ జరిగి బాంబు పేలుడు జరిగింది

గద్వాలలో మారణాయుధాలు దొరికాయన్నారు. మేము చాలా సంతోషించాము...

చైర్మన్ :- తాము మాట్లాడదలచుకుంటే అలంపూర్ విషయము మాట్లాడండి. మిగిలినవాటికి నేను పర్మిషన్ ఇవ్వడములేదు.

శ్రీ బి. హనుమంతు (పాలేర్) :- ఎవరూ పుట్టుకతో దొంగలుకారు. పరిస్థితుల బట్టి దొంగలు అవుతూవుంటారు. అలీగారు మర్డరర్, గజదొంగ అంటున్నారు. అయన గజదొంగగా మారటానికి పోలీసులు ఎంత దోహదపడ్డారో మంత్రిగారు తెలియచేయాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- అధ్యక్షా, సభ్యులు చెప్పిందంతా విన్నాను. కర్నూలు సబ్‌జైలునుంచి తీసుకువచ్చి అలంపూర్ కోర్టుకువచ్చి తీసుకువెడుతుంటే బస్‌స్టాండ్‌లో ఇది జరిగింది. అతని ప్రత్యర్థులు చేశారు, దానిపై పోలీసులు గట్టి గాలింపుచర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేక దళాలను యేర్పాటు చేశాము. నిందితులను తప్పక అరెస్టు చేస్తాము.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి :- అలంపూర్ కార్నర్‌లో వున్నది. పదివేల జనాభా గలది. ఒకవైపు తుంగభద్ర వుంది. అక్కడ వెహికిల్స్ దొరకవు. కనీసము సైకిలు కూడా దొరకదు. కన్వేయన్స్ వుండదు. మర్డర్ అయిన వెంటనే గాలింపు చర్య మొదలు పెడితే — ఎక్కువ దూరము వెళ్ళి వుండలేరు, దొరికివుండేవారు. పోలీసులు వారి వెంట పడివుంటే అరగంటలో దొరికేవారు. పోలీసుల నిర్లక్ష్యమువల్లనే దోషులను పట్టుకోలేక పోయారు. ఇది పోలీసుల నిర్లక్ష్యమనే చెప్పాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- అధ్యక్షా, చర్యలు తీసుకుంటామని చెప్పాను.

Re: Misappropriation of Scheduled Caste Corporation Funds by the officials in Adilabad District.

శ్రీ ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్) :- అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లాలో హరిజనుల అభివృద్ధికై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి త్రవ్వించే 5 వేల సేద్యపు బావుల విషయములో దాదాపు 2 కోట్ల రూపాయలు దుర్వినియోగము కావడము విచారకరము. హరిజనులకు పూర్తి సబ్సిడీలో సేద్యపు బావులు నిర్మించి యివ్వాలని, ఒక్కొక్క బావికి 15,000 రూపాయలు సబ్సిడీ యివ్వాలని, అక్కడి జిల్లా కలెక్టరు సంకల్పించారు. ఈ పథకము ఎస్.సి. కార్పొరేషన్‌చే చేపట్టబడింది. రు॥ 50 లక్షల బడ్జెటుగల యీ కార్పొరేషన్ ఐదున్నర కోట్ల పథకాన్ని చేపట్టటము సాహసమైన చర్య. జిల్లా కలెక్టరు రెవెన్యూ శాఖకు 4 వేల బావులు, పంచాయతీరాజ్ శాఖకు వేయి బావులు కేటాయించి — కేవలము మూడు నెలల కాలములో పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ బావులను తనిఖీ చేయడము ఎస్.సి. కార్పొరేషన్ అధికారుల పని. జాయింట్ కలెక్టరైన శర్మగారు ఆర్.ఎల్.సి.బి. స్కీము క్రింద ఫండ్స్ తీసుకురావడమువల్ల, హరిజన కార్పొరేషన్ బడ్జెటు, వెనుకబడిన కులాల అభివృద్ధికి కేటాయించిన బడ్జెటు మొత్తము — ఈ డబ్బంతా ఎస్.సి. కార్పొరేషన్‌కు కేటాయించారు ఇది డబ్బు సంపాదించుకునే అధికారులకు వరప్రసాదము అయింది. గతములో వ్యవసాయాభివృద్ధి బ్యాంకులు చేపట్టిన బావుల నిర్మాణ పథకము క్రింద సగములో విడిచిపెట్టిన బావులను పూర్తిచేసి, వాటిని క్రొత్తగా నిర్మించినట్లుగా లెక్కలు వ్రాశారు. క్రొత్త బావులకు ఎనిమిది నుండి పదివేల రూపాయల వరకు ఖర్చు అయితే, పదిహేనువేలు ఖర్చు అయినట్లు లెక్కలు వ్రాశారు అధికారులు యెవరైనా వస్తే, చూస్తారనే ఉద్దేశ్యముతో రోడ్డు ప్రక్కనవుండే బావులకు ఒక్కొక్క బావికి 20 నుండి 25 వేల

వరకూ కంట్రాక్టర్లకు యిచ్చి త్రవ్వించారు. బావుల త్రవ్వకానికి సంబంధించి ఆదిలాబాద్ జిల్లాలో బోథ్, సిరిపూర్ కాగజ్ నగర్, చెన్నూరు, ఆదిలాబాద్ తాలూకాలలో అక్రమాలు జరిగాయి. కదెర్ల, రాయ్‌దురి గ్రామాలలో 40 పాత బావులను లెక్కలో చూపించారు. సిరిపూర్ కాగజ్ నగర్‌లో హరిజనులు కానివారికి 40 మంది వరకు కూడా యిచ్చారు. వాణిజ్యమంత్రి అశోకగజపతిరాజుగారు అక్కడకు వచ్చినప్పుడు – చెన్నూరులో ఒక్క బావిలో డ్రమ్ములతో నీరుపోసి బావిని త్రవ్వినట్లు చూపారు. బోథ్ నియోజకవర్గములో అక్కడ భూమిలో రాళ్ళు వచ్చాయనీ, ఏడెనిమిదిసార్లు ప్రేలుడు పదార్థాలు వాడవలసి వచ్చిందనీ దొంగ లెక్కలు వ్రాసి డబ్బు సంపాదించారు. ప్రైవేటు వ్యక్తులు 350 రూపాయలకు చేసే పనికి, 650 రూపాయల చొప్పున లెక్కలు వ్రాసి, రెవెన్యూ అధికారులు ఆ డబ్బు తీసుకున్నారు. ఇసుకకు, మేస్త్రీలకు రెట్టింపు రేటువేసి యిచ్చారు.

కలర్ ఫోటోలు తీసి పై అధికారులను ప్రసన్నము చేయడానికి పూనుకున్నారు. ఫోటోలలోకూడా పర్సంటేజ్ తీసుకున్నారు. హరిజనులకు కేటాయించిన బావులు హరిజనులకు రావడములేదు, నిధులు దుర్వినియోగము చేస్తున్నారు అని ఉదయం దినపత్రిక కరస్పాండెంట్ కృష్ణయ్యర్‌గారు వ్రాస్తే వారిపై కక్షసాధింపు చర్యలు తీసుకుంటున్నారు అక్కడి విలేఖరులు హరిజనుల జాబితా ఇవ్వవలసిందిగా అడిగితే అక్కడి కలెక్టరుగాని, యూథర్‌గారుకాని ఇప్పటివరకూ ఆజాబితా ఇవ్వలేదు ముఖ్యమంత్రిగారు యేపని అయినా జిల్లా ప్లానింగుబోర్డు అనుమతి లేనిదే తీసుకోటానికి వీలులేదని చెప్పారు. ఈ బావులకు మాత్రము జిల్లా ప్లానింగుబోర్డు ఎప్రూవల్ తీసుకోలేదు. పాత బావులనే మరమ్మత్తుచేసి కొత్త బావులుగా చూపించారు తక్కువ ఖర్చుపెట్టి యెక్కువ ఖర్చు పెట్టినట్లుగా లెక్కలు వ్రాస్తున్నారు బెనిఫిషరీస్‌కు బుక్ ఇచ్చి స్టేజీలవారిగా బేస్‌మెంట్ వరకూ ఇంత అని, రాయి కట్టటానికి ఇంత అని డబ్బు ఇచ్చినట్లుగా వారితో లాలోచిపడి, మోసముచేసి లెక్కలు వ్రాశారు. ఒక్కొక్క బావికి రు॥ 8, 10 వేలకు మించి కానప్పుడు ఒక్కొక్క బావికి రు॥ 15 వేలు అయినట్లు లెక్కలు వ్రాశారు. దీనికొరకు కలెక్టరు నలుగురు సూపర్‌వైజర్లను ఎప్పాయింట్ చేశారు. వారికి ఒక్కొక్కరికి 1,200 రూపాయల జీతము మాత్రమే కాక టి.ఎ, డి ఎ. కూడా వేరే ఇస్తున్నారు. సూపర్‌వైజర్ల నియామకములో కూడా అవకతవకలు జరిగాయి. పేపర్లలో ఎడ్వర్‌టైజ్‌మెంట్ ఇవ్వలేదు. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ నుండి తీసుకోలేదు. వీరి నియామకములో 25 వేల నుండి 30 వేల వరకూ వారినుండి కలెక్టరుకాని, అధికారులుకాని తీసుకోవడము జరిగింది. అంతేకాదు, ఆజిల్లాలో వందమంది హరిజన నిరుద్యోగులకు లారీ బెనిఫిట్ స్కీమును ప్రవేశపెట్టారు. దానిలో దాదాపు కోటి రూపాయలు వ్యయము చేసినట్లు తెలుస్తోంది. వివిధ లారీ కంపెనీల యజమానులతో లాలూచి పడటము జరిగింది. స్పెషల్ ట్రయినింగు ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాము సేకప్ చేయటానికి రు॥ 20 లక్షలు ఎలాట్ చేశారు. ఎస్ సి ల పేరుచెప్పి ఆ నిధులను దుర్వినియోగము చేయడము జరిగింది. ఆదిలాబాద్, బోథ్, మధోల్ తాలూకాలలో పౌల్ట్రి ప్రాజెక్టులు పెట్టి పొన్నేరు గ్రామములో 30 యూనిట్స్ పెట్టి ఒక్కొక్క యూనిట్‌కు 3 లక్షల రూపాయల చొప్పున కేటాయించారు. కాని ఇంతవరకూ ఫైనల్‌లిస్టు ప్రకటించ

లేదు. పంచాయతీరాజ్ కమీషనర్ శ్రీ ఎ.వి.ఎస్. రెడ్డిగారు యీ గ్రామానికి వెళ్ళినప్పుడు 30 మంది బెనిఫిషరీస్‌లో ఒక్కరినికూడా చూపలేకపోయారు. పొలాలలో వున్నారనీ, ఏదో పనిపై యెక్కడికో వెళ్ళారని చెప్పారు. జిల్లా కలెక్టరు, ఎస్.సి. కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కుమ్మక్కయి అవినీతి పనులు చేశారు. ప్రెస్ కరెస్పాండెంట్ కృష్ణయ్యర్‌గారిని కష్టనష్టాలకు గురిచేస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యము చూపించారు. అందుకు నిరసనగా అక్కడవున్న నాల్గవ తరగతి ఉద్యోగులు ధర్నా జరిపారు. అక్కడి అధికారులు ఆ జిల్లాలోని శాసన సభ్యులను, నాన్-అఫిషియల్స్‌ను సంప్రదించకుండా పనిచేస్తూ మోనోపలి చేస్తున్నారు. ఎక్సైజుకు సంబంధించికూడా సింగిల్ టెండర్‌ను ఫైనలైజు చేయడము జరిగింది...... బెల్.

కనుక అధ్యక్షా, వీటిపై విచారణ జరపాలనీ, యాధర్‌ను ట్రాన్స్‌ఫర్ చేయాలనీ కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :- అధ్యక్షా, వెనుకబడిన ప్రాంతాలలోని పేదల కోసము — అటు కేంద్రముకానీ, ఇటు రాష్ట్రముకానీ మంచి కార్యక్రమము చేపట్టినప్పుడల్లా అధికారులకు కన్నుల పండుగగా, ఆనందముగా వుంటున్నది. ఆదిలాబాద్‌లో హరిజనులకు సేద్యపు అవసరాలు తీర్చడము కోసము 6 కోట్ల రూపాయలతో బావులు త్రవ్వించాలనే కార్యక్రమము చేపట్టటము జరిగింది. కాని దానిలోని కుంభకోణాలు చూస్తే, ఖర్చు పెడుతున్న డబ్బు పేదలకు పోతున్నదా, అధికారుల - మధ్యదళారీల చేతుల్లోకి పోతున్నదా అని చూస్తే — దీనిపై ప్రభుత్వము విచారణ జరపవలసిన అవసరము వుందని మనవిచేస్తున్నాను.

ఆదిలాబాద్ జిల్లాలో 6 కోట్ల రూపాయలతో హరిజనుల కోసము బావుల త్రవ్వకము పథకము రూపొందిస్తే — ఎస్.సి. కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కానీ, కలెక్టర్ కానీ — వారి పర్యవేక్షణలో జరిగిన పనులలో యెన్నో అవకతవకలు జరిగినట్లు వెలుగులోకి వస్తున్నాయి. గతములో త్రవ్విన బావులనే, కొత్తగా త్రవ్వి డబ్బు ఖర్చుచేసినట్లుగా లెక్కలు వ్రాసినట్లు వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. రోడ్డు ప్రక్కనగల బావులను సక్రమముగాచేసి, గ్రామాలలో లోతట్టుగావున్న బావులకు 6, 7 వేలు మాత్రమే ఖర్చు పెట్టి; 15 వేలు డ్రా చేసినట్లు తెలుస్తున్నది. గోదావరి తీరప్రాంతాలలో ఘనాపూర్, లక్సెట్టిపేట, మధోల్, చెన్నూరు ప్రాంతాలలో — అసలైన బాధితులున్నచోట త్రవ్వకుండా — అగ్ర కులాలవారు వున్నచోట బావులు త్రవ్వినట్లు, ఒక కుటుంబములోనే యిద్దరు-ముగ్గురు బెన్‌ఫిషరీస్‌కు యిచ్చినట్లు — జూన్ 19 వ తేది మంత్రి రామారావు గారు, చీఫ్ విప్ నారాయణరావుగారు అక్కడ పర్యటించినప్పుడు. అక్కడి రైతులు చెప్పారు. ఆ పిదప వారికి యివ్వవలసిన డబ్బు యివ్వకపోగా, మీరు మంత్రికి చెప్పుకున్నారుకదా, కాబట్టి డబ్బు యివ్వము అని చెప్పారు అధికారులు. ఆ పత్రికా ప్రకటన కూడా తమకు అందజేస్తున్నాను. కోట్ల రూపాయలను దుర్వినియోగము చేసిన అధికారులను సస్పెండు చేయాలనీ, ట్రాన్స్‌ఫర్‌చేయాలనీ, దీనిపై పూర్తిగా విచారణ జరపటానికి

ఒక హౌసు కమిటీని వేయాలని కోరుతున్నాను. ప్రకాశం జిల్లాలోకూడా యిటువంటి అవకతవకలు జరిగాయి కనుక మొత్తము యీ విషయాలను విచారించటానికి హౌసు కమిటీ వేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి. రామచంద్రారెడ్డి :- అధ్యక్షా, అదిలాబాద్ జిల్లాలో ఏప్రియల్‌మాసములో 5 వేల బావుల ప్రత్యేకము కార్యక్రమము తీసుకోవడము జరిగింది. దానివల్ల ఆ జిల్లాలోని బడుగువర్గాలవారు, హరిజనులు చాలా సంతోషించారు. 1980 లో ఇంద్రవెల్లి సంఘటన జరిగిన తరువాత గోండులకు తప్ప మిగిలిన వారికి ఇటువంటి కార్యక్రమాలు దొరకడము లేదనే ఆహోహ, అసంతృప్తి, ఆవేదన హరిజనులలో పెరుగుతున్నదనే దృక్పథమువల్ల ఈ ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, డబ్బు తీసుకువచ్చి 5 వేల బావుల కార్యక్రమాన్ని తీసుకోవడము జరిగింది. అది ఆదిలాబాదుజిల్లాకు గర్వకారణము. 11-8-85వ తేదీ ఉదయము దినపత్రికలో ఆదిలాబాదు జిల్లాలో బావుల కార్యక్రమము తీసుకోబడింది. అందులో అధికారులు, అనధికారులు 2 కోట్ల రూపాయలు స్వాహాచేశారు అన్న వార్త వచ్చింది. ప్రభుత్వమువారు, కలెక్టరు ఇచ్చిన లెక్కలద్వారా 3 కోట్ల 24 లక్షల రూపాయలు ఖర్చుఅయినవి గ్లాకుమ. సమితులకు 800 బావులు ఇచ్చారు వారు వాటిని పూర్తి చేశారు. దీనికి వారికి రు॥ 65 లక్షలు ఇవ్వటము జరిగిందని చెప్పారు. పేపరులో వచ్చిన లెక్కలబట్టి ప్రభుత్వము ఎస్ సి కార్పొరేషన్‌కు రు॥ 7 కోట్లు ఇస్తే బావులక్రింద రు॥ 5 కోట్లు ఖర్చుపెట్టి మిగిలిన రు॥ 2 కోట్లు అధికారులు, అనధికారులు మింగారని తెలుస్తోంది. ఈ ప్రకటన చూసిన తరువాత నేను పాత నిబంధన 329 క్రింద ఒక నోటీసు ఇస్తే అది దురదృష్టవశాత్తూ ఎన్ ఎన్ క్యూ 51 క్రింద మారింది. ఎలా మారిందో నాకు తెలియదు. నాకు నియోజకవర్గములో పని వుండటమువల్ల పదవ తేదీన వచ్చి ఆ ప్రశ్నను పోస్టుపోన్ చేయవలసిందని మంత్రిగారిని కోరడము జరిగింది. ఇక్కడ రెండు విషయాలు ఆలోచించవలసి వుంది. ఆదిలాబాద్ జిల్లాలో అధికారులుకాని, అనధికారులుకాని డబ్బు తింటే ప్రభుత్వము యేమి చర్యలు తీసుకుంది అని అడుగుతారు, మాపైకూడ నింద వస్తుంది కనుక దీనిపై జ్యూడిషియల్ ఎంక్వయిరికానీ, హౌస్ కమిటీకాని వేయాలని లేదా సీనియర్‌మోస్ట్ అధికారిచే విచారణ జరిపించి భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా తగు జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. పేపర్‌లో వచ్చిన వార్తలు వాస్తవమే అయితే అందుకు సంబంధించిన అధికారులపై, ఇతరులపై చట్టప్రకారము కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. జనార్దన్ (చెన్నూరు) :- అధ్యక్షా, రాష్ట్రములో వెనుకబడినజిల్లా ఆదిలాబాద్ జిల్లా. ఇక్కడ హరిజనులు, గిరిజనుల కోసము బావుల నిర్మాణము కార్యక్రమాన్ని మంజూరు చేయడము జరిగింది. కాని ఈ నిధులను కలెక్టరు దుర్వినియోగముచేస్తూ బెనిఫిషరీస్‌కు డబ్బు ఇవ్వకుండా కంట్రాక్టర్లచే బావులు త్రవ్వించడము జరిగింది. తహసిల్దార్లకు ఇతర ఆఫీసర్లకు ఒక్కొక్క బావికి 11 వేలు మాత్రమే ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చి ఆ ప్రకారమే ఒక్కొక్క బెనిఫిషరీకి ఇచ్చినారని మనవిచేస్తున్నాను.

ఇకపోతే అక్కడ యెవరైతే బావుల యిన్స్పెక్షను చేస్తున్నారో, వారు టెక్నికల్ సూపర్వైజర్స్ కాకుండా — కలెక్టర్‌గారు తన యిష్టము వచ్చిన వ్యక్తులను నియమిస్తూ వారినుండి డైలీ రిపోర్ట్స్ తీసుకుంటూ, బావులు త్రవ్వుకునేవారికి ఆ ఫండ్స్‌ను ఉపయోగించకుండా కాంట్రాక్టర్స్‌ను, మధ్యదళారీలను పెట్టి చేస్తున్నారు. ఆ విధముగా బావుల కార్యక్రమము చేపట్టడము జరిగింది. దానివల్ల బెన్‌ఫిషరీస్‌కు డబ్బు పోవడము లేదు. అదిలాబాదు జిల్లాలో 5 వేల మంది హరిజనులు, గిరిజనులు డబ్బు లేకుండా నానా యిబ్బంది పడుతున్నారు. ఈ బావులు మూడునెలల్లో కావాలనే ఉద్దేశముతో జిల్లా కలెక్టర్ సమితికి కొన్ని, రెవెన్యూ డిపార్టుమెంటుకి కొన్ని కేటాయించారు. సమితి బావులు ఒక విధముగా వుంటున్నాయి. రెవిన్యూ డిపార్టుమెంటువి ఒక విధముగా వుంటున్నాయి. రెండూ ఒకే విధముగా వుండడము లేదు. ఇంతకుముందు గ్రామీణ బ్యాంకుల నుండి లోన్సు తీసుకొని కట్టిన బావుల్లో బండ కొట్టించి, 15 వేల రూపాయలు తీసుకోవడము జరుగుతున్నది. ఎన్నో రకాల అవకతవకలు జరుగుతున్నాయి కాబట్టి యీ విషయాలన్నింటిని హౌస్ కమిటీ ద్వారా అయినా, లేకపోతే సీనియర్ ఆఫీసరును వేసి అయినా ఎంక్వైరీ చేయిస్తే బాగుంటుంది. మొన్న అదిలాబాదులో ఎక్సైజు ఆక్షన్సు చేయడము జరిగింది కలెక్టర్‌గారు కొంతమంది ఎక్సైజు కాంట్రాక్టర్స్‌తో లాలూచీపడి అదిలాబాదులో సింగిల్ టెండర్‌తో యివ్వడము జరిగింది. ఒక్కొక్క బావికి బి డి ఓ, సమితి ప్రెసిడెంటు 500 రూపాయలు తీసుకొని యివ్వడము జరిగింది. కాబట్టి దానిమీద ఎంక్వైరీ చేయించి, సరైన న్యాయము చేయాలని మనవి చేస్తున్నాను. ముఖ్యమైనటువంటి విషయము. మొన్న కలెక్టరుగారు చెన్నూరు క్యాంప్ వెళ్ళినప్పుడు కొంతమంది కార్యకర్తలు పోయి బెన్‌ఫిషరీస్‌కు అన్యాయము జరుగుతుందని చెప్పుకుంటే, వారిని మెడపట్టి గెంటించడము జరిగింది. కలెక్టర్‌ను బదిలీచేసి, ఎంక్వైరీచేసి, సస్పెండు చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :- అధ్యక్షా, వెనుకబడిన హరిజన గిరిజన ప్రాంతము అయిన అదిలాబాదుజిల్లాలో జరిగిన యీ రెండు కోట్ల రూపాయల కుంభకోణము గురించి ప్రభుత్వము చూచిందా లేదా ? ఇది ఒక స్టేట్ ఇన్సిడెంటుగా పేపరులో వచ్చింది కాదు. 'బావుల త్రవ్వకము, అధికారుల అమ్యామ్యా' అని — అదిలాబాదు మే 24 నాడు — న్యూస్ పేపర్‌లో వచ్చింది. అకస్మాత్తుగా తనిఖీ, బయటపడ్డ అక్రమాలు అని — చెన్నూరు నుండి జూన్ 21 నాడు వచ్చింది. బావులు అధికారులకా, రైతుల లాభానికా అని ఉట్నూరు నుండి జూలై 8 నాడు వచ్చింది. బావుల త్రవ్వకములో మోసపోయిన రైతులు, కాగజ్‌నగర్ నుండి జూలై 25 నాడు వచ్చింది. బావుల నిర్మాణము — కుంభకోణ భాగోతము అని జూలై 28 నాడు వచ్చింది. అధికారులు వచ్చినా డబ్బు లేదు అని కాగజ్‌నగర్ నుండి ఆగస్టు 16 నాడు వచ్చింది. పేదల కొంపలు ముంచుతున్న బావుల విషయము అని భైంసా నుండి జూన్ 4 నాడు వచ్చింది. ఈనాడు, ఉదయం, ఆంధ్రభూమిలాంటి అనేక పత్రికలలో రెండు కోట్ల కుంభకోణము గురించి వచ్చింది. ఒక్కొక్క

బావికి రు॥ 15 వేల నుండి 25 వేలు ఎలాట్ అవుతుంది. కంప్లీటు సబ్సిడీ, పేద రైతులు యేమీ పెట్టుకోవలసిన అవసరము లేదు. రెవిన్యూ ఇనస్పెక్టరు పోయి సర్పంచుతో కుమ్మక్కయి, ఒక్కొక్క బావికి రెండు మూడు వేల రూపాయల వరకు కలెక్టు చేసిన ఉదంతాలు వున్నవి.

దీనిని పంచుకుంటున్న అధికారులు యెవరు అంటే – జిల్లా కలక్టరు ఎ. రామ లక్ష్మణ్‌గారు, యాఖర్ ఎస్ సి కార్పొరేషనుకు చెందినవారు, ఆర్ డి ఓ దామోదర రెడ్డిగారు, ఎ ఇ ఓ ముత్యం రెడ్డిగారు. యీ నలుగురు కొల్యూయిడ్ అయి వెనుకబడిన ప్రాంతాలకు అని యిస్తున్న లక్షల రూపాయల సబ్సిడీని బెనిఫిషరీస్‌కు అందకుండాచేస్తూ వారే కాజేస్తున్నారు – గిర్దావారులచేత కలక్ట్ చేయించి – సిర్పూరు సమితి అధ్యక్షులు శ్రీ ఎన్. బిక్షపతిగారు – ఆయన హరిజనుడు – యీ కుంభకోణము విషయములో – అధికారులు అక్కడ కుమ్మక్కయి లక్షల రూపాయలు కాజేస్తున్నారనీ, బీదవర్గాలవారికి ఆ డబ్బును రానివ్వటములేదని సత్యాగ్రహము చేశారు. అయినప్పటికీ దానిమీద ఏమీచర్య తీసుకోలేదు. ఈ బావులకొరకు మొత్తము ఏడున్నరకోట్ల రూపాయలు వెచ్చించారు. దానిలో కేవలము ఎస్ సి కార్పొరేషను డబ్బేకాదు, బి సి, ఎస్ టి కార్పొరేషన్స్ నుండి, ఆర్ ఎల్ జి పి క్రింద వున్నటువంటి డబ్బును ట్రాన్స్‌ఫర్‌చేసి వెచ్చించినట్లు తెలుస్తున్నది. కలక్టరుకు మిగతా అధికారులకు యీ పవరు ఎవరు యిచ్చారో తెలియదు. ఈ విధముగా అనేక గ్రామాల్లో రైతాంగానికి బావులకొరకు సక్రమంగా డబ్బు ఇవ్వకుండా, మొట్ట మొదట వారిని త్రవ్వుకోండి అనిచెప్పి తరువాత ఇవ్వని సంఘటనలుకూడ వున్నవి ఉదాహరణకు, మధోల్ తాలూకాలోని వాడేగాం అనే గ్రామములో బొజ్జు అనే అతనికి 15 వేల రూపాయలు ఇస్తాము మొదలు నీవు త్రవ్వుకో అని చెప్పి తరువాత ఒక పైసకూడ ఇవ్వలేదు అదేవిధముగా అక్కడవున్న దామోదరరెడ్డి అనే ఆర్ డి ఓ – పెద్దాపూర్ కాలనీలో 2,320 యకరాలు రీహాబిలిటేషన్ క్రింద రైతులకుఇస్తే – కొండాపురము రైతులను వారిమీదకు ఎగవేసి వారినుండి డబ్బు తీసుకొని యీ భూమిని వీరికి ఇచ్చే ప్రయత్నము చేస్తున్నాడు. దీనివల్ల అక్కడ లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం క్రియేట్ అయింది, 144 సెక్షను పెట్టారు. కేవలము అధికారులు చిన్న ఉద్యోగస్తులతో కొల్యూడ్ అయి బీద రైతాంగాన్ని నానా ఇబ్బందులు పెట్టి కోట్ల రూపాయలు కాజేస్తున్న కుంభకోణము విషయము ఇన్నిసార్లు పేపర్సులో వచ్చినా ప్రభుత్వానికి కన్పించడములేదా? సత్సంబంధమైన మంత్రిగారికి కన్పించడము లేదా అని అడుగుతున్నాను. కనీసము ఇప్పటికైనా యీ అధికారులు చేసిన కుంభకోణాలమీద దర్యాప్తు వేయడానికి జ్యూడిషియల్ ఎంక్వయిరీనికాని హౌస్ కమిటీని వేయాలని కోరుతున్నాను. ఎంక్వయిరీ చేసేముందు కలక్టరుగారిని ఆర్ డి ఓ గారిని, ఎస్ సి కార్పొరేషన్ మేనేజరుగారిని, ఎ ఇ ఓ గారిని ట్రాన్స్‌ఫర్‌చేస్తే – మేమందరము ఛాలెంజ్‌చేసి చెప్పగలము యీ కేసులో వున్న కుంభకోణము వివరాలు అని లోయర్ కేడరులో వున్న ప్రభుత్వ ఉద్యోగులు అంటున్నారు. సాక్ష్యము ఇవ్వడానికి సిద్ధంగావున్నారు. కాబట్టి వెంటనే జ్యూడిషియల్ ఎంక్వయిరీకాని లేక హౌస్ కమిటీకాని వేసి యీ కుంభకోణమును బయటపెట్టి బీదవర్గాలవారికి న్యాయము చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

Re: Misappropriation of Scheduled Caste Corporation Funds by the officials in Adilabad district

సాంఘిక సంక్షేమశాఖ మంత్రి (శ్రీమతి కె. ప్రతిభాభారతి) :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇచ్చినటువంటి నోటీసు ననుసరించి యీ రిపోర్టును కాల్ ఫర్ చేయడము జరిగింది. జనవరి 1985 లగాయితు ఆదిలాబాదు జిల్లాలో అనేక పథకాలక్రింద షెడ్యూల్డు కులాల లాభము కొరకు మొత్తము 3,881 సామూహిక నీటి పారుదల బావులను మంజూరు చేశారు. ప్రతి బావికొరకు అగు ఖర్చు 15 వేల రూపాయలుగా అంచనా వేయబడినది. మంజూరు అయిన మొత్తము బావులలో 681 బావులు ఫిబ్రవరి, మార్చిలలో 1984-85 సంవత్సరానికి నిర్ణయించబడిన లక్ష్యమునుండి త్రవ్వకము చేపట్టబడినది. ఈ పనులు చేపట్టడానికి ఆ జిల్లాలోని సమితి అభివృద్ధి అధికారులకు అప్పగించబడినది. మంజూరు అయిన 681 బావులలో ఇంతవరకు సమితి అభివృద్ధి అధికారులు 488 బావులను పూర్తిగావించారు. దానికై మొత్తము ఖర్చు 65 లక్షల రూపాయలు వ్యయపరిచారు. నిర్వహించిన ప్రతి బావికొరకు సగటున రు॥ 14,840 లు ఖర్చు అయినది. ఇది అంచనా వేసిన ఖర్చుకన్నా తక్కువ.

1985-86 సంవత్సరములో గ్రామీణ భూమి లేనివారి ఉపాధి కల్పనా గ్యారంటీ కార్యక్రమము క్రింద షెడ్యూల్డు తరగతుల లాభము కొరకు 3,200 సామూహిక నీటి పారుదల బావులకు అంచనా వేయబడిన రు॥ 4.80 కోట్లు మంజూరు కాబడినవి. ఈ బావుల త్రవ్వకము పనులను నిర్వర్తించడానికి రెవిన్యూ అధికారులకు అప్పగించబడినది. ఈ పథకము అమలుపరచడములో రెవిన్యూ డివిజను అధికారులు వారి డివిజనలో పూచీదారులుగా నిర్ణయింపబడిరి. 1985-86 సంవత్సరములో గ్రామీణ భూమి లేనివారి ఉపాధి కల్పనా గ్యారంటీ కార్యక్రమము క్రింద చేపట్టిన మొత్తము 3,200 బావులలో 2,647 బావులు ఇంతవరకు పూర్తికాబడినవి. వాటికి అయిన మొత్తము వ్యయము రు॥ 3.24 కోట్లు. ప్రతి ఒక బావి కొరకు దాదాపు సగటున రు॥ 12,000లు వ్యయము చేయడానికి అంచనా వేయబడినది. ఈ ఖర్చు ముందు అంచనా వేయబడిన రు॥ 15,000 ల కంటే చాలా తక్కువ.

3) సామూహిక నీటి పారుదల బావుల త్రవ్వకము పనుల మొత్తము నిర్వాహణ మేవిధమైన లోపమునకు తావు లేకుండా బాగా నిర్వహించబడినది. ఈ పని యుద్ధ ప్రాతిపదికపై చేపట్టడానికి నిర్ణయించబడి యీ బావులు అన్నీ వర్షాకాలము ప్రారంభము కాకముందే పూర్తిచేయడానికిగాను నిర్వహించబడినవి. లాభము పొందువారు యీ పనుల నిర్వాహణలో పూర్తిగా ప్రమేయము కలిగినవారు — విపరణసహితమైన లెక్కలు అన్ని అంశాల పనులకు నిర్వహించబడుతున్నది. లాభము పొందు ప్రతివారికి, వారికి చెల్లించబడిన పంపిణీతో కూడిన వాటి వివరణలు పొందుపరుస్తూ లెక్కల పుస్తకముకూడ ఇవ్వబడినది. దాని పర్యవసానముగా షెడ్యూల్డు కులాలవారి కొరకు నిర్ణయించబడిన మొత్తము 3,881 బావులలోను 3,085 బావులు ఇంతవరకు పూర్తికావించడం అయినది. 1984-85 మరియు 1985-86 సంవత్సరాలలో సామూహిక నీటి పారుదల బావుల త్రవ్వకము

పనుల కొరకు ఎస్ సి కార్పొరేషను, ఆదిలాబాదువారు మొత్తము రు॥ 3.89 కోట్లు వ్యయము చేశారు. ఈ మొత్తము అంచనా వేయబడిన రు॥ 4 63 కోట్ల కన్నా చాలా తక్కువ.

పైన చెప్పబడిన, జరిగిన సత్యములతో కూడిన వివరణ ప్రకారము ఎస్. సి. కార్పొరేషను, ఆదిలాబాదు అధికారులు రెండు కోట్ల రూపాయలు దుర్వినియోగము చేసారనే ఆరోపణ సరైనది కాదు. అటువంటి రిపోర్టు నాకు రావడము జరిగింది. ఈ నోటీసు వచ్చిన వెంటనే ఇన్‌ఫార్మేషను కాల్‌ఫర్ చేసాను. ఇప్పుడు గౌరవనీయులైన సభ్యులు ఆవేదన వ్యక్తము చేయడము జరిగింది. వారు కొన్ని ఆరోపణలుకూడా చేసారు. ఫ్రాడ్ జరిగిందని గౌరవ సభ్యులు తెలియజేస్తున్నారు. కనుక గౌరవ సభ్యుల ఆవేదనను దృష్టిలో వుంచుకొని, హౌసు కమిటీని వేయడానికి నిర్ణయించడము జరిగిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

Sri K. Vidyadhara Rao (Chintalapudi) :- I would like to make certain pertinent points. Hon'ble Minister has said that the amount spent was as per the estimate or a little below. Several members have raised doubts about the community wells said to have been sunk. The allegations include, that the works were entrusted to the Revenue Department, and the V. Os. were identifying the beneficiaries. Such of the beneficiaries have been identified by them, who did not have any piece of land, and it was shown as if amounts were given to them to sink the wells. These officers have been demanding illegal gratifications even from the genuine parties. After taking such 'premiums' only, amounts were being released. Such of those persons who did not posses any land, whether Government's or otherwise, were shown as beneficiaries. When there were no wells actually sunk, where is the question of providing electricity ? This is all a big fraud. Will the Minister get the impropriety examimed, and transfer and punish the officers responsible for this fraud ?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :- హౌస్ కమిటీ అప్పాయింటు చేశాము కనుక అది ఎంక్వయిరీ చేయడము జరుగుతుంది.

శ్రీ కె. విద్యాధరరావు :- హౌస్ కమిటీకాదు, నేను ఒక విషయము అడిగాను మీరు ఇన్ని నూతులు త్రవ్వుతున్నారు. ఆ నూతులనుంచి నీరు బైటను తీయడానికి ఏవి ఆలోచించారు ? రైతులకు యేరకమైన సౌకర్యము కలుగజేయాలని ఆలోచించారు. ప్రభుత్వము ఇన్ని నూతులకు విద్యుచ్ఛక్తి కనెక్షన్లు ఇవ్వాలని ఆలోచించకపోతే, ఇంత భా ఎత్తున చేయడమువల్ల ఇది రైతాంగానికి ఏరకముగా ఉపయోగపడుతుంది ?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :- హౌస్ కమిటీ వేయ్యడము జరిగింది. ఆ రిపో వచ్చిన తరువాత మిగిలినటువంటి విషయాలు జరుగుతాయని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు :- అక్కడ ఇంప్రొప్రైటీ జరిగిందని హౌసు కమిటీ వేసామని మంత్రిగారు చెబుతున్నారు. అక్కడ ఎస్.సి. కార్పొరేషను ఇన్‌చార్జి అయిన నూతన్‌ను ట్రాన్స్‌ఫర్ చేయడానికి అంగీకరిస్తారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- అది ప్రూవ్ కావాలి కదా? హౌసు కమిటీలో ప్రూవ్ అయిన తరువాత ట్రాన్స్‌ఫర్ చేయడము జరుగుతుంది. రూల్సు ప్రకారము ఆయన మీద యాక్షను తీసుకుంటాము.

శ్రీ కె విద్యాధరరావు :- ఇంప్రొప్రైటీ వుందని హౌసు కమిటీ వేయడానికి ఆమోదించారు. తప్పు జరిగితేనే హౌసు కమిటీ వేయడానికి ప్రభుత్వము అంగీకరిస్తుంది. మీరు యెప్పుడైతే హౌసు కమిటీ వేసారో అప్పుడే ఆయనను ట్రాన్స్‌ఫర్ చేయడానికి అంగీకరించాలి. లేకపోతే హౌసు కమిటీ వేయడములో అర్థము యేమిటి? ఆ ఆఫీసర్‌ను అక్కడపెట్టి హవుసు కమిటీ వేస్తే యెలాగ?

శ్రీ వి. రంగారావు :- పాయింట్ ఆఫ్ ఆర్డర్. హవుసు కమిటీ వేస్తామని చెప్పిన తర్వాత మరల యీ విధముగా అడగడము యేమిటి?

శ్రీ కె విద్యాధరరావు :- ఇంప్రొప్రైటీ అని తెలిసిన వెంటనే ఆ ఆఫీసర్‌ను ట్రాన్స్‌ఫర్ చేయాలి కదా?

కె. ప్రతిభా భారతి :- మాకేమీ అభ్యంతరము లేదు.

గౌరవ సభ్యుడు :- మాకేమీ అభ్యంతరము లేదని మంత్రిగారు అన్నారు. అంత వరకు సంతోషము. కానీ అభ్యంతరము యెవరికో మాకర్థము కావడము లేదు. ఇప్పుడు సభ్యులు ఆందోళన వ్యక్తము చేసారు. ఇది ఒక్క ఆదిలాబాద్ జిల్లాకు పరిమితము కాలేదు. అన్ని జిల్లాలలోను వుంది. ఇప్పుడు శ్రీ విద్యాధరరావుగారు చెప్పినట్లు 6, 7 వేల రూపాయలు పెట్టి బావులు త్రవ్వుతున్నారు, సంతోషమే. కాని దానికి పవర్ కనెక్షనుకు వచ్చేటప్పటికి, కొన్ని సమస్యలు వస్తున్నాయి ఈ విషయముకూడా మంత్రిగారు దృష్టిలో వుంచుకోవాలి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- స్పెసిఫిక్ ఎలిగేషన్సు చేస్తే, వెంటనే ఎంక్వైరీ చేయిస్తాను.

శ్రీ టి. సీతారామ్ :- ఈ బావులు వ్యవసాయానికి ఉపయోగపడడానికి — భూమి సాగుచేయడానికి, మంచినీటి కొరత తీర్చడానికి త్రవ్వుతున్నారు. ప్రతిపక్ష నాయకులు కొంతమంది కరువు పరిస్థితులమీద ఎడ్జర్నమెంటు మోషను యిచ్చామని అన్నారు. ఇంత తీవ్ర పరిస్థితి వుంటే, దానిని పరిష్కరించడానికి ప్రభుత్వము ఒక వైపునుంచి కొన్ని కోట్ల డబ్బు యిచ్చి చేస్తూవుంటే, అందులో కుంభకోణము జరుగుతున్నది. ఇందులో హవుసు కమిటీ వేయడము సంతోషమే. అందుకు సంబంధించినటువంటి అధికార్లు అక్కడ వుంటే, ఖచ్చితముగా ఆ విషయాలను మేనేజుచేసి, తప్పుడు సమాచారము అందజేసే అవ కాశాలు వున్నాయి. హవుసు కమిటీ రిపోర్టు వచ్చిన తర్వాత దానిని పరిశీలించి, వారిని వుంచడమా లేక సస్పెండు చేయడమా అనే విషయములో మీరు నిర్ణయము తీసుకోండి.

ప్రస్తుతము ఆ కమిటీకి సరైన రిపోర్టు కావాలంటే, ఆ అక్రమ చర్యలకు యెవరైతే పాల్పడ్డారో వారిని బదిలీ చేయవలసిన బాధ్యత ప్రభుత్వముమీద వుంది. అధికార్లు తప్పు చేసినప్పుడు, ఎవరైనా క్షమించవలసిన అవసరము యీ ప్రభుత్వానికి లేదని ఋజువు చేసుకోవలసిన బాధ్యత మనకువుంది. కనుక, హవుసు కమిటీకి సక్రమమైన రిపోర్టు రావలసిన అవసరము వుంది. కనుక, ఈ కారణాలన్నింటినీ దృష్టిలో వుంచుకొని, ఆ అధికారులను ట్రాన్స్‌పర్ చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- గౌరవ సభ్యుల ఆవేదనను నేను అర్ధము చేసుకొన్నాను. ఎస్.సి. కార్పొరేషను మేనేజర్ ట్రాన్స్‌పర్ విషయములో నాకెటువంటి అభ్యంతరము లేదు. ట్రాన్స్‌ఫర్ చేస్తామని నేను యింతకుముందే తెలియజేసాను.

(ఇంటరప్షన్సు)

కలెక్టర్‌గారి విషయము గౌరవ సభ్యులు యేదైతే చెప్పారో, దానిని గురించి ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :- హవుసు కమిటీ వేశారు, సంతోషము. త్రవ్విన అన్ని బావులలో కాకపోయినా కొన్ని బావులలో అయినా నీరు వుంటుంది అక్కడ విద్యుచ్ఛక్తి సౌకర్యము కలుగజేయడానికి యేమి చర్యలు తీసుకుంటారు? ఇప్పుడు అక్కడున్నటువంటి అధికారులను తక్షణము ట్రాన్స్‌ఫర్ చేయవలసిన అవసరము వుంది. లేకపోతే హవుసు కమిటీకి సమాచారము రాకుండా ఆయన మేనేజి చేస్తాడు. అందుచేత ఆ అధికారులను ట్రాన్స్‌పర్ చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీమతి కె. ప్రతిభాభారతి :- నేను ఇంతకుముందే గౌరవసభ్యులకు మనవిచేశాను. ఆ ఎస్ సి కార్పొరేషను మేనేజరు ఎవరైతే ఉన్నారో వారిని ట్రాన్స్‌ఫర్ చేయాలని గౌరవ సభ్యులు కోరారు. వారి ఆవేదనను, ఆందోళనను నేను అర్ధము చేసుకున్నాను ఆయనను తప్పకుండా ట్రాన్స్‌ఫర్ చేస్తామని నేను మనవిచేశాను. కలెక్టరుగారి విషయము గౌరవ సభ్యులు తెలియజేస్తున్నారు ఈ విషయము గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తాను అని మనవిచేస్తున్నాను. యెందుకంటే కలెక్టర్సు ట్రాన్స్‌ఫర్సు మినిస్టర్సుయొక్క పరిధిలో వుండవు. కనుక ఆ విషయము ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వెళతానని తెలియజేస్తున్నాను ఎలక్ట్రిసిటీ గురించి సభ్యులు చెప్పారు, ఆ విషయాన్ని పరిశీలిస్తాము.

12-00 Noon

శ్రీ టి. సీతారాం :- ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఈ సమస్య పరిష్కారము చేయాలని ఆలోచన ప్రభుత్వానికి వుంది. అధికారులు లంచగొండితనానికి పాల్పడినారని, అక్కడి కలెక్టరును బదిలీ చేయాలని సభ్యులు కోరుతున్నప్పుడు — అవినీతికి పాల్పడ్డ అధికారులను బదిలీ చేయకపోతే — తప్పుడు సమాచారము వచ్చే అవకాశము వుంది. కనుక ముఖ్యమంత్రి కలెక్టరును బదిలీచేసే విషయము చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభాభారతి :- జిఏడి ముఖ్యమంత్రి దగ్గిర వుంది కాబట్టి కలెక్టరు విషయములో ముఖ్యమంత్రికి తెలుపుతాను అని చెప్పాను. ఈశాఖకు సంబంధించిన ఎస్ సి కార్పొరేషన్ అధికారి విషయములో చర్య తీసుకుంటానని చెప్పాను.

CALLING ATTENTION MATTERS

Re : Destruction of 132 K.V. Tower and Sabotage by the Striking Employees of APSEB in Nizambad and Adilabad districts

ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ :- అధ్యక్షా, రామగుండం – పోచంపాడుల మధ్య 23-8-1985 వ తేదీ మధ్యాహ్నము 2 గంటల 25 నిముషాలకు 132 కె వి లైను విద్యుచ్ఛక్తి సరఫరా అంతరాయము యేర్పడింది. గుండంపల్లి – సాతారం గ్రామాల మధ్య 268 లొకేషను వద్దగల ఒక టవర్ నేలకొరిగినట్లు పెట్రోలింగులో కనుగొన్నారు. అదేరోజు సాయంత్రము 4 గంటలకు ఈ సమాచారము అందింది. సమాచారము అందగానే, ఆ ప్రాంతములోనే ఉన్న ఎక్స్ట్రా హైటెన్షన్ లైన్సు; సబ్-స్టేషనుల ప్రత్యేక అధికారి, వరంగల్‌లోని నార్తుజోను చీఫ్ ఇంజనీరు, నిజామాబాదు విద్యుచ్ఛక్తి సూపరింటెండెంటు ఇంజనీరు (ఆపరేషన్స్) ఆ స్థలానికి వెళారు. టవరు పునరుద్ధరణ పనిని యుద్ధ ప్రాతిపదికపై చేపట్టి రాత్రింబగళ్ళు పనిచేసి 26-8-1985 ఉదయము 10 గంటల 56 నిమిషాలకల్లా విద్యుచ్ఛక్తిని తిరిగి సరఫరాచేశారు. 23-8-85 నుండి 26-8-1985 ల మధ్య నిజామాబాదు, ఆదిలాబాదు జిల్లాలలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా జరగలేదు

తనిఖీచేయగా టవర్ పునాది దగ్గర నాలుగు స్థఖాల బోల్టులను కొంతమంది దుండగులు తీసివేసినట్లు తెలియవచ్చింది. ఫలితముగా టవర్ కూలిపోయింది. ఈ విషయాన్ని వెంటనే కరీంనగర్ జిల్లా, రాయకల్ పోలీసు స్టేషనుకు చెందిన స్టేషను హవుసు ఆఫీసరుకి తెలియజేయడము జరిగింది. విద్యుత్ సంస్థకు అనుబంధముగా గల 1104, 327 రిజిష్టరు నెంబర్లుగల యూనియన్ల ఉద్యోగులు 22-8-85 తేదీ ఉదయము 6 గంటలనుండి సమ్మె ఆరంభించారని ఈ సందర్భముగా తెలియచేయవలసి వుంది అయితే, సమ్మెను ఆరోజు రాత్రి నుండి విరమించుకున్నారు.

ఈ కేసును పోలీసువారు విచారణ జరుపుతుండగా, విద్యుత్ సంస్థ ఎక్స్ట్రా హైటెన్షను లైన్సు, సబ్-స్టేషన్ల ప్రత్యేక అధికారి శాఖాపరమైన విచారణ జరిపారు. ఈ విద్రోహక చర్యకు కొంతమంది సిబ్బంది సభ్యులు ప్రత్యక్షముగానో, పరోక్షముగానో పాల్గొన్నారని విచారణలో తేలింది పోలీసులు నేరస్థులపై సవివరమైన దర్యాప్తు జరిపేందుకు వీలుగా ఆ సిబ్బందిని ఆ ప్రాంతమునుండి మరో ప్రాంతానికి బదిలీచేస్తూ, ఉత్తరువులు జారీ చేశారు.

శ్రీ సి. రామచంద్రారెడ్డి :- ఆదిలాబాదుజిల్లా పూర్తిగా చీకటిలో మునిగిపోయిన విషయము మంత్రి దృష్టికి తీసుకురావడానికి యీ నోటీసు యివ్వడము జరిగింది. 22-8-1985 న విద్యుత్ కార్మికులు సమ్మె చేశారు. 23-8-1985 ఉదయము 2-45 గంటల నుంచి ఆదిలాబాదు జిల్లా, మిగతా జిల్లాలలో విద్యుత్ సరఫరా సేబటైజేషన్ ద్వారా నిలిపివేయబడింది. విద్యుత్ కార్మికులు నోటీసు యిచ్చినప్పుడు, సమ్మెమీద వెళ్ళినప్పుడు, విద్యుచ్ఛక్తి సేబటైజు చేయకుండా కాపాడడానికి, సమ్మెలోకి పోని అధికారులను రక్షించడానికి యెటువంటి చర్యలు తీసుకోలేదు. దానివల్ల ఆదిలాబాదు జిల్లాలో ఐదు రోజులు విద్యుచ్ఛక్తి సరఫరా జరగలేదు. వేల యెకరాలలో పంటలు ముఖ్యముగా ప్రత్తి –

ఎమ్ ఎన్ హెచ్-1 లాంటి హై ఈల్డ్ రకాల పంట యెంతో దెబ్బతినడము జరిగింది. 12-8-1985 నుంచి వర్షాలు లేవు — దేవుని అనుగ్రహము లేకపోయింది అనుకుంటుంటే పుండుమీద కారము చల్లినట్లు — విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమువల్ల అదిలాబాదుజిల్లా కటిక చీకటిలో పడిపోయింది. వేల యెకరాల భూముల్లో ప్రత్తి, మిర్చి, వరి యెంతో నష్టపోయింది. విద్యుత్ అధికార్లు విద్యుచ్ఛక్తి సప్లయ్ చేసేటప్పుడు, బాండుమీద మన సంతకము తీసుకుంటారు — ఏవేవో కండిషన్సు పెడతారు — కానీ కన్‌జ్యూమర్‌కు విద్యుత్ సప్లయ్‌చేసే విషయములో విద్యుత్ బోర్డు యెటువంటి కండిషన్సు యివ్వదు మనకు. ఇది మొనాపలి సంస్థ విద్యుచ్ఛక్తి యెక్కడపడితే అక్కడ కొనుక్కోడానికి వీలులేదు. బజారులో దొరికేది కాదు ఎలక్ట్రిసిటీ బోర్డు నుంచి తప్ప యెక్కడనుంచీ తీసుకోడనికి వీలులేదు. మొనాపలీ వున్నప్పుడు, వారికి ఉత్పత్తి చేయడములోనే శ్రద్ధవుంటే సరిపోదు — దానిని సరఫరాచేసే బాధ్యతకూడా వారికి వుంటుంది. ఇది అదిలాబాదు జిల్లాలో మొదటిసారి కాదు.

ఇది అదిలాబాద్‌లో మొదటిసారి కాదు, యీ విధముగా గత 5, 6 నెలలుగా కరెంటు సప్లయి లేకుండా వున్న గ్రామాలు వున్నాయి. ఇది తెలుగుదేశము ప్రభుత్వము వచ్చిన తర్వాత జరుగుతున్నవని చెప్పడము లేదు. పూర్వమునుంచి వుంది. ఇది రెక్టిఫై చేయాలి. ఈ విద్యుచ్ఛక్తి సరఫరా చేసేది మన ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డు కాబట్టి వారు దీనిని గ్యారంటీగా సప్లయచేసే పద్ధతి వుండాలి. దీనివల్ల మనకు యెంత నష్టము కలుగుతున్నదో. ఆ నష్టపరిహారము ఇచ్చే యేర్పాటు చేయాలి, ఈనాడు రైతులు వర్షాలు లేక యెంతో నష్టపోయి ఉన్నారంటే దానికి తగినట్లుగా ఎలక్ట్రిసిటీ సప్లయికూడా లేకపోతే యెంత నష్టపోతారనేది ఆలోచించాలి కనుక భవిష్యత్తులో వీరికి కరెంటు సప్లయి లేకపోతే దీనికి తగిన నష్టపరిహారము యేర్పాటుచేయవలసిన అవసరము వుందని చెబుతున్నాను. పెద్దపల్లి దగ్గరకూడా యీ విధముగా సెబొటైజ్ చేయడము జరిగింది ఇప్పటిదాకా దానికి బాధ్యులైన వ్యక్తులపైన చర్య తీసికోలేదు. ఇప్పటివరకు ఆ పేర్లు బయటకు రాలేదు. అది అదిలాబాద్‌లో లేక నిజామాబాద్ జిల్లాలో జరిగిందా అని అక్కడ పోలీసు డిపార్టు మెంటుకు రిపోర్టు చేస్తే ఇది "నా యేరియాలో లేదు ఫలానా యేరియాలో ఉందని" కూడా చెప్పలేదు. అటువంటప్పుడు భవిష్యత్తులో యీ విధముగా నష్టపోయిన రైతులకు నష్టపరిహారము తప్పకుండా ఇప్పించే యేర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. వి ఎల్. నర్సింహారావు (బాన్సువాడ) :- ఇది విద్యుచ్ఛక్తి బోర్డు చరిత్రలో జరిగినటువంటి ఒక అమానుషమైన చర్య అని ప్రభుత్వానికి, సభకు తెలియజేస్తున్నాను ఇది 80 అడుగులు ఎత్తు కల్గినటువంటి రామగుండంనుంచి పోచంపాడుకు 132 కె.వి., టి.వి. టవరు. ఇది నిజామాబాద్ విద్యుచ్ఛక్తి సరఫరాచేసే ఒకే ఒక లైను అదే వరుసలో దీనికి పేరలల్‌గా 132 కె వి. లైను కూడా వేయాలని శాంక్షన్ అయినప్పటికీ, సంవత్సరాలు గడచినప్పటికీ దానిని వేయడములో నత్తనడక నడుస్తున్నదని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎలక్ట్రిసిటీ బోర్డు సిబ్బందివారు సమ్మె చేసినరోజు రాత్రి

యెవరో ఆ టవర్ బోల్టులు తీసివేయడమువల్ల విద్యుచ్ఛక్తి లేకపోవడమువల్ల అక్కడ రూ॥ 4 కోట్లు విలువగల ఆస్తికి నష్టము జరిగింది. విద్యుచ్ఛక్తి శాఖలో పనిచేస్తున్న సిబ్బందికికానీ అధికారులకికానీ వారి జీతాలు యెక్కువ చేయమని కోరే హక్కు వుంది. గౌరవసభ్యులు అన్నట్లుగా వారు ఈ విధమైన చర్యలకు పాల్పడడము ఆ యూనియన్ నాయకులు గుర్తించవలసిన అవసరము వుంది. ఆ సిబ్బందిలో యీ విధముగా విద్రోహ చర్యలకు పాల్పడినవారు యెవరు వున్నారో గుర్తించి ఆ ట్రేడ్ యూనియన్ నాయకులు ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావాలి.

ఈ నాడు రైతులకు విద్యుచ్ఛక్తి సప్లయ్ గురించి ప్రభుత్వము ఆలోచించాలి. నిజామాబాద్ జిల్లాలో 132 కె.వి. లైను రామగుండము నుంచి కామారెడ్డి వరకు 2, 3 సంవత్సరములనాడు శాంక్షన్ అయింది. అదికూడా నత్తనడక నడుస్తున్నది. ఆ రెండవ లైను ఆ విధముగా వుంది. ఈ కొత్త లైను యీ విధముగా వుంది. దీనిని గురించి భవిష్యత్తులో యే చర్య తీసుకుంటారు? ఎలక్ట్రిసిటీ బోర్డుకు చేతకాదా? వారిని ట్రాన్స్‌ఫర్ చేసినారని అంటే, ట్రాన్స్‌ఫర్ చేసిన తర్వాత వారిని పోలీసు డిపార్టుమెంటుకు అప్పగిస్తున్నారా? లేక ఎలక్ట్రిసిటీ బోర్డులో వున్నటువంటి విజిలెన్స్ డిపార్టుమెంటుకు అప్పగించినారా? సి.బి.సి.ఐ.డి. కి యిచ్చి, ఈ విద్రోహులెవరో తెలుసుకోవాలి. గౌరవ సభ్యులు చెప్పినట్లు 1980 లో ఒకప్పుడు యిటువంటి దుస్సంఘటన జరిగితే – ఎలక్ట్రిసిటీ బోర్డు యే చర్య తీసుకోకపోవడమువల్ల, ఏ పరిస్థితి యేర్పడినదో యీసారికూడా అదే దారుణ పరిస్థితిని యెదుర్కోవలసి వస్తుంది. ఈనాడు ఎలక్ట్రిసిటీ బోర్డు రైతులకు విద్యుచ్ఛక్తి కనెక్షన్ యివ్వడములో చాలా బాధపెడుతున్నారు. నిజామాబాద్‌లో యింతవరకూ ఒక కనెక్షనుకూడా రైతులకు యివ్వలేదు. నిజామ్‌సాగర్ క్రిందవున్న 2 లక్షల యెకరముల పైర్లు యెండిపోతూ వుంటే, ప్రభుత్వము మంజూరు చేసిన 4,000 కనెక్షన్స్‌లో ఒక కనెక్షనుకూడా యివ్వలేదు. అసలు ఎలక్ట్రిసిటీ బోర్డు పనిచేస్తున్నదా అని అడుగుతున్నాను. ఈ విధముగా పనిచేస్తే, రైతాంగము యెదురు తిరగవలసి వస్తుంది కనుక యిటువంటి ప్రమాదకరమైన పరిస్థితులలో ఎలక్ట్రిసిటీ బోర్డు రంగములో దిగాలని, భవిష్యత్తులో యెటువంటి అమానుష చర్యలకు దిగకుండా, రైతాంగానికి సేవ చేస్తున్నామనే మంచి పేరు తెచ్చుకోవలసిందిగా సభాముఖముగా విన్నవించుకుంటున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :- గౌరవ సభ్యుల ఆందోళన ప్రభుత్వము గుర్తించినది. తప్పు చేసినవారిని కఠినముగా శిక్షించాలనే అభిప్రాయములో ప్రభుత్వము యేకీభవిస్తున్నది. అప్పుడే అవసరమైన చర్యలు తీసుకోవడము జరిగింది. విద్యుచ్ఛక్తి బోర్డు అధికార్లు విచారణ జరిపి, వారి సిబ్బందిలో యెవరైతే అనుమానితులుగా వున్నారో, వారి విషయము పోలీసు డిపార్టుమెంటుకు తెలియజేసి, అవసరమైన చర్యలు తీసుకోమని కోరడము జరిగింది. పోలీసువారు ఎలక్ట్రిసిటీ బోర్డువల్ల కలిగిన ఆస్థి నష్టాన్ని పబ్లిక్ ప్రాపర్టీకి ఉద్దేశపూర్వకముగా హాని కల్గించిన నేరముగా గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకోవడము జరుగుతోంది. ఈ విద్రోహ చర్యలకు కారకులైన వారిని శాసనపరంగా, కఠినంగా శిక్షించడానికి అవసరమైన చర్యలు ప్రభుత్వము తీసుకుంటుంది.

ఇంకొక విషయము యేమిటంటే ఆ ప్రాంతము అంతా 5 రోజులు అంధకారము అయిపోయిందని గౌరవసభ్యులు చెప్పినారు. అది నిజంకాదు. అతి అనతి కాలంలోనే — అంటే 23వ తేదీ రాత్రి దాదాపు 2-30 గంటలకు విద్యుత్ సరఫరా ఆగిపోతే 26వ తేదీ ఉదయము 10-56 నిమిషాలకు తిరిగి విద్యుత్ సరఫరా పునరుద్ధరించడము జరిగింది. దాదాపు మూడురోజులలో అధికారులు రాత్రింబవళ్ళు కష్టపడి తిరిగి యధాస్థితిని కొనసాగేట్లు తెచ్చారు. ఇది మంచిపని చేశారని మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు ఇది ఉద్యోగస్థుల అమానుష చర్య అని అన్నారు. నిజంగానే ఇది అమానుషచర్యే. ఉద్యోగస్థులు విద్రోహక చర్యలకు పాల్పడినట్లు కోర్టులో ఋజువు అయితే వారి ఉద్యోగాలు పోవడమే కాకుండా శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్ళడము జరుగుతుందని మనవిచేస్తున్నాను. మిత్రులు గౌరవసభ్యులు శ్రీ ఎస్ వి. నరసింహారావుగారు 2వ లైను పారలల్ లైను చాలాకాలంనుంచి నిర్మాణంలో వుంది. సకాలంలో ఇది పూర్తికావడంలేదని మనవిచేశారు. ఎలక్ట్రిసిటీ బోర్డు దీనిని సకాలములో పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవడము జరిగింది 1986 జూన్ మాసాంతములోగా, అవసరమైతే అంతకంటే ముందుగానే రెండవలైను పని చేయడము ప్రారంభిస్తుంది. నిజామాబాద్ లైను 7వ ప్రణాళికలో చేర్చడము జరిగింది. వచ్చే సంవత్సరము ఈ కార్యక్రమము చేపట్టడము జరుగుతుంది. నష్టపరిహారము విషయములో ఎలక్ట్రిసిటీ బోర్డు నిర్ణయము పొరపాటువలన జరిగినది కాదు. ఎలక్ట్రిసిటీ బోర్డు శక్తికి మించి భద్రము చేయలేని పరిస్థితులు వచ్చాయి అన్నారు — ఆ రాత్రి దుండగులు చేసిన చర్యలకు — కన్స్యూమర్‌కు ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఎగ్రిమెంటులో ఎలక్ట్రిసిటీ బోర్డు శక్తికి మించి ఎటువంటి వైపరీత్యాలు జరిగినా ఆ వైపరీత్యాలకు బోర్డు బాధ్యత వహించదు అని ఎగ్రిమెంటులో ఒప్పందము కుదుర్చుకోవడము జరుగుతుందని మనవిచేస్తున్నాను నరసింహరావుగారు మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ ఉద్యోగస్థులు తమ విద్యుక్త ధర్మ నిర్వహణలో తాత్సారము చేయడమువల్లనే కార్యక్రమాలు జరగడములేదని వారు చెప్పారు. అది అట్లాగ లేకుండి ఎలక్ట్రిసిటీ బోర్డును చైతన్యవంతము చేయడము జరిగింది. విశ్వాసము పెట్టుకుని ఎలక్ట్రిసిటీ బోర్డు, రాష్ట్ర ప్రభుత్వము కృషిచేస్తుందని మనవిచేస్తున్నాను. నిజాంబాదు జిల్లా విషయములో చూచినప్పుడు రాష్ట్రస్థాయిలో ఎలక్ట్రిసిటీ కొనసాగిన విధానము చూసినప్పుడు మంజూరు చేసినప్పుడు నిజాంబాదు జిల్లాలో ఒక కనెక్షను ఇవ్వలేదని చెబుతున్నారు. కనెక్షను అధికారుల పరంగా మంజూరు చేయకుండా ఆయా జిల్లాలలో జిల్లా ప్లానింగు బోర్డులు ఆమోదించి ఆదేశాలు ఇచ్చినట్లయితే ఆ విధముగా కనెక్షన్ను ఇవ్వడము జరుగుతున్నది. బహుశా నిజాంబాదు జిల్లాలో ఆమోదము పొందినవి తెలపడంలో ఆలస్యము అయినట్లుగా కనపడుచున్నది. ప్లానింగు బోర్డు ఆమోదము పొందినవి వచ్చినతరువాత ఉద్యోగస్థులు వారికి కనెక్షను యిస్తారు. ఎలక్ట్రిసిటీ బోర్డుకు నష్టాలు కలిగించే విద్రోహక చర్యలకు పాల్పడితే రాష్ట్ర ప్రభుత్వము సహించదు, ఎలక్ట్రిసిటీ బోర్డు సహించదు. శాసనపరంగా వారిని శిక్షించడము జరుగుతుందని మనవిచేస్తున్నాను.

Re: Illegal sale of Wakf's Property of Bachelors Quarters at Mojamjahi Market to the Housing Board for Rs. 3.00 lakhs

దేవాదాయ, గృహ నిర్మాణశాఖ మంత్రి (శ్రీ ఎన్. యతిరాజారావు) :- అధ్యక్షా, నిన్న యీ విషయముమీద డిపార్టుమెంటులో చర్చించడము జరిగింది. ఈ నోటీసును విద్యాశాఖకు 16 వ తేదీన పంపడము జరిగింది. రెవెన్యూ డిపార్టుమెంటు వక్ఫ్స్ శాఖకు ఎడ్యుకేషను డిపార్టుమెంటువారు పరిశీలించిన పిదప పంపించడము జరిగింది. ఈ విషయము ఎండోమెంట్సు డిపార్టుమెంటుకు సంబంధించినది అని, ఇది ఎండోమెంట్సు ప్రాపర్టీ క్రింద రిజిష్టరు అయినది కనుక యిది 17 వ తేదీ సాయంత్రము నాలుగు గంటలకు మా డిపార్టుమెంటుకు పంపించారు. ఇది రిజిష్టరు అయిన కాగితాలు మా దగ్గర లేవు. జాయింటు సెక్రటరి, హైయ్యరు ఎడ్యుకేషను దీనికి ఛైర్మనుగా వుంటారు. ఈ ప్రస్తుతు ఆయన అధ్యక్షులుగా వుంటారు. విద్యాశాఖ జాయింటు డైరెక్టరు స్కాలర్‌షిప్స్ చూస్తారు. కాబట్టి విద్యా శాఖ, ఎండోమెంట్సు శాఖ, వక్ఫ్స్ శాఖ పరిశీలించి దీనికి సమాధానము యివ్వవలసి వుంటుంది. కాబట్టి తమరు అనుమతి యిస్తే, సోమవారము ఆన్సరు చేస్తానని మనవి చేస్తున్నాను.

شری اسپیکر - منسٹر صاحب کا کہنا ہے کہ اس سوال کے جواب میں تین ڈپارٹمنٹ شامل ہیں - میرے پاس فل انفارمیشن نہیں ہے اس لیے اس سوال کو ملتوی کیا جائے -

شری محمد امان اللہ خان - کتنے دن کے بعد ایک سوال آیا لیکن اس کا کوئی جواب نہیں ہے -

శ్రీ ఎన్. యతిరాజారావు :- 18 వ తేది హాలిడే అయింది. 17 వ తేది సాయంత్రము 4-00 గంటలకు మా డిపార్టుమెంటుకు వచ్చింది. ఆ రోజున నేను నాలుగు గంటల నుంచి యెనిమిది గంటల వరకు కేబినెట్ మీటింగులో వున్నాను. అక్కడ అంస్థిమైనందువల్ల తెల్లవారి ఉదయము నా దగ్గరకు వచ్చింది. నిన్న శెలవు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట) :- సమాధానము యెవరు యిస్తారు ?

శ్రీ ఎన్. యతిరాజారావు :- నేనే యిస్తాను.

శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు-I) :- మీరు కాలింగ్ ఎటెన్షన్‌గా ఎలా చేశారు. కనీసము వారి దగ్గర యెటువంటి సమాచారము లేదన్నప్పుడు, ముందుగానే స్పీకర్‌గారి దృష్టికి తీసుకొని రావచ్చు కదా ? ఇక్కడ డిస్‌కషన్‌కు వచ్చేముందు పోస్ట్‌పోన్ చేయమని అడగడము చాలా అన్యాయమైన విషయమని మనవి చేస్తున్నాను

1. Re : Notifications issued under sub-section (2) of Section 9 of A.P. Motor Vehicles Taxation Act, 1963.

Dr. Mohd. Vizaarat Rasool Khan (Asifnagar) :- Sir, just now the Minister has said that there are three Ministers involved to answer it and that only one Minister is available and he can clarify now. Later, we can hear the other two Ministers. So, let him explain as to whether he has purchased these or not, because the matter pertains to Housing and Minister for Housing is here.

12-30 p. m. శ్రీ ఎస్. యతిరాజారావు :- నిన్న స్పీకర్‌గారి దృష్టికి తెచ్చాను. వారు యేమన్నారంటే, హౌస్‌లో చెప్పమని ఆదేశించారు. అందువల్ల హౌస్‌లో చెప్పడము జరుగుచున్నది. లేకపోతే నిన్ననే పంపివుండేవాణ్ణి.

شری چیرمین :- منسٹر صاحب کے پاس مکمل مواد نہیں ہے اس لیئے آپکا مقصد بھی پورا نہیں ہو سکتا اس لیئے اس سوال کو ملتوی کیا جا-تا ہے -

شری وزارت رسول خان - اس سوال کو پھر کب پیش کیا جا رہا ہے - کیا پیر کے دن پیش کیا جائیگا -

చైర్మన్ :- ఎంతవరకు పోస్ట్‌పోన్ చేస్తున్నారు ?

శ్రీ ఎస్. యతిరాజారావు :- సోమవారము వరకు.

PAPERS LAID ON THE TABLE

Chairman :- All the Papers included in the agenda are deemed to have been laid.

1. Re: Notifications issued under sub-section (2) of Section 9 of A.P. Motor Vehicles Taxation Act, 1963.

Copies of the following notifications issued in the following G.Os. as required under sub-section (2) of Section 9 of the A. P. Motor Vehicles Taxation Act, 1963.

Sl. No.	G. O. No. and Date	
1.	G.O. Rt. No. 163, TR & B (Tr. II) Department, dt.	1-5-1984
2.	G.O Rt. No. 387, TR & B (Tr. II) Department, dt.	1-5-1984
3.	G.O. Rt. No. 638, TR & B (Tr. II) Department, dt.	16-7-1984
4.	G.O. Rt. No. 743, TR & B (Tr. II) Department, dt.	22-8-1984
5.	G.O. Ms. No. 266, TR & B (Tr. II) Department, dt.	28-8-1984

2. Re : Amendments issued to various Rules made under the A.P. Excise Act, 1968.

Sl. No.	G. O. No. and Date
6.	G.O. Rt. No. 789, TR & B (Tr. II) Department, dt. 6-9-1984
7.	G.O. Ms. No. 285, TR & B (Tr. II) Department, dt. 15-9-1984
8.	G.O. Rt. No. 851, TR & B (Tr. II) Department, dt. 15-10-1984
9.	G.O. Ms. No. 318, TR & B (Tr. II) Department, dt. 14-11-1984
10.	G.O. Ms. No. 372, TR & B (Tr. II) Department, dt. 19-12-1984
11.	G O. Rt. No. 19, TR & B (Tr. II) Department, dt. 8-1-1985
12.	G.O. Rt. No. 24, TR & B (Tr. II) Department, dt. 10-1-1985
13.	G.O. Rt. No. 224, TR & B (Tr. II) Department, dt. 21-3-1985
14.	G.O. Rt. No. 267, TR & B (Tr, II) Department, dt. 29-3-1985
15.	G.O. Rt. No. 300, TR & B (Tr. II) Department, dt. 10-4-1985
16.	G.O. Ms. No. 108, TR & B (Tr. II) Department, dt. 18-4-1985
17.	G.O. Ms. No. 109, TR & B (Tr. II) Department, dt. 18-4-1985
18.	G.O. Rt. No. 384, TR & B (Tr. II) Department, dt. 29-4-1985
19.	G.O. Ms. No. 224, TR & B (Tr. II) Department, dt. 28-6-1985
20.	G O. Rt. No. 587, TR & B (Tr. II) Department, dt. 2-7-1985
21.	G.O. Rt. No. 626, TR & B (Tr. II) Department, dt. 15-7-1985

2. Re: Amendments issued to various Rules made under the A.P. Excise Act, 1968.

Copies of amendments issued to various Rules made under the A.P. Excise Act, 1968 issued in the following G.Os. as required under sub-section (4) of Section 72 of the A.P. Excise Act, 1968.

Sl. No.	G. O. No. and Date
1.	G.O. Ms. No. 1200, Revenue (T) Department, dt. 19-7-1984
2.	G.O, Ms. No. 1216, Revenue (T) Department, dt. 24-7-1984
3.	G.O. Ms. No. 1243, Revenue (T) Department, dt. 31-7-1984
4.	G.O. Ms. No. 1250, Revenue (T) Department. dt. 2-8-1984
5.	G.O. Ms. No. 1651, Revenue (T) Department, dt. 8-11-1984
6.	G.O. Ms. No. 745, Revenue (E) Department dt. 3-7-1985

GOVERNMENT MOTION

Re: Amendment to A.P. Municipal Engineering Supervisors Service Rules, 1977.

Sri K. Kala Venkata Rao :- Sir, I beg to move that

"The following draft amendment to the A.P. Municipal Engineering Supervisors Service Rules, 1977 proposed to be made under sub-section (2) of Section 80 of the A.P. Municipalities Act, 1965 is hereby laid before the A.P. Legislative Assembly foi Approval as required by Section 329 of the said Act :

The Amendment

"After Rule 3 of the said Rules, the following Rule shall be added, namely :

'3 A Unit of Appointment:- For the purpose of recruitment, appointment by transfer, discharge, seniority, transfer and posting, the service shall consist of the following six independent units :

Unit	Area
Unit — I	Srikakulam, Vizianagaram and Visakhapatnam districts.
Unit — II	East Godavari, West Godavari and Krishna districts.
Unit — III	Guntur, Prakasam and Nellore districts.
Unit — IV	Chittoor, Cuddapah, Anantapur and and Kurnool districts.
— V	Adilabad. Karimnagar, Warangal and Khammam districts.
Unit — VI	Nizamabad, Nalgonda, Mahaboobnagar, Medak and Rangareddy districts."

Chairman :- Motion moved.

Chairman :- Now the question is that :

"The following draft amendment to the A.P. Municipal Engineering Supervisors Service Rules, 1977 proposed to be made under sub-section (2) of Section 80 of the A.P. Municipalitics Act, 1965 is hereby laid before the A.P. Legislative Assembly for approval as required by Section 329 of the said Act :

The Amendment

"After Rule 3 of the said Rules, the following Rule shall be added, namely :

'3 A Unit of Appointment : For the purpose of recruitment, appointment by transfer, discharge, seniority, transfer and posting, the service shall consist of the following six independent units :

Unit	Area
Unit — I	Srikakulam, Vizianagaram and Visakhapatnam districts.
Unit — II	East Godavari, West Godavari and Krishna districts.
Unit — III	Guntur, Prakasam and Nellore districts.
Unit — IV	Chittoor, Cuddapah, Anantapur and Kurnool districts.
Unit — V	Adilabad, Karimnagar, Warangal and Khammam districts.
Unit — VI	Nizamabad, Nalgonda, Mahaboobnagar, Medak and Rangareddy districts."

The motion was adopted and the amendment was carried.

ANNUAL FINANCIAL STATEMENT (Budget)

FOR 1985-86

Demands for Grants

Social Welfare

Women and Child Welfare

Tribal Welfare

శ్రీ వి. సంజీవరావు (గజ్వేల్) :- అధ్యక్షా, 1985-86 సాంఘిక సంక్షేమాల బడ్జెట్ డిమాండ్స్‌ను నేను సంపూర్ణంగా బలపరుస్తూ, కొన్ని సూచనలు చేస్తున్నాను.

Respected Speaker, Sir, the Social Welfare Department was created with the purpose of upliftment and development of downtrodden specially the S.Cs. S.Ts. and B.Cs. as far as my idea goes, the very purpose of the Department has been, to some extent, successful. But, later on, with the increased zeal and commitment, the Department has been bifurcated into so many branches like Harijan Welfare Directorate, Backward Class Welfare Directorate and Tribal Welfare Directorate.

సాంఘిక సంక్షేమ పథకాలను ఇంప్లిమెంట్ చేయటానికి డైరెక్టొరెట్స్, ఎకనామిక్ ప్రోగ్రామ్స్‌ను ఇంప్లిమెంట్ చేయటానికి కార్పొరేషన్స్ క్రియేట్ చేశారు. కానీ ఈ మోటో

యెంతవరకు ఫుల్‌ఫిల్ అయిందనేది అనుమానాస్పదంగా వుంది. ఆర్గనైజేషన్స్‌కు కమిటెడ్ ఆఫీసర్లను వేయకపోవడమువల్ల, ఆ గోల్ అచివ్‌మెంట్‌లో చాలా లోపము జరుగుచున్నది. దీన్ని రెక్టిఫయి చేయాలని కోరుతున్నాను.

(శ్రీ హెచ్.బి. నర్సిగౌడు అధ్యక్ష స్థానంలో వున్నారు)

అన్యాయాలను విచారించవలసిన బాధ్యత సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంట్ మీద వుంది. కాన్‌స్టిట్యూషనల్ ప్రొవిజన్ - రూలాఫ్ రిజర్వేషన్ యెంతవరకు ఇంప్లిమెంట్ అవుతున్నదో వాచ్ డాగ్ వలె ఈ సాంఘిక సంక్షేమశాఖ చెక్ చేయవలసి వుంది. రిజర్వేషన్ విషయము గమనిస్తే చాలా ఘోరాలు జరుగుచున్నట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులో ఇంజనీరింగ్ సీట్స్ 660 వుండగా, 296 సీట్లు మాత్రమే ఇచ్చారు. దీన్ని ఈ డిపార్టుమెంటు ఎందుకు చెక్‌చేయలేదు. ఎందుకు ఫిల్ చేయలేదు ? విశాఖపట్టణం స్టీల్ ప్లాంటుకు ల్యాండు అక్వైయిర్ చేయడంవల్ల డిస్‌ప్లేస్డు పర్సన్స్‌కు అడిషనల్ కోటా ఇచ్చారు. ఐ.టి.ఐ. విశాఖపట్టణంలో ఆ కోటాకు సంబంధించి రిజర్వేషన్ ఇంప్లిమెంట్ చేయలేదు. నేను స్వయంగా వెళ్ళి చూచాను. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికికూడా తెచ్చాను. ఇప్పటివరకు చర్యలేదు.

టవున్లలో హరిజన, గిరిజన, వెనుకబడినవర్గాల వారికి కట్టబోయే హాస్టల్సు అయితేనేమి, క్వార్టర్సు అయితేనేమి, వార్డన్సుకు రెసిడెన్షియల్ క్వార్టరు హాస్టలు ప్రెమిసెస్ లోనే కట్టాలి. రెండవది హాస్టలు కమిటీని యేర్పాటు చేయాలి, హాస్టలు రూల్సు ప్రకారము. అక్కడ జరుగుచున్న అక్రమాలను అరికట్టడానికి స్థానిక ఎం.ఎల్.ఏ. లను, రిప్రజెంటెటివ్స్‌ని కలిపి ఒక కమిటీని వేయాలి. ఎకనామిక్ ఓరియంటెడ్ ప్రోగ్రాములు చాలా ఎఫెక్టు అవుతున్నాయి. హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్స్‌లో కమిటెడ్ ఆఫీసర్లు లేకపోవడం వల్ల, కార్పొరేట్ ఆఫీసర్లు పీరియాడికల్‌గా రెవ్యూ చేయకపోవడంవల్ల, అక్కడ యేమి జరుగుచున్నదో కార్పొరేట్ ఆఫీసుకు తెలియకుండా వుంది. దీన్ని రెక్టిఫయి చేయాలి. పీరియాడికల్ రివ్యూ మీటింగులుండాలి. ఇన్‌ఫర్మేషన్ సిస్టమును డెవలప్ చేయాలి.

బడ్జెటు ప్రొవిజన్ చూస్తే, తినడానికి తిండి వుండడానికి ఇల్లు, కట్టుకోడానికి గుడ్డ కావలెనని అంటున్నారు. మా ప్రభుత్వము రెండు రూపాయలకు బియ్యం ఇస్తున్నాము. కట్టుకోడానికి చౌకధరలకు బట్టలు ఇస్తున్నాము అంటున్నారు. బడ్జెటు ప్రొవిజన్ చూస్తే, ఇండ్ల విషయంలో గత సంవత్సరములో రు॥ 18 కోట్లు వుంటే ఇపుడు రు॥ 12.5 కోట్లకు తగ్గించారు. ఎమౌంటునుఎక్కువచేయాలని కోరుతున్నాను. ఎకనామిక్ ప్రోగ్రామ్స్ క్రింద ఎస్.సి. ఫయినాన్స్ కార్పొరేషన్‌కు గత సంవత్సరముకంటే ఇపుడు తక్కువ చేశారు, దాన్ని ఎక్కువ చేయాలి.

మానెటరీ రిలీఫ్ ఎండ్ లీగల్ ఎయిడ్ టు విక్టిమ్స్ ఆఫ్ అట్రాసిటీస్ ఆన్ ఎస్.సీస్ అన్నదానిలో టేబుల్‌చూస్తే, యేకేసులు యెపుడెపుడు బుక్‌చేశారో అవీ ఇంకనూ అపరిష్కృతంగానే వున్నాయి. అచివ్‌మెంట్ అసలు నిల్. దీన్ని రివ్యూ చేయాలి.

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ ఆక్ట్ క్రింద ఈ కేసులు అపుడు ఎలాగ వున్నాయో, ఇపుడుకూడా అలాగే వున్నాయి. ఆ కేసులను డిస్‌పోజ్ చేయాలి. వాళ్ళను ప్రొటెక్ట్ చేయాలి. దాన్నికూడా రివ్యూ చేయాలని కోరుతున్నాను.

వుమెన్ వెల్‌ఫేర్ విషయములో వాళ్ళ ఫ్యామిలీస్‌ని ఎకనామిక్ యూనిట్‌గా స్త్రీని పరిగణించి, వెల్‌ఫేర్‌గా చూస్తున్నారుకానీ, రోజురోజుకు స్త్రీపై జరిగే అత్యాచారాలను అరి కట్టడానికి ఏమైనా లీగల్ ఎయిడ్ లాంటి ప్రొవిజన్ ఏమీ చేయలేదు. ఇవన్నీ కన్సిడర్ చేసి, మంత్రిగారు సమాధానము ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. నరసింహులు :- అధ్యక్షా, సాంఘిక సంక్షేమశాఖ పద్దును హృదయ పూర్వకంగా సమర్థిస్తున్నాను. అసలు తెలుగుదేశం ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తరువాత హరిజన, గిరిజనులకు, బలహీనవర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రారం భించడము జరిగింది. గత 35 సంవత్సరాలుగా పేద ప్రజానీకానికి ఎలాట్‌చేసిన యే స్కీము అయినాసరే, అది మధ్య దళారీల చేతుల్లోకిపోయి, వాళ్ళు ఉపయోగపడేటందుకే వుండేవి. ఉదాహరణకు, ఇంతకుముందు ఆదిలాబాదుజిల్లాలో యేవిధంగా జరిగిందో అంద రికి తెలుసు. ఇండ్లుకానీ, ఇండ్ల స్థలాలుకానీ హరిజనులకు ఎలాట్‌చేసినట్లు పేపరుమీద మాత్రము వుంటుందికానీ లాభంపొంది బ్రతికినవారిని గత 35 సంవత్సరములలో మనకు చూడలేదు.

కానీ మన ప్రభుత్వములో ఈనాడు హరిజనులకు స్వంత భవనాలు కట్టించి గ్రామా లలో శాశ్వతంగా వుండేవిధంగా తెలుగుదేశం ప్రభుత్వము చేసింది. వీపూర్వో ఇవ్వ ఇచ్చి నప్పటికి 50 శాతము హరిజనులకు ఇచ్చి గ్రామాలలో పేద ప్రజానీకాన్ని హరిజనులను ఆదుకుంటున్నారు. ప్రభుత్వము వితంతు పెన్షనులు ఇస్తూవుంది. కష్టపడి పనిచేసి వృద్ధాప్య మునకు వచ్చినటువంటి, యేదిక్కూ లేనటువంటి వ్యవసాయ కూలీలకు నెలకు 30 రూపా యలు పెన్షన్ ఇచ్చే పథకాన్ని పెట్టింది అందుకు మరొకసారి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గ్రామాలలో ఉన్న పేదజనము దీనికి చాల సంతోష పడుతున్నారు. హరిజనులయొక్క ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచి వారి బాగోగులు పరిశీలించడానికి ఎస్. సి. ఫైనాన్సు కార్పొరేషను ఏర్పడింది. ఇప్పటివరకు అది 275 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే అది అంతా ఎక్కువ భాగము మధ్య దళారీలు తిన్నారేగానీ హరిజనులకు ఉపయోగ పడలేదు. బర్రెలను ఇచ్చినట్లు, ఆవులను ఇచ్చినట్లు, బావులు త్రవ్వినట్లు రికార్డులలో వ్రాసు కుని 215 కోట్ల రూపాయలు ఖర్చు అయినట్లుగా చూపారేకానీ యే గ్రామములో చూసినా యేఒక్క హరిజనుడు లాభము పొందలేదు. కాని ఇప్పుడు మన ప్రభుత్వము ఖచ్చితమైన నిర్ణయంతో చేస్తున్నది. పోయిన సంవత్సరము నేను ఈ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఉన్న ప్పుడు ఒక క్లస్టరు పద్ధతి ప్రవేశపెట్టినాము. దీని ప్రకారము గ్రామంలో వుండేటటువంటి హరిజనులందరికి లాభము కలిగే విధంగా వుంది. ఒక బ్యాంకు ఎడాప్టుచేసి పర్యవేక్షణకు అనుకూలమైన పరిస్థితులను చూసేవిధంగా ఈ క్లస్టరు పద్ధతి అములు పరచడము జరిగింది. దీనిని సక్రమంగా అములు పరచవలసిన బాధ్యత ప్రభుత్వముమీద వున్నది. అనేక జిల్లా

లలో ఈ పద్ధతి అనుసరించడము లేదని ఇన్‌ఫర్మేషన్ వచ్చినది. తప్పకుండా దీని విషయంలో సరిఅయినచర్యలు తీసుకుని ఈ పద్ధతిని అమలుచేయాలని కోరుతున్నాను. దగ్గర దగ్గర మూడువేల హాస్టల్సులో మూడు లక్షల మందికి వసతులు కల్పిస్తూ వున్నాము. కానీ బయటనుంచి కొంతమంది వ్యక్తులు చేరి గ్రామాలలో వున్నటువంటి హాస్టల్సులో పిల్లలను చదువుకోనీ యకుండా అనేక ఇబ్బందులు పెడుతున్నారు. సంఘ వ్యతిరేక శక్తులు హాస్టల్సులో ప్రవేశించి మధ్యమధ్యలో వారికి అంతరాయము కలుగజేస్తున్నారు. ఇంకా హాస్టల్సులో లేనటువంటి హరిజన పిల్లలు వున్నారు. వారికి మనము టెక్స్టు బుక్సు మాత్రము ఇస్తున్నాము, నోట్‌బుక్సు ఇవ్వడంలేదు. వారికి నోటుబుక్సుకూడా ఇవ్వాలని మనవిచేస్తున్నాను. వారి స్కాలర్‌షిప్‌ను కూడా పెంచాలని మనవిచేస్తున్నాను.

తరువాత ఐ.ఎ.ఎస్ , ఐ.పి.ఎస్. కోచింగు సెంటర్సులో చదువుతున్నటువంటి విద్యార్థులకు సక్రమమైన రీతిలో పోషకాహార పదార్థాలుకానీ వారికి అవసరమైన వసతులుకానీ కలిగించవలసిన బాధ్యత వున్నది. ఎందుకంటే హరిజన పిల్లలు ఈనాడు కాంపిటీషన్‌తో ముందుకువచ్చి చదువుతున్నారు. వారికి ఫ్రీ కోచింగు ఇవ్వడము సంతోషమేకానీ వారికి వసతులు సక్రమంగా లేవు అని మనవిచేస్తున్నాను ఈనాడు గ్రామంలో హరిజనులను, గిరిజనులను, బలహీనవర్గాలను సంఘ వ్యతిరేకశక్తులు దోచుకుంటున్న తీరు, ఈ బలహీనవర్గాలను ఏమిచేసినా ఎవరూ ఏమీ చేయలేరు అని, వారిని రేపులుచేసినా, ఎన్ని తప్పులు చేసినా ఏమీ చేయలేరు అనే ఉద్దేశంతో చేసే కుటిలపనులను ఆపుచేయాలి అంటే ఈ తెలుగుదేశం ప్రభుత్వము ముందుకు రావలసిన అవసరము వుంది. అనేక ఇబ్బందులకు ఓర్చి ఎంతో ఆసక్తితో. ఆనందంతో వారు ముందుకువచ్చి ఈ ప్రభుత్వాన్ని అధికారంలోనికి తేవడము జరిగింది. ఈరోజు రెండురూపాయల కిలోబియ్యము తిని ప్రభుత్వాన్ని దీవిస్తున్నారు. వృద్ధాప్యపు పెన్షనులు ఇచ్చినందుకు ప్రజలు ఎంతో సంతోషపడుతున్నారు. కానీ గ్రామాలలో వారికి ప్రొటెక్షను లేదు. అదే పెద్దలు ఈ సభలో డిస్కస్‌చేయడము జరిగింది. ఎవరిమీదనైనా ఎవరైనా దౌర్జన్యము చేసినప్పుడు, రేపులు చేసినప్పుడు సరిఅయిన చర్య తీసుకొని కారకులైనవారిని శిక్షించకపోతే అవి అట్లాగే మరొకదగ్గర జరిగే అవకాశము వున్నది కాబట్టి సోషల్‌గా వారికి ఎన్‌కరేజిమెంటు ఇవ్వాలని కోరుతున్నాను. ఇంతకుముందు మనము పేపరులో చూశాము. ఒక ఉపాధ్యాయుడు బడి పిల్లలను లోనికి రానీయకుండా బయటనే కూర్చోబెట్టాడు అంటే ఈనాటికి కూడా ఇంకా ఏస్థాయిలో యే స్థితిలో ఈ సమాజము వున్నదో మరొకసారి ఆలోచించవలసిన అవసరము వున్నదని మనవిచేస్తున్నాను. అట్లాగే ట్విన్‌సిటీస్‌లో వున్నటువంటి ఆశ్రమ స్కూల్సుకు భవనాలు లేవు. కుటుంబాలకోసం కట్టినటువంటి భవనాలలో వున్నాయి. కాబట్టి విద్యార్థులకు సరిఅయిన వసతులు లేవు. వారికి గజ్జి మొదలైన వ్యాధులు వస్తున్నవి. అనేక రకాలుగా బాధపడుతూ వున్నారు. మందులుకూడా సక్రమంగా లేవు. వాతావరణం మంచిగా లేదు. తరువాత సోదర సభ్యులు సంజీవరావుగారు చెప్పినట్లు ఇంజనీరింగు సీట్లు — 600 సీట్లు రిజర్వేషను వుంటే, ఈనాడు 200 సీట్లు మాత్రమే ఇచ్చి, మిగతావి వేరేవారికి ట్రాన్సఫరు

చేసిన విషయాలుకూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. రిజర్వేషనులు ఇంప్లిమెంటు అయ్యేటట్టు మంత్రిగారు చూడాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు) :- అధ్యక్షా, ఈ సాంఘిక సంక్షేమ పథకాల కోసం దాదాపు మూడువందల నలభై రెండున్నర కోట్ల రూపాయలు కేటాయించారు. చాలా సంతోషం. ఈ విషయంలో నేను ఒక పాయంటు చెప్పదలచుకున్నాను. ఈ పథ కాలు అన్నీకూడా యిప్పుడు ప్రభుత్వంకానీ, ఇంతకుముందు ప్రభుత్వంకానీ – ఈ పాలక వర్గాల దయాదాక్షిణ్యాలతో వచ్చినవి కావు. ఇవి గత సుదీర్ఘకాలంగా గ్రామీణ ప్రజలు, వ్యవసాయ కార్మికులు పెద్ద పెద్ద ఉద్యమాలు జరిపిన ఫలితంగానే – ఈ పాలకవర్గాలు అప్పుడు ఒకటి, ఇప్పుడు ఒకటి యిస్తూ వచ్చాయి. రెండవది – ఇన్ని కోట్లు కేటా యించారుకదా, కేంద్రంనుంచి దీనికి యెంత కేటాయించబడింది ? మనకు యెంత వస్తూ వుంది ? ఈ పద్దుల వివరణలలో క్లారిఫై చేసివుంటే బాగుండేది. ప్రధానంగా వుండేటటు వంటి హెడ్స్ క్రింద కేటాయింపులు గత మూడు సంవత్సరాల నుంచి అంతకంతకు తగ్గి పోతున్నాయి తప్ప పెరగడం లేదు. ఇళ్ళ స్థలాలు చూడండి.

ఇళ్ళ స్థలాల విషయంలో చాలా కాలంనుంచి విమర్శలు వస్తున్నాయి. కేటాయిం చిన పన్నెండున్నర లక్షల రూపాయలు జిల్లాలకు, మండలాలకు సర్దాలి. కానీ యిప్పుడు– ఇళ్ళు కట్టుకోవడానికి కేటాయించిన డబ్బు 6,000, 8,000 రూపాయలు సరిపోవడంలేదు. ఎందుకంటే మాగాణి భూముల్లో యిళ్ళు కట్టాలంటే చాలా యిబ్బందులు వుంటున్నాయి. వాటి ధర యెక్కువ. తరువాత స్థలం లెవలింగు చేయడానికికూడా చాలా యెక్కువ డబ్బు ఖర్చు అవుతున్నది. కాబట్టి ఇళ్ళకు యెక్కువ డబ్బు కేటాయించి, ఇళ్ళ సమ స్యను త్వరగా పరిష్కరిస్తే మంచిదని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. స్థలాలను లెవలింగు ప్రభుత్వమే చేయించాలి. గ్రామాలలో చాలా బంజరు భూములు ప్రభుత్వానివి వున్నాయి. ఇపుడు గ్రామాలలో చాలా తమాషా జరగుతున్నది. ఇళ్ళ స్థలాలకు ఫలానా భూమిని కేటాయిస్తున్నామని తెలుసుకొని, గృహనిర్మాణం కావలసిన స్థలాలలో కొబ్బరిచెట్లు, ఇతర పళ్ళ చెట్లు పెంచి – వాటిని గృహ నిర్మాణానికి అనువుగానివిగా చేసి, గ్రామ పెద్దలు లాభాలు పొందుతున్నారు. ఈ పద్ధతిని అరికట్టాలి. శాశ్వత గృహ నిర్మాణానికిగాను పేద ప్రజలను షేరు కాపిటల్ కట్టమంటున్నారు. రెండువేల రూపాయలు బెనిఫిషియరీ షేరు కాపిటల్ పెట్టుకోలేనందువల్ల చాలా యిళ్ళు కట్టడం ఆగిపోతున్నాయి. కాబట్టి యీ పేద ప్రజానీకాన్ని యిబ్బందిపాలు చేయకుండా షేరు కాపిటల్‌కు కావలసిన మొత్తాన్నికూడా ప్రభుత్వమే సబ్సిడీ రూపంలో యిచ్చి, పేద ప్రజానీకానికి యిళ్ళు యేర్పాటు చేయాలని కోరుతున్నాను.

వృద్ధాప్య పింఛను విషయం తీసుకుంటే, ఇదంతా అంకెల గారడీగా కనిపిస్తు న్నది. గత సంవత్సరం వృద్ధాప్య పింఛను క్రింద 3,53,263 మందికిగాను 6 కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. ఈసంవత్సరం 2 లక్షల మందికని దానిఏలాటుమెంటు

తగ్గించారు. అంతకుముందు యిచ్చినవారి సంఖ్యకంటే కూడా తగ్గించారన్నమాట. ఇట్లా యెందుకు తగ్గించారు? వ్యవసాయ కార్మికులకు పింఛను విషయంలో 1-11-1984 ఆ తరువాత 5 నెలలకుగాను యిచ్చిన మొత్తం యెంతంటే — 6 లక్షల మందికిగాను 25 కోట్ల రూపాయలన్నారు. ఇదంతాకూడా అంకెల గారడీగా కనబడుతున్నది. ఈ అంకెల గారడీని మంత్రిగారు వివరించాలి. వ్యవసాయ కార్మికులకు 53 వేల మందికి కుటుంబంలో 5 మంది సభ్యుల వంతున తీసుకుంటే, 61 లక్షల కుటుంబాలు ఆంధ్ర ప్రదేశ్‌లో వున్నాయి. గవర్నమెంటు లెక్కల ప్రకారంగానే 13 లక్షల కుటుంబాలు వున్నట్లు లెక్కలు చూపిస్తున్నపుడు, గవర్నమెంటువారు కేటాయించిన డబ్బు యేడాదికి రు॥ 7 లక్షలు యెన్ని కుటుంబాలకు యివ్వాలి. ఈ విధంగా యెన్నాళ్ళు యీ వ్యవసాయ కార్మికులకు సహాయం అందిస్తారు? ఇంటికి 60 రూపాయలు చొప్పున అయినా యీ వ్యవసాయ కార్మికులకు నిరుద్యోగ భృతి క్రింద యివ్వాలని మంత్రిగార్ని కోరుతున్నాను. తరువాత హరిజనులపైన అత్యాచారాలను, రేపు కేసులను విచారించడానికిగాను సంచార న్యాయస్థానాలు పెట్టారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే అవి పనిచేయడం లేదు. ఈ సంవత్సరం క్రొత్తగా 12,890 కేసులు వస్తే — అందులో 502 కేసులు మాత్రమే పరిష్కారం చేసారు. 288 కేసులలో రాజీకి వచ్చినవి వున్నాయి కాని యీ కేసులు కాగ్నిజెబుల్ కేసులు కదా? ఎందుకు రాజీకి వదలిపెట్టారో అర్థము కావడము లేదు.

(బెల్)

ఇక బీద, ఎస్.సి. బి.సి, ఎస్.టి. లకు హాస్టల్సు వున్నాయి. వాటిని యెందుకు పెంచరు? అందులో వుంటున్న బాలురకు యిస్తున్న మెస్ చార్జీలు పెంచాలి. అసలు సరిపోవడము లేదు. రెసిడెన్షియల్ స్కూల్సులోవున్న బోర్డర్సుకు యే విధముగా మెస్ చార్జీలు యిస్తున్నారో — అదే విధముగా యీ ఎస్.సి., ఎస్.టి. హాస్టల్సువారికి కూడా బోర్డింగు చార్జీలు యివ్వాలని కోరుతున్నాను. ఈ హాస్టల్సులో సంఖ్య పెరగాలంటే ముందుగా గ్రామాలలో ప్రాథమిక పాఠశాలల సంఖ్యను పెంచాలి. మధ్యాహ్న భోజనపథకము పెట్టిన తరువాత యీ హాస్టల్సులో సంఖ్య పెరిగింది. కాని మధ్యాహ్న భోజన పథకము అమలులో డబ్బు వృధా అవుతోందని ఆ పథకాన్ని యెత్తివేసారు. ఏదో "ఎలుకలు యింటిలో వున్నాయని యింటినే తగులబెట్టినట్లు" — ఈ ప్రభుత్వము మధ్యాహ్న భోజన పథకాన్ని యెత్తివేసింది. కానీ, యీ పథకాన్ని పునః ప్రారంభించడానికి మరల ఆలోచన చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

(బెల్)

రెసిడెన్షియల్ స్కూల్సు పెట్టారు సంతోషమే. కానీ, అందులో విద్యాప్రమాణాలను పెంచాలని కోరుతున్నాను. అవినీతి గ్లారింగ్ ఎగ్జాంపుల్‌గా చెబుతున్నారు. తరువాత గుంటూరు జిల్లాలో ఒక సంస్థను గిరిజనుల కొరకు స్థాపించి — గిరిజనులు కానివారిని గిరిజనులుగా చూపించి, వారికి మార్జినల్ మనీ క్రింద కొంత డబ్బు యిచ్చారు. విషయము మంత్రిగారికి తెలిసే వుంటుంది. ఇటువంటివాటికి ప్రభుత్వ ఆమోదముద్ర వుందా లేదా

ఆనే విషయము చెప్పాలని కోరుతున్నాను. ఇవన్నీ సంక్షేమ కార్యక్రమాల పేరుతో జరుగుతున్న మిస్‌యూజ్‌కు ఉదాహరణ మాత్రమే. తరువాత ప్రభుత్వము నిర్ణయించిన వేతనాలు అమలుపరిచేలా చూడాలి. ఇందువల్ల ప్రభుత్వానికి పెద్ద ఖర్చయ్యేదికూడా యేమీ వుండదు. ఏమైనా భూ సమస్య పరిష్కారము కానిదే రాష్ట్రములో నిజమైన సంక్షేమము జరిగినట్లు కాదని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

ఇ. సీతారామమ్మ (కూచినపూడి) :- అధ్యక్షా, సాంఘిక సంక్షేమశాఖ డిమాండును నేను బలపరుస్తున్నాను. ఈ ప్రభుత్వము ప్రజల సంక్షేమము కోసము వృద్ధాప్య పెన్షన్లు, విడోలకూ, గర్భిణీ స్త్రీలకూ పెన్షన్లు యిచ్చే పథకాలను ప్రవేశపెట్టినట్టుగా ఏ రాష్ట్రములోనూ, ఏ ప్రభుత్వములోనూ యిలాంటి పథకాలు ప్రవేశపెట్టడము జరగలేదు. ఈ పెన్షన్ పథకాలు ప్రవేశపెట్టినందుకు చాలా సంతోషిస్తున్నాను. అంతేకాక మన రాష్ట్రములో స్త్రీల సంక్షేమము కోసము అన్నగారు వచ్చాక అనేక కార్యక్రమాలను చేపట్టడము జరిగింది. ఇక శిశు సంక్షేమము విషయము తీసుకొంటే — పసి పిల్లలకు మూడు మాసాలు వచ్చేవరకూ పాలను యిచ్చే కార్యక్రమము శిశు సంక్షేమ శాఖ ద్వారా చేపట్టడము జరిగింది. ఇక హరిజనులకు, గిరిజన విద్యార్థులకు హాస్టల్సు వున్నాయి. కార్యక్రమాలు బాగానే జరుగుతున్నాయి. కానీ, బి.సి. విద్యార్థులకు తగిన హాస్టల్సు యేర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇకపోతే యీనాడు అనేకమంది స్త్రీలు ఉద్యోగాలు చేస్తున్నప్పటికీ — జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లోనో, తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లోనో కేవలము 1, 2 హాస్టల్సు మాత్రము వున్నాయి. ఇవి చాలవు ఇప్పుడు మండలాలు యేర్పాటుచేసారు కాబట్టి ప్రతి మండలములోనూ ఉద్యోగాలు చేస్తున్న స్త్రీలకోసము హాస్టల్స్ నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. స్త్రీలకు రక్షణ కల్పించాలంటే, హాస్టల్స్ యేర్పాటు చేయడము చాలా అవసరమని మనవి చేస్తున్నాను. ఇక యీనాడు అనేక విముక్తి కార్యక్రమాలను చేపట్టారు వీటిలో ముఖ్యముగా మరుగుదొడ్ల విషయములో, ఎక్కువ శ్రద్ధ తీసుకోవలసిన అవసరము వుంది. స్త్రీలకు మరుగుదొడ్లు యేర్పాటుచేసే విషయములో యెక్కువ శ్రద్ధ తీసుకోవాలనీ కోరుతున్నాను. మరుగుదొడ్లు అన్నిచోట్లా లేవు. కాబట్టి ప్రతి మండలములోనూ మరుగుదొడ్లు నిర్మించే కార్యక్రమాన్ని పెద్ద యెత్తున చేపట్టవలసిందిగా మనవి చేస్తున్నాను. ఈ సందర్భములో మరో విషయము చెప్పదలచుకొన్నాను. అదేమిటంటే పచ్చకార్డులు వున్న గర్భిణీ స్త్రీలకు 8, 9 వ మాసాలలో నెలకు 20 రూపాయలచొప్పున ఇస్తున్నారు. అట్లాగే మరొకపథకం క్రింద కొంతమందికి నెలకు 40 రూపాయల చొప్పున యిస్తున్నారు. ఆ సమయములో గర్భిణీ స్త్రీలు పనికి వెళ్ళే పరిస్థితి వుండదు. ఇంట్లోనే వుండవలసి వస్తుందనే దృష్టితో ఈ స్కీమ్ను పెట్టారు. ఐతే, ఈ మొత్తము చాలా తక్కువ. అందువల్ల 20 రూపాయలు పొందుతున్నవారికి 40 రూపాయలు, 40 రూపాయలు పొందుతున్నవారికి 60 రూపాయలు యిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. అంతేకాక, కేవలము 8, 9 మాసాలలో డెలివరీ అయిన తరువాత ఒక మాసము వరకూ డబ్బు యివ్వడము జరుగు

తుందని డిమాండులో పేర్కొన్నారు. ఐతే, డెలివరీ అయినాక మూడు మాసాలవరకూ వారు పనిచేసుకోవాలంటే యిబ్బంది కలుగుతుంది కాబట్టి డెలివరీ అయినాక మూడు మాసాలవరకూ యీ సదుపాయము కలుగజేయవలసిందిగా మనవి చేస్తున్నాను. ఇక యీనాడు విడోలకు కేవలము 30, 40 రూపాయల పెన్షన్ యిస్తున్నారు. ఇది చాలదు. అందువల్ల ప్రతి విడోకుకూడా కుటీర పరిశ్రమ పెట్టుకొనేందుకు అప్పులు యిప్పించి సహాయము చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. సంక్షేమ కార్యక్రమాల గురించి చెప్పాలంటే అనేకము వున్నాయి. ముఖ్యముగా యీనాడు కొంతమంది వృద్ధుల కోసము హాస్టల్స్ పెట్టారు. కానీ, వాటిలో కేవలము 5, 10 పడకలు మాత్రమే వున్నాయి. వాటిలో యెక్కువ పడకలను యేర్పాటు చేయాలని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. జయపాల్ (పరకాల) :- అధ్యక్షా, హరిజనుల సంక్షేమముకోసము జనాభా ప్రాతిపదికపై బడ్జెట్ ఎలాట్‌మెంట్ జరగలేదు. కేంద్ర ప్రభుత్వముకానీ, రాష్ట్ర ప్రభుత్వముకానీ బడ్జెట్ ఎలాట్‌మెంట్ విషయములో చిన్నచూపు చూస్తున్నవి. ఉదాహరణకు మొదటి పంచవర్ష ప్రణాళికా కాలములో 5 వేల కోట్ల రూపాయల బడ్జెట్‌లో కులాల వారి అభివృద్ధికి కేవలము .3 పర్సెంట్ మాత్రమే, అంటే మూడువందల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడము జరిగింది ఈ విధముగా హరిజనులకు బిచ్చము మాదిరిగా కొంత ఇస్తే సరిపోదు. వారి అభివృద్ధికోసము చేపట్టిన కార్యక్రమాలు కేవలము కాగితాలమీద వుంటున్నాయే తప్ప వాస్తవానికి ఒక రూపము దాల్చడము లేదు. ఈనాడు సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో దాదాపు 17 వేల మంది ప్రైమరీ స్కూల్స్‌లో చదువుతున్న విద్యార్థులు వున్నారు. కానీ. వారి చదువు సరిగా కొనసాగడము లేదు. అందుకు కారణము యేమిటంటే — స్కూళ్ళు వున్నచోట్ల పంతుళ్ళు వుండరు, పంతుళ్ళు వున్నచోట్ల స్కూల్సు వుండవు. ఈ పరిస్థితిని గ్రహించే, ఆర్థికముగా బాగావున్న పెద్దలు ప్రైవేటు రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించారు. వాటిలో చాలామంది విద్యార్థులు చదువుకొంటున్నారు. అందువల్ల ప్రైవేటు రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఎడ్మిషన్ పొందిన హరిజన విద్యార్థులకయ్యే ఖర్చునంతా ప్రభుత్వమే భరించాలని కోరుతున్నాను. వివిధ స్కీమ్స్ క్రింద ఇదివరకు ప్రభుత్వము హరిజనుల కోసము గుడిసెలను కట్టించింది కానీ, అవి వర్షా కాలములో కూలిపోవడమో, ఎండా కాలములో కాలిపోవడమో జరిగింది. ఈ ప్రభుత్వము వచ్చాక పేదలకు పక్కా ఇళ్ళు నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టింది. ఐతే, ఇళ్ళు నిర్మించడానికి స్థలము సేకరించేందుకు భూములకు సరైన రేటు ఇవ్వకపోవడమువల్ల భూస్వాములు తమ భూములను ఇవ్వడానికి ముందుకు రావడము లేదు. ఒకవేళ ఆఫీసర్లు బలవంతముగా భూములను స్వాధీనము చేసుకొనడానికి ప్రయత్నిస్తే, వారు కోర్టులకు వెళ్ళి స్టే ఆర్డర్స్ తెచ్చుకోవడము జరుగుతోంది. ఫలితముగా ఇళ్ళ నిర్మాణములో చాలా జాప్యము జరుగుతోంది. ఇకపోతే, కాలేజి హాస్టల్స్‌లో విద్యార్థులకంటే బయటివారే యెక్కువగా వుంటున్నారని కాలేజి హాస్టల్స్‌ను తీసివేసారు. దీనివల్ల పేద విద్యార్థులకు ఇబ్బంది కలుగుతోంది. వివిధ కులాలవారు — తమ కులము విద్యార్థుల కోసము హాస్టల్స్ ప్రారంభిస్తున్నారు. ఈ విధముగా కులాలవారీ హాస్టల్స్ యేర్పాటవుతున్నాయి. కానీ

హరిజనులు, తదితర బలహీనవర్గాల విద్యార్థులకు ఇబ్బంది కలుగుతోంది. కాబట్టి వీరి బాధ్యతను ప్రభుత్వమే తీసుకొని, హాస్టల్స్ పునః ప్రారంభించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఇకపోతే, ఈనాడు హరిజన స్త్రీలను రేప్ చేయడము, హరిజన నాయకులను హత్య చేయడమువంటి అనేక అత్యాచారాలు జరగడము చూస్తున్నాము. ఈ తెలుగుదేశము ప్రభుత్వము వచ్చిన తరువాత పదిరికుప్పంలో ఇళ్ళు కాలిపోవడము, మొన్న కారంచేడులో హరిజనులను ఒక పథకము ప్రకారము హత్య చేయడము జరిగింది. సరే, ఇదివరకు ప్రభుత్వములో జరగలేదని కాదు. అది ఒక స్పోర్టి ఇన్‌సిడెంటుగా జరిగింది. ఒకరు, ఇద్దరు చావడము. ఇరువర్గాల మధ్య ఇద్దరూ ఇన్‌జూరిస్ కావడము, కానీ యీ కారంచేడు ఇన్‌సిడెంటులో మాత్రము — ఒకే వర్గమువారు యీ హరిజనులను వేటాడి చంపడము జరిగింది. ఆ విషయములో ఇంతవరకు నిందితులను పూర్తిగా అరెస్టుచేయలేదు. ఈ విషయము మీరు అర్థము చేసుకోవలసినది. దాదాపు యీ రాష్ట్రములో కోటిమంది హరిజనులయొక్క హృదయము హర్టు అయింది. మీకు తెలుసు. మసాల ఈరన్న ఇదే అసెంబ్లీలో, సీతామోహన్‌గారు పార్లమెంటులో హరిజనులకు ప్రత్యేకముగా ఒక జిల్లా కావాలన్నారు. వారి ఉద్దేశము వాస్తవానికి కావాలని కాదు. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత యీ బలహీన వర్గాలపై అగ్ర జాతులవారు, ఆర్థికముగా బాగా వున్నవారు యీ అత్యాచారాలు యెందుకు జరపాలని వారి ఉద్దేశము. కానీ వాస్తవానికి సపరేట్ దేశముకానీ రాష్ట్రముకాని కావాలని కాదు. అధ్యక్షా, ఇక రిజర్వేషన్‌కు వస్తే, ఈ రిజర్వేషన్ విషయములో ఒక్క రాజకీయ రిజర్వేషన్స్ తప్ప, ఈ ఉద్యోగాల్లో మాత్రము రిజర్వేషన్స్ అమలుజరగడము లేదు. అనేక ప్రైవేటు కార్పొరేషన్స్, పబ్లిక్ కార్పొరేషన్స్‌లో ఉన్నతోద్యోగాలలో యీ కులమువారిని సరిగా యేదో కారణమువల్ల నియమించడము లేదు. మొన్ననే ముఖ్యమంత్రిగారికి దాదాపు రెండు నెలల క్రింద కాకతీయ యూనివర్శిటీవారు ఆ కాలేజీ లోపల రిజర్వేషన్స్ సరిగా అమలుపరచడము లేదని, మెమోరాండము రూపములో ఒక బుక్‌లెట్ ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు వాటిమీద యేమి చర్య తీసుకున్నారో తెలియదు.

శ్రీ కె బాపిరాజు :- ఇపుడు మీరు పాలసీ పెడతామన్నారు.

ఛైర్‌మెన్ :- నేను కూర్చున్నపుడు పాలసీ ప్రకాశమే చేస్తాను. వారికి వచ్చిన తరువాత మీకు వస్తుంది. (ఛాన్సు)

శ్రీ కె. బాపిరాజు :- రేషియో యెలా చెప్పండి?

(ఇంటిరప్షన్)

నా ఆకారము భయంకరముగా వుంటుంది కానీ అన్యాయముచేసే ధైర్యము నాకు లేదు. అధ్యక్షా, రూలింగు పార్టీకి రెండు, అపోజిషన్ కాంగ్రెసు (ఐ) కి ఒకటి, 200 సుమారుతో వున్నవారికి రెండు, 50 కి ఒకటి, అందరు కలిపి ఇండిపెండెంట్లుకాని అన్ని

పార్టీలను కలిపి మాతో సమానముగా ఒకటి ఇస్తామని కాదు. మాకు హక్కు వుందని మీకు తెలియజేస్తున్నాను. దయాదాక్షిణ్యాలు అక్కరలేదు. ఆ రేషియో మీరు చేయాలి. సిపిఐ కి ఒకటి, సిపిఎమ్ కి ఒకటి అంటే కుదరదు అధ్యక్షా. ఆ రేషియో ధర్మముగా వుంటుంది అనుకొంటాను.

ఛైర్‌మెన్ :- ఐ విల్ ఫాలో యిట్.

శ్రీ వి. జైపాల్ :- అధ్యక్షా, యీరోజు గ్రామాలలో ముఖ్యంగా యువకుల పరిస్థితి చాలా ఘోరంగా వున్నది. హరిజన యువకులు అన్యాయాలను వారు ఎదిరించడము కోసము వారు పోలీసువారికి రిపోర్టు ఇచ్చినప్పుడు లేకుంటే వారు యేదో ఎక్స్‌ట్రిమిస్టులకు సంబంధం వుందనో యెలాంటి ఎంక్వయిరీ లేకుండా హరిజనులను లాకప్‌లో పెట్టి నెలలు, వారాలుకొద్దీ వుంచడము జరుగుతుంది. ఈ విషయములో హరిజనులకి యీ ప్రభుత్వము ఏమిచేస్తుంది తమకొరకు అనే ఒక భావన వుంది. ఇన్నిరోజులు హరిజనులువేరు, ఇపుడు హరిజనులు వేరు. గ్రామాలలో హరిజనులకు నాయకత్వము దొరుకుతున్నది. హరిజనులకు ఉపాధి కల్పన కల్పించి ...

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :- ఇపుడు, పార్లమెంటులో ఏవిధంగా అయితే అనుసరిస్తున్నారో అలాగే సంఖ్యాబలాన్నిబట్టి సమయాన్ని కేటాయించాలి. మనకు జరుగుతుంది ఏమిటంటే, అసలు కోట్ల రూపాయలకు డిమాండు చర్చించడము జరగిడములేదు. 10-15 రోజులనుండి ఇతర విషయాలకు వెళ్ళిపోతుంది. సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు ఎక్కువ సమయాన్ని కేటాయించండి. మా పార్టీకి 200 మందికి సరిపోయే సమయాన్ని కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ మసాల ఈరన్న :- అధ్యక్షా, విద్యాధరరావుగారు (కన్నడంలో) కొంత మాట్లాడారు.

ఛైర్‌మెన్ :- తెలుగులో మాట్లాడండి.

శ్రీ మసాల ఈరన్న :- ఇపుడు మీకు వచ్చిన బాషే రాదు అంటారు. నేను, గౌరవసభ్యులకు మీరు ఇచ్చిన టయిమ్ 28 నిముషాలు నర్సిములు గారికి ఇచ్చారు.

ఛైర్‌మెన్ :- ఎవరికి లేదు, ఇవ్వలేదు.

శ్రీ మసాల ఈరన్న :- అవునండి, విద్యాధరరావుగారికి అర్ధగంట ఇచ్చారు.

(ఇంటరప్షన్)

శ్రీ ఎ. నరేంద్ర :- పాయింట్ ఆఫ్ ఆర్డర్ — అధ్యక్షా, ఇపుడు బాపిరాజుగారు లేచి మెల్లగా, చల్లగా చెప్పగానే వారికి అవకాశము ఇస్తే ఎట్లా ? మీరు వారి సంఖ్యను బట్టి వారికి ఇవ్వండి, వారి సంఖ్యనుబట్టి (తెలుగుదేశం) వారికి ఇవ్వండి, మిగతా పార్టీలవారు మాట్లాడకుండా ఒక్కరే మాట్లాడాలనే ఉద్దేశము మంచిదికాదు. వారిని మాట్లాడనీయండి

శ్రీ మసాల ఈరన్న :- అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన సోషల్ వెల్‌ఫేర్ బడ్జెటును నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. యీ బడ్జెటును మా హరిజనులకు ఇచ్చినది 420 బడ్జెటుగా నేను వర్ణిస్తున్నాను.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి (రాపూర్) :- సభ్యులు 420 బడ్జెటు అనడము ఏమీ బాగాలేదు.

శ్రీ మసాల ఈరన్న :- అది నిజంగా 420 బడ్జెటే.

(శ్రీ టి. సీతారామ్, శ్రీ జి. బుచ్చయ్య చౌదరి ఇంకా ఇతర తెలుగుదేశం మెంబర్లు లేచి ఇంటరెప్టు చేశారు.)

శ్రీ టి. సీతారామ్ :- 420 అంటే అర్థము వారికి తెలియదు. 420 వారికి 420 బడ్జెటులాగే కనపడుతుంది. ఇది 420 అనేది క్లియర్‌గా అన్ పార్లమెంటరీ పదము కాబట్టి దానిని రికార్డులనుంచి తొలగించాలని స్పీకరుగారిని కోరుతున్నాను.

శ్రీ మసాల ఈరన్న :- యీ సోషల్ వెల్‌ఫేర్ బడ్జెటుక్రింద 1,26,00,000 రూపాయలు హరిజనులకు, గిరిజనులకు కేటాయించినట్లు బడ్జెటులో చూపించారు. అంటే మొత్తము బడ్జెటు 100 రూపాయలులో కనీసము 14 రూపాయలు కూడా యీ హరిజనుల, గిరిజనుల అభివృద్ధికి కేటాయించలేదు. అందువల్ల ఇది 420 బడ్జెటుగానే నేను వర్ణిస్తాను.

శ్రీ టి. శీతారామ్ :- గౌరవసభ్యులు 420 మాటను వాడవద్దని ఆదేశింపవలసిందిగా స్పీకరుగారిని మరల కోరుతున్నాను.

శ్రీ మసాలా ఈరన్న :- వాస్తవాలు చెబుతున్నపుడు అన్‌పార్లమెంటరీ ఎట్లాగు అవుతుంది.

శ్రీ టి. శీతారామ్ :- యీ సభా గౌరవాన్ని, హుందాతనాన్ని యీ సభ్యులు కాపాడవలసిన అవసరము వుంది. గౌరవ అధ్యక్షులవారు ఇటువంటి పదాలు వాడినపుడు వాటిని రికార్డునుంచి తొలగించాలని అన్నారు. అదే ప్రకారము ఇపుడు యీ 420 పదాన్ని కూడా రికార్డునుంచి తొలగించాలని కోరుతున్నాను.

శ్రీ మసాల ఈరన్న :- ఈ సోషల్ వెల్‌ఫేర్‌కు చాలా తక్కువ బడ్జెటు పెట్టారు. తరువాత ప్రతి గవర్నమెంటు డిపార్టుమెంటులోనూ కూడా హరిజనులకు రిజర్వేషన్స్ ప్రకారము కోటాలు రావడము లేదు.

ఇంటరప్షన్

జి.ఓ. ఎమ్.ఎస్. నెం. 117 ఎడ్యుకేషన్ తేది 5-3-1983 నోటిఫికేషన్ ప్రకారము 15 శాతము షెడ్యూలు క్యాస్ట్ వారికి, షెడ్యూలు ట్రైబ్స్ 7 శాతము వస్తాయి. కానీ ప్రభుత్వమువారు ప్రెష్‌గా ఒక నోటిఫికేషన్ ఇష్యూ చేసారు. నెం. 3638 డి. 107 ఎడ్యుకేషన్ 1984 ప్రకారము రిజర్వేషన్స్ కోటాను మార్చారు. మంత్రిగారు, ఇక్కడి సభ్యులు నాదగ్గర వున్న జి.ఓ. కాపీ తీసుకొని చదివితే అర్థము అవుతుంది. హరిజనులకు కూడా మెరిట్ కావాలని ఆ జి.ఓ. లో కండిషన్ పెట్టారు. ఆ ప్రకారము ఉస్మానియా యూనివర్శిటీలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. కాబట్టి యీ జి.ఓ. లు అడ్డము పెట్టుకొని, ఏదో రిజర్వేషన్స్ పేరుకు ఇస్తున్నామని చేయడము ప్రభుత్వానికి మంచిది

కాదు. కాబట్టి హరిజనులకు రాజ్యాంగములో ఇచ్చిన ప్రకారము రిజర్వేషన్స్‌ను అమలు పరచవలసిందిగా కోరుతున్నాను. ఆ రిజర్వేషన్స్ కోటాను తగ్గించే హక్కు యెవరికీ లేదని మనవి చేస్తున్నాను.

తరువాత, గుంటూరుజిల్లా బాపట్లలో ఒక ఎడ్యుకేషన్ ఆఫీసరు స్కూల్సులో హరిజనులకు, గిరిజనులకు పసుపు బట్టలు వేసుకొని మాత్రమే స్కూల్సుకు రావాలని రిసెన్‌గా ఆదేశించారు. అంటే పిల్లల దగ్గరనుంచి క్యాస్ట్ ఫీలింగు చూపుతున్నారు. ఆ పసుపు బట్టలే కనుక తెలుగుదేశము ప్రభుత్వము మెప్పుకోసము పిల్లలను వేసుకోమంటే — హరిజనులు, గిరిజనులు పిల్లలకు కాకుండా — 6 కోట్ల మంది జనాభానుకూడా పసుపుబట్టలే వేసుకోమని ఆదేశిస్తే మంచిది. కాబట్టి యీ పసుపు బట్టలు హరిజన, గిరిజన పిల్లలను వేసుకోమని ఎడ్యుకేషన్ ఆఫీసరు చెప్పడము పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని మనవిచేస్తున్నాను.

తరువాత బడిపిల్లలకు ఇచ్చే భోజనము పథకము రద్దుచేసారు. అందువల్ల, ఇక మా హరిజన, గిరిజన అభివృద్ధికి యీ ప్రభుత్వము కేటాయించింది యేమీ కనపడడము లేదు. భోజన పథకము వుంటే హరిజన, గిరిజన బాలురు కొంత ఉత్సాహముతో చదువుకునేవారు. తమిళనాడు రాష్ట్రములో చాలా బాగా నడుపుతున్నారు. ఆదిశేషయ్యగారు యీ పథకాన్ని అమలుచేయవలసిందిగా రికమెండు చేసినా ప్రభుత్వము పట్టించుకోలేదు. తమిళనాడులో ఇది సక్రమమైన పద్ధతిలో జరిగింది. అక్కడా అవినీతిపరులు వున్నారు. లేరని కాదు. వారందరినీ కంట్రోలు చేసుకొని చేశారు

ఈ భోజనము పథకంవల్ల అక్కడ 1981-82 లో విద్యార్థుల సంఖ్య 1.7 లక్షలకు పెరిగింది. తరువాత 1983-84 లో అది 3.82 లక్షలకు పెరిగింది. ఆవిధంగా విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఇప్పుడు మన రాష్ట్రములో యీ పథకం రద్దుచేసిన దానికి విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. ఇది రద్దుచేసి జతబట్టలు ఇస్తున్నందువల్ల అంటరానితనం పెరిగిపోయింది. దీనికి బడ్జెటు పెట్టి యీ భోజనము పథకము అమలు జరిపి తీరాలి.

(అధ్యక్షులవారు బెల్లు కొట్టారు)

బెల్లు ఎందుకు కొడతారు అధ్యక్షా ? నరసింహులుగారికి ఎంత టైము ఇచ్చారు ? భోజనము పథకము పెట్టితీరాలని, ఆదిశేషయ్యగారిమాట పాటించాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక ఇళ్ళస్థలాలు — అయిదు సంవత్సరాలలో 4 లక్షలమంది ఎస్‌సి, ఎస్‌టి, బిసి లకు పక్కాఇళ్ళు కట్టిస్తాము అన్నారు. ఎక్కడా లేదు. అక్కడ బిడివోలు, సూపర్‌వైజర్స్, హరిజనుల ఇళ్ళకోసం వచ్చిన సిమెంట్ తింటారు. ఇళ్ళుకట్టరు, చెక్కులు చూపిస్తారు. ఈ ప్రభుత్వము అటువంటి వారిని సమర్థిస్తోంది. దొడ్డిదారిని ప్రభుత్వము సమర్థిస్తూ వుందని అట్లాకాకుండా పక్కా ఇళ్ళు సక్రమమైన పద్ధతిలో కట్టాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. హరిజనుల పేరుతో 4 60 లక్షల మంది బోగస్ సర్టిఫికేట్స్‌తో ఉద్యోగాలలో వున్నారు. గౌరవసభ్యులు బుచ్చయ్య చౌదరిగారు చెప్పారు. కొండకాపు, కొండరెడ్డి, బుడినె, మదారి, కురబ — ఇలా వీరు హరిజనుల హక్కులను కాజేసి 4.60 లక్షల మంది దొంగ సర్టిఫికేట్స్‌తో వున్నారు. ఈ విషయము మంత్రిణిగారికి వ్రాసి

వుంటిమి. జవాబు ఇస్తామని ఇవ్వలేదు. ఇప్పుడు అప్పుడు అని దాటవేశారు. ఆమె పలనాటి నాగమ్మ, ఊరికే మభ్యపెడుతోంది. ఈ విషయము తెలుసుకోవాలని మంత్రిణిగారిని కోరుతున్నాను.

చైర్మన్ :- ఆదెన్నగారు మాట్లాడరండి.

శ్రీ కె. ఆదెన్న (సంతనూతలపాడు) :- అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వము తరపున మంత్రిణిగారు ప్రవేశపెట్టిన యీ బడ్జెట్‌ను పూర్తిగా సమర్థిస్తున్నాను ...

(శ్రీ మసాల ఈరన్న తన సీటుపై నుంచొని మాట్లాడుతూ పుస్తకములు చూపెట్టారు)

చైర్మన్ :- రెండు నిముషాలలో పూర్తిచెయ్యండి ఈరన్నగారు.

శ్రీ మసాల ఈరన్న :- ఈ విషయములో విచారణ జరిపి సక్రమమైన పద్ధతిలో చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఈ 4.60 లక్షల మంది విషయములో చర్య తీసుకోవాలి. కారంచేడు సంఘటనవల్ల, యెంతోమంది నాశనమయ్యారు. ఈ ప్రభుత్వం సుప్రీమ్ కోర్టు జడ్జి అని, హైకోర్టు జడ్జి అని మభ్యపెడుతోంది. ఇప్పటికైనా నిందితులను పట్టుకుంటారా? ఎంక్వైరీ ఆఫీసరుగా యెవరిని వేశారు? గ్రామాన్ని విడిచిపెట్టి బ్రతుకుతున్న వారికి యీ ప్రభుత్వం రక్షణ ఇవ్వాలి. దీవి విషయములో చర్య తీసుకోకుండా వుంటే, ఆందోళన చేస్తామని మనవివేస్తూ శలవు తీసుకుంటున్నాను — మీరు బెల్ కొడతారు — ఇదిగో క్రొత్త జి.ఓ. ఇది యెంతోకాలం వుండదు.

శ్రీ కె ఆదెన్న :- ఈ సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో విద్యార్థుల ఉత్తీర్ణపు సంఖ్య చాలా తగ్గిపోతూ వుంది. ఈ హాస్టల్స్‌లో వార్డన్స్ వుండరు. పిల్లలలో డిసిప్లిన్ లేకుండా పోతోంది. వార్డన్స్ కంపల్‌సరిగా హాస్టల్స్‌లో వుండి, ఉత్తీర్ణపు సంఖ్యను పెంచేలా చూడాలి. బాలికల హాస్టల్స్ పరిస్థితి చాలా దారుణంగా వుంది. వాటికి కాంపౌండ్ వాల్స్ వుండవు. వాటిని అన్నిటినీ నోట్ చేసుకొని, మంత్రిణిగారు సరైన ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వ హాస్టల్స్ చాలావాటికి బిల్డింగ్స్ లేవు. అందుచేత మెస్ ఛార్జెస్ పిల్లలమీద పడుతున్నాయి. హాస్టల్స్‌కు బిల్డింగ్సు యేర్పాటుచేసి, హాస్టల్స్ సంఖ్య పెంచవలసిందిగా కోరుతున్నాను. ప్రకాశం జిల్లాలో బాలికల హాస్టల్ కావాలని మంత్రిణి గారికి వ్రాశాము. దానినికూడా కన్సిడర్ చేయమని కోరుతున్నాను. డిగ్రీ స్థాయిలో స్టూడెంట్ మేనేజ్ హాస్టల్స్ వున్నాయి. వీటిలో చాలా దోపిడీలు జరుగుతున్నాయి. పిల్లలకు రు॥ 150 వుంటే — మెస్ ఛార్జెస్ బిల్లు రు॥ 300, రు॥ 400 అవుతున్నాయి. నాలుగు నెలల్లో హాస్టల్స్ మూసేస్తున్నారు. పరీక్షల టైములో హాస్టల్స్ లేకుండా వాడు అసౌకర్యాలకు గురవుతున్నారు. ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ చేనేత కార్మికులకుకూడా వర్తించే మార్గము చూడమని కోరుతున్నాను. హోమ్ ఫర్ బెగ్గర్స్ పెట్టారు. చాలా సంతోషము. ప్రకాశం జిల్లాలో యిటువంటిది లేదు. ఇటువంటిది ఒకటి యేర్పాటు చేయమని కోరుతున్నాను. ఐసిడిసి పథకాలు ప్రవేశపెట్టారు. చీరాల మహిళా మండలి వారికి అవకాశము

యివ్వవలసిందిగా వారు కోరారు. అది చేయమని కోరుతున్నాను. ఒంగోలులో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ యేర్పాటు చేయమని కోరుతున్నాను. స్త్రీలకు ముఖ్యముగా మరుగుదొడ్లు కావాలి. ఇది తెలుగుదేశము పార్టీ స్లోగన్. స్త్రీలకు మరుగుదొడ్లు గ్రామీణ ప్రాంతాలలో యేర్పాటు చేయవలసిందిగా కోరుచున్నాను. ఎస్‌సి ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రతి జిల్లాలో వుంది. అధికారులు ఎంఎల్‌ఏ లు ప్రపోజల్స్ యిస్తే, వాటిని కన్సిడెరేషన్‌లోకి తీసుకోకుండా, వారిష్టము వచ్చిన పథకాలు వర్తింప చేస్తున్నారు. ఈ ఎస్‌సి ఫైనాన్స్ కార్పొరేషన్‌ను సరిదిద్దవలసిన బాధ్యత వుందని మనవి చేస్తున్నాను.

ఇళ్ళ స్థలాల సేకరణ విషయములో లాండ్ అక్విజిషన్‌కి చాలా జాప్యము జరుగుతోంది. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌వారు సంవత్సరాల తరబడి సెటిల్ చేయడము లేదు. లాండ్ ఓనర్ కాన్‌సెంట్ యిచ్చిన భూముల విషయముకూడా ప్రభుత్వమువారికి పంపిస్తున్నారు. అలాకాకుండా కలెక్టర్స్‌కే పవర్స్ యిస్తే, స్థల సేకరణ తొందరగా జరుగుతుందని మనవి చేస్తున్నాను. హరిజనుల మీద అత్యాచారాలు జరిగితే — వారికి లీగల్ ఎయిడ్ కొంతవరకు అందించే యేర్పాట్లు కలుగజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. బాలికలకు ఓరాల, ఈతముక్కలలో పాలిటెక్నిక్‌లు పెట్టి — స్త్రీలకు విద్యావకాశాలు పెంచవలసినదిగా కోరుతున్నాను ఇళ్ళ స్థలాల సేకరణ విషయములో జాయింట్ కలెక్టర్స్‌కి, కలెక్టర్స్‌కి పవర్స్ యివ్వాలని కోరుతూ — నాకు యీ అవకాశము యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, శలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి వి. సరోజ (టెక్కలి) :- అధ్యక్షా, రాష్ట్ర సంక్షేమము, స్త్రీ, శిశు సంరక్షణ, అభివృద్ధి క్రింద మన ప్రభుత్వము రూ॥ 300 కోట్లు కేటాయించడము అభినందనీయమైన విషయము. ముఖ్యముగా మన తెలుగుదేశము పార్టీ ప్రభుత్వము వచ్చిన తరువాత అనేక స్త్రీ. శిశు సంక్షేమ పథకాలు, సాంఘిక సంక్షేమ పథకాలు యీనాడు అమలుపరుస్తూ వుంది. దీనికి అభినందించవలసిందే. అనేక కొత్త పథకాలు — ఓల్డ్ ఏజ్ పెన్షన్, విడో పెన్షన్, గర్భిణీ స్త్రీలకు రాయితీలు, శాశ్వత గృహ నిర్మాణ పథకాలు, ఎస్‌సి, బిసి హాస్టల్స్, వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ — ఈ విధముగా అనేక అభివృద్ధి పథకాలను అమలుచేస్తూ వున్నది, ఇది అంతా బాగానే వుంది. కానీ లోపాలు వున్నాయి వాటిని గురించి మన సభ్యులుకూడా తెలియజేశారు. దీని గురించి కొన్ని విషయాలు చెబుతాను. ముఖ్యముగా బిసి, ఎస్‌సి హాస్టల్సును చూసినట్లయితే, పిల్లలకు సదుపాయాలు చాలా తక్కువగా వున్నాయి. ప్రభుత్వము డబ్బు యిస్తున్నప్పటికీ, అమలు చేయడము సరిగా లేకపోవడమువల్ల, భోజనము కానివ్వండి, వుండడానికి వసతి కానివ్వండి సరిగా వుండడము లేదు. అనేక హాస్టల్సుకు స్వంత భవనాలు లేవు. అద్దె గృహాలలో కనీస సదుపాయాలుకూడా వుండడము లేదు. ముఖ్యముగా వార్డెన్స్ పిల్లలకు ఖర్చు చేయవలసిన డబ్బు సక్రమముగా ఖర్చు చేయకుండా, స్వంతానికి వినియోగించుకుంటూ విమానాలలో తిరిగే స్థోమత కలిగివుండి, విమానాలలో తిరుగుతున్నారు. వీరు పిల్లలకు చెందవలసిన డబ్బును అపహరిస్తున్నారు. పిల్లలకు భోజనముకొరకు రూ॥ 100 నుండి రూ॥ 150 చేశారు కానీ, అది చాలదని నేను మనవిచేస్తున్నాను. పిల్లలకు పోషకాహారం ఇవ్వాలంటే,

రూ॥ 200 లకు దీన్ని పెంచాలని మనవి చేస్తున్నాను. బాలికలకు సూనె, సబ్బు విషయములో ప్రస్తుతము రూ॥ 15 యిస్తున్నారు. రూ॥ 20 యివ్వాలని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. అదే విధముగా ఎస్‌టి ల కోసము ప్రత్యేకముగా ఆశ్రమ పాఠశాలలను యేర్పాటు చేశారు. అలాకాకుండా ఆర్థికముగా లోటువున్న వారందరికీ కలిపి యీ ఆశ్రమ పాఠశాలలను యేర్పాటుచేస్తే, అంతా కలసి చదువుకుంటారు. అలా ప్రత్యేకముగా యేర్పాటు చేయడము బాగాలేదని సలహా యిస్తున్నాను. విడో పెన్షన్స్, వృద్ధాప్యపు పెన్షన్స్ యింకా యెక్కువ చేయాలి. ఇప్పుడు యిస్తున్నవి చాలడము లేదు. అనేకమంది అప్లికేషన్స్ పెట్టుకొని, మాకు రావడము లేదని చెబుతున్నారు.

శాశ్వత గృహ నిర్మాణ పధకము చాలా బాగుంది. ఈ విషయములో మన రాష్ట్రాన్ని అందరూ అభినందిస్తున్నారు. తుమ్మితే, దగ్గితే పడిపోయే గృహ నిర్మాణాలను యింతకుముందటి ప్రభుత్వమువారు చేసి వున్నారు. శాశ్వత గృహ నిర్మాణ పధకమువల్ల అనేకమంది లాభాలు పొందుతున్నారు. ప్రస్తుతము యిస్తున్న రూ॥ 7 వేలు చాలడము లేదు. రూ॥ 8 వేలు యీ పధకానికి యివ్వవలసిందిగా మనవి చేస్తున్నాను. ఇండ్ల స్థలాలను గురించి డబ్బును యెక్కువ కేటాయించి, ప్రతి ఒక్కరికీ గృహమువుండే విధముగా యేర్పాటు చేయాలని, వర్కింగ్ ఉమెన్ హాస్టల్సును ప్రతి ఒక్క జిల్లాలో యేర్పాటు చేయాలని కోరుతున్నాను. అధికారులు తమ పనులు సక్రమముగా అమలు చేయనందున, ప్రత్యేకముగా కమిషన్ వేసి, పనులు సక్రమముగా జరిగేలా చేయాలని మనవి చేస్తున్నాను. ఈ విషయములో బాగా పనులు చేసే వారికి ప్రోత్సాహకము యిచ్చి, వారిని ఎంకరేజ్ చేయవలసివుంది ప్రాపగాండాకూడా తక్కువగా వుంది. ఈ అభివృద్ధి పథకాలను గురించి చాలామందికి తెలియదు. ప్రభుత్వము కల్పిస్తున్న సదుపాయాలను గురించి గ్రామ గ్రామానికి వెళ్ళి తెలియజేసి ప్రతి ఒక్కరూకూడా ఈ లాభాలను పొందే విధంగా చేయాలి. ఈ విధంగా ఖర్చు చేస్తున్నపుడు ప్రతి ఒక్కరూ ఆ ఫలితాలను పొందే విధంగా చూడవలసి వున్నది. ఈ అవకాశము ఇచ్చినందుకు ధన్యవాదాలను తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ యం.బి. చౌహాన్ :- అధ్యక్షా, సాంఘిక, గిరిజన సంక్షేమశాఖ డిమాండ్లలో వెనుకబడిన తరగతుల శాఖకు సంబంధించిన డిమాండ్లనుంచి బడ్జెట్ కేటాయింపులు అంకెల గారడి తప్ప మరొకటి కాదు. ఈ డిమాండ్ల క్రింద తీసుకున్న పథకాలు సంఖ్యల గారడీ. తరతరాలనుండి బానిసలుగా అస్పృశ్యులుగా నిరక్షరాస్యులుగావున్న హరిజనలు గిరిజనులు ఏమాత్రం పైకి తీసుకువచ్చే పథకాలలాగా ఇవిలేవని మీద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకురాదలచాను. పథకాలుగా చూసినప్పుడు యీ పథకాలకు కేటాయించిన కేటాయింపులు అక్కడి హరిజనుల, గిరిజనుల చేతులకు చిక్కేవరకు నమ్మకములేదు గృహ నిర్మాణము జరిగి గృహ ప్రవేశము జరిగేవరకు డైరెక్టరేట్ స్థాయినుండి క్రింది స్థాయిలోని క్లరికల్ పోస్టు వరకు అన్నిటికి హరిజన, గిరిజనేతరులు, అగ్రవర్ణాలవారు పర్సెంటేజ్ తీసుకుంటున్నారు. అంచాలయుగంలో వారికి (హరిజన, గిరిజనులకు) ఫలితం లభించడము

లేదు. దీనిగురించి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వముకానీ, యీ ప్రభుత్వముకానీ సరిగా చేయలేదు. ఈ శాఖలమీద సరియగు నిఘా వుంచాలని ప్రభుత్వానికి సూచించదలచాను. "గరీబీ హటావో" అని చెప్పి ఆనాడు కాంగ్రెస్ యీ హరిజనులు గిరిజనుల ద్వారా లాభాలు పొంది అధికారాన్ని చెలామణీ చేసింది రాష్ట్రంలో. ఈవేళ 3 సంవత్సరాల కాలములో — 3 వ సంవత్సరము నడుస్తోంది — తెలుగుదేశం ప్రభుత్వము తీసుకు పథ కాల్లో, వ్యవసాయ కార్మికులకు వృద్ధాప్యపు పింఛనులు, వితంతువులకు పెన్షన్, గర్భిణీ స్త్రీలకు రాయితీలు లాంటివి, అన్నీకూడా జనాకర్షణ కోసము తీసుకున్నవి తప్ప వీటి గురించి తీసుకున్నవి కాదు.

గృహనిర్మాణము గురించి మంత్రిణిగారి దృష్టికి ఒకవిషయము తీసుకురాదలచాను. నా నియోజకవర్గంలో పుల్లారెడ్డిపల్లె అనే గ్రామము వుంది. ఆ గ్రామానికి 2 కిలోమీటర్ల దూరంలో గృహనిర్మాణము జరిగితే హరిజనులు నివశించడములేదు. పందులు, కోళ్ళు నివశిస్తున్నాయి. ఊరికి రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో గృహనిర్మాణము జరుగుతోంది. అందులో వర్షాకాలము తుఫానువస్తే కూలిపోయే పుట్టగొడుగులలాంటి గృహ నిర్మాణాలు జరిగినవి. సాంఘిక సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమ శాఖలకు సంబంధించి నంతవరకు, ముఖ్యముగా గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించినంతవరకు (రామారావుగారు ఏజన్సీ ప్రాంతానికి చెందిన గిరిజనులు కావచ్చు) వారు గృహనిర్మాణంలో కానివ్వండి, పాఠశాలల భవనాల విషయములో కానివ్వండి ప్రతి ఒక్కటికూడా ఏజన్సీ ప్రాంతంలో వుండేదాన్ని ఉపహరించారు యీ డిమాండ్‌లో. ఐతే ఏజన్సీ ప్రాంతాన్ని మినహాయించి మైదానప్రాంతాలలో వున్న లక్షల కొలది గిరిజనుల సంగతి ఏమిటి? యీ విషయమై ప్రభుత్వాన్ని డిమాండ్ చేయదలచాను. గిరిజనశాఖ డిమాండ్‌తో వారు చెప్పారు — గిరిజన ప్రాంతాల్లో గృహనిర్మాణాలు అన్నీ పకడ్‌బందీగా జరుగుతవి ఏజన్సీ ప్రాంతాలలో — అన్నారు. గిరిజన ప్రాంతాలలో విద్యాసంస్థలన్నింటికీ భవనాలు అని అన్నారు. గిరిజన శాఖ మంత్రిగారికి నేను ఒక సూచనను చేయదలచుకున్నాను. ఈనాడు గిరిజన పాఠశాలలలో ఇస్తున్న ట్రయిబల్ వెల్‌ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ జిల్లాస్థాయిలో వున్నాయి. అసలు పాఠశాలలు నడుస్తున్నాయా, లేదా? డైరెక్టరేట్, *డిస్ట్రిక్ట్ ట్రయిబల్ వెల్‌ఫేర్ ఆఫీసునుండి మొదలుకొని, యల్.డి.సి., యు.డి.సి. స్థాయి వరకు పర్సెంటేజ్‌లు, మామూళ్ళు నడుస్తున్నాయి. ఒక్క పాఠశాలకూడా సరిగా నడవడము లేదు. వారానికి ఒక్కనాడు వెళ్ళి వస్తున్నారు. నూటికి నూరు శాతము నడిపిస్తామని డిమాండ్‌లో ఉదహరించారు. ఎక్కడా భవనాలు లేవు. రెసిడెన్షియల్ స్కూల్సుకు మాత్రమే వున్నవి. నూటికి నూరు శాతము గిరిజనులు తమ పిల్లలను బడిలో చేర్పించడము లేదు. రాష్ట్ర జనాభాలో కేవలము రెండు శాతము అక్షరాస్యులుగా గిరిజనులు వున్నారు. పాఠశాలలు సరిగా నడవని దుస్థితి వుంది. నూటికి నూరు శాతము గిరిజన గ్రామాలకు మంచినీరు ఇప్పించడమనే డిమాండ్ చాలా హర్షనీయమైనది.

హరిజన, గిరిజన వాడలలో మంచినీటి బావులు యిస్తామని డిమాండులో చేర్చారు. 150 మంది జనాభా వున్నచోట బోర్ యిస్తామన్నారు. కానీ, ఆడవారు 2, 3 మైళ్ళ

దూరము పోయి నీరు తెచ్చుకొనే పరిస్థితులున్నాయి కాబట్టి మంచినీటి వసతి కల్పించ డానికి వెంటనే చర్యలు తీసుకొనవలసిన అవసరము వుందని మనవి చేస్తున్నాను. వ్యవ సాయ కూలీలైన స్త్రీలకు ప్రసూతి సహాయాన్ని యిందులో చేర్చారు. తాత్కాలిక సహా యము జరుగుతుంది తప్ప మరేమీ కాదు. మొత్తము జనాభాలో స్త్రీలు సగము వున్నారు. కాంగ్రెసు ప్రభుత్వ కాలములో కానీ, ఈ ప్రభుత్వ కాలములో కానీ తాత్కాలిక సహాయము చేయడమే జరుగుతున్నది కాని వారి సంక్షేమానికి తగిన చర్యలు తీసుకొనడము లేదు. వెనుకబడిన తరగతుల సంక్షేమ కార్యక్రమాలుకూడా చేపడుతున్నట్లు చెబుతున్నారు. రజకులకు దోబీ ఘాట్‌లు కట్టి యివ్వాలని 1954 లో ఆర్డరు వచ్చింది. కానీ యిప్పటికీ కట్టి యివ్వడము జరగలేదు. ఇళ్ళ స్థలాలు. గ్రామము ప్రక్కన స్థలాలు యిస్తాము న్నారు. అగ్రవర్గాలవారు గ్రామానికి చేరివున్న యేలాంటి భూమి అయినప్పటికీ, హరి జనులకు యివ్వడానికి సిద్ధముగా లేరు. ట్రైబల్ వెల్‌ఫేర్. గిరిజనులు తమ అటవీ సంప దను అమ్ముకోడానికి గిరిజన కార్పొరేషను యేర్పాటు చేశామన్నారు. చాలా సంతోషము. వారికి అన్యాయం జరగకూడదని యిందులో చెప్పారు. గిరిజన కార్పొరేషనులో కంట్రాక్టరు నుంచి చిన్న గుమాస్తా వరకు నాన్-ట్రైబల్స్ వుండుటవల్ల చాలా తక్కువ రేటు యివ్వ డము జరుగుతున్నది. ఈ శాఖలమీద తగిన నిఘా వేయకపోతే, గిరిజనులకు చాలా అన్యాయము జరుగుతుంది. హరిజనులను, గిరిజనులను అక్షరాస్యులుగా చేయడానికి కృషి చేయాలి. పోరంబోకు భూములను అగ్రవర్గాలవారు ఆక్రమించుకొని హరిజనులకు దక్క కుండా చేస్తున్నారు. భవన నిర్మాణాలు గ్రామానికి 2, 3 కి॥మీ॥ దూరములో కాకుండా గ్రామాన్ని ఆనుకొనే ఇళ్ళ నిర్మాణము జరగాలి. సోషల్ వెల్‌ఫేర్ హాస్టల్స్. వార్డెన్‌గా వుండడానికి సిద్ధపడుతున్నారు. పండుగలకు, పబ్బాలకు పిల్లలు ఇళ్ళకు పోయినప్పుడు పిల్లలంతా వున్నట్లుగా చూపిస్తూ, అధికారులు కాజేస్తున్నారు. హరిజన, గిరిజన బాల బాలి కలకు సరియైన విధముగా విద్యను అందించాలంటే, మొత్తము సాంఘిక సంక్షేమ శాఖ లను ఝాళన చేయవలసిన అవసరము వుంది.

శ్రీ ఎమ్.వి కృష్ణారావు :- అధ్యక్షా, సాంఘిక సంక్షేమశాఖ పద్దులను బలపరు స్తున్నాను. సోషల్ వెల్‌ఫేర్ హాస్టల్స్ అద్దె భవనాలలో పెట్టి, ప్రతి గదిలో 50 మంది వుంటున్నారు అంటున్నారు. కానీ, అక్కడకుపోయి మనము చూస్తే, గదిలో 10 మంది కంటే యెక్కువ వుండరు. కానీ, రికార్డులలో 50 మంది వున్నట్లు వుంటుంది. డబ్బు అంతా దుర్వినియోగము అవుతోంది. హరిజన వాడలలో వున్న స్కూల్స్ చాలా అధ్వా న్నముగా వున్నాయి. టీచరు టైముకు వచ్చి చదువు చెప్పడము లేదని, ఎన్నో ఉత్తరాలు వ్రాయడము జరిగింది సరియైన సూచనలు యిచ్చి, అమలు జరిగే చర్యలు తీసుకోవాలి. హరిజన, గిరిజన వాడలలోవున్న ముఖ్య సమస్య మంచినీటి సమస్య. అవసరమైన కేటా యింపులు చేసి, మంచినీటి వసతిని కలుగజేయాలని మనవి చేస్తున్నాను. ఎక్కడో నీరు నిలువవుండే చోట్లలో కాలనీలు కడుతున్నారు. నీరు నిలువ వుండడముతో అక్కడ యెవ్వరూ వుండడానికి వీలు లేకపోతున్నది హౌసింగ్ కాలనీలు కట్టేటప్పుడే లెవల్ చేసి కట్టాలని సూచించాలి. వికలాంగులకు సంబంధించిన కేటాయింపును యెక్కువ చేయాలి.

అనేక పాఠశాలలను ప్రారంభించి, విద్యావకాశాలను కలుగజేయాలి. ఫ్రీడమ్ ఫైటర్స్‌కు యిస్తున్న రూ॥ 200/- లను రూ॥ 500 లకు పెంచితే బాగుంటుంది.

శ్రీ సి హెచ్. లింగయ్య (బూర్గుంపహాడ్) :- అధ్యక్షా, గిరిజన సంక్షేమశాఖ పైన కొన్ని విషయాలు మనవిచేస్తాను. మంత్రిగారికి తెలుగు రాదు. మాకు హిందీ రాదు. మన ఆంధ్రప్రదేశ్‌లోని 6 కోట్ల జనాభాలో అరకోటి గిరిజనులున్నారు. ఏజన్సీ ప్రాంతాలలో గిరిజనులకు యెన్నో యిబ్బందులున్నాయి. గిరిజనులకు కేటాయించిన బడ్జెటు యేమాత్రము చాలదు. రహదారులు యేర్పాటు చేయడము లేదు. సాగునీటి సదుపాయాలు తగినంతగా కలుగజేయడము లేదు. మంచినీటి వసతి కోసము పంచాయతీరాజ్ మంత్రిగారు 20 లక్షలు యిచ్చామన్నారు. అదిలాబాదు నుంచి శ్రీకాకుళము వరకు 9 జిల్లాలలోవున్న గిరిజనులను యే విధముగా అభివృద్ధిచేస్తారో అర్థము కావడము లేదు. విద్య విషయములో గిరిజనులు యెంతో వెనుకబడి వున్నారు. 436 ఆశ్రమ స్కూల్స్ వున్నాయన్నారు. 410 హాస్టల్స్ వున్నాయి. కానీ 12 వేల గ్రామాలు కవర్ కాలేదు. అలాంటప్పుడు వారికి చదువు యెట్లా వస్తుంది? ప్రతి గ్రామ పంచాయతీలోను ఒక ప్రైమరీ స్కూలును పెట్టాలి. 2, 3 పంచాయతీలకు ఒక ఆశ్రమ పాఠశాలను పెట్టాలి. రెసిడెన్షియల్ స్కూల్స్, టెక్నికల్ స్కూల్స్ పెట్టడానికి యెక్కువ శ్రద్ధ తీసుకోవాలి. గిరిజనులలో విద్యా వ్యాప్తికి యెలాంటి విధానము లేదు. వారికి భూములు కేటాయించడానికికానీ, ఇళ్ళ స్థలాలు యివ్వడానికికానీ సరైన చట్టాలు లేవు. బ్రిటీష్‌వారి పరిపాలనా కాలములో చేసిన చట్టాలు యేవైతే వున్నాయో, అవే వున్నాయి. వారి సంక్షేమాన్ని గురించి ఆలోచించే వారు లేరు. వారి పేరుతో బోగస్ సర్టిఫికెట్స్ తీసుకొని మిగతావారు బాగుపడుతున్నారు. హెల్త్ విషయములో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొంటామన్నారు. ఏ ప్రాంతములోనూ హాస్పిటల్స్ పనిచేయడము లేదు. పోడు కల్టివేషనుకు సంబంధించి 55 కోట్ల పథకాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపిచారన్నారు. ఫారెస్ట్ డిపార్టుమెంటు భూములను లీజుకు యిస్తారు. కానీ దానిలో వచ్చే ఫలసాయాన్ని గిరిజనులు అనుభవించడానికి హక్కు లేదు. గిరిజనులే అనుభవించే యోగ్యత కల్గించాలి. పారిశ్రామికముగా యెక్కడా అభివృద్ధి జరగలేదు. రోడ్స్ విషయము ఆలోచించాలి. ఏ గ్రామానికి పోవాలన్నా, 100 కి॥మీ॥ దూరము నడవాలి. ఏ మాత్రము బస్ సౌకర్యాలు కలుగజేయలేదు. రోడ్స్ విషయము యెందుకు ఆలోచించడము లేదు? అడవులలో కమ్యూనికేషన్స్ సౌకర్యము లేకపోవడము వల్ల యాంటీ సోషల్ ఎలిమెంట్స్ గుడారాలు వేసుకొని, అమాయక గిరిజనులను రెచ్చగొట్టే పరిస్థితి యేర్పడుతున్నది. రహదారి సౌకర్యాల విషయములో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఎలక్ట్రిసిటీ. 14 వేల గ్రామాలకు, 1650 గ్రామాలను మాత్రమే ఎలక్ట్రిఫై చేశారు. 600 గ్రామాలను ఎలక్ట్రిఫై చేయడానికి ప్రపోజ్ చేశామన్నారు. ఈ పద్ధతిలో అయితే 300 సంవత్సరాలైనా ఎలక్ట్రిఫై చేయలేరు. దీనిపైన తక్షణమే చర్య తీసుకోవాలి. గిరిజన కార్పొరేషనుకు 2 కోట్లు నష్టము వచ్చిందని చెప్పారు. ఈ సంవత్సరమే కాదు. ప్రతి సంవత్సరము 2 కోట్లు నష్టము వస్తోంది. ప్రభుత్వము డబ్బు యిస్తోంది. వారు తింటున్నారు, గూడుపుఠానీ జరుగుతోంది. ఫారెస్ట్ ప్రొడక్ట్స్ గిరిజనుల నుంచి

చౌకగా కొంటున్నారు. జిగురు కిలో రూ॥ 8/- లకు కొంటారు, రూ॥ 40 లకు అమ్ముతున్నారు. చింతపండు రూ॥ 1-50 లకు కొని, మార్కెటులో రూ॥ 18 లకు అమ్ముతున్నారు. 3, 4 రెట్లు యెక్కువకు అమ్ముతున్నా, కార్పొరేషనుకు నష్టము వచ్చిందంటే హాస్యాస్పదముగా వుంది. గవర్నమెంట్ అధికారులు తినడానికి పెట్టుకొన్న సంస్థ తప్ప గిరిజనులకు యేమీ ఉపయోగపడడము లేదు. 9 జిల్లాలలో 400 డిపోలున్నాయి, అంటే దాదాపు 50 గ్రామాలకు ఒక డిపో వుంది. 30 మైళ్ళ దూరముపోయి సరుకులు తెచ్చుకోవలసిన పరిస్థితి వుంటోంది.

అటువంటి పొజిషనులో – అధ్వాన్నమైనటువంటి పరిస్థితులలో యీ కార్పొరేషను పని చేస్తున్నది. దానిని దర్యాప్తుచేసి సక్రమంగా పనిచేయడానికి ప్రభుత్వము చర్య తీసుకోవాలి. లేకపోతే ఆ సంస్థవల్ల గిరిజనులకు ఏమీ లాభము లేదని మనవిచేస్తూ, యీ అవకాశము ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

Chairman :- The discussion will resume in the evening. Now the House stands adjourned to meet again at 4-00 p.m., to-day.

(The House then adjourned at 2-12 p.m. to meet again at 4-00 p.m , the same day)

(The House re-assembled at 4-00 P.M. Mr. Deputy Speaker in the Chair.)

GOVERNMENT BILLS

1. The A.P. Co-operative Societies (Amendment) Bill, 1985

(As Reported by the Select Committee)

(L. A. Bill No. 19 of 1985)

Sri Y. Ramakrishnudu :- Sir, I beg to move that :

> "The Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1985 (as reported by the Select Committee) be taken into consideration."

Mr. Deputy Speaker :- Motion moved.

శ్రీ సి. నర్సిరెడ్డి :- అధ్యక్షా, డిస్కషనుకు పోకముందు ఒక విషయము మనవి చేస్తాను. సెలక్టు కమిటీకి ఈ బిల్లు రిఫర్ చేసిన తరువాత తిరిగి ఇప్పుడు హౌస్‌కు తీసుకొని వస్తున్నారు. కాబట్టి మంత్రిగారు దీనిపైన ఏమైనా చెబుతారా ?

"The Committee recomends to the Government to delete sub-section (c) of Section 21 of the Principal Act."

దీనినిగురించి సెలక్టు కమిటీనుంచి వచ్చినతరువాత గవర్నమెంటు ఏమీ యాక్షను తీసుకోలేదు. దీనిని డిలీట్ చేశారా, లేదా ? ఏమి చేసినది దీనిలో చెప్పలేదు.

శ్రీ వై. రామకృష్ణుడు :- 21 ని గురించి సెలక్టు కమిటీ చెప్పడము జరిగింది. అయితే నేను అరోజునే ఆ సెలక్టు కమిటీ ఛైర్మన్‌గా చెప్పాను. క్యాబినెట్ ఎప్రూవల్

తీసుకోకపోతే ఇది వీలుపడదని చెప్పడము జరిగింది. అవిధంగానే ఇది క్యాబినెట్ ముందు పెట్టటము జరిగింది. డిలేట్ చేయడానికి క్యాబినెట్ సమ్మతించలేదని మనవిచేస్తున్నాను. అందువల్ల ఏవిధమైన ఎమెండుమెంటు తీసుకొనిరాలేదు.

శ్రీ ఎ. ధర్మారావు :- అధ్యక్షా, సహకార సంఘాలకు వున్నటువంటి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను ఒకవైపు అధికారులు మరొక వైపున ప్రభుత్వము హరించడమేకాకుండా ప్రతి చిన్న పొరపాటుకు కమిటీని స్లాక్ చేయడానికి, పనిష్ చేయడానికి ఎంతో హెచ్చు పవర్సు ఈ అమెండుమెంటులో పెట్టుతున్నారు. ఈ అమెండుమెంటు పెట్టడంవల్ల ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధులపట్ల పూర్తిగా నమ్మకము లేదని, అధికారము అధికారుల చేతులలో, ప్రభుత్వము చేతులలో పెట్టుకోవాలనే ధోరణి స్పష్టంగా ద్యోతకము అవుతున్నది. సహకారోద్యమము అభివృద్ధి కావాలంటే తప్పకుండా ప్రజా ప్రతినిధులను నమ్మకంలోకి తీసుకోవాలి. వారికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు, అధికారాలు అప్పగించాలి. అప్పుడే యీ మూవ్‌మెంట్ అభివృద్ధి అవుతుంది తప్ప కేవలము ప్రభుత్వాధికారులతో అభివృద్ధి కాదని మనవిచేస్తున్నాను. గత సంవత్సర కాలంనుంచి ఈ సహకార సంస్థలలో షేర్‌హోల్డర్సు ద్వారా ఎన్నికైన ప్రజా ప్రతినిధులను తప్పించి ఏదో ఒకవిధంగా అధికారులచేత ఈ సొసైటీలను నడిపిస్తున్నారు. తత్ఫలితంగా వీటి పురోగతి చాలా దెబ్బతిన్నది, నష్టపడింది, చాలా వెనుకబడి పోయిందని మనవిచేస్తున్నాను. ఉదాహరణకు క్రెడిట్ సొసైటీల విషయము పనము తీసుకుంటే గత సంవత్సరము రైతులకు ఇచ్చిన లోన్సుకన్నా యీ సంవత్సరము ఎక్కువ లోన్సు ఇవ్వవలసిన అవసరము వుంది. ప్రతి సంవత్సరము అట్లాగ ఇచ్చే లోను మొత్తాలు పెరుగుతూ వుండగా యీ సంవత్సరము రైతులకు ఇచ్చిన లోను గతసంవత్సరము మొత్తంలో సగము మేరకు మాత్రమే ఇచ్చారు. దానితో రైతులు ఇబ్బంది పడ్డారని మనవిచేస్తున్నాను. ఒక్క క్రెడిట్ సొసైటీలే కాదు షుగర్ ఇండస్ట్రీ కూడా అధికారుల చేతులలో పెట్టడంవల్ల తీరనినష్టము జరిగిందని, ఇది కోలుకొనడము వుండదని మనవిచేస్తున్నాను. యీ చర్యవల్ల ఒక్కొక్క షుగర్ ఫ్యాక్టరీకి కోటి రూపాయలు నష్టము కలిగిందని మనవిచేస్తున్నాను. సహకార షుగర్ ఫ్యాక్టరీల విషయంలో ఫుల్ కెపాసిటీ పనిచేస్తేకాని నష్టాలు లేకుండా వుండడము జరుగదు, లాభాలు గడించడము జరుగదు. ఈ నాన్‌అఫీషియల్స్ లేకపోవడంవల్ల, షేర్‌హోల్డర్సు ప్రతినిధులు లేకపోవడంవల్ల అధికారులు పట్టించుకోకపోవడంవల్ల, ఇందులో రాజకీయ స్వార్థాలు ప్రబలడంవల్ల యే షుగర్ ఫ్యాక్టరీలో చూసినా గతసంవత్సరము కన్నా ఈ సంవత్సరము షుగర్ కేన్ తగ్గిపోయింది. ఈ సంవత్సరము ఫుల్ కెపాసిటీ పనిచేసేది బాగా తగ్గిపోయింది. మా దగ్గర వున్నటువంటి ఫ్యాక్టరీ నిడదు సంవత్సరము లక్ష టన్నులకు అగ్రిమెంటు తీసుకొని నాన్ అఫీషియల్ బాడీ లేకపోయినా, అధికారులు అవకతవకలుగా ఆడించినా 75 వేల టన్నులు ఆడారు.

ఈ సంవత్సరము 40 వేల టన్నులకు కూడా అగ్రిమెంటు లేదు. 30 వేల టన్నులు ఆడే నమ్మకముకూడా లేదు. గత సంవత్సరముకన్నా ఈ సంవత్సరము రెట్టింపు

కావలసింది., ఫుల్‌స్వింగులో వుండవలసింది. అటువంటిది గత సంవత్సరము అడినదానిలో సగానికన్నా తక్కువకు దిగజారిపోయే పరిస్థితి యేర్పడిందని మనవిచేస్తున్నాను. కోటి రూపాయలు నష్టము వచ్చిందని మనవిచేస్తున్నాను. యీ ఫ్యాక్టరీలకు సెంట్రల్ ఇన్‌సెంటివ్స్ ఉన్నటువంటి పరిస్థితి వుంది. లెవీ షుగర్ ఇవ్వవలసిన అవసరము లేదు. ఇటువంటి సమయంలో ఎంత హెచ్చు దిగుబడి తీసుకొనివస్తే అంత లాభము వుండేది. ప్రజా ప్రతినిధులను తప్పించాలనే పట్టుదలతో నష్టము తీసుకొని వచ్చారని మనవిచేస్తున్నాను. అటువంటిదానికి ఈ అమెండుమెంటు దోహదము చేస్తున్నది. మాపార్టీ తరపున మేము దీనిలో నాలుగు అంశాలను అపోజు చేస్తున్నాము. మేము సెలక్టు కమిటీలో స్పష్టము చేయడము జరిగింది. ప్రభుత్వము కృతనిశ్చయంతో వున్నప్పుడు, వారికి మెజారిటీ వున్నప్పుడు పాస్ చేయడము ఎట్లాగా తప్పదు. అయినప్పటికి అనేక విధాల వారికి నష్టదాయకమైన ప్రోవిజన్సు గురించి చెప్పాము. ఇష్టము లేకపోయినా కొన్ని ప్రోవిజన్సు మేము ఒప్పుకున్నాము. అయినా నాలుగు ప్రోవిజన్సుకు మాత్రము మేము డిసెంటు నోటు ఇవ్వడము తప్పలేదు. అందులో మొదటిది – ఎమ్.పి.లు, శాసనసభ్యులు, సమితి ప్రెసిడెంట్లు, జిల్లాపరిషత్ ప్రెసిడెంట్లు – ఇటువంటివారు సహకార సంస్థలలో పోటీ చేయకూడదు, పాల్గొనకూడదని ఒక ప్రోవిజను పెట్టారు. మొట్టమొదట వారు నిలబడకూడదని చెప్పారు. శ్రీ రాజేశ్వరరావుగారు, శ్రీ రాఘవరెడ్డిగారు దానిని పర్స్యూ చేయడంవల్ల వారు పోటీ చేయవచ్చు కాని శాసనసభ్యుడు ఎలక్షన్సు అయిన 15 రోజులలోగా కో-ఆపరేటివ్ పదవి కానీ లెజిస్లేటరు పదవికానీ ఏదో ఒక్కటి మాత్రమే వుంచుకోవాలనే ప్రోవిజను తీసుకొని వచ్చారు. లెజిస్లేటర్స్, జిల్లా పరిషత్ ఛైర్మన్, సమితి ప్రెసిడెంట్సు, మునిసిపల్ ఛైర్మన్ యిందులో పాల్గొనకపోతే, ఈ సహకారోద్యమము అభివృద్ధికావడము కష్టమని మనవి చేస్తున్నాను. వారు వున్నంతమాత్రాన రాజకీయ ప్రమేయము వుంటుంది, లేకపోతే వుండదనీ అనుకోవడము పొరపాటని మనవి చేస్తున్నాను మంత్రులు హ్యాండిల్‌చేసే ప్రతి దానిలో రాజకీయ ప్రమేయాలు లేకుండా వుండవు లెజిస్లేటర్స్‌ను తప్పించినంతమాత్రాన రాజకీయ ప్రమేయము పోతుందని నేను అనుకోను. శాసన సభ్యులను తప్పిస్తున్నారు కానీ ఎక్స్ లెజిస్లేటర్‌ను, ఎక్స్ మినిస్టర్‌ను తప్పించలేరు కదా? వారు వుంటే రాజకీయాలు వుండవా? ఈ ఉద్యమానికి యిది నష్టమని మనవి చేస్తున్నాను. ఆల్ ఇండియా ఫెడరేషన్సు కొన్ని వున్నాయి. వాటిని మనము కాప్చర్ చేయాలంటే శాసన సభ్యులుగా, ఎమ్.పి లుగా వున్నవారికి యెక్కువ అవకాశము వుంటుంది ముఖ్యముగా షుగర్ ఫెడరేషనులో ఛైర్మన్‌గా యెప్పుడూ మహారాష్ట్ర ఎమ్.పి. లే వస్తున్నారు. మన రాష్ట్రానికి అటువంటి అవకాశాలు లేకుండా వారిని డిప్రైవ్ చేస్తున్నారు. అందుచేత మంత్రిగారు రీ-కన్సిడర్‌చేసి, ఆ ప్రొవిజన్‌ను డిలీట్ చేయడానికి ఒప్పుకుంటారని ఆశిస్తున్నాను. మంత్రిగారు ఒప్పుకోవాలనికూడా విజ్ఞప్తి చేస్తున్నాను. కొత్తగా మొట్టమొదటిసారిగా ఇండియాలో మనము నో-కాన్ఫిడెన్సు ప్రొవిజను ఒకటి ప్రవేశ పెట్టడము జరిగింది. అది యీ బిల్లులో తీసుకొని వస్తున్నారు. ఇప్పటికే, అనేకమైన ఒత్తిడులు కమిటీల మీద

వున్నాయి చట్టరీత్యా. అవి వుండగా కేవలము సింగిల్ మెజారిటీతో నో-కాన్ఫిడెన్సు మోషను పాస్ చేయవచ్చునని పెడితే — అది డిస్టెబిలైజేషనుకు, ఇన్‌స్టెబిలిటీకి యెక్కువ ఆస్కారము వుంటుందని మనవి చేస్తున్నాను. 3 సంవత్సరాల పిరీయడు పెట్టారు, 5 సంవత్సరాల పిరీయడుకూడా కాదు. రాష్ట్రములో సహకార సంస్థలకు యెన్నికలు జరపాలంటే 10 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి.

ఇంత ఖర్చుపెట్టి మూడు సంవత్సరాలకు పెడితే బాగుండదు — ఐదు సంవత్సరాలకు పెట్టాలి. నో-కాన్ఫిడెన్సుకూడా పెడితే, వారు పనిచేయడానికి ఆస్కారము వుండదు. నో-కాన్ఫిడెన్సుకు త్రీఫోర్త్ మెజారిటీకి ఒప్పుకుంటే బాగుంటుంది. ఎకౌంట్స్ సబ్‌మిట్ చేయుటములో ఫెయిలైతే సభ్యత్వము రద్దవుతుందని ఒకటి పెట్టారు. కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ చూస్తే — ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వుంటాడు. చర్చించడానికి, ఉత్తర్వులు చేయడానికి తప్ప ఎలెక్టెడ్ కమిటీస్‌కు అధికారాలులేవు అటువంటివారిని ఎకౌంట్స్ సకాలములో యివ్వలేదని సేక్ చేస్తే ప్రమాదము. ఎకౌంట్స్ విషయము అఫిషియల్స్ బాధ్యత కాబట్టి నాన్-అఫిషియల్స్ మీద పెట్టకూడదు. ఈ విధముగా ప్రతి చిన్న విషయానికి పదవి పోయేటట్లు పెడితే, అధికారులు చిన్న తప్పులు సృష్టించి, అధికార దుర్వినియోగము చేసి, వీరిని పదవిలోనుంచి తప్పించడానికి అవకాశము వుంటుంది. దీనివల్ల మేలుకంటే, కీడే యెక్కువ వుంది. ఈ ప్రొవిజన్ విత్‌డ్రా చేసుకోమని కోరుతున్నాను. ప్రభుత్వము అన్ని అధికారాలు చేతిలో పెట్టుకోవాలని సెక్షన్-131 ఒకటి పెట్టారు. రిజిస్ట్రార్‌కు లోగడవున్న అధికారాలకంటే యిప్పుడు అదనముగా సెక్షన్-131 ఎమెండ్‌మెంట్ తీసుకు వచ్చారు. ప్రతి విషయానికి రిజిస్ట్రార్ ప్రభుత్వం గైడెన్సు, కంట్రోలులో పనిచేయాలని పెట్టారు. గతంలోవున్న చట్టములో ప్రభుత్వానికి అధికారాలు తక్కువైగానీ, రిజిస్ట్రార్‌కు అధికారాలు లేకగానీ యిబ్బంది కలిగిన సందర్భాలు లేవు. గతములో 131 సెక్షన్ యెలా వుందంటే —

> "The Government may, subject to the other provisions of this Act. by order; direct the Registrar to make an enquiry or to take appropriate proceedings under this Act in any case specified in the order; and the Registrar shall report to the Government in due course the result of the inquiry made or the proceeedings taken by him; (2) In any case, in which a direction has been given under sub-section (1) the Government may call for and examine the record of the proceedings of the Registrar and pass such orders in the case as they may think fit."

లోగడ వున్నదాంట్లో పూర్తి అధికారాలు ప్రభుత్వానికి వున్నాయి. సెక్షన్-77లో కూడా అపిలేట్, రివిజన్ అధికారాలు ప్రభుత్వానికి వున్నాయి. ఇప్పుడు డిక్టోరియల్ పద్ధతితో రిజిస్ట్రార్‌ను తమ గుప్పెట్లో పెట్టుకునే విధముగా యీ ఎమెండ్‌మెంట్ వుంది. ప్రభుత్వము యిస్తున్న హామీలవల్ల యేమీ ప్రయోజనము లేదు. చట్టము అమలుజరపడ

ములో పార్టీ స్వలాభముకోసము కాకుండా, నిష్పక్షపాతముగా యీ కోపరేటివ్ ఉద్యమము సక్సెస్ కావడానికి పనిచేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. వీరయ్య చౌదరి (పొన్నూరు) :- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టములో ఒకేసారిగా యెక్కువ సవరణలుచేస్తూ, రాష్ట్ర సహకార శాఖామాత్యులు ప్రవేశపెట్టిన యీ బిల్లును నేను హృదయపూర్వకముగా సమర్థిస్తున్నాను. గతములో చూస్తే, ఇన్ని సంవత్సరాల చరిత్రలో ఒకేసారి యిన్ని సెక్షన్స్ సవరించడానికి బిల్లు ప్రవేశపెట్టిన సందర్భము యెప్పుడూ చూడలేదు. శాసనసభలో అనేక సందర్భాలలో సహకార సంఘాలలో జరిగే నిధుల దుర్వినియోగము గురించిన చర్చలు రావడము చూస్తున్నాము. దీనిలోని లోపాలు సవరించి, ప్రజలకు ఉపయోగపడే విధముగా యీ సహకార సంఘాలకు నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను రూపొందింప జేయాలనే ఉద్దేశముతో ప్రభుత్వము యీ రకమైన సవరణలను ప్రవేశపెట్టడము జరిగింది. సహకార సంఘాల రిజిస్ట్రేషనులోకూడా ప్రభుత్వము మార్పులు చేసింది — సెక్షను 4 67 లో. గతములో రిజిస్టర్ చేసుకోవడము — ఏ ఉద్దేశముతో రిజిస్టర్ చేసుకున్నామో, అది నెరవేరకపోగా దొడ్డిదారిన అనేక దుష్కార్యాలు జరిగిన సంగతి చూశాము. అలాంటివి జరగకుండా యీ సవరణ తెచ్చారు. రిజిస్ట్రార్ పరిశీలించి, రిజిస్టర్ చేయడానికి అధికారాలు యివ్వడానికి సవరణ తెచ్చారు. కొందరు చేసే దుర్వినియోగాలు అరికట్టడానికి యీ పద్ధతి అవలంభించడము జరిగింది. ఈ విధానము నేను సమర్థిస్తున్నాను. ఇన్ని సంవత్సరాల చరిత్రలో యెప్పుడూ చట్టములో యీ విధమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకురాలేదు. శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, సమితి అధ్యక్షులు, జిల్లాపరిషత్తు అధ్యక్షులు, మునిసిపాలిటీ అధ్యక్షులు యీ సహకార సంఘాల యెన్నికల్లో పాల్గొనే అవకాశము లేకుండా సవరణ తీసుకువచ్చారు. ఈ శాసనసభ ఒక సెలక్టు కమిటీ యేర్పాటుచేసి, పరిశీలించిన సందర్భములో కొన్ని మార్పులు చేయడము జరిగింది. దేశములో యిటువంటి చట్టము యెక్కడా లేదు. ఇటువంటి సభ్యులు యెన్నికలలో పాల్గొని — వారు యెన్నికలలో నెగ్గితే, ఏదో ఒకటి అట్టేపెట్టుకొని ఒకదానికి రాజీనామా చెయ్యాలని పెట్టడము జరిగింది. గతములోవున్న చట్టములో యీ మార్పు తీసుకురావడము జరిగింది. సెలక్టు కమిటీ చేసిన సలహాల ప్రకారము చేసిన ఈ మార్పునుకూడా నేను అభినందిస్తున్నాను.

అదేవిధంగా సహకార రంగాలలో అవిశ్వాస తీర్మానము ద్వారా యెన్నికయిన కమిటీని రద్దుచేసే అధికారము గతంలో యెప్పుడూ లేదు. ఎవరయితే యెన్నిక అవుతున్నారో అటువంటివారు పూర్తికాలము సభ్యులుగా కొనసాగే అవకాశము వుంది. వారు యెన్ని అవకతవకలు చేసినా యేదో 51 ఎంక్వయిరీ అని లేకపోతే యేదో ఎంక్వయిరీలో దాని నిర్ణయాలు యేమి జరుగుతున్నాయో మనకు తెలిసినదే. అందువల్లనే యీ సంఘాలు సమర్థవంతంగా పనిచేయాలనీ, ప్రజలకు అందుబాటులో వుండాలనే ఉద్దేశ్యంతో యెవరయితే అవినీతిపరులుగా వున్నారో ఆ సంఘాలయొక్క బైలాస్ ప్రకారము నడవలేక పోతున్నారో అటువంటి వారిమీద అవిశ్వాస తీర్మానము ప్రవేశపెడితే, ఆ సంఘం

అధ్యక్షుడుకానీ ఉపాధ్యక్షుడుకానీ తొలగింపబడడానికి యీ చట్టము తీసుకొని రావడము చాలా ముదావహం, చరిత్రాత్మకమైన ఘట్టము అని మనవిచేస్తున్నాను అదేవిధంగా ముఖ్యంగా ఆడిట్ విధానముకానీ లెక్కల పరిశీలనకానీ ఒక కమిటీయొక్క టరమ్ 3 సంవత్సరములు అయిపోయిన తర్వాత సంవత్సరముల తరబడి లెక్కలు ఆడిట్ చేయడముకానీ, చూడడముకానీ జరుగుతోంది. అందువల్ల దానిలో వున్న సభ్యులకు యే సహకార సంఘముయొక్క ఆర్థిక పరిస్థితి యెట్లా వున్నదనేది తెలుసుకోవడానికి యిబ్బందిగా వుంది. ఈనాడు ప్రభుత్వము రంగంలో పనిచేసే అనేక కార్పొరేషన్లు గత 3, 4 సంవత్సముల ఆడిట్‌కు సంబంధించినది యీ హౌస్‌లో వచ్చిన సందర్భము మనము చూస్తూనే వున్నాము. కనుక యీ ఆడిట్ విధానంలో చక్కని విధానాన్ని రూపొందించి సక్రమంగా పనిచేసే విధంగా దీనిలో సవరణలు తీసుకొని రావడము జరిగింది. ఈనాడు ఇటువంటి మార్పులు తీసుకొని వచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అంతేకాకుండా యీ కామన్ కేడరైజేషన్ కూడా. యీ సహకార వ్యవస్థలో కొన్ని సూచనలు చేయాలి. యీ సహకార సంఘాలలో అధికార వికేంద్రీకరణ అని చెబుతూ ఒకేచోట అధికారము కేంద్రీకృతము కావడానికి కొన్ని కొన్ని సంఘాలలో కొన్ని దోహదాలు చేస్తున్నాయి. యీ విషయము దృష్టిలో పెట్టుకొని కొన్ని మార్పులు భవిష్యత్తులో తీసుకొని రావలసిన అవసరము వుంది. ఈ సహకార వ్యవస్థలు చక్కగా పనిచేయాలంటే యీ సహకార సంఘాలలో సభ్యులుగా యెవరయితే చేరదలచుకున్నారో, వారిని యే విధంగా చేర్చుకోవాలి అనేది ఒకసారి బైలాస్‌లో ఉన్నది చూసి దానికి కొన్ని నియమాలు పెట్టుకోవలసిన అవసరము వుంది యెందుచేతనంటే యీ బిల్లుకు సంబంధించింది కాకపోయినా భవిష్యత్తులో మనము ఈనాడు యీ బిల్లుప ప్రవేశపెట్టినాము. యీ సంఘాలు సమర్థవంతంగా పనిచేయాలని ఉద్దేశ్యంలో ఈనాడు యీ సహకార సంఘంలో ఒక్కొక్క కుటుంబానికి చెందిన వ్యక్తులే వుంటే వారి స్వాధీనంలో యీ సంఘాలు పనిచేస్తున్నాయి అందువల్ల ఆ సంఘంలో చేరే దానికి కావలసిన అర్హతలు స్పష్టము చేయవలసిన బాధ్యత ప్రభుత్వముమీద వుంది.

ప్రత్యేకంగా సహకార సంఘాలు వున్నాయి. ఉదాహరణకు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు బైలాస్‌లో ఒక 6 నెలలు కాలంలో 90 రోజులు పాలను సరఫరా చేస్తే వారిని సభ్యునిగా చేయడానికి అవకాశము వుంది. కానీ అధికారులు ఆ ప్రకారము 90 రోజులు పాల సరఫరా చేయనివారిని తీసివేయాలంటే తమకు అధికారము లేదంటారు. కనుక బైలాస్ ప్రకారము నిర్మాణాత్మకమైన చట్టాన్ని ఫైనల్ చేయించి అందులో సభ్యత్వము ఆటోమేటిక్‌గా వచ్చేటట్లు ఒక ప్రొవిజన్‌కూడా చూపించాలి. అదేవిధంగా ఈనాడు యీ సహకార సంఘాలలో 21 సి లో 2 టరమ్స్‌కు మించి యీ సహకార సంఘంలో ఎవరూ యెన్నిక కావడానికి వీలులేదని ఒక సెక్షన్ వుంది. ఈ చట్టాన్ని 1970లో అనాటి కాంగ్రెసు ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగారు ఒక వ్యక్తిని, ఒక సంస్థను దృష్టిలో పెట్టుకొని యీ చట్టంలో యిన్‌సెర్ట్ చేయడము జరిగింది. ఇది దురదృష్టకరము. గతంలో చేతులుఎత్తే ఓటింగు పద్ధతి వుండేది. ఏ సంఘానికి ఆ సంఘము యెన్నికలు జరుపుకొనే విధంగా యీ చట్టంలో సీక్రెట్ బేలట్ పద్ధతి పెట్టుకున్నాము. అదేవిధంగా ప్రభుత్వమే

ఎన్నికల కార్యక్రమము నిర్వహిస్తోంది. ఇంకా అనేక విధాలుగా క్రమ పద్ధతిలో యీ బిల్లులో నిర్మాణాత్మకమైన సవరణలు తీసుకొని వచ్చినాము. అటువంటప్పుడు 2 టరమ్స్ అనేది యెత్తివేస్తే బాగుంటుంది. దీనిని సెలక్ట్ కమిటీ ఏకగ్రీవంగా ఒప్పుకొని చేసింది. మంత్రిగారు చెప్పేదేమిటంటే ఈనాడు సహకార రంగాలలో సమర్థులు, కార్యదీక్ష కలిగిన వారు ఉన్నారన్నారు. ఈనాడు 95 పర్సంటు వరకు సహకార సంఘాలు సక్రమంగా పని చేయడము లేదు. అందువల్లనే చట్టంలో ఇటువంటి మార్పులు తీసుకొని రావడము మంచిది. అదేవిధంగా యీనాడు స్థానిక సంస్థలకు 5 సంవత్సరముల కాలపరిమితి వుంది. అయితే యీనాడు సహకార సంఘాలకు 3 సంవత్సరములు మాత్రమే కాలపరిమితి వుంది. కాని గ్రామీణ ప్రాంతాలలో ప్రశాంత వాతావరణము వుండాలని 5 సంవత్సరముల కాల తరిమితి యీ సహకాల సంఘాలకు వుంటే మనము అనుకున్న రీతిగా సక్రమంగా నడిపించడానికి అవకాశము వుంటుంది. ఈ ప్రభుత్వము యెన్ని సవరణలు తీసుకొని రావడం జరిగిందో భవిష్యత్తులో కూడా ఇటువంటివి తీసుకొని వస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. శోభనాద్రి చౌదరి (గుడివాడ) :- అధ్యక్షా, ఈనాడు యెంతోమంది బీద వారికి, సన్నకారు రైతులకు ఉపయోగపడవలసిన యీ సహకార రంగాన్ని గత ప్రభుత్వము తన విధానాలవల్ల దెబ్బ తీసినదని నా తోటి శాసనసభ్యులు వీరయ్య చౌదరిగారు చెప్పినారు. గత ప్రభుత్వము యెంతో అనుభవము వున్నవారిని స్వార్థ బుద్ధితో దీనికి 2 టరమ్స్ పెట్టి వారినందరినీ యిళ్ళకు పంపించివేసింది. 25 సంవత్సరములు, 30 సంవత్సరములు అనుభవము వుండి పుస్తకాలు వ్రాసిన సభ్యులను యీ రంగము నుండి ఇళ్ళకు పంపించివేసింది. అటువంటివారు లేని ఫలితంగా ఇట్లా యీ బిల్లును తీసుకొనిరావడము జరిగింది. గత ప్రభుత్వము 10 సంవత్సరముల వరకు యెందుకు ఆడిట్ చేయించలేదు ఆ విధంగా ఆడిట్ చేయించి వుంటే యెక్కడ యెంత నష్టము వస్తున్నదో సభ్యులకు తెలిసేది. ఈ సహకార రంగము ఇతర దేశాలలో, సోషలిస్టు దేశాలలో, ఇతర రాష్ట్రాలలో బాగా పనిచేస్తున్నది. ఈ సహకారరంగము నాశనము అయిందనే ఆవేదనతో మాట్లాడడం తప్ప పర్సనల్‌గా యెవరినీ దృష్టిలో పెట్టుకొని నేను మాట్లాడడము లేదు. ముఖ్యంగా సూపర్‌బజార్లు, మహిళా సూపర్‌బజార్లు మొత్తము 700 పెట్టి సరుకు ఒక రూపాయికి కొని దానిని రూ|| 1-10 పైసలు అమ్మితే ప్రభుత్వానికి నష్టము యెందుకు రావాలి? ఆ 700 సూపడ్‌బజార్లు యేమయిపోయినాయి? దీనికి కారకులు యెవరు? అట్లాగే రైస్ మిల్లులు 146 ఉంటే అవన్నీ 20, 10 తప్ప మిగిలినవన్నీ తుప్పు పట్టి పోయినాయి. ఈనాడు రైస్ మిల్స్‌కు లాభాలు వస్తున్న పరిస్థితులలో, గత ప్రభుత్వములో అనాడు సరియైన మేనేజ్‌మెంట్ లేక పొలిటికల్‌గా తీసుకొని సర్వనాశనము అయినాయి. అందువల్లనే ఇన్ని రకాలుగా ఆర్డినెన్సులు యీ సహకార రంగానికి తీసుకొని రావలసి వచ్చింది. అట్లాగే షుగర్ ఫ్యాక్టరీస్‌కు రూ|| 65 కోట్లు నష్టము వచ్చిందంటే, యెందుకు వచ్చింది? సరియైన ఆలోచన లేక, అందులో టెక్నోక్రాట్స్‌ను పెట్టకుండా

క్రమ పద్ధతి లేకుండా వాటిని నడిపినారు. ఈనాడు ప్రైవేటు షుగర్ ఫ్యాక్టరీస్ వారికి ఎకరానికి రూ॥ 5,000 లు సబ్సిడీ ఇస్తే రైతులు విపరీతంగా చెరకు పండించి ఇవ్వడము వల్ల లాభాలు పొందుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వము కూడా రైతుకు రూ॥ 5,000 లు సబ్సిడీ ఇస్తే రైతులు కొన్ని వేల ఎకరాలలో చెరకు పండించి ఇవ్వడానికి సిద్ధంగా వున్నారు. మన మిత్రులు ఆల్కహాల్ గురించి కూడా చెప్పినారు. ఆ ఇబ్బందులన్నీ తట్టుకోవడానికి అవకాశము వుంటుంది. సహకార రంగములో సహకారము అనేది యెంత మంచి పేరో అంత చెడ్డ పేరు గత ప్రభుత్వము తీసుకొని రావడమువల్ల ఆవేదనతో మాట్లాడుతున్నాను. నేను వ్యక్తుల గురించి చెప్పడములేదు. అట్లా అనుకుంటే పొరపాటు. నా అనుభవంతో చెబుతున్నాను. ఈ వీకర్ సొసైటీస్ మొత్తము 24,000 లలో 12,000 బినామీ సొసైటీస్ వున్నాయి. ప్రతి దానిలో దగా, మోసము వుంది. ఆ విధంగా గత ప్రభుత్వము సహకార రంగానికి తీసుకొని వచ్చిన దుర్గతి అని చెబుతున్నాను.

4-30 p.m. సహకార శాఖామాత్యులు యిక్కడనే వున్నారు. వారికి బాగా అనుభవం వుంది. వారికి వేరే చెప్పవలసిన పనిలేదు. నేను అర్బన్ బ్యాంక్సు ఉదాహరణగా చెబుతున్నాను. 45 అర్బన్ బ్యాంక్సు వున్నాయి. అవి బ్రహ్మాండముగా పనిచేస్తున్నాయి. అందులో అనుమానం లేదు. 7 నుంచి 12 కోట్ల రూపాయల వరకు పెట్టుబడితో నడుస్తున్నాయి. ఇందులో ప్రభుత్వానికి రూపాయి పెట్టుబడి లేదు. అటువంటి బ్యాంక్సు ఉచ్ఛదశలో నడుస్తున్నాయి. ఇందులో గవర్నమెంటు ప్రమేయం లేదు బీదలకు, సన్నకారు రైతులకు చిన్నకారు రైతులకు యివి యెంతో సేవ చేస్తున్నాయి. రిజర్వ్ బ్యాంకు ఆడిట్, ప్రభుత్వ ఆడిట్ వుంది. ఆ బ్యాంకులు బాగా పనిచేస్తున్నాయి కానీ, వీటి విషయములో గత 8, 10 సంవత్సరాలుగా ఆడిట్ లేకపోవడమువలన సొసైటీస్ నష్టాలలో నడవడానికి కారణమైంది. ఈ నష్టాలు ఆడిట్ లోపమువలన జరుగుతున్నాయి. అంతేకాని, వేరే ఉద్దేశ్యంతో నేను యేమీ చెప్పడం లేదు. కోట్లకొలది రూపాయలు బ్యాంకులలో వున్నాయి. వారి పేర్లతో సహా యీ సమావేశము ముగిసేలోగా టేబుల్‌మీద వుంచవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. ఈ సవరణ చట్టము విషయములో సెలక్ట్ కమిటీ వేశారు. అందులో నేను మెంబర్‌ను. సెలక్ట్ కమిటీలో టు టరమ్స్ తీసివేయాలని ఏకగ్రీవంగా నిర్ణయం చేశాము అది ఆలోచన చేయాలని కోరాము. మూడు సంవత్సరముల టరమ్ ఐదు సంవత్సరములకు పెంచమని అడిగాము. ఎందుకంటే, ఎలక్షన్సుకు 10 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. కాలానుగుణంగా మార్పులు చేయడం మంచిదే. ప్రతి మూడు యేండ్లకు 10 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టకుండా, ఐదు యేండ్లకు ఎలక్షన్సు పెట్టాలని మనవిచేస్తూ, శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా, సహకార సంఘ చట్టము ఆమోదించబడిన పద్ధతిలో — సాధారణంగా యిదివరకున్న చట్టములో కొన్ని ముఖ్యమైన విషయాలలో మౌలికమైన మార్పులు జరిగాయని చెప్పలేను కానీ, కొన్ని ముఖ్యమైన మార్పులు చేయడం జరిగింది. ఆ మార్పులలో, ఆ సవరణలలో నేను కొన్ని ముఖ్యమైన మార్పులు ఆ సవరణకు కోరడం జరిగింది కానీ, ప్రభుత్వం అంగీకరించదు... ఆ విధంగా చూస్తే,

ఇప్పటి పరిస్థితులలో యీ చట్టము సహజంగానే ఉపయోగపడే పద్ధతిలో సవరింపబడిందని మాత్రమే చెబుతున్నాను. మౌళికంగా యీ చట్టములో నేను ఫలానా సెక్షన్‌ను వ్యతిరేకించాలనే అభిప్రాయంలో నేను లేను. అటువంటి ఆస్కారం పెద్దగా లేదు. మిత్రులు కొంతమంది ప్రతిపాదించిన సవరణలు, డిసెంట్ నోట్ అంగీకరిస్తున్నాను. చాలావరకు చట్టములో కొంత భాగము అంగీకరించబడిందని నేను అనుకొంటున్నాను తప్ప పెద్దగా సవరించబడలేదు. ఏమైనప్పటికీ, సహకార సంఘాల చట్టములో సవరించబడ్డ చట్టమే కానీ, సవరించక పూర్వమున్న చట్టము పరిపక్వము చెందినట్టి చట్టమే — కానీ, ఇది సహకార సంఘాల ఉద్యమాన్ని బాగుపరుస్తుందనికానీ, సహకార సంఘ ఉద్యమానికి సంపూర్ణంగా దీనివలన ప్రయోజనాలు సాధించగలుగుతుందనిగాని, వాస్తవిక పరిస్థితిలో యీ బిల్లులో చూసినట్లయితే — అటువంటి ప్రయోజనం కలుగుతుందని నాకు విశ్వాసము లేదు. సహకార ఉద్యమం విషయంలో మన రాష్ట్రంలోకాని, దేశంలోకాని యేమీ తేడా లేకుండా స్వాహాకార ఉద్యమంగా మారిపోతున్నది. ఇది భోజనం చేయడానికివున్న డబ్బును తిని వేయడానికి — రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన డబ్బును, ఇతరదేశాలనుంచి తెచ్చిన రుణాలుకాని, భోజనంచేసే కొంతమంది సహకార సంఘాల సభ్యులకు, అధికారులకు, అనధికార సభ్యులకు వారికున్న పలుకుబడిని, అభిమానాన్ని, అనుభవరాహిత్యాన్ని — వ్యవహార జ్ఞానం లేకపోవడంవలన, వీటిని ఆసరాగా తీసుకొని, సహకార చట్టాన్ని అడ్డముగా పెట్టుకొని బాగా డబ్బు సంపాదించుకోవడానికి సాధనంగా పనికివస్తుందని నేను మనవిచేస్తున్నాను. నేను మంత్రిగారికి సూటిగా ఒక ప్రశ్న వేస్తున్నాను. ఈ రాష్ట్రంలో అనేక సహకార సంఘాలు వున్నాయి. వినిమయ సహకార సంఘాలు, పరపతి సహకార సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలు, మార్కెటింగు సహకార సంఘాలు, వృత్తులకు సంబంధించిన అన్ని సహకార సంఘాలు — సెక్రటేరియట్‌వారు, రిజిస్ట్రార్‌గారు పర్యవేక్షిస్తున్నారుకదా, వాటిలో 10 శాతము అయినా సహకార సంఘాలు తమ ప్రయోజనాన్ని సాధించే పద్ధతిలో వున్నాయా ? ఉపయుక్తముగా వున్నాయా ? చట్టముయొక్క ఉద్దేశ్యాన్ని సార్థకం చేసుకొనే విధంగా గుండెమీద చేయి వేసుకొని చెప్పగలుగుతారా అని అడుగుతున్నాను. వారి దగ్గర సమాధానం లేదు. వారికి సమాధానం అందకపోతే, నేను సమాధానం వారికి అందిస్తున్నాను. 10 శాతము కాదుకదా, 5 శాతముకూడా చట్టములో ఉద్దేశించబడిన ఉద్దేశ్యాలను, ఫలితాలను సాధించలేదని నేను చెబుతున్నాను. ఇది సంపూర్ణంగా కొంతమంది స్వార్థపరుల చేతుల్లో కీలుబొమ్మలా తయారైందని చెప్పడానికి నేను విచారిస్తున్నాను.

దీనికి కారణాలు ఏమిటి ? సహకార సంఘములో వుండవలసిన వాలంటీర్ ప్రిన్సిపుల్ — స్వయంసేవక లక్షణము, పొరుగువారికి సేవచేసే జీవకారుణ్య దృష్టి, అందరు కలిసికట్టుగా వ్యవహరించవలసిన జ్ఞానము లోపించింది. కేవలము సహకార సంఘాలను పట్టుకుని ఏమిచేస్తే ఉద్యోగాలు లభిస్తాయో, లాభాలు సంపాదించుకోవచ్చుననే పద్ధతులే బాగా వ్యాప్తి చెందినవి. సహకార సంఘాలు, లేబరు సహకార సంఘాలు, అన్నీ నామ్‌కే

వాస్తే వుండి సమిష్టి ప్రయోజనానికి, సంఘ ప్రయోజనానికి, దేశ ప్రయోజనానికి ఉపయోగ పడకుండా ఆ సంఘాలకు ఈ దుర్గతి పట్టించారు. సవరణ చట్టములో ఎన్ని ప్రతిపాదనలు చేసినా, రిజిష్ట్రారుకు అధికారాలు పెంచినా, ప్రభుత్వ అధికారాలు తొలగించినా, అనధికారులకు అధికారాలు పెంచినా, అవిశ్వాస తీర్మానాలు పెట్టినా, ఏదిచేసినా సహకార ఉద్యమాన్ని మలుపుతిప్పగలనిగానీ, త్రిప్పు గలుగుతామని గానీ నాకు విశ్వాసము లేదు. ఈ సహకార సంఘాలు సాధించవలసిన ఉద్దేశ్యాలను సాధించలేదు. మార్పులు కావలసినచోట మార్పులు రావాలి. ప్రభుత్వ ఆలోచన దృష్టిలో మార్పులు రావాలి. స్పష్టమైన అవగాహన వుండాలి. సహకార ఉద్యమాన్ని, రాజకీయాలకు, రాజకీయంగా రక్షించడానికి అటువంటి వారికి సాయము చేయడానికి మొదలైన అంశాలను విడనాడి అందరు కలిసి రాజకీయ ప్రమేయము లేకుండా సామాన్య ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆ పద్ధతిలో కొనసాగితే తప్ప, ఆ చట్టాన్ని పునరుజ్జీవింప చేస్తే తప్ప, — ఈ సహకార సంఘాల చట్టము దోపిడి వ్యవస్థలోని పెట్టుబడిదారులకు, ఆ వ్యవస్థలో లాభాలు సంపాదించడానికి సాధనంగా ఉపయోగపడుతుంది. అంతేగానీ పరోపకారానికి ఉపయోగపడదు. నేనే ఈ బిల్లుకు వ్యతిరేకిని కాను కానీ — ఈ బిల్లు పెద్దగా ఉపయోగపడదనే విషయము ప్రభుత్వ దృష్టికి తీసుకుని వద్దామనే ఉద్దేశ్యంతోనే నేను యీ మాటలు చెబుతున్నాను. మార్క్‌ఫెడ్ ఉదాహరణగా తీసుకోండి. దానిమీద ఇక్కడ చర్చించలేదు. అది గత 10, 15 సంవత్సరాలుగా రావణాసురుని కాష్టములాగ కాలుతూంది. ప్రతివాడు లాభాలు సంపాదించారు, కోట్ల కొలది రూపాయలు సంపాదించారు. ఆడిట్ చేసే నాధుడు లేడు. ప్రభుత్వ ఆడిట్ లేదు, ప్రయివేట్ ఆడిట్ లేదు. అడిగేవారు లేరు. నేను జనరల్‌గా సహకార ఉద్యమాన్ని ఖండిస్తున్నానని అనుకోవద్దు దానిని సార్థకము చేసే మన సత్వము ప్రభుత్వ యంత్రాంగానికి, రాజకీయ పార్టీలకు, ఆయా అధికారులకు అందరికీ వుంటే అందరి సమన్వయంతో అది సాధ్యమవుతుంది తప్ప లేకపోతే లాభములేదు ... ...

ఇప్పటి పరిస్థితుల్లో యే సహకార సంఘాన్ని తీసుకున్నా కుళ్ళు కనబడుతున్నది. అనేక దుర్మార్గాలు కనబడుతున్నవి. కాబట్టి సహకార ఉద్యమాన్ని సంస్కరించే కాలము ఎప్పుడు వస్తుందో చెప్పలేనుగానీ, ప్రయత్నము మాత్రము అందరూ కలిసి పనిచేస్తే, రాజకీయంగా ప్రభుత్వము ఇంటర్‌ఫియరెన్సు వదలుకొని దుర్మార్గులపైన వెంటనే శిక్షలు వేసుకొనేదానికి ప్రభుత్వము పూనుకుంటేతప్ప, సహకార ఉద్యమము బాగుపడదు. ప్రభుత్వానికి అనేక సెక్షన్స్‌ద్వారా ప్రమేయము వుంది. రిజిష్ట్రార్‌గారు ప్రభుత్వము చెప్పిన ప్రకారము వినాలనీ, రిజిష్ట్రార్‌గారు చెప్పినట్లు ప్రతి సహకార సంఘము వినాలనీ, డైరక్ట్ చేయాలనీ, గైడ్‌చేయాలనీ అందుకో పెట్టారు, ఇదివరకేవున్నా, మరల సవరించి రీడ్రాఫ్ట్ చేసి సవరించారు. ప్రధానంగా ప్రభుత్వ ప్రమేయము కొంత ఎక్కువగా పెట్టారు. ఇంత ప్రమేయము అక్కరలేదు. నిజంగా శాస్త్రీయ పద్ధతిలో వాలంటరి ప్రిన్సిపుల్‌ను దృష్టిలో వుంచుకుంటే, సహకార సంఘాలకు ప్రభుత్వము యొక్క పాత్ర ప్రోత్సహించే విధంగా, ప్రమోషనల్‌గా వుండాలిగానీ, ఎపుడో, ఎక్కడో పొరపాటు అయినపుడు ఇంటర్వీన్ అయి సరిదిద్దే పద్ధతిలో వుండాలి, అంతేగానీ అడుగడుగున ప్రభుత్వానికి ప్రమేయము వుండడం

శాస్త్రీయంగా, న్యాయంగా సరియైనది కానేకాదు. అయినప్పటికి ఈ చట్టములో అనేక ఆఫీసర్లు వున్నారు. లేకపోతే పాడైపోతుందని అన్నారు, ఆడపాడైనా మీరు అధికారులను పెంచుకొంటూ వున్నారు. అధికారులను పెంచుకొన్నకొద్దీ, హస్తగతము చేసుకొన్నకొద్దీ మరింత పాడైపోతున్నాయి సంఘాలు. కంట్రోలు చేసే శక్తి లేదు. ఎందుకంటే క్రింది నుండి పైవరకు అధికారులు ఖర్చుచేసి పాడుచేస్తున్నారు. ఇది సహకార సంఘములలో వున్న పరిస్థితి. రాష్ట్ర ప్రభుత్వము తమ పలుకుబడిని ఉపయోగించుకొని, సహకార ఉద్యమాన్ని పునర్జీవనము చేయడానికి, ఏమయినా చట్టాన్ని ఆచరణలో పెట్టడానికి తగిన ప్రజా సహకారాన్ని రాజకీయ పార్టీలయొక్క సహకారాన్ని పొంది, ప్రతి సహకార సంఘానికి ప్రతి కేటగిరిని కూర్చోబెట్టి వార్ల నాయకుణ్ణి కూర్చోపెట్టి వాటిని బాగు చేయటానికి ప్రయత్నంచేయాలి. కానీ, చట్టము చేస్తున్నాముకదా, అధికారులు చూస్తున్నారుకదా, అధికారాలు వచ్చాయికదా, కొన్ని లొసుగులు తీసివేశాముకదా, హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జిమెంటు వెలుతురులో కొన్ని సవరణలు చేశాముకదా పగడ్బందీగా అని చెప్పి ఆత్మ సంతృప్తితో వుంటే సహకారోద్యమము బాగుపడదు, ఇది బాగుపడడానికి ఏమాత్రము చేయూత నిస్తుందని అనుకోవడము లేదు. కాబట్టి సరికొత్త దృక్పథంతో అనధికారులను విశ్వాసములోకి తీసుకొని, గట్టి ప్రయత్నము చేస్తేతప్ప, సహకార సంఘాలు బాగుపడవు. అటువంటి చర్యలను తీసుకోవలెనని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :- అధ్యక్షా, సహకార సంఘాలను బాగుపరచాలనే ఉద్దేశముతో ప్రభుత్వము బాగా ఆలోచించి. ఫోరమాన్ కమిటీని వేసి — కమిటీ రిపోర్టును తీసుకొని, వున్న సమస్యలను, అభిప్రాయాలను తీసుకొని — తరువాత సవరణలు రూపొందించినట్లు ప్రభుత్వమువారు సెలవిచ్చారు. నిజముగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే, సహకార సంఘాల ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధిపరచాలనే ఉద్దేశముండాయని నాకు అనుమానము కలుగుతున్నది. గత అనుభవాన్నిబట్టి చూస్తే, కాంగ్రెసువారుకూడా ఆ రోజుల్లో తమ మనుషులను యే విధముగా ప్రవేశింపజేయాలో ఆలోచించుకొని, దానికి అనుగుణంగా, అధికారాన్ని చేపట్టుకొని, సహకార సంఘాలను తమ అధీనములో పెట్టుకొని, సక్రమముగా పనిచేయకుండా చేసేవారు. ఇపుడు తెలుగుదేశము ప్రభుత్వముకూడా, తమ మనుషులను వేసుకోవలెనని, అదే పంథాను అనుసరిస్తున్నట్లు యీ బిల్లు ద్వారా తెలుస్తున్నది. రెండవ దశగా — ఇపుడు యీ ప్రయత్నము జరుగుతున్నదనే అనుమానము కలుగుతున్నదని, తమరికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :- మీరు కాంగ్రెసులో వున్నారు కదా ?

శ్రీ సి. నర్సిరెడ్డి :- మీ ముందున్న కాంగ్రెసు మహాత్మాగాంధి కాంగ్రెసు. మీరుండే కాంగ్రెసు వేరు. నేనువుండే కాంగ్రెసు వేరు. దానికి దీనికి చాలా తేడావుంది అందువల్ల నేనుండే కాంగ్రెసు మంచి కాంగ్రెసు కాబట్టి ఆ రోజుల్లో సెంట్రల్ బ్యాంక్ చాలా బాగా చేసింది. నేను మంచి అధ్యక్షుడిగా పనిచేశాను. చిత్తశుద్ధితో యీ సంఘాలను బాగుపరచాలని, యెవరైనా యీ సవరణలను తీసుకొనివస్తే, దాన్ని అంగీకరించడానికి

నాకు అభ్యంతరము లేదు. ఐతే, నిజంగా నాకు ఆ విధముగా యీ బిల్లు కనిపించడము లేదు. ఈ సంఘాలలో వున్న అనధికారులనుకాని, అధికారులనుకాని — ముఖ్యముగా అధ్యక్షులుకానీ, కమిటీకానీ — వాళ్ళను యే విధముగా, యెపుడు పదవినుండి తొలగించాలి అనే అభిప్రాయముతో యీ సవరణలను రూపొందించినట్లు కనబడుతున్నది. సహకార సంఘాలను బాగుచేయాలనే ఉద్దేశము యెక్కడా కనిపించడము లేదు. ఇక్కడ చూడండి. "ఒకవేళ అధ్యక్షులవారు సమావేశాన్నికానీ, మేనేజిమెంటు కమిటీనికానీ లేకపోతే సర్వ సభ్య సమావేశముకానీ సమయములో జరుపకపోతే, ఆ అధ్యక్షులు పదవిని కోల్పోతారు" అని వుంది. నేను సూటిగా అడుగుతాను. ఈ అసెంబ్లీని ఆరు నెలల్లో ముఖ్యమంత్రిగారు సమావేశపరచకపోతే, ముఖ్యమంత్రిగా వారు పదవిని కోల్పోతారా? ఆ చట్టాన్ని యెవరైనా నిరూపిస్తారా? గ్రామాలను బాగుచేద్దాము, గ్రామాలలో ఉత్పత్తిని పెంచి, రైతులకు లాభాలు కలిగిద్దాము అని రకరకాలైన ఉద్దేశాలతో గ్రామములో చేసుకొనే పనులకు ఆటంకము కలిగించే విధముగా యీ చట్టాలను తీసుకొనివస్తున్నారు. ఇంకో విషయము తమరి దృష్టికి తెస్తున్నాను.

సహకార సంఘాల లెక్కలు సంవత్సరము గడచిన తరువాత, నెలరోజులలో అందించలేకపోతే — ఆ కమిటీ, కమిటీ అధ్యక్షులు అందరూ పదవులను కోల్పోతారని యీ చట్టములో రూపొందించారు. ఎంత విచారకరము, ఎంత అన్యాయమిది? ఈ లెక్కలను యెవరు తయారుచేస్తారు? సెంట్రల్ బ్యాంకులో వుండే యే డిప్యూటీ రిజిస్ట్రారో తయారుచేస్తారు. అవి తయారుచేయడములో కమిటీకికానీ, అధ్యక్షుడికికానీ యేమీ సంబంధము వుండదు. ఒకవేళ సంవత్సరములో గడువులోపల ప్రభుత్వానికి లెక్కలు యివ్వకపోతే — అధ్యక్షులు, కమిటీ రూపులేకుండా పోతుంది. వాళ్ళు వ్రాసుకొనివచ్చి, కమిటీ ముందు పెడితే, వీళ్ళు రెజల్యూషన్ పాస్‌చేస్తారు. వీళ్ళకు యేమీ సంబంధము వుండదు. అలాంటప్పుడు వీళ్ళు పదవులు కోల్పోవడము యెంత అన్యాయము? మనము శాసన కర్తలము ఏదైనా ఆలోచించి, అర్థము చేసుకొని చేయాలి. రాజ్యాంగములో పొందుపరచింది యేమిటంటే — రాష్ట్రములోవున్న జనాభాను సంఘాలుగా యేర్పాటు చేసుకొని, ఆ సంఘాల ద్వారా అభివృద్ధిపొందడానికి యెలాంటి ఆంక్షలు లేకుండా; చేసుకోవచ్చునని మనకు అధికారము రాజ్యాంగము ద్వారా యివ్వబడింది. ఐతే, ఆ ఉద్దేశాలను ఆటంకపరచే విధముగా యీ సవరణలు కనబడుతున్నాయి. మంచి ఉద్దేశముతో మాత్రముకాదు. ఈ విషయాన్ని ప్రభుత్వము గమనించాలని కోరుతున్నాను.

ఈ కోపరేటివ్ సంఘాలలో పనిచేసే పెయిడు సెక్రటరీస్‌ని కొందరిని తీసివేసినట్లు తెలిసింది.

కానీ వారికి పైన వుండేటటువంటి కేడరుని మాత్రము వీరు ఎబాలిష్ చేయలేదు. దానిని అట్లాగే వుంచారు. అటువంటప్పుడు ఈ రిజిస్ట్రారు, సెంట్రల్ బ్యాంకువారు, లేకపోతే ఎపెక్సు బ్యాంకువారు ఉద్యోగులను వేరేవేరే సంఘాలలోనికి పంపిస్తే వారికి లీవు శాంక్షనుగానీ, సస్పెన్షన్ ఎప్పాయింటుమెంటుగానీ ఇవి అన్నీ పైనుండే రిజిస్ట్రారు గారికి

ఎపెక్సు బ్యాంకువారికి వున్నాయి. ఆ సొసైటీలవారికి ఎలాంటి కంట్రోలు, అదుపు వారి పైన లేదు. మరి ఆ సొసైటీస్ ఫంక్షనింగు ఎట్లా జరుగుతుంది? రైతుచేతిలో కళ్ళెము లేకుండా కళ్ళెము ఇంకొకరి చేతిలో పెట్టి గుర్రాన్ని స్వారీ చేయమంటే అది పరిగెడు తుందా? ఈ సంఘంలో పనిచేసే ఉద్యోగులపైన ఆ సంఘాలకు ఎంతవరకు కంట్రోలు వుండదో అంతవరకు ఆ సంఘాలు ఎఫెక్టివ్‌గా పనిచేయగలుగుతాయి అనే భావము ఎవరి కైనా వుంటే అది తప్పు. ముమ్మాటికి అది నిజముకాదు అనే విషయము గమనించాలని మనవిచేస్తున్నాను అందుకని మొత్తము కేడరు డీకేడరైజేషన్ కావాలి. వివరాలన్నీ క్లాజు వైజు డిస్కషన్‌కి వచ్చినప్పుడు మాట్లాడతాము. కానీ ఈ సవరణలో అధికారాన్ని హస్త గతము చేసుకుని వాటిని అదుపులో వుంచుకోవాలనే ఉద్దేశంతోనే తీసుకువచ్చినారుగానీ వాస్తవంగా ఈ సంఘాలను ఉపయోగపరచాలని, ఈ సంఘాలు చేసే పనులలో అభివృద్ధి కలగాలనే ఉద్దేశంతో మాత్రము కాదని మనవిచేస్తున్నాను. ఈ సంఘాల పైన ప్రభుత్వ ఆధిపత్యము అవసరము లేదు. ప్రభుత్వము మధ్యన రావలసినటువంటి అవసరము లేదు. వారికి సంపూర్ణమైనటువంటి స్వతంత్రము ఇచ్చి వారు అనుకున్న రీతిగా వారు పనిచేసే అధికారము ఇస్తేనే ఈ సొసైటీలు బాగుపడతాయిగానీ లేకపోతే బాగుపడే అవకాశము లేనే లేదు. యీ సహకార మూవ్‌మెంటుపై కొంతమందికి నమ్మకము లేకుండవచ్చు. దానికి నేను ఏమీ చేయలేను. మనదగ్గర ఈరోజు ఎన్నో సంఘాలు పాడయి వున్నాయి. కానీ బాగుపడినటువంటి సొసైటీలు కూడా వున్నాయి, వాటిని గురించి ఏమిచర్య తీసుకున్నారు? కరీంనగరులో మద్దనూరు సొసైటీ వుంది. దానికి కోట్లాది రూపాయలు వున్నాయి. ఏమీ ఆర్థిక సహాయము పొందకపోయినా చక్కగా పనిచేస్తున్నది. కాబట్టి యీ సొసైటీస్‌కి ప్రత్యేకంగా అధికారము ఇచ్చి ప్రభుత్వము కల్పించుకోకుండా వారికి ప్రత్యేకంగా స్వాతంత్ర్యాన్ని ఇస్తే, వారు ఇష్టానుసారంగా పనిచేసే రీతిలో వుంటుంది.

మీకుతెలుసు ఇదివరకే ఈ కోపరేటివ్ ఏక్టులో దాదాపు 134 సెక్షన్లు వున్నాయి. దానికితోడు పాతచట్టాలను హైదరాబాదు, లేకపోతే మద్రాసు చట్టాలను కనుక తీసుకుంటే వాటిలో 80 కి లోబడి వున్నాయి. దానికితోడు రూల్సులో చాల వున్నాయి. ఏక్టకంటే కూడా రూల్సు పుస్తకము చాల లావుగా వుంది. ఈ రూల్సుని ఐ.ఎ.ఎస్. అధికారులు వారి ఇష్టానుసారము తయారుచేసి. మనకు తెలియకుండా వారు ఎన్నో అధికారాలు తీసు కుని మినిస్టరుగారి సంతకము తీసుకుంటారు. దీనిని ఎవరూ మరపకూడదు. అవి అన్నీ దృష్టిలో వుంచుకుని చూస్తే యీ సవరణలు సక్రమంగా లేవు, సరిగా లేవు. కోపరేటివ్ సొసైటీస్‌కి లాభదాయకంగా లేవు. మళ్ళీ ఒకసారి మనము సక్రమంగా యీ ఏక్టుపైన ఆలోచించవలసిన అవసరము వున్నది. ఒక నాన్ అఫిషియల్ కమిటీ అన్ని పార్టీలతోను, అవసరమైతే ఆఫీసర్సుని కూడా వేసుకుని సమగ్ర మైనటువంటి ఎమెండుమెంట్సు ఈ ఏక్టుకు తీసుకురావలసిన అవసరము వున్నది. ఇప్పుడు పెట్టినటువంటి ఈ ఎమెండు మెంట్సు విత్‌డ్రా చేసుకుని ఒక సమగ్రమైనటువంటి ఎమెండుమెంటు తీసుకురావడానికి ప్రభుత్వము ఆలోచించాలని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, ఇప్పుడు యీ బిల్లు సొసైటీలను బాగుచేయడానికి తెచ్చినాము అంటున్నారు. చాల భాగము మేము సెలెక్టు కమిటీలో చర్చించాము. దీంట్లో వుండే ఉద్దేశాలలో కొన్ని ముఖ్యమైనవి కూడా మార్పుచేయడము జరిగింది. పోతే ఈనాడు ప్రధానమైన మార్పు ఎన్నికలు. వారి గడువు ముగిసిన ఆరు మాసాలలో జరపాలి అని ఇదివరకు వుండే గడువు ముగిసేలోపల ఎన్నికలు జరపాలి అనేది ఇందులో చేర్చడము జరిగింది. కొన్ని ప్రజాస్వామ్యయుతమైనవి చేర్చారు. కానీ చివర భాగము 35 లో ప్రభుత్వము విడిచేయాలి అనుకుంటే అది చేయవచ్చు అని చేర్చారు. దానినిమేము వ్యతిరేకిస్తున్నాము. అసలు ఈ బిల్లుపైన ప్రభుత్వానికి వుండే అభిప్రాయము ఏమిటో? మిస్ ఎప్రోప్రియేషన్ జరగకుండా చూసేందుకు దీనిని తీసుకు వస్తున్నాము అని చెబుతున్నారు. మరి తెలుగుదేశం ప్రభుత్వము అధికారంలోనికి వచ్చి రెండు సంవత్సరాలు అయింది. యీ రెండు సంవత్సరాలలో తిన్న సొసైటీలను మీరు ఎన్నిటిని పట్టుకోగలిగారు? ఎంత వసూలు చేయగలిగారు? లెక్కలు చెప్పగలరా? పది ఏళ్ళనుంచి వాళ్ళు తిన్నారు అని వుంది. ఏ చట్టము వచ్చినా కాగితాలమీద వుంటుంది, అమలు జరగదు. కల్తీ నిరోధక చట్టము వుంది. కల్తీ ఆగిందా? లంచాలు తినవద్దు అని చట్టము వుంది. ఆగిందా? వరకట్నము వద్దు అని చట్టము వుంది. ఆగిందా? ఏదో బిల్లుచేసి అక్కడ పెట్టుకోవడము, ఈ బిల్లు లేక మీ ఏక్షన్సు ఆగిపోయాయా? ఇది రాజకీయాలకు పనికి వస్తున్నది. ఈ సొసైటీలను గురించి ఏ చట్టము చేసినా వచ్చే మార్పు ఏమీలేదు. ఇప్పుడు వున్న సొసైటీలను మీరు నడుపుతున్న తీరు ఏమిటి? ఎన్నికలు పెట్టకుండా వదిలివేసి వుంచారు. అధికారుల చేతిలో పెట్టారు. దానివల్ల వచ్చే ప్రయోజనము ఏమిటి? ఎమాల్గమేషన్ అంటే వయబుల్ సొసైటీలుగా మార్చడానికి యీ సొసైటీలను కలపడము విడదీయడము విషయంలో మాకు హక్కు వున్నది అని అంటున్నారు. మా ప్రభుత్వము పేదవారి తలుపు తడుతుంది అని చెప్పారు. ఈ కలపడము విడదీయడము వల్ల ఎట్లా అవుతుంది? పదిళ్ళను ఒకటి చేయబోతున్నారు. అటువంటప్పుడు పేదవారి ఇళ్ళు ఎట్లా తడుతడుతారు. మండలానికి మూడు సొసైటీలు చేస్తే అన్ని ఊళ్ళు వుండే అటువంటి పద్ధతిలో ఆసలు అది అమలు జరగదు. దీనివల్ల సొసైటీలు ఇంకా మూలపడతాయి.

5-00 p.m. ప్రతి గ్రామములోనూ సొసైటీలు వుండి, ఆ సొసైటీలను 4, 5 గ్రామాలకు కలిపి కార్యకలాపాలు సాగిస్తే – సొసైటీలకు, గ్రామ ప్రజలకుకూడా ప్రయోజనకరముగా వుంటుంది. ఈ తెలుగుదేశము ప్రభుత్వము వచ్చిన తరువాత. బియ్యము సబ్సిడీ క్రింద రెండు రూపాయలు కిలో ప్రకారము యిచ్చినపుడు, ఆ స్కీముకు కేంద్ర ప్రభుత్వము అంగీకారము తెలుపలేదు. ఇపుడు యీ డి.ఎస్.ఎమ్.ఎస్. మిల్లుల ద్వారా బియ్యాన్ని కొని, పేద ప్రజలకు సబ్సిడీగా యిస్తామంటున్నారు. గత సంవత్సరము తూర్పు, పశ్చిమ గోదావరి. కృష్ణా, గుంటూరు జిల్లాలలో రైతులు పంటలు దెబ్బతిని చాలా బాధపడినాకానీ ప్రభుత్వము వారి దగ్గరవున్న ధాన్యానికి గిట్టుబాటు ధర యివ్వలేదు. కనీసము క్వింటాల్ ధాన్యము 150 రూపాయల చొప్పున కొన్నా వారికి మిగిలేది. కానీ కోపరేటివ్ మిల్లుల ద్వారా కొనడమువల్ల వారిని అభివృద్ధి చేసినట్లు అవుతుంది. ఇక షుగర్ మిల్లుల

విషయంకూడా అట్లాగే వుంది. కోపరేటివ్ సిస్టమ్‌లోవున్న మిల్లులు యెక్కడోతప్ప అన్ని చోట్ల బాగా నడవడము లేదు. దానికి కారణము — ప్రభుత్వము ఆ సొసైటీలమీద అధికారము చెలాయించడమే ప్రభుత్వము తరపునుంచి ఆ మిల్సులో ఎమ్.డి. లుగా పెట్టుకోమంటున్నారు. ఆ విధముగా చేయడమువల్లనే ఖమ్మంలో జిల్లా కోపరేటివ్ సొసైటీవారు నడుపుతున్న రైస్ మిల్లు వర్కర్స్‌కు జీతాలుకూడా యివ్వలేని పరిస్థితిలో నడుస్తున్నది మిల్లర్స్ దగ్గర రన్నింగు కాపిటల్ వుండడము లేదు. మిల్లులు నష్టముతో నడుస్తున్నా గవర్నమెంటు వారిని భరించలేని జీతాలతో ఆఫీసర్లను వేస్తామంటున్నారు. పెయిడ్ సెక్రటరీలను సొసైటీలలో అప్పాయింటు చేసుకోమని, వారికి జీతాలు సొసైటీలవారినే యిమ్మని అంటున్నారు. తరువాత గ్రామాలలో రైతులు తీసుకున్న అప్పులకు బకాయిలు పడడానికి కారణము యీ ప్రభుత్వమే.

అంతేకాకుండా సొసైటీలవారు అప్పులు చేసుకునే పరపతి సౌకర్యాలుకూడా ప్రవేశపెడుతున్నారు. గ్రామాలలో రైతులు బకాయిపడినపుడు వారిమీద ఒత్తిడిచేసి ఋణాలు వసూలు చేస్తున్నారు. కానీ ఋణాలు యిచ్చేటపుడు వరిధాన్యముమీద 600 రూపాయలు పరిమితిపెట్టి, సహాయము యిస్తున్నారు. అది రైతులకు యేమి సరిపోతుంది? 1000 రూపాయలైనా కనీసము యివ్వకపోతే వారు ఎరువులు, విత్తనాలు యెట్లాగు కొనుక్కోగలరు? పోయిన సంవత్సరము కరువు వచ్చింది కనుక కరువు పనులు చేసాము కాబట్టి డబ్బు లేదంటున్నారు. కానీ కరువు పనులకు యెంత డబ్బు ఖర్చు చేసారు? ఎరువుల కాస్ట్ పెరిగింది. వ్యవసాయ పనిముట్ల కాస్ట్ పెరిగింది. కరెంటు, మోటార్లు, ఎరువులు కొనుక్కోవడానికి, నిర్వహించడానికి రైతులకు డబ్బు సరిపోక జిల్లా నడిబొడ్డున తమ ధాన్యము అయినకాడికి రైతులు అమ్ముకొంటున్నారు. రైతులకు అప్పులు ప్రభుత్వము యిచ్చినవి మార్వాడీ, పఠాన్‌వారు యిచ్చిన విధముగా తయారై వడ్డీలు, చక్రవడ్డీలు పెరిగి వారు తీర్చుకునే విధముగా లేకుండా వున్నాయి. ఆ విధానాన్ని యీ ప్రభుత్వము మార్చకపోతే, గ్రామాలలో తప్పకుండా యీ కో-ఆపరేటివ్ మూవ్‌మెంటు దెబ్బతింటుంది. ఈ సొసైటీలను అనవసరముగా యేవో కారణాలు చూపించి, రద్దు చేస్తున్నారు. వారిని కనీసము 5 సంవత్సరాలైనా పనిచేయిస్తే మంచిది. నాకు యిచ్చిన యీ అవకాశానికి ధన్యవాదాలు తెలుపుకుంటూ, శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :- అధ్యక్షా, యీ కో-ఆపరేటివ్ మూవ్‌మెంటు మనదేశంలో గత 30 సంవత్సరాలనుంచి ఎంతో ఉత్సాహంతో ముందుకు రావడము తరువాత నీరుకారిపోవడము జరుగుతున్నది. డి ఎస్ ఎం ఎస్. మార్క్‌ఫెడ్ వీటిలో మంత్రిగారి చుట్టాలనీ, ఎం.ఎల్.ఏ. చుట్టాలనీ సూపర్‌వైజర్లుగా పెట్టి ఆ సహకార సంస్థలను దివాళా తీయించిన సంగతి మనము చూస్తున్నాము. ప్రభుత్వము కనుక యీ కో-ఆపరేటివ్ మూవ్‌మెంటును సరిగా ప్రోత్సహించి సరైన అధికారులకు అప్పగిస్తే యీ సంస్థలు అభివృద్ధిలోకి వస్తాయి. లేకపోతే కో-ఆపరేటివ్ మూవ్‌మెంటుకే చేటు వస్తుంది. అంతేకాకుండా కో-ఆపరేటివ్ స్ట్రక్చర్‌లో ప్రభుత్వముద్వారా నడుపబడుతున్న ఫ్యాక్టరీలు, ఇండస్ట్రీలుకూడా ఎంతవరకు లాభాలతో నడుస్తున్నాయి అనేది చూస్తే చాలామటుకు నష్టాలతోనే నడుస్తున్నాయి.

దానికి కారణము ఏ ప్రభుత్వము వచ్చినా యీ సహకార సంస్థలను తమ గుప్పెట్లో పెట్టుకోవాలనే ఆలోచనేకానీ, వాటిని ఏ విధముగా పైకి తీసుకురావాలనే ఆలోచన లేదు. మరి డైరెక్టర్లు, రిజిస్ట్రార్లు కలిపి తమయొక్క అపోజిషన్‌లో వున్నారనే భావంతో యీ ప్రభుత్వము వారిని ఏవిధంగా తీసివేయాలా అనే ఉద్దేశంతో వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తున్నది. 1956 లో యీ కో-ఆపరేటివ్ యాక్టుకు ఒక ఎమెండుమెంటు తీసుకువచ్చారు. నాచురల్ జస్టిస్ క్రింద అయినా ఏ సొసైటీనయినా రద్దు చేయాలనుకునేటపుడు ముందుగా షోకాజ్ నోటీసు ఇచ్చి ఎంక్వయిరీ చేసి లీగల్‌గా సొసైటీలకు అవకాశాన్ని ఇచ్చి చేయకుండా ఏదో ప్రభుత్వము ఇష్టంవచ్చినట్లు వారికి ఇష్టంలేని సొసైటీలను రద్దుచేసే ప్రయత్నము జరుగుతున్నట్లు కనిపిస్తున్నది. రిజిస్ట్రారుకు వున్న పవర్సు ఉపయోగించి ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయి. కానీ మార్క్‌ఫెడ్ ఛైర్మన్ మాత్రము 15, 20 ఏళ్ళు ఒకే మేనేజిమెంటు క్రింద వుండి కనీసము 10, 15 కోట్ల రూపాయలు సంపాదించుకుంటేనే కానీ వారు గద్దె దిగలేదు. ఇదివరప ప్రభుత్వాలమీద యీ పవర్సు తీసుకున్నారనే క్రిటిసైజ్ చేసి యీ తెలుగుదేశం ప్రభుత్వము అధికారంలోనికి వచ్చి మరల యీ తెలుగుదేశం ప్రభుత్వమే యీ విధంగా అక్రమాలకు దిగడము మంచిది కాదు. మన రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలు 600 వుంటే వాటిని ఎమాల్గమేషన్ చేస్తున్నారు. ఇందులోకూడా అనేక రకాల అవకతవకలు జరిగాయి. సొసైటీల అధ్యక్షులు ఆఫీసర్లకు అవగాహన జరిగి యీ ఎమాల్గమేషన్ చేయలేదు. అందువల్ల చాలా సొసైటీలు చిన్నవి నాశనము అయినాయి. ఈ ప్రభుత్వము యీ ఎమాల్గమేషన్ కొరకు ఒక కమిటీని వేసి చేస్తే బాగుంటుంది. మన ప్రభుత్వమువారు యీ రిజిస్ట్రారుద్వారా యీ సొసైటీలను వాటి బాగు ఓగులు ఆలోచించకుండా ఒక పెన్ను స్ట్రోకుతో రద్దుచేస్తున్నారు. కావాలని యీ ప్రభుత్వము చేనేత సంఘాలను రద్దుచేయకుండా వాటి బాగు ఓగులు ఆలోచించి అందులో పనిచేసే కార్మికులకు నష్టము కలుగకుండా ఎమాల్గమేషన్ చేయాలని కోరుతున్నాను. ఆ విధంగా చేస్తేనే తెలుగుదేశం ప్రభుత్వము ప్రజలకు సహకారం చేసిందని భావిస్తారని రాజకీయ ప్రమేయము, మంత్రుల ప్రమేయము లేకుండా పరిపాలనను నడిపించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

డా॥ ఎస్. చంద్రమౌళి :- అధ్యక్షా, నేను యీ బిల్లును సమర్థిస్తున్నాను. ఈ చేనేత సహకార సంఘాలు అన్నీకూడా మన స్వాతంత్ర్య ఉద్యమములో పెనవేసుకొని వున్నవి. వాటిద్వారా యీ గ్రామ సీమలను కొంతవరకు అభివృద్ధి చేయవచ్చుని పూజ్య బాపూజీ అన్నారు. చేతి వృత్తులమీద పేద ప్రజలు ఆధారపడి వుంటారు. కాబట్టి వారిని ప్రోత్సాహపరచడానికి గ్రామాలలో యీ చేనేత, ఇతర గ్రామీణ వృత్తులకు సంబంధించిన సంఘాలను ప్రోత్సహించవలసిన అవసరము, అటువంటి విధానము యీ ప్రభుత్వానికి వుండాలని మనవి చేస్తున్నాను. ఆ ఆశయాలకు అనుగుణంగానే మన పంచవర్ష ప్రణాళికలు, వార్షిక బడ్జెటులుకూడా తయారుకావాలి. కానీ యీ చేతి వృత్తులు గ్రామాలలో కొంతమంది క్రింద, కొన్ని కుటుంబాల క్రింద మాత్రమే వుంటున్నాయి.

1. The A.P. Co-operative Societies (Amendment) Bill, 1985

ఈ సహకార సంస్థలలోవున్న లోపాలను, దానికిగల కారణాలను పరిశీలించి, వాటి సమస్యలను యీ ప్రభుత్వము పరిష్కారముచేయాలి. ఈ సహకార సంఘములలో యెన్నో కుమ్మక్కులు జరుగుతాయి. ఎందుకంటే అన్ని రకాల మనుష్యులతో, అన్ని రకాల వృత్తులవారితో యీ సహకార సంఘాలు వున్నాయి. మార్క్‌ఫెడ్ కో-ఆపరేటివ్ సొసైటీలో ప్రభుత్వము యిచ్చిన మూలధనముకూడా అక్కడ వుండడములేదు. కాబట్టి యిటువంటి మార్క్‌ఫెడ్‌లు, సహకార సంఘములకు ప్రభుత్వం మూలధనాన్ని యేర్పాటు చేసేటపుడు, సరైన పద్ధతిలో వాటిని నడిపిస్తేనే — వాటికి మూలధనము కొరకు డబ్బు యివ్వాలి. అంతేకాకుండా, వారు ఉత్పత్తి చేసిన వస్తువులు సరైన విధముగా మార్కెట్లలోకి వచ్చి, వారికి లాభాలు చేకూర్చేలా వుండాలి. సహకార సంఘాలకు వున్న లోపాలను సవరించాలని చెప్పి, 3 సంవత్సరాల కాలమే అధ్యక్షుల పదవులు వుంచాలనుకోవడము తప్పు. అధ్యక్షులు యిపుడు 5 సంవత్సరాల కాలములోకూడా ఆ సంఘములను ఒక పద్ధతిలోకి తీసుకురావడానికి సావకాశము వుండదు. మూడు సంవత్సరాలు పదవీకాలము పెడితే, అధ్యక్షులు ఆ సంఘాలలో వుండే లోటుపాట్లు తెలుసుకునే లోపలే వారి పదవీ కాలము పూర్తి అవుతుంది. ఇక ఆ సంఘములను యెపుడు వారు బాగుచేస్తారు? ప్రభుత్వము క్రింద కొంతమంది సీనియర్ ఆఫీసర్లు అనుభవము కలవారు వున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకొని, ఈ సొసైటీలను యే విధముగా బాగుచేయాలనేది ఆలోచించాలి. ఈ సొసైటీల మేనేజిమెంట్లలో ఒకే గ్రూపువారు వుంటున్నారు. కానీ, వేరే గ్రూపువారిని అందులోకి రానీయడములేదు. ముఖ్యముగా యీ సహకార సంఘాలలో ప్రభుత్వ ఉద్యోగుల మిస్‌ఎప్రోప్రియేషన్ యెక్కువగా వుంది. వారి చేతులు లేకుండా, కమిటీవారు మాత్రమే యీ మిస్‌ఎప్రోప్రియేషన్ చేస్తారని అనుకోవడానికి లేదు. ఏమైనా ప్రజలలో, యీ సహకార సంఘములలో పనిచేసే వ్యక్తులలో మంచి చైతన్యము రావాలి. సమాజ శ్రేయస్సు కోరేవారే యీ సంఘాలలో చేరాలి. అపుడే యీ సహకార సంఘములు బాగుపడతాయి. అపుడే ప్రజలయొక్క బాగోగులు చూసే అవకాశము వుంటుంది. ఈ సహకార సంఘాలను — అనేక రకాలైన పెద్దమనుషులు, వారి మనుషులను పెట్టుకొని యీ సంఘములను నడిపిస్తున్నారు. అటువంటప్పుడు యీ సహకార సంఘాలలో లోపాలను సవరించడానికి యేమి ప్రయత్నాలు ప్రభుత్వము చేసినా, వారు కోర్టులకు పోతున్నారు. కాబట్టి ప్రభుత్వము యీ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని, ఈ సహకార సంఘములకు వర్తించే బిల్లును మార్పులు చేర్పులు చేయాలని కోరుతున్నాను.

అమాల్గమేషన్ పద్ధతిలో వయబుల్‌గా లేనటువంటి సహకార సంఘాలను తీసుకొచ్చి, ప్రైవేటు వీవర్స్ కోపరేటివ్ సొసైటీస్‌ను తెచ్చి వయబుల్ సొసైటీలకి కలపడంలో వారియొక్క లయబిలిటీ దీనిమీద పెట్టినపుడు, వీరికి వర్కింగ్ కేపిటల్ లేని పరిస్థితిలో చేనేత కార్మికులకు పని కల్పించగలుగుతారా? అవిధంగా వయబులిటీ వుండాలని ఆశించినపుడు ఏ సొసైటీలు అమాల్గమేట్ చేశారో వాటియొక్క లయబిలిటీ కలవడము వల్ల కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుగానీ, ఇతర సెంట్రల్ ఫైనాన్షియల్ కార్పొరేషన్లగానీ

ఆర్థికంగా వారికి సహాయంరాకుండాపోతుందని గమనించవలసివుంది. అందువల్ల ఆవిధంగా అమాల్గమేట్ చేసేటపుడు లిక్విడేట్ చేసినవాటి షేర్‌క్యాపిటల్, మెంబర్సును మళ్ళీ దాంట్లో మెంబర్సుగా చేర్చే అవకాశము కల్పిస్తే చాలా బాగుంటుందని యీ విధంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయమని మనవిచేసుకుంటున్నాను. అనేక లూప్‌హోల్స్ వున్నాయి. వీటిలో కొన్నిటిని అయినా కర్బ్ చేయగలిగితే ప్రజలకు సహాయము చేయగలిగినవారము అవుతాము. చేతి పనివారు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, చేపలు పట్టుకునేవారికి, రైతులకు, రైతు సంఘాలకు, రైతు కూలీలకు అందరికి సహాయము చేసినవారము అవుతాము. యీ బిల్లును సమర్థించవలసినదిగా నేను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి (వాయల్పాడు) :- అధ్యక్షా, ఏ ప్రభుత్వమూ ఎప్పుడూ కూడా ఇంత మౌళికంగా అధికారాలు తీసుకోవడము అనేది గత 25 సంవత్సరాల నుంచి యీ రాష్ట్రంలోనే కాకుండా, ఏ రాష్ట్రంలో కూడా చూడలేదు. ముఖ్యంగా యీ శాసన సభలో మనందరము శాసన సభ్యులము. మనము సహకార సంఘాధ్యక్షులుగా, సర్పంచ్‌లుగా, సమితి అధ్యక్షులుగా, జిల్లాపరిషత్ అధ్యక్షులుగా రకరకాలైన పదవులను అనుభవించిన వారము. ప్రజలచే ఎన్నుకోబడిన చాలామంది ఇక్కడ వున్నారు. శాసనసభ్యుడు ఎవరుకూడా పోటీ చేయకూడదు, పార్లమెంటు మెంబరు పోటీచేయకూడదు. సమితి అధ్యక్షుడు పోటీ చేయకూడదు. జిల్లాపరిషత్తు అధ్యక్షుడు పోటీ చేయకూడదు, మునిసిపల్ అధ్యక్షుడు పోటీ చేయకూడదు. మేయర్ పోటీచేయకూడదు అని యీ శాసనసభ ద్వారా ఆంక్షలుపెట్టుకుని శాసనసభ్యునికి వేరే పోటీచేసే అర్హత లేదనే అనర్హతను యీ శాసనము ద్వారా మంత్రిగారు పెట్టారు. అధ్యక్షా, తమరుకూడా పోటీ చేయడానికి లేదు. అందుకే, నేను మిగతా ఉపోద్ఘాతానికి పోకుండా సెక్షన్‌వైజ్, ఎక్కడెక్కడ ఏ పొరపాట్లు చేశారో, ఎన్ని అధికారాలు యీ ప్రభుత్వము తీసుకుందో అని చెప్పవలసిన బాధ్యత వున్నది. సెక్షన్ 21 (ఎ) సెక్షన్ 9 ఆఫ్ ది బిల్లులో అందరికి ప్రత్యేకమైన అనర్హత కలుగచేశారు. ముఖ్యంగా ఒకటి మనవి చేస్తున్నాను. ఇప్పటికే దీంట్లో వుండవలసిన అవలక్షణాలు, రకరకాల సమయంలో రకరకాల మనుష్యులు పెట్టిన అవలక్షణాలు అన్నీ వున్నాయి. రెండవది, రెండు టరమ్స్‌కన్నా ఎక్కువ వుండకూడదనే అవలక్షణము నా కన్నా ముందు పెట్టారు. మూడు సంవత్సరాల పైన టరమ్ లేదు. ఇటువంటివి ఎన్నో అవరోధాలు వుంటే శాసనసభ్యులు, పార్లమెంటు మెంబర్లు, సమితి అధ్యక్షులు వీరు ఎవరూ పోటీ చేయకూడదు సహకార ఎలక్షన్స్‌లో అనే నిబంధన రాజ్యాంగానికి విరుద్ధము. ఎవరు అయినా సరే ఒక సహకార సంఘంలో సభ్యుడుగా 10 రూపాయలు కట్టి, లేదా అక్కడ నిర్దేశించబడిన రుసుమును కట్టి ఒక సభ్యుడుగా, మెంబరుగా వుంటే అతనికి పోటీచేసే సామర్థ్యం, పోటీచేసే హక్కు ఆటోమేటిక్‌గా వస్తుంది. ఇది రాజ్యాంగానికి విరుద్ధము. ఫండమెంటల్ రైట్‌కు విరుద్ధము. మీరు శాసనసభ్యులు పోటీ చేయకూడదనే అనర్హత పెట్టారు. పోటీచేస్తే 15 రోజులలో పదవి పోతుందని పెట్టే హక్కు ఈ శాసనసభకు లేదు. యీ శాసన సభ్యుడు రిప్రజంటేషన్ ఆఫ్ పీపుల్స్ యాక్టు ప్రకారము అనర్హుడు

ఎప్పుడూకాదు. ఇది ఈ యాక్టులో చేసిన తప్పు. ఇంతమంది మేధావులు వున్నారు. ఇంతమంది ప్రజలతో ఎన్నుకొన్నవారు వున్నాము. రకరకాల పదవులుకల నాయకులు వున్నారు. మనంతట మనము పోటీచేసే ఈ పవిత్రమైన అర్హతను శాసనసభ ద్వారా అడ్డంకి పెట్టుకుని మనము అనర్హులుగా చేసుకోవడము మంచి సంప్రదాయము కాదని ప్రత్యేకంగా ప్రభుత్వానికి నేను విన్నపము చేస్తున్నాను. ఇటువంటి అపవిత్రమైన, అప్రజాస్వామికమైన ఈ బిల్లును ఉపసంహరించుకోవలసినదిగా ప్రత్యేకంగా కోరుతున్నాను.

మొత్తము కంపొజిషన్ ఆఫ్ ది కంట్రీ — అసలు రాష్ట్రము, జిల్లాలు, కేంద్రము. సుమారు 10 ఫెడరేషన్స్ — కోపరేటివ్ ఫెడరేషన్స్ వున్నాయి. ఈనాడు ఢిల్లీలో మొత్తం భారతదేశాన్ని కబళించేటటువంటి ఫెడరేషన్స్ వున్నాయి. ఈనాడు ప్రభుత్వాలకు ప్రతిబింబముగా కోపరేటివ్ ఫెడరేషన్స్ వున్నాయి. ఎం పి. రాష్ట్రం మొత్తం—ఆల్ ఇండియా స్టేట్ కోపరేటివ్ బ్యాంకు ఫెడరేషన్‌గానీ, ఆల్ ఇండియా షుగర్ ఫెడరేషన్‌గానీ, ఆల్ ఇండియా మార్కెటింగు ఫెడరేషన్‌గానీ, నాఫెట్‌గానీ, ఫెడ్‌కాస్‌కానీ యిటువంటి ఫెడరేషన్స్ యెన్నో — సుమారు 10 ఫెడరేషన్స్ ఢిల్లీలో ఆల్ ఇండియా కోపరేటివ్ యూనిట్సుగా వున్నాయి. ఈ ఫెడరేషన్స్‌కు అంతాకూడా పార్లమెంటు సభ్యులు యెన్నిక అవుతారు. పార్లమెంటు సభ్యులే అక్కడ క్లిక్ అవుతున్నారు. అక్కడవున్న వారి ప్రచారములో, మిగతా రాష్ట్రాలతో వున్న సంబంధముతో పొలిటికల్‌గా వున్న కనెక్షన్స్‌తో యీనాడు ఒక ఉదాహరణ చెపుతున్నాను — వసంతదాదా పాటిల్ ముఖ్యమంత్రి కాకముందు ఆల్ ఇండియా కోపరేటివ్ షుగర్ ఫెడరేషన్ ఛైర్‌మెన్‌గా 10 సంవత్సరాలు వున్నారు. అందుకే యే పార్టీ అయినా సరే, ఆ రాష్ట్రాలు పరిపాలనచేసే రాజకీయ పార్టీ వారితో సంబంధాలు పెట్టుకుని, ఆల్ ఇండియా ఫెడరేషన్స్‌లోకూడా పార్లమెంటు సభ్యులు అధికారములోకి వచ్చే సాంప్రదాయము ఈ దేశములో వుంది. అటువంటిది, మన పార్లమెంటు మెంబర్లు యిపుడుగానీ, ఇంకా యితర్రాగానీ యెప్పుడూ పోటీ చేయడానికి అనర్హత కలుగచేసినందువల్ల, ఆంధ్ర ప్రాంతములో ఆంధ్రులుగావుండే పార్లమెంటు సభ్యులు అందరికీ ఆల్ ఇండియా ఫెడరేషన్స్‌లో యెక్కడా పోటీచేయకుండా, అనర్హతను మనము ఈ శాసనసభ ద్వారా సృష్టిస్తున్నాము. ఇది మంచి సంప్రదాయము కాదని మీకు ప్రత్యేకముగా మనవి చేస్తున్నాను. అందుకే యిది మంచి చట్టము కాకుండా, కోర్ట్సు స్ట్రైక్‌డౌన్ చేస్తున్నాయి. ఇప్పటికే ఈ రకమైన, ఇంతకుముందు చేసిన చట్టాలు ప్రభుత్వము తీసుకున్న నిర్ణయాలకు కోర్టు బాగా స్ట్రిక్చర్స్‌ను పాస్ చేసిన సందర్భాలున్నాయి. పక్కీ సరిగా అర్థము చేసుకోకుండా, మనము తప్పుడుతనంగా — సరియైన పద్ధతులను ఆలోచించకుండా చట్టాన్ని చేసి, ఈ శాసనసభలో అపవిత్రముగా చేయడము అనేది రాజ్యాంగ ప్రకారముగా చెల్లదని తెలియజేస్తున్నాను. ఇంతేకాకుండా, ఈ 21 (ఎ) సబ్ క్లాజు ఆఫ్ ది బిల్ దీంట్లో మంచి ఉద్దేశముతో మంత్రిగారు పెట్టివుండవచ్చు. ప్రభుత్వానికి మంచి ఉద్దేశము వుండవచ్చు. మీకు తెలియదు యేమి జరుగుతుందో జిల్లాలలో. దీంట్లో డిప్

క్వాలిఫికేషన్ — ఎవరిపైన అయినా సర్‌ఛార్జి నోటీసు డిప్యూటి రిజిస్ట్రార్ యిస్తే, అతడు ఎన్నికలలో పోటీచేయడానికి వీలు లేదు. సెక్షన్ 60 క్రింద యిస్తే, అతడు డిస్‌క్వాలిఫై అవుతాడు. అక్కడవున్న రాజకీయాలవల్ల, ఒకవేళ ప్రభుత్వము చెప్పకున్నా, అక్కడ జిల్లాలలోవుండే ఒత్తిడివల్ల ఒక డిప్యూటీ రిజిస్ట్రార్, (అందరూ ప్రభుత్వము చేతిలో లేరు) అధికారులు అక్కడ పోటీ చేసేవారు సెంట్రల్ బ్యాంకు అధ్యక్షునికి పోటీ చేసేవారు, ఒక గ్రామంలో సొసైటీకి పోటీ చేసేవారు, ఒక తాలూకా వ్యవసాయాభివృద్ధి బ్యాంకుకు పోటీ చేసేవారు డిప్యూటీ రిజిస్ట్రార్ సెక్షన్ 60 క్రింద నోటీసు ఇస్తే అనర్హుడు అవుతాడు. ఇటువంటి అధికారాలు చేయడము మంచిదికాదు. ఈ ఆడిట్‌కూడా తయారు కాకపోతే, ఈనాడు గ్రామాలలో మల్టీపర్పస్ కోపరేటివ్ సొసైటీస్, ఇంతకు ముందు 30 వేలు వున్నవి 6,500 అయ్యాయి. పేడ్ సెక్రటరీస్ లేరు. అక్కడ, రికార్డు తయారుచేసే బాధ్యత, కమిటీలో ఎక్కడైనా పొరపాటు జరిగితే, కమిటీవారు బాధ్యతలు విస్మరిస్తే, వారిని మీరు సీజ్ చేయాల్సిందే తప్ప మీరు రికార్డును ఆడిట్‌కు సంబంధించి తయారు చేయడమే కాకుండా మీరు సమయంలో ఆడిట్ కనుక చేసుకోకపోతే కమిటీ అంతా డిస్‌క్వాలిఫై అవుతుంది. కంటెస్టు చేయడానికి శక్తి పోతుంది అంటేకాకుండా, ఆ కమిటీ ఆటోమేటిక్‌గా సీజ్ అవుతుందనేది మీరు పెట్టారే అది మంచిదికాదు. మీరు అధికారుల మీద బాధ్యత పెట్టండి. పుస్తకాలు తయారుచేసే బాధ్యత, ఆడిట్‌చేసే బాధ్యత అప్పగించండి. నాన్-అఫిషియల్స్‌మీద మీరు ఇంత స్ట్రింజెంట్‌గా పోవడము మంచి సంప్రదాయము కాదని మనవిచేస్తున్నాను. తరువాత నో-కాన్ఫిడెన్స్ మోషన్ — అధ్యక్షా, ఎం.ఎల్.ఏ, ఎం పి. లకు మీరు ఆవిధంగా డిస్‌క్వాలిఫికేషన్ పెడుతున్నారు. ఈ ఎం.ఎల్.ఏ. ఎం.పి. లకు భారతదేశంలోని ఏ రాష్ట్రంకూడా డిస్‌క్వాలిఫికేషన్ పెట్టలేదు. ఏ రాష్ట్రము ప్రయత్నించలేదు. కోపరేటివ్ మూవ్‌మెంటు ఇన్ ది వరల్డ్-ఇంతవరకు లెజిస్లేటర్స్ ఎలక్టెడ్ బై ది పీపుల్ డిస్‌క్వాలిఫై పెట్టిన ప్రభుత్వము లేనేలేదు. తమరు ఘనత వహించారు. నో కాన్ఫిడెన్సు కూడా పెట్టారు. నో కాన్ఫిడెన్సు మోషన్ అనేది తమకు తెలుసు. చాలా మంది కోపరేటర్స్ వున్నారు. అయ్యా, మునిసిపాలిటీల గతి ఏమి అవుతుందో చూడండి. పంచాయతీల గతి ఏమవుతుందో, జిల్లాపరిషత్ యేమి అయింది చూడండి. కోపరేటివ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ డబ్బుతో సంబంధించిన విషయము డిస్ట్రిక్టు సెంట్రల్ బ్యాంకు, మల్టీపర్పస్ సొసైటీస్ రాష్ట్ర లెవెల్ కోపరేటివ్ డిస్ట్రిక్టు బ్యాంకు లేదా తాలూకా లెవెల్ వ్యవసాయాభివృద్ధి బ్యాంకు, సి ఎల్ ఎం బి. లు, డిస్ట్రిక్టు మార్కెటింగు సొసైటీస్, మార్క్‌ఫెడ్, ఇటువంటివి ఎన్నో ఫైనాన్షియల్ కమిట్‌మెంటుతో ఎన్నో కోట్ల రూపాయలతో వున్నాయి. ఈనాడు ఒక్క సెంట్రల్ బ్యాంకు 10 కోట్ల రూపాయల డిపాజిట్లతో వున్నది. రాష్ట్ర సహకార సంఘ బ్యాంకు రు॥ 180 కోట్ల డిపాజిట్‌తో వున్నది. అటువంటి ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు కూడా మీరు నో కాన్ఫిడెన్సు మోషన్ పెట్టి సింపుల్ మెజారిటీతో తొలగించడము జరుగుతుంది.

5-30 p.m.

అక్కడ అటువంటి ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు మీరు నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టి, సింపుల్ మెజారిటి పెట్టి, 3 సంవత్సరాల టెరమ్ పెట్టారు. శాసనసభకు 5 సంవత్సరాలు, పార్లమెంట్‌కు 5 సంవత్సరాలు, సర్పంచ్‌కు 5 సంవత్సరాలు, మిగతా అన్ని రకాల ఎలక్షన్స్‌కు 5 సంవత్సరాలు వుంటే, మన సహకార సంఘాలకు మూడు సంవత్సరాలు మాత్రమే వుంది. ఈ మూడేళ్ళలో మళ్ళీ నో కాన్ఫిడెన్స్ మోషన్. నో కాన్ఫిడెన్స్ మోషన్ సహకార సంఘములో పనికిరాదు. ఎంతోమంది మేధావులు, ఎన్నో రకాలైన కమిటిలు భారతదేశములోను, ఎన్నో దేశాలలోను తిరిగి యెన్నో రకాల రిపోర్టులు తయారుచేసి "కో-ఆపరేటివ్స్‌లో నో కాన్ఫిడెన్స్ మోషన్ పనికిరాదు, ఉపయోగం లేదు, ఎన్నో ప్రెజర్స్ వుంటాయి" అని చెప్పడము జరిగింది. 9 మంది డైరెక్టర్స్ ఈనాడు మల్టీపర్పస్ కో-ఆపరేటివ్ సొసైటీలలో వుంటే – ఒకతను చెప్పినట్లు లోన్ యివ్వకపోతే, ఒకతను చెప్పినట్లు 10 మందికి బినామీ లోన్ యివ్వకపోతే, ఒక డైరెక్టర్ చెప్పినట్లు ప్రెసిడెంట్ వినకపోతే అక్కడ అప్పుడే ప్రెసిడెంట్ మీద వ్యతిరేకత రావడము నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టడానికి వీలు వుంటుంది. డిస్ట్రిక్ట్ సెంట్రల్ బ్యాంక్‌లో ఎప్పుడూ ప్రెసిడెంట్ ఒక అగ్నిగుండంమీద వుండే విధంగా వుండాలి. ఒక పెద్ద కుంపటి పెట్టుకున్నట్లు వుండాలి. 11 మందిలో గ్రూప్ తత్వం పెట్టుకొని అక్కడవున్న డైరెక్టర్లను తన ప్రక్కన పెట్టుకొని మంచిగా వుంటూ నిష్పక్షపాతంగా వ్యవహరించడానికి వీలు లేకుండా ఒత్తిడికి లోబడే పరిస్థితి వుంటుంది. నో కాన్ఫిడెన్స్ మోషన్‌ను చాలా వంచనతో ప్రభుత్వము పెట్టింది. నో కాన్ఫిడెన్స్ మోషన్‌ను ఎప్పుడు అంగీకరించవలసి వుంటుందంటే కనీసము ఒక కన్సిడరేషన్, పోనీ ప్రజాస్వామికంగా ఎన్నిక అయాడు, పర్మనెంట్‌గా వుంటాడు అనుకున్నప్పుడు నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టవచ్చు. కానీ టెరమ్ 3 సంవత్సరాలు. అతను ఎక్కడయినా చట్ట వ్యతిరేకంగా పనిచేస్తే, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా పనిచేస్తే, రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌కు వ్యతిరేకంగా పనిచేస్తే, బైలాస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తే, జనరల్‌బాడీ, బోర్డు ఆఫ్ డైరెక్టర్లు వున్నారు. గవర్నమెంట్‌కు సంపూర్ణ అధికారము, స్వీపింగ్ పవర్స్ వున్నాయి. నో కాన్ఫిడెన్స్ మోషన్ లేకపోయినా కమిటీని, ప్రెసిడెంట్‌ను సీజ్ చేసే అధికారము, ఎగ్జిస్టింగ్ అక్టులో వుండాలి. నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టి, అవసరమైన కార్యక్రమము పెట్టి మీరు ఈ ఇన్‌స్టిట్యూషన్స్‌ను పొలిటికలైజ్ చేస్తున్నారు. కానీ అలా చేయకూడదు. మీకు ఒక ప్రక్క పొలిటికలైజ్ చేయకూడదని, పవిత్రంగా వుండాలని, శాసనసభ్యులను, రాజకీయాలతో సంబంధము వున్న వ్యక్తులను, పార్లమెంట్ మెంబర్స్‌ను, సొసైటీలకు రానివ్వకుండా చేస్తామని అన్నారు. సొసైటీలను రాజకీయాలకు అతీతంగా చేయాలని అనుకుంటున్నారు. అటువంటిది మీరు నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టి పొలిటికలైజ్ చేస్తున్నారు. కనీసము నో కాన్ఫిడెన్స్ మోషన్‌ను చిత్తశుద్ధితో అమలుపరచాలనే ఉద్దేశము వుంటే 5 సంవత్సరాలు చేయండి అంటే 3 సంవత్సరాల టరమ్‌ను 5 సంవత్సరాలు చేయండి. అదికూడా చేయకుండా వుంటే ఎట్లా? ఎలక్షన్స్‌కు ప్రతి మూడు సంవత్సరాలకూ రూ॥ 10 కోట్లు అవుతుంది. గవర్నమెంటుకు ఎక్కువ ఖర్చు కాదుకానీ సొసైటీలకు రూ॥ 10 కోట్లు వ్యయము

అవుతున్నది. 5 సంవత్సరాలు అయినా చేసి, రెండు టరమ్స్ రిస్ట్రిక్షన్స్ లేకుండా మీరు చేస్తే ఎంతో బాగుంటుందని నా అభిప్రాయము.

(బెల్)

అధ్యక్షా, ఇది రెండు నిముషాలలో అయిపోయే బిల్ కాదు. సెక్షన్ 131 అండ్ 33 ఆఫ్ ది బిల్ మంత్రిగారు చాలా చాకచక్యముగా పెట్టారు. అసలు రహస్యము యేమిటంటే దీనికోసము 34 సెక్షన్స్ పెట్టవలసి వచ్చింది. అసలు యిది గవర్నమెంట్‌కు కావాలి. సెక్షన్ 131 అండ్ 35 ఆఫ్ ది బిల్. ఇది పెట్టడానికి, ఏదో వంకర తిరుగుడు తిరిగివచ్చి, ఈ రకముగా యీ బిల్లు ప్రకారము సంపూర్ణమైన అధికారము తీసుకోవడానికి యిది పెట్టారు అధ్యక్షా దీనిలో — Under the existing section, the Government already had sufficient powers.

ఈ 131లో ప్రభుత్వము స్పెషల్ పవర్స్ తీసుకున్నది. అయ్యా, ఇంతకుముందు వున్న రిజిస్ట్రార్ ఆఫీస్‌ను యిప్పుడు దృష్టిలోకి తీసుకుంటే, రిజిస్ట్రార్ ఆఫీస్ పోస్ట్ ఆఫీస్ అయింది. It is only post-office, just to say what is going on... "Tappals".

రిజిస్ట్రార్‌కు పవర్స్ లేకుండా చేశారు. 131 — అది వుండాలి.

Powers of the Government to give direction 'the Government may, subject to other provisions of the Act, by order, direct the Registrar to make an enquiry, to take proper proceeding under this Act, in any case specified in these orders and the Registrar shall report to the Government in due course the result of the enquiry made or under taken by him.

131 — ఆల్‌రెడీ యింతకు మునుపువున్న యాక్టులో గవర్నమెంట్‌కు సంపూర్ణమైన అధికారము వుంది. ఇది కాకుండా, ఈ అధికారమే చాలదని యీ 131 (35) క్రింద కొత్తగా ఎమెండ్ చేసిన ——

In section 131 of the Principal Act, for Section I, the following section shall be substituted. "The Government may generaliy or any particular matter under this Act issue such orders or directions, as may be considered necessary to the Registrar, Co-operative Societies and thereupon he shall give effect to such orders or directions and shall report to the Government in due course the result thereof ..."

అంటే రిజిస్ట్రార్‌ను అయ్యా ఈ విధంగా యీ కార్యక్రమము చేయండని అనడం — అది ఏమీ చట్ట ప్రకారము కాదు. రిజిస్ట్రార్‌కు ఏ ఆదేశము ఇచ్చినా ఆ ఆదేశాన్ని నిర్వర్తించి, గోల్కొండగ్గరకు వెళ్ళినా, మామిడితోట దగ్గరకు వెళ్ళినా చట్టప్రకారము వచ్చి ఏమి పని చేసిందీ చెప్పాలి. రేపు సొసైటీలలో ఎలక్షన్స్ పెడతారు అంటున్నారు రామకృష్ణుడుగారు. పెడితే పదకొండవతేదీ అందరినీ, పెండింగ్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు పెడతారు. లేదా సంవత్సరానికి పెడతారు అనుకుంటా. సెక్షన్ 131 క్రింద రిజిస్ట్రార్‌కు ప్రభుత్వము ఒక ఆదేశము

ఇస్తే, అది ఏమిటంటే ఇప్పుడు ఎన్నిక అయిన మొత్తము 40 వేల సంఘాలు ప్రజా స్వామిక పద్ధతులలో వున్నట్లు లేవు. సెక్షన్ 131 క్రింద రద్దు చేయండని రిజిస్ట్రారుకు ఆదేశాలు ఇస్తే ఆయన ఆ ఆదేశాన్ని సెక్రటేరియట్ నుండి తీసుకొని — కోర్టుకు కూడా భయపడ నవసరం లేదు —

Registrar is not under the clutches of the Court.

రిజిస్ట్రార్ మీద స్ట్రిక్చర్స్ పాస్ చేయవలసిన అవసరము, ఆయన భయపడవలసిన అవసరము కూడా లేదు. కారణము 131 క్రింద, మొత్తము మంత్రిదండము క్రింద సర్వాధికారాలు తీసుకున్నారు. ఒక ఆర్డర్ వస్తే రిజిస్ట్రార్ అన్ని సొసైటీలను రద్దు చేయవలసి వస్తుంది నేను ఎందుకు చెబుతున్నానంటే, 131 లోనే ఎందుకు యీ చట్టానికి సవరణ తీసుకు రావలసి వచ్చింది అంటే 36 లో

"Not-withstanding anything in any Judgement, Decree or order of any Court of Tribunal or Authority on the contrary to the Committee which is constituted against the A. P Co-operative Societies Act 1985 and continuing as such, at the commencement after expiry of the term of the extended term ..."

దీని క్రింద — 35 క్రింద ట్రాన్సిటరీ ప్రొవిజన్ పెట్టి, దీని క్రింద ఎన్నికైన లక్షమంది నాన్-అఫీషియల్స్‌నీ ఒక్క పెన్ స్ట్రోక్‌తో అంటే మా ప్రభుత్వము వుండే టప్పుడు ఎన్నికలలో పాల్గొని, గెలిచినవారు అన్ని పార్టీలకు చెందినవారు వున్నారు. హైకోర్టు స్టే ఆర్డర్స్ యిచ్చినాకూడా — 4,5000 కేసులు వుండే, స్టే ఆర్డర్స్ యిచ్చింది. ఒక్క కలంపోటుతో 4,500 సొసైటీస్ కాకుండా 6,500 వయిబుల్ సొసైటీస్, డిస్ట్రిక్ట్ సెంట్రల్ బ్యాంక్స్, ఎగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ బ్యాంక్స్, డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ సొసైటీస్ — మొత్తము 30 వేల సంఘాలను, సుమారుగా లక్షమంది డైరెక్టర్స్‌ను, అందులో 20 వేల మంది ఎస్.సి., ఎస్.టీ. లను, 50 వేల మంది బి సి డైరెక్టర్స్‌ను ఒక్క కలము పోటుతో 131 క్రింద అధికారము తీసుకొని, ఇంతకుముందు ఎలక్టెడ్ బాడీస్ వున్నా, వాటిని రద్దుచేసి, ఆర్డినెన్స్ సవరింపకొని, ఈ ఆర్డినెన్స్‌లో భాగముగా సరిపెట్టుకొని, ఈ లక్షమంది నానఫీషియల్స్‌ను రద్దుచేసేదానికి 30 సెక్షన్స్ ఎమెండ్ చేసి దీనిని తీసుకువచ్చారు. అందుకని యే ప్రభుత్వము అధికారములోవున్నా, కోపరేటివ్ సంస్థలలో ఒకే పార్టీవారు అధికారములోకి రావడము అసంభవము. ఒక్క సెక్షన్ మట్టుకు చదివి వినిపిస్తాను. ఎం ఎల్ ఏ లకు డిస్‌క్వాలిఫికేషన్ పెట్టారు ఇది పెట్టి 120 ద్వారా ఆర్డినెన్స్‌లో యింతకుముందు యేమి చెప్పారంటే, ఆరు మాసాలలో ఎలక్షన్స్ పెడతామని చెప్పారు నానఫీషియల్స్‌ని ఎప్పాయింటు చేయమని ఆర్డినెన్స్ విషయములో కోర్టులో అఫిడవిట్ ఫైల్‌చేసి, మీరు 123 క్రింద ఎగ్జంప్ట్‌చేసి నానఫీషియల్స్‌ను వేశారు వెరీ సీరియస్ ఛార్జ్. 123 యేమిటంటే —

"The Government may by general or special order, or for any reasons to be recorded therein, exempt or suspend or close any society under any provisions of the act......"—

అంటే రేపు కాంగ్రెస్-ఐ కి సంబంధించిన ఎం.ఎల్.ఏ. లు కంటెస్ట్ చేయకుండా, అలాగే కమ్యూనిస్టు పార్టీ, బి జె.పి. పార్టీ వారిని ఎలా చేయకుండా చేయవచ్చు. తెలుగు దేశము శాసనసభ్యులు పోటీచేయాలి అనుకుంటే చేయవచ్చు. టు టెరమ్స్ ఎగ్జెంప్ట్ చేయ వచ్చు. ఇది అప్రజాస్వామికము. మంచిది కాదు. సెలక్ట్ కమిటీలో సహకార సంస్థలకు యెన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి, మీరు పెట్టిన ఎమెండ్‌మెంట్స్ ఒప్పుకున్న సందర్భాలున్నాయి. సెలక్ట్ కమిటీలో యునానిమస్‌గా తీసుకురావాలని అనుకున్నాము. 5 సంవత్సరాలు తీసుకువస్తామన్నారు సెలక్ట్ కమిటీలో. టు టెరమ్స్ ముఖ్యమంత్రి గారితో ఒప్పించి, డిస్‌క్వాలిఫికేషన్ తీసివేస్తాము అన్నారు. అదికూడా మీరు నిలుపుకో లేదు. ఈ బిల్లుకు సంబంధించిన క్లాజులు, ఎమెండ్‌మెంట్స్‌కూ మా పార్టీ తరఫున వ్యతిరే కిస్తూ, నిరసన తెలుపుతూ — ఇవి ప్రజాస్వామ్య పద్ధతిలో లేదు, ప్రజల అవసరాలకు వ్యతిరేకముగా వుందని తెలియజేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, ఈ కోపరేటివ్ సొసైటీస్ బిల్లుమీద దాదాపు 9 మంది సభ్యులు మాట్లాడటము జరిగింది. దీనిలో చాలామంది బిల్లును సమర్థించడము కూడా జరిగింది. ఐతే, కొన్ని కొన్ని ప్రొవిజన్స్‌మీద అసమ్మతి తెలియపర్చడము జరి గింది. సభ్యులు చేసిన సూచనలకు రిప్లయి వివరన చెపుతాను. ముందు బిల్లుయొక్క ప్రాధాన్యత గురించి, బిల్లు యెందుకు తీసుకురావడము జరిగిందో చెప్పడము జరుగుతుంది. ఇది బహుశా 1964 వ సంవత్సరము తరువాత యించుమించు మేజర్ ఎమండ్‌మెంట్స్ యీనాడు కోపరేటివ్ సొసైటీస్‌కి తీసుకురావడము జరిగింది. ఎందుచేతనంటే పాస్ట్ ఎక్స్ పీరియన్స్ దృష్టిలో పెట్టుకొని — మన రాష్ట్రములో యిదివరకు వాటిల్లోవుండే అవక తవకలు, ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని — అనేకమంది అధికారులు, అనధికారులుకానీ, పబ్లిక్ దగ్గరనుంచికానీ మంచి సలహాలు తీసుకొని, ఆ తరువాత కేబినేట్‌లో ఒక సబ్‌కమి టీని వేసి, క్షుణ్ణముగా చర్చించిన తరువాత ఒక బిల్లు తీసుకురావడము జరిగింది. తరు వాత ఎసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి సెలక్ట్ కమిటీకి పంపించడము, దాదాపు 5 సిటింగ్స్ కూర్చొని, క్లాజ్‌వైజ్ క్షుణ్ణముగా పరిశీలించిన తరువాత బిల్లును రీ-ఇంట్రడ్యూస్ చేయ డము జరిగింది. ఈ రోజున యీ బిల్లు ప్రాధాన్యత గురించి చెప్పాలంటే ముఖ్యముగా మన రాష్ట్రములోవుండే కోపరేటివ్ మూవ్‌మెంట్ చూసుకుంటే, ఈనాడు సొసైటీస్ విపరీ తముగా పెరుగుతూ వున్నాయి. కానీ, వాటికి ఎకనామికల్ వైబిలిటీ సరిగా రావడము లేదు. ఒకవేళ వచ్చినా, ఎక్కువ సంవత్సరాలు నిలబడడము లేదు. అదే ఉద్దేశ్యము దృష్టిలో పెట్టుకొని, ముఖ్యముగా ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్ చేస్తే మంచిది అని మొదట్లో కొంతవరకు కర్బ్ చేయగలిగినవి, వైబిలిటీ ముందు రావాలనే ఉద్దేశ్యముతో ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్ మన రాష్ట్రములో పెట్టడము జరిగింది. అదే విధముగా సొసైటీస్‌కి గౌరవ సభ్యులు చెప్పినట్లుగా డీకేడరైజేషను కొంత సమర్థించడము జరిగింది.

మొత్తము కోపరేటివ్ సొసైటీస్‌కి స్వతంత్ర ప్రతిపత్తి యివ్వాలనే ఉద్దేశ్యముతో ప్రభుత్వము డీకేడరైజ్ చేయడము జరిగింది. ఎంప్లాయీస్‌ని ఎప్పాయింటు చేసుకొనే

అధికారముకానీ, సొసైటీలలో రోజూ జరిగే కార్యక్రమాలను సూపర్‌వైజు చేయడముకానీ, సర్వీసు కండిషన్సుకానీ, శాలరీ ఫిక్స్ చేయడముకానీ, స్టాపింగ్ పేటరనుకానీ – ఇవన్నీ చూసుకునేదానికి స్వయం ప్రతిపత్తి యివ్వాలని అనుకున్నది యీ యాక్టు ద్వారా సొసైటీస్‌కి యివ్వడము జరుగుతోందని మనవిచేస్తున్నాను. మేనేజుమెంట్ కమిటీస్ సక్రమంగా నడవడానికి – ఎప్పటికప్పుడు చర్చించుకోడానికి, అవకాశాలు కలుగజేయాలనే ఉద్దేశ్యముతో ప్రతినెలా మేనేజిమెంట్ కమిటీలు కూర్చొని, కంపల్సరీగా డిసైడ్ చేయాలి. మేనేజిమెంట్ కమిటీలు మూడు నెలలవకూడా కూర్చోకపోయినట్లయితే, మేనేజిమెంట్ కమిటీ ప్రెసిడెంట్‌కి డిస్‌క్వాలిఫికేషను పెట్టడం జరిగింది. మూడు నెలలు అతనికి టైమ్ ఫిక్స్ చేస్తే పిలవకపోతే, ఇంకో ఒన్ మంత్ గ్రేస్ పిరీడ్ యివ్వడం జరిగింది. ఆ ఒన్ మంత్‌లో పిలవకపోయినట్లయితే, అతని డిస్‌క్వాలిఫికేషన్‌కి ప్రొవిజన్ పెట్టాము. దీని యొక్క ఉద్దేశ్యం కోపరేటివ్ సొసైటీస్ యొక్క కార్యక్రమం సక్రమంగా జరగాలని. ప్రతివారు తెలుసుకొని క్షుణ్ణంగా చర్చించాలనీ, ఆ తరువాత నిర్ణయాలు తీసుకోవాలనే ఉద్దేశ్యముతో మేనేజిమెంట్ కమిటి మూడు నెలలకు ఒకసారి మీట్ కావాలనేది ప్రభుత్వ లక్ష్యమని గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవిచేస్తున్నాను. పూర్తిగా ఎడ్మినిస్ట్రేటివ్ కంట్రోలు మేనేజిమెంట్‌కి యివ్వడము జరిగింది. రికార్డ్సు, బుక్స్ గురించి చెప్పారు. బుక్స్, రికార్డ్సు ఆఫీసర్స్ మైన్‌టైన్ చేయాలి. 51 (ఎ) క్రింద యిది యివ్వడము జరిగింది. ఆడిట్‌కి సంబంధించినంతవరకు అది మేనేజిమెంట్ కమిటీకి యివ్వడము జరిగింది. అవి ఆడిట్ చేయించి, సబ్‌మిట్‌చేసే బాధ్యత మేనేజిమెంట్ కమిటీకి యిచ్చాము. మూడు రకాలుగా ముగ్గురిమీద రెస్పాన్స్‌బిలిటి పెట్టడము జరిగింది. జనరల్‌బాడీ విషయములో పాత చరిత్ర తీసుకున్నట్లయితే, కనీసము ఒకసారి మీట్ అయిన పరిస్థితికూడా లేదు. అందుచేత జనరల్‌బాడీ సంవత్సరానికి రెండుసార్లు మీట్ అవ్వాలని యీ యాక్టులో పెట్టడము జరిగింది.

(Sri H.B. Narsegowd in the Chair)

అట్లా సంవత్సరానికి రెండుసార్లు పిలవకపోతే, చర్య తీసుకోవాలని పెట్టడము జరిగింది. ప్రత్యేకముగా సొసైటీలో యేమి జరుగుతున్నవో, ఆరు నెల్లలో యే కార్యక్రమాలు జరిగాయో, నష్టము వస్తున్నదా, లాభాలు వస్తున్నాయా అనే విషయాలన్నీ మెంబర్స్ తెలుసుకోవాలనే ఉద్దేశ్యముతో పూర్తి అధికారాలు జనరల్‌బాడీకి యివ్వాలనీ, సంవత్సరానికి రెండుసార్లు మీటింగు పెట్టుకోవాలని చట్టములో పొందుపరచడము జరిగిందని మనవి చేస్తున్నాను. ఏదైనా ఇన్‌స్పెక్షను జరిగినప్పుడు, అధికార్లు వెళ్ళి పర్యవేక్షణ జరిపినప్పుడు – ఎంక్వైరీ రిపోర్టు జనరల్‌బాడీ ముందు పెట్టాలనీ, ఈ విషయాలన్నీ స్వయముగా మెంబర్లు తెలుసుకోవాలనే ఉద్దేశ్యముతో ఆయా రిపోర్టులను జనరల్‌బాడీ ముందు పెట్టాలనే నిబంధనను యిక్కడ పొందుపరచాము. జనరల్‌బాడీ నుంచి ఇద్దరు ఇంటర్నల్ ఆడిటర్లని పెట్టాము. వారు సొసైటీలో యే విధమైన కార్యక్రమాలు జరుగుతాయనేది పర్యవేక్షించుతారు. తరువాత ఆ రిపోర్టుని క్షుణ్ణముగా చర్చించడానికి అవకాశము చట్టములో పొందుపరచడమైనదని మనవి చేస్తున్నాను. ఆ యిద్దరు ఆడిటర్లు యిచ్చిన

రిపోర్టుపై జనరల్ బాడీ క్షుణ్ణముగా చర్చించడానికి అవకాశము వుంది. క్రొత్త పద్ధతులను యీ తెలుగుదేశము ప్రభుత్వము కో-ఆపరేటివ్ సొసైటీలకు స్వయం ప్రాతిపదికగా యీ చట్టము ద్వారా అంపజేయడము జరిగింది. స్టాట్యుటరీ ఐటెమ్‌లకి సంబంధించినంత వరకు అవి ప్రత్యేక అధికారాలకు సంబంధించిన ఐటెమ్‌లు. లిటిగేషన్సు, ఆర్బిట్రేషను, మిస్‌అప్రోప్రియేషను యేవి వున్నప్పటికీ. స్టాట్యుటరీ ఐటెమ్‌లన్నీ ఒక టైమ్‌బౌండు ప్రకారము కావాలి రెండు సంవత్సరాలలో పూర్తిచేసి యివ్వాలనే ఆదేశాలు ప్రభుత్వానికి యిచ్చాము. పార్టు-చేసేది ముఖ్యముగా కో-ఆపరేటివ్ సొసైటీలలో స్టాట్యుటరీ ఎంక్వైరీలు, మిస్‌అప్రోప్రియేషన్ కేసులు — ఏమైనాకానీ, అన్నీ చేయడము జరుగుతుంది అదే విధముగా యివన్నీ టైమ్‌బౌండు ప్రకారము చేయడము జరుగుతుంది ఈ పనులు సరిగ్గా చేయకపోతే, వారిమీద చర్య తీసుకోవడానికికూడా తెలుగుదేశము ప్రభుత్వము వెనుకంజ వేయదు ఎక్కడా లేనట్లుగా యీ చట్టములో ఆడిట్ సరిగ్గా చేయడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడము జరిగింది ఆడిట్ రికార్డులు, సొసైటీ రికార్డులు, బుక్స్ అన్నీ సక్రమముగా మెయిన్‌టైన్ చేయవలసిన బాధ్యత ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌మీద సెక్షన్ 55-ఏ ప్రకారమువుంది అట్లా మెయిన్‌టైను చేయకపోతే, ఆర్ సి ఎస్. అప్ టు డేట్‌గా మెయిన్‌టైను చేయకపోతే చర్య తీసుకోవడము జరుగుతుంది అప్ టు డేట్‌గా రికార్డులను మెయిన్‌టైను చేయకపోతే చర్య తీసుకోవడము జరుగుతుంది రికార్డులను మెయిన్‌టైను చేసిన తరువాత వాటిని సబ్‌మిట్ చేయడము మాత్రము మేనేజింగు కమిటీలకు పెట్టడము జరిగింది దానిలో ఆలస్యము జరిగినా, చేయకపోయినా ఆ మేనేజిమెంటు కమిటీలమీద కొంతవరకు పీనల్ ప్రొవిజన్ పెట్టడము జరిగింది. సబ్‌మిటు చేసిన తరువాత 6 నెలలలోగా ఆడిటు పూర్తికాకపోతే, చేయలేకపోయిన వారిమీద పనిష్‌మెంటు వేయడానికి, అన్నివిధాలా చర్య తీసుకోవడానికికూడా అవకాశము వుంది. కమిటీ రికార్డులు అప్ టు డేట్‌గా మెయిన్‌టైను చేయవలసినవారు చేయకపోతే, వారిమీద చర్య తీసుకోవడానికి చట్టములో పీనల్ క్లాజు పెట్టడము జరిగింది. ఆడిటు సబ్‌మిటుచేయని వారిమీదకూడా చర్య తీసుకోవడము జరుగుతుంది. ఈ రకముగా రికార్డులు మెయిన్‌టైను చేయని వారిమీద, ఆడిటు సకాలములో పూర్తి చేయని వారిమీద, రికార్డులు సబ్‌మిటు చేయని వారిమీద — ముగ్గురి మీదకూడా చట్టములో పీనల్ ప్రొవిజను పెట్టడమైందని మనవిచేస్తున్నాను గత డిశంబరు 84 వరకూ ఆడిటు జరిగింది చాలా తక్కువ 48 వేల 90 సొసైటీలుంటే, 10 నుంచి 20 శాతము వరకూ ఆడిటు జరిగింది. అందువల్లనే ఆడిటు డ్రైవ్‌నుకూడా పెట్టడము జరిగింది తద్వారా 90 శాతము వరకూ పూర్తి చేయగలిగారు. 1983-84 లో ఆడిటుకూడా 75 శాతము వరకూ పూర్తయింది పీనల్ ప్రొవిజను పెట్టి చట్టములో కొంతవరకూ చర్య తీసుకునే అవకాశము కల్పించడమువల్ల, గత 35 సంవత్సరాలుగా జరగని విధముగా గత సంవత్సరములో జరిగింది. ఆడిటు సరిగ్గా జరిగితేనే సొసైటీల లాభ నష్టాలు తెలుస్తాయి క్రొత్త పద్ధతులను అందుకే తెచ్చాము. ఇద్దరు అఫిషియల్స్‌కి, ఒక నాన్-అఫిషియల్‌కి ప్రొవిజను పెట్టాము.

1. The A.P. Co-operative Societies (Amendment) Bill, 1985

ఇక ఎలక్షన్ల గురించి : మూడు సంవత్సరాల టైమ్ అన్నది స్పెసిఫిక్‌గా లేదని, స్పెసిఫిక్‌గా చట్టంలో పెట్టడం జరిగింది. సొసైటీలన్నిటికీ మూడు సంవత్సరాల లోగా ఎన్నికలు పెట్టాలనే సెలక్టు కమిటీ రికమండేషను ప్రకారం, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ప్రభుత్వం ఒప్పుకుంది ఆ మేరకు బిల్లులో పొందుపరచడంకూడా జరిగిందని మనవి చేస్తున్నాను. ఇక గవర్నమెంటు పవర్ గురించి చెప్పారు. ఇంతకుముందు సెక్షను 141 గురించి, సీనియర్ సభ్యుడు, మాజీ సహకార శాఖ మంత్రిగారైన అమరనాథరెడ్డిగారు చెప్పారు. ఇప్పుడున్న 131 సెక్షను ప్రకారంగా స్పెసిఫిక్‌గా కేసు వుండేనే అప్లయి అవుతుందికానీ, జనరల్‌గా కాదు. పాలసీ డెసిషన్ ప్రభుత్వం తీసుకోవాలంటే, సొసైటీలకు ఇన్ఫర్మేషను అందజేయాలంటే ప్రభుత్వానికి అధికారం వుండాలి. ఇండివిడ్యువల్ కేసులలో పార్షియల్‌గా చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం కాదు. సొసైటీలను రద్దుచేయడం ప్రభుత్వ లక్ష్యం కాదు ఆ విధంగా చేయలేదని మనవి చేస్తున్నాను. పి.ఐ.సి. వేసిన తరువాత అవకతవకలు వెలికి తీయడం జరిగింది. రద్దుచేయడం మాత్రం జరుగలేదు. టరమ్ మాత్రం ఎక్స్‌టెన్షను చేయలేదు. టరమ్ ఐపోయిన తరువాత మాత్రమే తీయడం జరిగింది. పర్సన్-ఇన్‌ఛార్జిని వేయడం సెక్షను 128 ప్రకారం ఎగ్జంప్షను యిచ్చారని కూడా అమరనాథరెడ్డిగారు అన్నారు. 48 వేల 90 సొసైటీలున్నాయి. సుమారు 50 వేల మంది వ్యక్తులు అవసరం వుంటారు కనుక కొంత యిబ్బంది వచ్చింది కనుక చిన్న సొసైటీలుంటే, పాత ఆఫీసు బేరర్స్‌నే ఎక్స్‌టెండు చేయడమూ, ఇన్‌స్పెక్షను పెండింగులో వుంటే, ఆఫీసర్‌ను వేయాలని 128 క్రింద ఎగ్జంప్షను యివ్వాలని చెప్పడం జరిగింది అంతేకాని తెలుగుదేశం వారున్నారని మాత్రం ఎగ్జంప్షను యివ్వలేదని మనవి చేస్తున్నాను. ఆర్.సి.ఎస్. పవర్స్ యింతకుముందు వేరే సెక్షన్ల క్రింద వున్నాయి. సెక్షను 4 క్రింద కొంతవరకూ ఇవ్వడం జరిగింది. కో-ఆపరేటివ్ మూవ్‌మెంటు క్రింద ఇంటర్‌ప్రెట్ చేసో, సొసైటీలకు నష్టాలు వస్తే, సరిగ్గా పని చేయకపోతే, వాటిలోవుండే అవకతవకలు ప్రభుత్వానికి తెలిసినట్లే, ఆర్.సి.ఎస్. కి తెలిస్తే — అటువంటి పరిస్థితులలో కో-ఆపరేటివ్ మూవ్‌మెంటులో ఎక్సర్‌సైజు చేయడానికి అవకాశము వుండేటట్లు ఆ రీజన్స్‌ను పొందుపరచి సెక్షనులో పెట్టాము. ప్రజాస్వామ్య పద్ధతులలో మిగతా సమితులలో, జిల్లాపరిషత్‌లలో యాక్టులు యెట్లా వున్నాయో — ప్రెసిడెంటు లేనప్పుడు వైస్-ప్రెసిడెంటుకు అధికారం యివ్వడానికి ప్రొవిజను పెట్టడం జరిగింది. ప్రెసిడెంటుకు యింతవరకూ హానరేరియమ్ లేదు. అది పెట్టడం జరిగింది. బ్రీఫ్‌గా 35, 36 ఎమెండ్‌మెంట్సు వరకూ చేశాము. దానితోపాటు ప్రెజెంటు ప్రొవిజను సెక్షను 37 ఆఫ్ ది బిల్ పెట్టడం జరిగింది. అన్ని సొసైటీలను ప్రభుత్వం తీసుకోవడం కాదు. టెర్మ్ ఐపోగానే ఎలక్షన్లు జరుగుతాయి. సొసైటీలలో వుండే అవకతవకలు ప్రభుత్వానికి, ఆర్.సి.ఎస్. కి స్వయంగా తెలుస్తాయనే ఉద్దేశ్యంతో చేయడం జరిగింది. ఎన్నో మిస్‌అప్రోప్రియేషను కేసులు బయట పడడం జరుగుతుంది. సభ్యులు చేసిన కామెంట్సుకి ఆన్సర్ చెబుతాను.

6-00 p.m. ధర్మారావుగారు మాట్లాడుతూ — వీటికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు యివ్వాలి. ప్రభుత్వమునకు వీటిలో నమ్మకం లేదనీ కామెంటు చేశారు. అది యెంతమాత్రం నిజం కాదు. సొసైటీలన్నింటికీ స్వతంత్ర ప్రతిపత్తి యివ్వడం జరిగింది. మొదటిసారిగా మన రాష్ట్రములో, ఈ చట్టంద్వారా స్వతంత్ర ప్రతిపత్తి ఇవ్వడం జరిగింది. జనరల్‌బాడీకి, మేనేజింగు కమిటీకి ఎడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్, పాలసీ మేకింగులో పూర్తి అధికారాలు యివ్వడం జరిగింది. ఇంతకుముందు లేనిది స్టాఫ్ పైన కంట్రోల్ ఫిక్స్ చేసుకొనే విషయంకానీ, రిమూవ్ చేసే విషయంలోకానీ సొసైటీకి అధికారాలు యిచ్చాం. కాబట్టి వారు చెప్పినది ఏ మాత్రం నిజంకాదు. 5 సంవత్సరాల టెరమ్ గురించి చెప్పారు. అవి చక్కగా పనిచేయాలనే ఉద్దేశ్యముతో 3 సంవత్సరాలు చేశాము. 5 సంవత్సరాల సూచనను దృష్టిలో పెట్టుకొంటాం. అవి గురించి చెప్పాను. సెక్షను 131 గురించి, పూర్తి అధికారాల గురించి చెప్పారు. ఇంతకుముందు వాటి గురించి చెప్పాను. సెక్షను 77 గురించి రిఫర్ చేశారు. దాని ప్రకారము ప్రభుత్వానికి రివిజను పవర్స్ వుంచాలన్నారు. దానిలో డైరెక్షను యిచ్చేది వుండదు సొసైటీకి అన్యాయము జరిగినపుడు, ప్రభుత్వానికి రివిజను రూపములో అప్లయి చేసుకోవాలి. ఆ ఆర్డర్స్‌ని క్యాన్సిల్ చేసే అవకాశము సెక్షను 77 లో వుంటుంది. పాలసీ డెసిషను సెక్షను 77 ప్రకారం తీసుకొనడానికి వీలుపడదని మనవి చేస్తున్నాను. సెక్షను 131 ని కొంత మోడిఫై చేయడము జరిగింది. ఇప్పుడున్న సెక్షను 131 ప్రకారం స్పెసిఫిక్ కేసులో అధికారం ఉపయోగించడానికి అవకాశము వుంది కానీ, జనరల్‌గా స్టేట్ అంతటా అప్లయ్ అయ్యే విధంగా తీసుకోడానికి అవకాశం లేదు. 131 ని సవరించడము జరిగింది. రద్దు చేయడానికి, మిస్ యూజ్ చేయడానికి ఉపయోగిస్తారనుకోవడము ఏ మాత్రం సమంజసము కాదు. సహకారోద్యమాన్ని బాగాచేయాలి, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు సరియైన కార్యక్రమాలు అందజేయగలగాలి, మంచి పాలసీ నిర్ణయాలు తీసుకోవాలి — సెక్షను 131 ని మోడిఫై చేయడము జరిగింది. మెంబర్‌షిప్ ఫ్రీగా వుండాలని శ్రీ వీరయ్య చౌదరిగారన్నారు. ఇప్పుడుకూడా వుంది మేనేజింగు కమిటీ ఒక పక్షము వారినే మెంబర్స్‌గా ఎడ్మిట్ చేసుకొంటున్నారనే కంప్లయింటు వచ్చింది. ఎడ్మిషను ఫ్రీగా యిస్తే, ఆటోమేటిక్‌గా మెంబరు అవడానికి అవకాశం వుంది. దీనిలో కొంతమంది ఆఫీసర్లు ఎడ్మిషను ఫారాలు తీసుకోవడం లేదని కంప్లయింటు వచ్చింది. అటువంటి యిబ్బంది వచ్చినపుడు కలెక్టరును ఎప్రోచ్ అయితే — కలెక్టరు మెంబర్‌షిప్ గురించి పరిశీలించి, మెంబర్‌షిప్ వచ్చే అవకాశం కల్పించడానికి,
..1/సి. 2 టెరమ్స్ యిస్తున్నారు. దానిని డి
దృష్టిలో పెట్టుకొంటామని మనవి చేస్తున్నాను.

శోభనాద్రి చౌదరిగారు సూపర్ బజారులు, రైసు మిల్స్ గురించి మాట్లాడారు. 95 శాతము సూపర్ బజారులు సరిగా పనిచేయడములేదు. వీటిని వీలైనంతవరకు రివైవ్ చేయాలని ప్రభుత్వము అనుకొంటున్నది. విజయవాడ సూపర్ బజారును రివైవ్ చేస్తున్నాము. కొన్ని రివైవ్‌చేసి, నిత్యావసర వస్తువులను తక్కువ ధరలకు అమ్మడానికి ప్రయత్నం చేస్తాం. రైసు మిల్స్ గురించి డిమాండు సమయంలో ముఖ్యమంత్రిగారు చెప్పారు. 147 రైసు మిల్స్‌ని రివైవ్‌చేసి వాటిద్వారా ధాన్యాన్ని ప్రొక్యూర్ చేస్తామని

చెప్పారు. ఆ ప్రకారం రివైవ్ చేయడానికి ప్రయత్నం చేస్తాం. శోభనాద్రి చౌదరి గారు చెప్పినట్లు చాలా షుగర్ ఫ్యాక్టరీలు పనిచేయడంలేదు. టెక్నికల్ పర్సన్‌ని వేస్తే, పనిచేస్తాయనే ఆలోచన వుంది. బినామీ ట్రాన్సాక్షన్సు గురించి చెప్పారు. క్రెడిట్ సొసైటీలలో బినామీ ట్రాన్సాక్షన్స్‌ని అరికట్టడానికికూడా బిల్లులో పొందుపరచాం. ఆడిట్ గురించి, ఇనస్పెక్షన్ గురించి రాజేశ్వరరావుగారు చెప్పారు. ఈనాడున్న సొసైటీలు 10 శాతం కంటే పనిచేయడం లేదన్నారు. కొంతవరకు ఒప్పుకొంటాను. 48 వేల పైనవున్న సొసైటీలలో 20, 25 శాతం కంటే యెక్కువ పనిచేయడం లేదని మనవిచేస్తున్నాను. సహకారోద్యమంద్వారా చక్కటి అవకాశాలను కలుగజేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ యాక్టులో యిన్ని మార్పులు తీసుకువస్తున్నాం. దీనికి ప్రభుత్వం కృషిచేస్తుంది. రాజకీయ పార్టీం గురించి చెప్పారు. పై లెవల్‌లోవున్న లీడర్స్ యిందులో జోక్యం చేసుకొనకూడదని అన్ని పార్టీలవారికి చెబుతున్నాను. ఈ ఉద్యమంలో డైరెక్టు ఇన్వాల్వ్‌మెంటుకంటే దీని ప్రాముఖ్యత, అవసరాల గురించి రైతులకు, ప్రజలకు ప్రచారంచేస్తే బాగుచేయడానికి అవకాశం వుంటుంది. ప్రజలతో చైతన్యమును తీసుకురావలసిన అవసరంవుంది. తద్వారా సహకారోద్యమాన్ని బాగుచేయవచ్చు. మంచి నాయకత్వం కావాలంటే — అన్ని వర్గాల, పార్టీల సహకారం కావాలి. తద్వారా ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి, ఈ ఉద్యమాన్ని బాగుచేయవలసిన అవసరం వుంది. నర్సిరెడ్డిగారు చెబుతూ — ఈ సవరణ బిల్లు సరిగా లేదు, విత్‌డ్రా చేసుకోవాలని అన్నారు. దానిలో యెంతమాత్రం నిజం లేదు. అధికారులకు యెక్కువ పీనల్ ప్రొవిజన్సు పెట్టకుండా, నానఫీషియల్స్‌కి యెక్కువ పెట్టారన్నారు. వారు చెప్పింది యేమాత్రం నిజం కాదు. అఫీషియల్స్‌మీద యాక్షన్ తీసుకొనడానికి యాక్టు అక్కర్లేదు యాక్టులో లేకపోయినా, అధికారులు తప్పు చేస్తూంటే, పనిష్ చేయడానికి ప్రభుత్వానికి అవకాశం వుంటుంది. యాక్టులో స్పెసిఫిక్ ప్రొవిజను వుంటే తప్ప, నానఫీషియల్స్‌మీద యాక్షను తీసుకొనడానికి అవకాశం వుండదు. పీనల్ ప్రొవిజన్స్ రూల్స్‌లో వున్నాయి. రూల్స్ యాక్టుకు సంబంధించి చేసుకొనడం జరుగుతుంది. సభలో చర్చించినదానికి భిన్నంగా తయారుచేయము. ఇక్కడ చర్చించినదానికి అనుగుణంగానే చేస్తాం. సొసైటీల అధ్యక్షులు కావడానికి ఎమ్.ఎల్.ఏ. లు, ఎమ్.పి. లకు ఎగ్జమ్షను గురించి అమరనాధరెడ్డిగారు చెప్పారు. అక్కడ ఆ పదవి, ఇక్కడ శాసన సభ్యుడు — రెండు పదవులు వుండకూడదని బ్యాన్ పెట్టడం జరిగింది

1981 సంవత్సరంలో సమితి, జిల్లాపరిషత్ యాక్టు ఎమెండు చేసినవుడు, ఈ ఎమెండుమెంటుకూడా తేవడం జరిగింది. అపుడు యీ సభ్యులలో కొందరు వుండక పోవచ్చును. సమితి ప్రెసిడెంటు శాసనసభకు సభ్యుడుగా వున్నప్పుడు, ఒకదానికి రిజైన్ చేయాలనేది యీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం. ఇందులో హై లెవల్ లీడర్సు ఇన్‌వాల్వ్ అయ్యారు కాబట్టి అది పనిచేయలేదు. ఆర్టికల్ 4 ప్రకారం రీజనబుల్ రిస్ట్రిక్షన్స్ పెట్టడానికి హక్కు వుంది. ఈ విషయం లా డిపార్టుమెంటువారిచేతకూడా ఎగ్జామిన్ చేయించాము. సమితి ప్రెసిడెంటు, జిల్లాపరిషత్ ప్రెసిడెంటుకు కంటెస్టు చేస్తే, ఎన్నికలు అయ్యేముందు — 15 రోజులకు ముందుగానే రిజైన్ చేయాలని, ఒకతనికి రెండు పదవులు

వుండకూడదని యీ ప్రొవిజను పెట్టాము. ఇపుడు కేంద్రంలో కాంగ్రెసు ప్రభుతం వుంది. కాని ఆల్ ఇండియా ఫెడరేషన్‌లో యిపుడు ఒక ఆంధ్రప్రదేశ్ ఎమ్.పి. కూడా సభ్యుడుగా లేడు. ఆల్ ఇండియా ఫెడరేషన్ యే విధంగావున్నా, మన రాష్ట్రంలో కో-ఆపరేటివ్ ప్రిన్సిపుల్ ప్రకారం ఎమ్.ఎల్.ఏ., ఎమ్.పి. లు వేరొక పోస్టుకు కంటెస్టు చేయకూడదు. కానీ, మన దేశంలోనే శ్రీలంక రైతు కమిషన్‌కు మనవారిని వేసారు. హై లెవెల్ అఫిషియల్ వుండకూడదని ఆ విధంగా చేయడం జరిగింది. తరువాత సొసైటీలలో నో కాన్ఫిడెన్సు విషయాలు చెప్పారు. ప్రజాస్వామ్యంలో సొసైటీలు వ్యక్తుల చేతులలో నడుస్తున్నపుడు, ఆ వ్యక్తులు పదవులలోవుండి, వారు మెజారిటీ సభ్యుల కాన్ఫిడెన్సు కోల్పోయినపుడు — మునిసిపాలిటీ, జిల్లాపరిషత్, గ్రామ పంచాయతీలలో యెక్కడైనా సరే — వారు మెజారిటీ కోల్పోయినపుడు, వారు ఆ సొసైటీల పదవుల నుండి తొలగిపోవలసిన అవసరం వుంది. డెమొక్రటిక్ పద్ధతిలో వారిని తీయాలంటే, వారిమీద నో కాన్ఫిడెన్సు మోషన్ వచ్చినపుడు మాత్రమే ఆ హక్కు ఉపయోగించుకోవడానికిగాను యీ హక్కు యిచ్చాము. తరువాత కొందరు సభ్యులు యీ సెక్షను 123 గురించి చెప్పారు. ఇన్‌డివిడ్యుయల్ ఎగ్జమ్షన్స్‌కూడా యివ్వడానికి లేదు. ఏదో ఒక పార్టీకి సంబంధించినవారిని తీసుకొని, వారికి ఎగ్జమ్షన్స్ యివ్వమంటే యిచ్చేది లేదు. అన్ని పార్టీలవారుకూడా సహకరిస్తే, రాష్ట్రంలో యీ కో-ఆపరేటివ్ మూవ్‌మెంటును తప్పక ముందుకు తీసుకుపోగలమని ఆశిస్తున్నాను. ఇపుడు యీ బిల్లుకు సంబంధించి ఎమెండుమెంట్సు యిచ్చిన సభ్యులు అందరూకూడా వారి ఎమెండుమెంట్సు విత్‌డ్రా చేసుకొని యీ బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి :- అధికార పార్టీవారికి మెజారిటీ వుంది మేము యేమి చెప్పినా లాభం లేదు. 13 మే 1985 వ తేదీన ఆర్డినెన్సు యిష్యూ చేసారు.

"Notwithstanding anything contained in clause (b) of sub-section 2 of Section 31 of the principal Act, elections to the societies shall be held by the Registrar within a period of six months from the date of commencement of the said Ordinance according to the provisions of the principal Act."

అన్నారు. అందులో 6 మాసాల లోపల యీ సహకార సంస్థలకు ఎన్నికలు జరుపుతామని ఆర్డినెన్సులో పెట్టారు. అపుడు జరగలేదు ఇపుడైనా ఎన్నికలు జరుపుతారా? ఈ కో-ఆపరేటివ్ సొసైటీలకు స్వల్పకాల, మధ్యకాల, దీర్ఘకాల ఋణాలు యిచ్చి — వాటికి ఆర్థిక స్థోమతు పెంచి ఎన్నికలు జరుపుతారా?

శ్రీ వై. రామకృష్ణుడు :- ఎలక్షన్సు పెట్టాలనే ఉద్దేశ్యంతోనే వున్నాము. షుగర్ ఫ్యాక్టరీలకు, స్పిన్నింగు మిల్స్ మొదలైన వాటికి తప్ప మిగతా సొసైటీలకు అక్టోబరు 31 లోపల ఎన్నికలు జరపడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఇపుడువున్న సొసైటీలే కాకుండా క్రొత్తగా సొసైటీలు ఫారమ్ కాకూడదని, ఏమైనా ఆర్డినెన్సు ప్రభుత్వం తేదలచుకుందా? పాతవాటికి యే డేట్ లోపల మేనేజింగు కమిటీలకు ఎలక్షన్సు పెడతారు?

శ్రీ వై. రామకృష్ణుడు :- 22 ఏప్రిల్‌న ఒక ఆర్డినెన్సు యిచ్చాము. దానిలో 6 నెలల లోపల కో-ఆపరేటివ్ సొసైటీలకు ఎలక్షన్స్ పెట్టాలని యిచ్చాము. సింగిల్ విండో సిస్టమ్ క్రింద గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారినుంచి పర్మిషన్ కావాలి వారు యిపుడు అపుడు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వారు పర్మిషన్ యిస్తారనే గట్టి నమ్మకం వుంది. సెక్షన్ 128 ప్రకారంగా ఎగ్జమ్‌ప్షన్ చేసాము. ఆ విషయం యీ ఎసంబ్లీలో యిదివరకే చెప్పాము. షుగర్ ఇండస్ట్రీస్, స్పిన్నింగు మిల్సు ఎలక్షన్స్ విషయంలో ఆ మంత్రిగారు, ఈ సభకు చెప్పడం జరిగింది. ఎక్కడైనా కో-ఆపరేటివ్ సొసైటీలలో అవకతవకలు వుంటే, ఆ అవకతవకలు సరిదిద్ది, కో-ఆపరేటివ్ సొసైటీలను పటిష్టం చేయాలని యీ ప్రభుత్వానికి వుంది. అందుకోసమే యీ కో-ఆపరేటివ్ సొసైటీల ఎలక్షన్సు కొంతకాలం పోస్టుపోను చేసాము.

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి :- ఈ సింగిల్ విండో సిస్టమ్ యీ రాష్ట్ర ప్రభుత్వము మూడు జిల్లాలలో చేస్తున్నది. కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రిగారు యీ సింగిల్ విండో సిస్టమ్‌ను రాష్ట్రములో ఎక్స్‌పెరిమెంటల్ బేసిస్‌మీద చేయమన్నారు. 13 మే 1985 ఆర్డినెన్సు ప్రకారము, 6 మాసాలలో ఎన్నికలు జరిపించాలి. మార్కెటింగు సొసైటీలు, లాండు మార్టుగేజ్ బ్యాంకులు మొదలైనవాటికి ఎన్నికలు జరిపించాలి కదా ? ఏవో చిన్న ఫైనాన్షియల్ కమిట్‌మెంటు వున్నవాటికి ఎలక్షన్సు పెట్టడంలో తప్పు యేమిటి ? పార్లమెంటులో చెప్పడము జరిగింది. ఈ సింగిల్ విండో సిస్టమ్ ఎక్స్‌పెరిమెంటు పేరుతో ఎలక్షన్స్‌ను పోస్టుపోను చేయవద్దన్నారు. ఖచ్చితముగా మీరు ఆర్డినెన్సులో చెప్పిన ప్రకారము మేము ఎన్నికలు జరుపుతాము అని చెప్పండి. అక్టోబరు 22 వరకు వీలుకాదంటే యింకొక నెలకు అని చెప్పండి, స్పష్టముగా చెప్పండి. దాటవేసే పద్ధతి వద్దు.

శ్రీ వై. రామకృష్ణుడు :- దానిలో యెక్కువ చెప్పేదికూడా లేదు. గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు — ఇంతకుముందు ఎగ్రికల్చర్ ఎడిషనల్ సెక్రటరీ — మీటింగు పెట్టడము జరిగింది. మూడు జిల్లాలలో ఎక్స్‌పెరిమెంటల్‌గా ఆన్ రికార్డ్ చేయమని చెప్పారు. ఇంప్లిమెంటు చేయమని వారు చెప్పలేదు — దానిగురించి ఒక కమిటీని వేయడము జరిగింది. ఎడిషనల్ సెక్రటరీ, ఎగ్రికల్చర్, గవర్నమెంటు ఆఫ్ ఇండియా; సెక్రటరీ, ఎగ్రికల్చరల్, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఆర్.సి.ఎస్. తో కమిటీని వేయడము జరిగింది. వారు చెప్పిన సూచన యేమంటే, ఆన్ రికార్డ్ స్టడీ చేయాలని — దాని ఫైనాన్షియల్ ఇంప్లికేషన్సు, ఎడ్మినిస్ట్రేటివ్ ఇంప్లికేషన్సు, లీగల్ ఇంప్లికేషన్సు యెట్లా వుంటాయనేది స్టడీ చేయమన్నారు. ఆ కమిటీవారు మూడు జిల్లాలను స్టడీ చేస్తున్నారు. తరువాత వారి రిపోర్టును గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు, నాబార్డ్‌కు పంపించడము జరిగింది. తరువాత దానికి అనుగుణముగా గవర్నమెంటు ఆఫ్ ఇండియా యేమి చర్య తీసుకుంటుందో వేచి చూడాలి.

శ్రీ సి నర్సిరెడ్డి :- మంత్రిగారు మాట్లాడుతూ — ఈ సొసైటీలకు సంపూర్ణమైనటువంటి స్వేచ్ఛ కలిగిస్తున్నాము, ఈ యాక్టుద్వారా యెలాంటి ఆంక్షలు విధించడం

లేదనీ చెప్పారు. ఇప్పుడు మనకు వుండే కో-ఆపరేటివ్ యాక్టులో 134 సెక్షన్సు వున్నవి. దానికితోడు మళ్ళీ యీ ఎమెండుమెంట్సు ద్వారా మరో 37 క్లాజులను యాడ్ చేయబోతున్నాము. ఇవికాక 70, 80 రూల్సు వున్నవి. ఈ యాక్టు రూల్సు సరిపోవని, కో-ఆపరేటివ్ సొసైటీస్‌కు బైలాస్ ఫ్రేమ్ చేసేటప్పుడు — ఆ ఫ్రేమ్ చేసిన బైలాస్‌ను రిజిస్ట్రార్ మంజూరుచేస్తే తప్ప వీలుకాదని, అవి రిజిస్టర్ కావని చెబుతున్నారు. అటువంటప్పుడు యీ సొసైటీలకు స్వేచ్ఛ యెక్కడవుందో చెప్పండి.

శ్రీ వై. రామకృష్ణుడు :- గౌరవ సభ్యులు చెప్పినట్లుగా దాదాపు 137 సెక్షన్సు వున్నవి. కానీ, 37 క్లాజులు అదనముగా యాడ్ చేయడము అనేది నిజము కాదు. ఇప్పుడున్న సెక్షన్సుకే 37 ఎమెండుమెంట్సు తీసుకురావడము జరిగింది ఒకటి రెండు తప్ప, మిగతావన్నీ యిప్పుడున్న సెక్షన్సుకు ప్రాపర్‌గా ఎమెండుమెంట్సు తీసుకురావడము జరిగింది.

శ్రీ సి. నర్సిరెడ్డి :- బైలాస్‌కూడా సొసైటీ తన యిష్టము వచ్చినట్లుగా స్వతంత్రముగా ఫ్రేమ్ చేసుకునే అధికారము లేకుండా ఆ బైలాస్‌ను రిజిస్ట్రార్‌గారు ఒప్పుకున్న రీతిలో చేస్తేనే తప్ప, ఆ సొసైటీ రిజిస్టర్ చేయుడానికి వీలులేదన్నప్పుడు స్వేచ్ఛ యెక్కడ వుంది ? కనీసము బైలాస్‌ను ఫ్రేమ్ చేసుకునే అవకాశము సొసైటీలకు వుండాలి. అది లేకుండా చేసారు. స్వేచ్ఛ యెక్కడ వుంది ?

శ్రీ వై. రామకృష్ణుడు :- సొసైటీకి బైలాస్ ఫ్రేమ్ చేసుకునే అధికారమువుంది ఐతే, ఆ బైలాస్ యాక్టులోని ప్రొవిజన్సు ప్రకారము వున్నవా లేవా అనేది రిజిస్ట్రార్ ఎగ్జామిన్ చేస్తారు. యాక్టుకు అనుగుణముగావుంటే, రిజిస్ట్రార్‌గారు అప్రూవ్ చేస్తారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- సింగిల్ విండో సిస్టమ్ క్రింద కొన్ని వచ్చాయన్నారు. వాటికి ఎన్నికలు పెట్టడము లేదు, మిగతావాటికి పెడుతున్నామన్నారు. సింగిల్ విండో సిస్టమ్ పేరుమీద పోస్టుపోన్ చేసినటువంటి సొసైటీల సంఖ్య యెంత ? అక్టోబర్ 22 లోపల పెట్టగలిగినటువంటి వాటి సంఖ్య యెంత ? రెండవది, ఆన్ రికార్డ్ మూడు జిల్లాలను తీసుకోవాలని సెంట్రల్ గవర్నమెంటు చెప్పింది అన్నారు. ఆన్ రికార్డ్ అంటే అర్థము యేమిటి ? మూడు జిల్లాలు అన్నప్పుడు, వాటిని వదిలి మిగతా జిల్లాలలో ఎన్నికలు పెట్టవచ్చుగదా ? అట్లా పెడతారా ?

శ్రీ వై. రామకృష్ణుడు :- రేపు అక్టోబర్ లోపు ఎలక్షన్సు జరిగేవి దాదాపు 24 వేల సొసైటీలు లెక్కకు వచ్చినప్పటికీ, అందులో 12 వేల సొసైటీలు లిక్విడేషనులో వున్నవి. అవి అన్నీ లిక్విడేట్ చేయబోతున్నాము. ఆ 12 వేల సొసైటీలకు ఎలక్షన్సు అక్కరలేదని తీసివేయడము జరిగింది. మిగతా 12 వేల సొసైటీలకు అక్టోబర్ లోపల ఎలక్షన్సు పెడుతున్నాము. దానికొరకు నోటిఫికేషను యివ్వడము జరిగింది. ఆ మూడు జిల్లాలను స్టడీ చేయమని కమిటీకి చెప్పడము జరిగింది. ఆ మూడు డిస్ట్రిక్ట్సను స్టడీ చేస్తున్నారు. ఆన్ రికార్డు అంటే, ఆన్ పేపర్ స్టడీ చేస్తున్నారు. లీగల్ ఇంప్లికేషన్సు, ఎడ్మినిస్ట్రేటివ్ ఇంప్లికేషన్సు, ఎంప్లాయీస్‌కు సంబంధించిన ఇంప్లికేషన్సు స్టడీ చేసిన తరువాత

రిపోర్టు పంపించి, ఏ విధముగా చేయమంటారో గవర్నమెంటు ఆఫ్ ఇండియావారి అభి ప్రాయానికి చేసి చూస్తుంది స్టేట్ గవర్నమెంటు అని మనవి చేస్తున్నాను. ఇందాక చెప్పిన ప్రకారము ముఖ్యమంత్రిగారు అనేక పర్యాయాలు ప్రధాన మంత్రిగారికి ఉత్తరాలు వ్రాయడము జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- సింగిల్ విండో సిస్టమ్ పేరుమీద పోస్టుపోను చేసినవి యెన్ని ?

శ్రీ వై. రామకృష్ణుడు :- దాదాపు 6, 7 వేల సొసైటీలు వుంటాయి యిప్పుడు పోస్టుపోను చేసిన ఎలక్షన్సు.

శ్రీ వడ్డి రంగారావు :- ఎంతమంది చెప్పినా, ఎంతసేపు ఆలోచించినా పాయింటు ఒక్కటే. ఆ ఎలక్షన్సు జరిపే దాని గురించి మిత్రులందరూ యాంగ్జయిటి చూపిస్తున్నారు. సింగిల్ విండో సిస్టమ్ తీసుకురావలసిన జిల్లాలు యెన్ని వున్నవి ? వాటిని మినహాయించి మిగతావాటిల్లో ఎలక్షన్సు జరుపుతారా ? వాటికి డేట్ యేమిటి అది చెబితే సరిపోతుంది. ఇంత చర్చ అక్కరలేదు.

శ్రీ వై. రామకృష్ణుడు :- గౌరవ సభ్యులకు నేను చెప్పింది క్లియర్ కానట్లుగా వుంది. ప్రభుత్వ ఆలోచన మొత్తము స్టేటులో సింగిల్ విండో సిస్టమ్ పెట్టాలనేది. ఆ విధముగా చేయాలని 1983 వ సంవత్సరములో కేబినేట్ ఎప్రూవల్ తీసుకోవడము జరిగింది 1983 వ సంవత్సరములో, భారతదేశములో ప్రప్రథమముగా మా స్టేట్ సింగిల్ విండో సిస్టమ్‌ను ఇంట్రొడ్యూస్ చేస్తున్నదని గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు చెప్పడము జరిగింది గౌరవ సభ్యులు చెప్పిన ప్రకారము ఒకటి రెండు జిల్లాలలో పెడదామనే పద్ధతికాదు. మొత్తము స్టేట్‌లో పెట్టాలని వుంది. ఈ మూడు జిల్లాలకు సంబంధించి ఆన్ పేపర్ స్టడీ చేస్తున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- నాకు అర్థము కావడము లేదు. "షేక్ మియాకు గోకులాష్టమికి లంకె" పెట్టినట్లు సింగిల్ విండో సిస్టమ్ వస్తుంది కాబట్టి ఎన్నికలు జరుపము అని వాటిని ఆపుజేసే పద్ధతి యేమిటి ? ఎన్నికలు జరిపితే సింగిల్ విండో సిస్టమ్ అడ్డము వస్తుందా ? ఎమాల్గమేషన్ చేసినా, జనరల్‌బాడీ తీర్మానము చేయవలసి వుంటుంది. మేనేజింగు బోర్డు చేయవలసి వుంటుంది. ఆ మేనేజింగు బోర్డు యెట్లా అడ్డము వస్తుంది ? ఎంతసేపు సింగిల్ విండో అని చెప్పడమువల్ల తెలుగుదేశానికి యెట్లా లాభము ? అధికారుల చేతుల్లోవుంచి చేస్తే యెట్లా ? తలా తోక తెలియనివారి చేతుల్లో సొసైటీలు వున్నాయి. దానివల్ల రైతులు నష్టపడుతున్నారు. దయచేసి ఎన్నికలు జరిపించండి. సింగిల్ విండో సిస్టమ్ వస్తే, దానికొరకు తీర్మానము చేయవచ్చు. ఎన్నికలు జరిపించండి. దానికీ దీనికి లంకె పెట్టడము యేమిటి ? మీ చేతిలో లేనిదాని గురించి — 6 నెలల క్రితము ఎన్నికలు రద్దుచేసి, ఇంకా యెన్ని రోజులు ఎలక్షన్సు జరపకుండా వుంటారు ? "షేక్ మియా గోకులాష్టమి లంకె" తెంపండి.

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు :- సింగిల్ విండో సిస్టమ్ అనేది చాలా ఉదాత్తమైనటువంటి అభిప్రాయముతో, ఆలోచనతో విచారణ జరుగుతున్నది. ఆలస్యము కావడమువల్ల అస్తవ్యస్తముగా మారుతూ వుంటుంది. ముఖ్యమంత్రిగారు యెంత ప్రయత్నించినా, ఢిల్లీ నుండి సమాధానము రావడము లేదు. సాధ్యమైనంతవరకు ఢిల్లీ నుండి ఆమోదముపొందిం, ఈ సింగిల్ విండో సిస్టమ్ పద్ధతి క్రింద గ్రామీణ ప్రాతిపదికపై సహకార సంస్థలకు ఎన్నికలు జరుపవలసిన అవసరము వుంది. కాబట్టి సహకార సంఘాల అవసరానికి సింగిల్ విండో సిస్టమ్, షేక్మియా గోకులాష్టమి సంబంధము కాదు. విరుద్ధమైనటువంటి సంబంధము కాదు వాస్తవముగా పరస్పరమైనటువంటి, స్పష్టమైనటువంటి సంబంధమువుంది కాబట్టి అది ఆలోచించాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అది రాదు, వస్తే బాగానే వుంటుంది. ఇట్లాగే నానబెడితే రెండు యేండ్లు అవుతుంది. రెండింటి సంబంధము పరస్పర విరుద్ధమైనటువంటిది కాదు. ఇప్పుడు అది రాదు, మన చేతిలో లేనిది. దానికి లంకె పెట్టుకొని — మన చేతిలో వున్న దానిని — ఎన్నికలను — వాయిదావేయడము మంచిదికాదు.

శ్రీ ఎ. ధర్మారావు :- ఆల్ ఇండియా ఫెడరేషనులో ఛైర్మన్‌గా యెప్పుడూ ఆంధ్రులకు అవకాశము రాలేదు లెజిస్లేటర్‌గా వున్నందువల్ల వస్తుందనే పాజిబులిటీ లేదు. అది ఆలోచించవలసిన అవసరము లేదు అని మంత్రిగారు చెప్పారు. కాని 1980-81 లో యీ సభకు సంబంధించిన శ్రీ సురేందర్‌రావుగారు ఆల్ ఇండియా హౌసింగు ఫెడరేషన్‌కు ఛైర్మన్‌గా వున్నారు.

6-30 p.m. ఇంకా చాలామంది వున్నారు. అవకాశము లేదని చెప్పడము నిజము కాదు. టెరమ్ ఫైవ్ ఇయర్స్ చేస్తారా అని అంటే — అవుననికానీ, కాదనికానీ చెప్పకుండా ఆలోచిస్తామని అంటున్నారు. ఎలక్షన్సులో వారి పార్టీకి మెజార్టీ వస్తే 5 సంవత్సరాలువుంచి, రాకపోతే 3 సంవత్సరాలు వుంచుతారా అనే అనుమానము వస్తున్నది. అందుచేత ఎలక్షన్సు ముందు యిప్పుడే చెబితే బాగుంటుంది. సూపర్ బజార్లు అన్నీ నష్టపోతున్నాయని అంటున్నారు. చాలా వరకు నష్టాలలో నడుస్తున్నాయి కానీ, మా కావలి సూపర్‌బజారు గత 3 సంవత్సరాలలో రు॥ 5 లక్షల నికరలాభము సంపాదించింది. నష్టాలతో నడుస్తున్నటువంటి సూపర్ బజార్ల మేనేజింగు కమిటీలను కంటిన్యూ చేస్తున్నారు. రు॥ 5 లక్షల లాభము వచ్చినటువంటి కమిటీని అర్ధరాత్రి తీసివేసారు. ఇటువంటి పనులుచేస్తే నష్టాలు రావా అని అడుగుతున్నాను. మంచివాటిని ప్రోత్సహించాలి, చెడ్డవాటిని ప్రోత్సహించకూడదు. కొన్ని చెడ్డవాటిని ప్రోత్సహించి, మంచివాటిని యీ విధముగా చేయడము మంచిది కాదు. ఈ ఎమెండుమెంటు వచ్చిన తరువాత అయినా మంచివారిని ప్రోత్సహించడానికి పూనుకుంటారని ఆశిస్తున్నాను.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :- మంత్రిగారు సమాధానము చెబుతూ, ఆన్ పేపర్ స్టడీ అని చెప్పారు. ఆన్ పేపర్ స్టడీ అంటే యేమిటో వివరణ చెప్పలేదు. ఆ వివరణ చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి) :- మెట్ట ప్రాంతంలో వున్నటువంటి రైతాంగానికి భూగర్భ జలాలను పైకి తీసుకొనివచ్చే కార్యక్రమము లేకపోతే, ఎత్తిపోతల పద్ధతి ద్వారా నీరు వచ్చే కార్యక్రమము - పరిశ్రమలులాగ దీనికి మినహాయింపులు యిచ్చి - కలుగజేయడానికి ప్రభుత్వము యేమైనా ఆలోచిస్తుందా ?

శ్రీ బి. బాల్‌రెడ్డి (కారవాన్) :- సిపిఐ, సిపిఎమ్ నాయకులిద్దరూ ఒక విషయము చెబుతున్నారు. తెలుగుదేశము ప్రభుత్వానికి సొసైటీ ఎన్నికలు జరపాలనే చిత్తశుద్ధివుంది, దానికి సింగిల్ విండో పద్ధతి తీసుకొని రావాలనే ప్రయత్నము చేస్తున్నారు, కానీ కేంద్ర ప్రభుత్వము అంగీకరించడము లేదని చెప్పారు. శ్రీ రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ, సింగిల్ విండో సిస్టమ్‌నకు కేంద్ర ప్రభుత్వమునుంచి 1, 2 మాసాలలో అప్రూవల్ వస్తుందో రాదోనని చెబుతున్నారు. శ్రీ అమరనాధరెడ్డిగారు మాట్లాడుతూ - తెలుగుదేశంమెజార్టీ సభ్యులు అధికారములో వున్నారు కనుక ఎన్నికలు పెట్టడము లేదని చెప్పారు. నిజముగా తెలుగుదేశము ప్రభుత్వానికి ఎన్నికలు జరపడములో చిత్తశుద్ధి వుందా ? రెండు సంవత్సరాలు అయినా యీ ఎన్నికలు జరుపలేని పరిస్థితి వుంది. అసలు యీ ఎన్నికలు జరుపుతారా ? లేదా ?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చిందో లేదో కానీ, ఇచ్చిన ఆర్డినెన్సులో 6 మాసాలలో ఎన్నికలు జరుపుతామని చెప్పారు. నేను ఒక పత్రికలో చదివాను - అదేమిటంటే, సింగిల్ విండో సిస్టమ్ కేంద్రానికి ఆమోదముగా లేదని శ్రీ వి.పి. సింగ్‌గారు పార్లమెంటులో స్పష్టముగా చెప్పారు. కావాలని అంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఎక్స్‌పరమెంటల్‌గా కొన్ని జిల్లాలలో కొన్ని సొసైటీలలో యీ సింగిల్ విండో సిస్టమ్ పెట్టుకొనడానికి ఆమోదించామని శ్రీ వి.పి. సింగ్‌గారు పార్లమెంటులో చెప్పారు. తమరు ఆర్డినెన్సులో ఎన్నికలు 6 మాసాలలో జరుగుతామని అన్నారు. మే 13 న ఆర్డినెన్సు ఇష్యూ చేసారు. ముఖ్యమంత్రిగారు స్పష్టముగా ఎన్నికలు జరుపుతామని చెబుతారా ?

శ్రీ వై. రామకృష్ణుడు :- గౌరవ సభ్యులు చాలామంది చాలా సూచనలు యిచ్చారు. వాటి గురించి నేను చెప్పడము జరుగుతుంది. గౌరవ సభ్యులకు యింకా యేమైనా అనుమానము వుంటే, తరువాత ముఖ్యమంత్రిగారు క్లారిఫై చేయాలని అంటే క్లారిఫై చేస్తారు.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :- నేను ముఖ్యమంత్రిగారిని అడిగాను, ముఖ్యమంత్రిగారు చెప్పాలి. ముఖ్యమంత్రిగారు ఆయనంతట ఆయనే చెప్పాలని అనుకొంటున్నారు.

ఛైర్మన్ :- మినిస్టర్‌గారిని చెప్పనీయండి. ఆయన చెప్పిన తరువాత యింకా క్లారిఫికేషను కావాలని అంటే ముఖ్యమంత్రిగారిని అడగవచ్చును.

శ్రీ వై. రామకృష్ణుడు :- కన్‌సర్న్‌డ్ మినిస్టర్‌గా నేను సమాధానము చెబుతాను. గౌరవ సభ్యులకు యింకా యేమైనా అనుమానమువుంటే, ముఖ్యమంత్రిగారు క్లారిఫై

చేయాలని అంటే క్లారిఫై చేస్తారు. 1983 లో మొట్టమొదటిసారిగా తెలుగుదేశము పార్టీ అధికారములోకి వచ్చిన వెంటనే, కో-ఆపరేటివ్ మూవ్‌మెంటులో కొంతవరకు మార్పు తీసుకొని రావాలని, ఈ సింగిల్ విండో సిస్టమ్‌ను ప్రతిపాదించడము జరిగింది. ఆ విధముగా మేము క్యాబినెట్‌లో ఎప్రూవ్‌చేసి, ఆ ప్రపోజలు గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు పంపించడము జరిగింది. ఈరోజు వరకు గవర్నమెంటు ఆఫ్ ఇండియానుంచి ఎప్రోవల్ రాలేదు. ప్రతి నెలా మేము లెటర్స్ వ్రాస్తున్నాము. సింగిల్ విండో సిస్టమ్ గురించి యీ సొసైటీలకు ఎలక్షన్సు యెందుకు పోస్టుపోన్ చేస్తున్నారని గౌరవ సభ్యులు అన్నారు ప్రైమరీ ఎగ్రికల్చర్ సొసైటీలుకానీ, మార్కెటింగు సొసైటీలుకానీ, కన్స్యూమర్స్ సొసైటీలుకానీ — ఇవన్నీ రీ-ఆర్గనైజేషనులో సింగిల్ విండో సిస్టమ్ క్రిందకు తెస్తేనేకాని ప్రోపర్‌గా జరుగవు. ఎలక్షన్సు పెట్టిన తరువాత గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు దానిని ఎప్రూవ్‌చేస్తే, మళ్ళీ రీ-ఆర్గనైజేషను చేయడానికి కష్టముగా వుంటుంది. ఎలక్షన్సు ఖర్చులుకూడా చాలా వుంటాయి. స్టేట్ గవర్నమెంటుకు ఆసక్తివుంది. తొందరలో గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు ఎప్రూవల్ యిస్తారని ఆశిస్తున్నాము. శ్రీ వి పి. సింగ్ గారు పార్లమెంటులో చెప్పారని గౌరవ సభ్యులు అమరనాథరెడ్డిగారు చెప్పారు. రిటన్‌గా ఎప్రూవ్ చేస్తాము, ఎప్రూవ్ చేయము అని స్టేట్ గవర్నమెంటుకు యేమీ రాలేదని మనవి చేస్తున్నాను. దీనిని గురించి 3 జిల్లాలు స్టడీగా తీసుకొనడము జరుగుతుంది. 3 రీజియన్సు లోను 3 జిల్లాలు — అనంతపురం, నిజామాబాద్, గుంటూరు జిల్లాలు తీసుకొని ఆ కమిటీ స్టడీ చేస్తున్నదని మనవి చేస్తున్నాను. ఆల్ ఇండియా ఫెడరేషను గురించి గౌరవ సభ్యులు చెప్పారు. దానికి నేను యింతకుముందు సమాధానము చెప్పాను. ఇది మన స్టేట్ గవర్నమెంటు తీసుకున్న పాలసీ. ఎమ్.పి. లు అక్కడ ఛైర్మన్ అయ్యే అవకాశాలు వున్నాయని చెప్పారు. మిగిలిన పార్టీలవారికి యేమీ అవకాశము రాదు. వుంటే కాంగ్రెస్‌వారికి అవకాశము వుండాలి ఇది పాలసీ డెసిషను. కో-ఆపరేటివ్ మూవ్‌మెంటులో రాజకీయ నాయకులు ఇంటర్‌ఫియర్ కాకూడదనేది ముఖ్యోద్దేశము. హై లెవల్ పొలిటికల్ ఇంటర్‌ఫియరెన్సు మినిమైజు చేయడానికి యీ ప్రొవిజను పెట్టడము జరిగింది. గౌరవ సభ్యులు సూపర్ బజార్ల గురించి చెప్పారు. ఎక్కువ సూపర్ బజార్లు నష్టాలలో వున్నాయని చెప్పాను. 1, 2 బాగా పనిచేస్తే చేయవచ్చు. ఎక్కువ నష్టాలతో వున్నాయి. వాటిని రివోక్ చేయడానికి ప్రభుత్వము అన్నివిధాల చర్యలు తీసుకొంటుందని మనవి చేస్తున్నాను. గవర్నమెంటు ఆఫ్ ఇండియావారికి యెప్పటికప్పుడు పర్స్యూ చేస్తున్నాము. తొందరగా ఎప్రూవల్ యిస్తారనే ఆశ స్టేట్ గవర్నమెంటుకు వుందని మనవి చేస్తున్నాను. కాంగ్రెసు సభ్యులు చాలామంది వున్నారు కనుక వారుకూడా దాని అనుమతి రావడానికి ప్రయత్నము చేస్తే తప్పులేదని ఆ గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు :- అధ్యక్షా, ఈ సింగిల్ విండో సిస్టమ్ రైతులకు చాలా సదుపాయంగా వుంటుంది. కావలసిన సదుపాయాలు అన్నిటికీ — ఎరువులుకానీ, లోన్సుకానీ, మీడియమ్ టరమ్ లోన్సుకానీ — కొన్నిచోట్లకు వెళ్ళకుండా, ఒకచోట లభ్యం అవుతే సదుపాయంగా వుంటుందనీ, ఒక నూతన విధానం ప్రభుత్వం ప్రవేశపెట్ట దలచుకుందనీ

గౌరవనీయ సభ్యులకు అందరికీ తెలుసు. దానికోసం ప్రభుత్వం యెప్పటికప్పుడు ప్రయత్నిస్తోంది. రిజర్వ్ బ్యాంకు అనుమతి యివ్వాలి — వారు యింతవరకు అనుమతి యివ్వలేదు. పైగా ఒక సంఘంకూడా యేర్పాటు చేశారు. అందులో మన అధికార్లుకూడా సభ్యులుగా వున్నారు. పరిశీలిస్తున్నాం అన్నారు. నేను ప్రైమ్ మినిస్టర్‌గారికి రెండు మూడు ఉత్తరాలుకూడా వ్రాసాను. వెళ్ళినప్పుడు పర్సనల్‌గా దీని విషయంలో — అతి ముఖ్యంగా ఎన్నికలు దీనివల్ల ఆగిపోయాయి — అందువల్ల దీని విషయంలో త్వరితంగా క్లియరెన్సు యిస్తే ఎన్నికలు జరుపుతామని నిర్దిష్టంగా వారికి చెప్పడం జరిగింది. ముఖ్యంగా బూటాసింగుగారు, ప్రైమ్ మినిస్టర్‌గారు యిది బాగావున్నది — మేము హర్షిస్తున్నాము. ఇటువంటి విధానం అమలుపరచుకుంటే బాగుంటుందేమో—తప్పకుండా మీ ఆంధ్రప్రదేశ్‌లో అమలుపరిస్తే — మిగతా రాష్ట్రాలలోకూడా మేము చర్య తీసుకోడానికి వీలుగావుంటుంది — మీరు యెలా అమలుపరుస్తారో అని మేము ఆతృతతో యెదురుచూస్తున్నాము అన్న నమ్మకం కలిగించారు నాకు వారు. మొన్న వెళ్ళినప్పుడు పైలట్‌గా యేదన్నా చూస్తాం అన్నారు దేశానికి ఆంధ్ర రాష్ట్రాన్ని పైలట్‌గా పెట్టండి — కానీ మళ్ళీ కొన్ని జిల్లాలలో పైలట్‌గా అంటే బాగుండదు — రాష్ట్రమంతా అమలుపరచి చూస్తాం — మీరు యెట్లాగా ఆంధ్రలో రెండు, మూడు జిల్లాలలో పైలట్‌గా పెట్టమంటున్నారు — మళ్ళీ క్లాష్ వస్తుంది మాకు యీ ప్రోగ్రామ్స్‌లో — మీరే చెప్పారు యిది బాగుందని — కనుక త్వరలో అనుమతి యివ్వాల్సిందనీ — మీరు యీ విషయంలో క్లియరెన్సు యివ్వండనీ, వారికి ప్రత్యేకంగా మనవిచేయడం జరిగింది. దీని విషయంలో యెదురుచూస్తున్నాం. కమిటీకి నవంబర్ వరకు టైము వుంది. నవంబరు లోపల ఒక నిర్దిష్టమైన విధానానికి వారు రావలసిన అవసరంకూడా వుంది. దాని విషయం చూసి, ఇంకా ఆలస్యమయ్యే పక్షంలో — గౌరవ సభ్యులు సూచించినట్లు — కోపరేటివ్స్‌ను అధికారుల చేతిలో పెట్టాలని ప్రభుత్వానికి ఉద్దేశం లేదు — ఆదర్శవంతమైన విధానాలు అవలంభించాలనే ధ్యేయంతోనే యీ నిర్ణయం చేయడం జరుగుతుందని వారందరికీ సవినయంగా మనవిచేస్తూ — దీని విషయంలో తగినటువంటి నిర్ణయం అక్కడి నుండి రాగానే తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- నవంబర్ వరకు రాకపోతే — అప్పుడైనా ఎన్నికలు పెడతారా ?

శ్రీ ఎన్ టి. రామారావు :- తప్పకుండా చూస్తాం — రాఘవరెడ్డిగారు చెప్పారు. ఇది ప్రజాస్వామ్యం — కోపరేటివ్స్‌ను అధికారుల చేతిలో వుంచాలని ప్రభుత్వానికి యెప్పుడూ లేదు. ఆ విషయం నిర్ధారణ కాగానే నిర్ణయం తీసుకోవడం, ఎన్నికలు జరపడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :- సింగిల్ విండో సిస్టమ్‌కు మారడానికి రాజ్యాంగపరమైన, మౌలికమైన అడ్డంకులు యేమీ లేవు. రిజర్వ్ బ్యాంకు ఒప్పుకోవడం — రాష్ట్రమంతా అంగీకరించినప్పుడు, రాష్ట్ర శాసనసభ అంగీకరించినప్పుడు, మనం ఆ కార్య

క్రమానికి యెందుకు పురోగమించకూడదు ? నవంబర్‌లో ఐనా సెంటర్‌నుంచి అవి రాక పోతే, మనంతట మనం చొరవ తీసుకొని, అన్ని జిల్లాలలో యెందుకు అమలు చేయ కూడదు ? — సెంటర్ దగ్గరకు అందుకు పోకుండానే.

శ్రీ ఎన్.టి. రామారావు :- ఇది స్టేట్ సబ్జెక్టయినా రిజర్వ్ బ్యాంకు అడ్డు తగులు తున్నది. ఒకవేళ ఖర్చయినా మేము భరిస్తాం — రైతులకు సహాయం అందించే విధానం మా ప్రభుత్వ ధ్యేయం అనికూడా వారికి తెలియజేయడం జరిగింది. వారు అమోదించారు కూడా — మరి యెందుకు జాగు చేయబడుతున్నదో దురూహ్యంగా వుందని సభ్యులకు మనవిచేస్తూ — దీని విషయంలో వారి నిర్ణయం రాగానే — ప్రభుత్వపరంగా నిర్ణయం తీసు కోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

Chairman :- The question is :

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1985 (as reported by the Select Committee) be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Chairman :- I request the Members to move their amendments.

Sri M. Baga Reddy :- Sir, I beg to move :

"In clause 10 delete sub-section (4) of new section 21-AA."

"In clause 16 delete sub-section (4) of new section 34-A."

"In clause 16 in new sub-section (4) of section 34-A for "the quorum for such a meeting shall be majority of total number of members" substitute "the quorum for such a meeting shall be two-thirds of members."

Sri C. Narsi Reddy :- Sir, I beg to move :

"In clause 31 for new section 114-A and 114-B substitute the following :

"115 Abolition of centralised services for all categories of employees. — The centralised services for all categories of employees constituted before the commencement of the Andhra Pradesh Co-operative Societies (Amendment) Act, 1985 and existing at such commencement shall stand abolished with effect on and from such commencement and upon such abolition it shall be lawful for the Managing Director of the Central Agricultural Development Bank to allot, subject to such rules as may be made in this behalf, the employees included in the centra-

lised services so abolished to such Primary Agricultural Development Banks as he may deem fit :

Provided that until they are allocated as aforesaid, they shall continue in the posts in which they are working at the commencement of the said Act."

"For clause 32 substitute the following :

'32. Section 115 of the Principal Act be deleted'."

"In clause 33 for proposed amendment to section 116-A and the proposed new section 116-AA substitute the following :

"116-A Abolition of common cadres of all categories of employees in all societies. | The common cadres of all categories of employees in all societies constituted before the commencement of the Andhra Pradesh Co-operative Societies (Amendment) Act, 1985 and existing at such commencement shall stand abolished with effect on and from such commencement and upon such abolition, it shall be lawful for the Registrar to allot, subject to such rules as may be made in this behalf, the employees included in the cadres so abolished to such societies, which are employing cadre employees, as he may deem fit :

Provided that until they are allocated as aforesaid, they shall continue in the posts in which they are working at the commencement of the said Act."

"In clause 34, in proposed sub-section (1) of section 116 C delete the words "with the prior approval of the Registrar of Co-operative Societies."

"In clause 34 delete sub-section (2) of new section 116 C."

Chairman :- Amendments moved. I'am now putting the clauses to vote.

Clauses 2 to 9

For clauses 2 to 9, there are no amendments.

The question is :

"That clauses 2 to 9 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 2 to 9 were added to the Bill.

Clause 10

Chairman :- For clause 10, there is one amendment moved by Sri M. Baga Reddy and others.

The question is :

"In clause 10 delete sub-section (4) of new section 21-AA."

(Pause)

The amendment was negatived.

The question is :

"That clause 10 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 10 was added to the Bill.

Clauses 11 to 15

Chairman :- For clauses 11 to 15, there are no amendments.

The question is :

"That clauses 11 to 15 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 11 to 15 were added to the Bill.

Clause 16

Chairman :- For clause 16, there are two amendments.

The question is :

"In clause 16 delete sub-section (4) of new section 34-A."

(Pause)

The amendment was negatived.

శ్రీ ఏ. ధర్మారావు :- విత్ ఫుల్లీ – అని ఏడ్ చేయించండి. అధికారులు రికార్డ్సు ఇవ్వకపోతే వీరిని శిక్షించడం బాగా వుండదు.

శ్రీ వై. రామకృష్ణుడు :- ఆడిట్ కు సంబంధించినంతవరకు రికార్డ్సుకానీ బుక్స్ కానీ అప్టుడేట్ గా ఉంచే బాధ్యత అధికారులకు పెట్టాము. ఆ సొసైటీ సి.ఇ.ఓ. కు ఆ బాధ్యత పెట్టాము. ఆయన అప్టుడేట్ గా చేస్తారు. ఆ రికార్డ్సు మేనేజిమెంటు ఆడిట్ అధికారులకు సబ్మిట్ చేయాలి. అది చేయకపోతే వాళ్ళమీద చర్యతీసుకోవడము జరుగుతుంది.

Chairman :- The question is :

"The clause 16 in new sub-section (4) of section 34-A for the quorum for such a meeting shall be majority of total number of members" substitute "the quorum for such a meeting shall be two-thirds of members."

(Pause)

The amendment was negatived.

1. The A.P. Co-operative Societies (Amendment) Bill, 1985

Chairman :- The question is :

"That clause 16 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 16 was added to the Bill.

Clauses 17 to 30

Chairman :- For clauses 17 to 30, there are no amendments.

The question is :

"That clauses 17 to 30 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 17 to 30 were added to the Bill.

Clause 31

Chairman :- For clause 31 there is one amendment moved by Sri C. Narsi Reddy.

శ్రీ సి. నర్సిరెడ్డి :- ఇందులో కొన్ని కేటగిరీస్ యీ బ్యాంక్స్ ఎ.డి. బీస్ డి.సి, బీస్ యీ సెంట్రల్ బ్యాంక్స్ లెవెల్‌లో ఒక కేడరైజేషన్ వుంది. ఆ ఆఫీసర్స్‌కు కానీ ఆపై అధికార్లకు సంబంధించిన కంట్రోలు సెంట్రల్ బ్యాంకులో ఒక బోర్డు యేర్పాటుచేసి లేక అక్కడ ఒక సెంట్రలైజ్డ్ కంట్రోలు అని ఒకటి యేర్పాటు చేసినారు. దానినిబట్టి చూస్తే క్రిందలెవెల్‌లో వున్నటువంటి సొసైటీస్‌కు ఆఅధికార్లపైన యేమాత్రము కంట్రోలు లేదు. ఈనాడు ఐ.ఏ.ఎస్. ఆఫీసర్స్ మన స్టేట్ పరిధిలో లేకుండా వారిని ఇక్కడ సస్పెండ్ చేస్తే మరల వారికి అక్కడ నుంచి పోస్టింగ్ ఆర్డర్స్ ఇస్తున్నారు. గ్రామ స్థాయిలో లేకపోతే తాలూకా స్థాయిలో ఉండేటటువంటి కో-ఆపరేటివ్ సొసైటీస్‌కు ఆ ఆఫీసర్స్ పైన యెటువంటి కంట్రోలు లేకుండా ఇక్కడ స్టేట్ లెవెల్‌లో వున్నటువంటి ఎపెక్స్ సొసైటీస్‌వారిని ట్రాన్స్‌ఫర్ చేయటము లేక వారిని అడగకుండా డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవడము జరుగుతోంది. ఆ సొసైటీ సక్రమంగా పనిచేయడానికి అవకాశము లేకుండా పోతోంది. అందువల్ల యీ అమెండ్‌మెంటు చాలా ముఖ్యమైనది కనుక దీనిని మంత్రిగారు ఒప్పుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, యీ సెంట్రలైజ్డ్ కేడర్స్ గురించి ఇంతకు ముందు చెప్పడము జరిగింది. దీనియొక్క ముఖ్య ఉద్దేశ్యము అక్కడ డీసెంట్రలైజ్ చేయడము ఇది యేవిధమైన యాక్ట్ అయినప్పటికీ ఆ సొసైటీస్ అన్నిటికి అటానమీ అంటే పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఇది చేయడము జరిగింది. దీనిలో రెండు కేడర్స్ వున్నాయి. ఇప్పుడు షుగర్ ఫ్యాక్టరీస్‌లో కీ పోస్టులో వున్నవారు గవర్నమెంటు సిబ్బంది కాబట్టి వారిమీద కొంతవరకు కంట్రోలు పెట్టడము జరిగింది. ఈ ఫ్యాక్టరీస్‌లో, ఈ కో-ఆపరేటివ్ సొసైటీస్‌లో యెక్కువగా గవర్నమెంటు సిబ్బంది వుంది కాబట్టి ఇంచు

మించు సొసైటీస్‌కు సంబంధించినంతవరకు అందరినీ డీకేడరైజ్ చేయడము జరిగింది. ఆ సొసైటీస్‌ను వారికి అప్పగించడము జరిగింది. ఆ అప్పాయింట్‌మెంట్స్‌కానీ, సూపర్విజన్ కానీ, రిమూవల్‌కానీ అదేవిధంగా స్టాఫ్‌పేట్రన్‌కానీ వారికి ప్రత్యేక అటానమీ ఆ సొసైటీస్‌కు ఇవ్వడము జరిగింది.

Chairman- The question is :

"In clause 31 for new section 114-A and 114-B substitute the following :

"115 Abolition of centralised services for all categories of employees — The centralised services for all categories of employess constituted before the commencement of the Andhra Pradesh Co-operative Societies (Amendment) Act, 1985 and existing at such commencement shall stand abolished with effect on and from such commencement and upon such abolition it shall be lawful for the Managing Director of the Central Agricultural Developmeut Bank to allot, subject to such rules as may be made in this behalf, the employees included in the centralised services so abolished to such Primary Agricultural Development Banks as he may deem fit :

Provided that until they are aliocated as aforesaid, they shall continue in the posts in which they are working at the commencement of the said Act."

(Pause)

The amendment was negatived.

Chairman : The question is :

"That clause 31 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 31 was added to the Bill.

Clause 32

Chairman :- For clause 32 there is one amendment.

The question is :

"For clause 32 substitute the following :

"32. Section 115 of the Principal Act be deleted."

(Pause)

The amendment was negatived.

Chairman :- The question is :

"That clause 32 do stand part of the Bill.

(Pause)

The motion was adopted and clause 32 was added to the Bill.

Clause 33

Chairman :- For clause 33 there is one amendment moved by Sri C. Narsi Reddy.

The question is :

"In clause 33 for proposed amendment to section 116-A and the proposed new section 116-AA substitute the following :

"116-A Abolition of common cadres of all categories of employees in all societies. | The common cadres of all categories of employees in all societies constituted before the commencement of the Andhra Pradesh Co-op rative Societies (Amendment Act, 1985) and existing at such commencement shall stand abolished with effect on and from such commencement and upon such abolition, it shall be lawful for the Registrar to allot, subject to such rules as may be made in this behalf, the employees included in the cadres so abolished to such societies, which are employing cadre employees, as he may deem fit :

Provided that until they are allocated as aforesaid, they shall continue in the posts in which they are working at the commencement of the said Act."

(Pause)

The amendment was negatived.

Chairman :- The question is :

"That clause 33 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 33 was added to the Bill.

Clause 34

Chairman :- For clause 34, there are two amendments.

శ్రీ సి. నర్సిరెడ్డి :- ఇది చాలా ముఖ్యమైన క్లాజు.

"A society shall have power to fix the staffing patern, qualifications, pay scales and other allowances for its employees"

ఇది చాలా బాగా వుంది. కానీ యీ ఆఫీసర్స్ ముందు

"with the prior approval of the Registrar of Co-operative Societies"

అని ఒక సెంటెన్స్ పెట్టి ఆ సొసైటీస్ ప్రాణము తీసివేసినారు. ఇది యెంతో అన్యాయంగా వుంది. ఈసొసైటీస్ పూర్తి స్వేచ్ఛ లేక స్వతంత్రంగా పనిచేసే అధికారము కల్పిస్తామని మంత్రిగారు అన్నారు. కానీ యిక్కడ గొంతు కోసేటట్లు, ఉరిపోసుకొనేటట్లు వుంది. ఇది మంచిదికాదు. డెలిట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- ఇది సెలెక్ట్ కమిటీలోని సభ్యులు చెప్పిన ప్రకారము చేయడము జరిగింది. విత్ ది అప్రూవల్ ఆఫ్ ది రిజిస్ట్రార్ అంటే రిజిస్ట్రార్ ఆఫ్ ది కో-ఆపరేటివ్ సొసైటీస్ హైదరాబాదులోవుండేవి. ఈ పవర్స్ అన్నీ డిస్ట్రిక్ట్సుకు డెలిగేట్ అవుతాయి. ఇంచుమించు డి.ఎస్.ఓ. లెవల్ దగ్గరనుంచి అప్రూవల్ కావచ్చును. అతనికి ఆ సొసైటీస్ అందుబాటులో వుంటాయి. ఇది యెందుకు పెట్టినామంటే మొత్తము సొసైటీస్ స్టేఫ్ పేట్రన్ అంటే వారియొక్క ఇన్‌కం, వారియొక్క ఎకనామిక్ వైబిల్టీని బట్టి వారి స్టేఫ్ పేట్రన్, వారి జీతాలు ఫిక్స్ చేయడము ఆ సొసైటీస్‌కు ఇవ్వడము జరిగింది. అయితే ఆ సొసైటీస్ వైబిల్టీ వుందా ? లేదా ? దాని ప్రకారము యీ స్టాఫ్ పేట్రన్ పెట్టుకున్నారా ? లేదా ? అనేది యిన్‌ఫార్మల్‌గా అప్రూవల్‌కు మాత్రము రిజిస్ట్రార్‌కు అంటే అక్కడ జిల్లాలో వుండే డి ఎస్.ఓ. దగ్గరకానీ అప్రూవల్ చేసుకోవడానికి అభ్యంతరము లేదు. అటువంటి యిబ్బంది వుండదు. వారి ఎకనామిక్ వైబిల్టీనిబట్టి స్టాఫ్ పేట్రన్ ఫిక్స్ చేయడానికి, ఎప్రూవల్‌కు యిచ్చేముందు ఎకనామిక్ వైబిల్టీ ఆ సొసైటీస్‌కు వుందా ? లేదా ? ఆ ప్రకారంగా యీ సొసైటీస్‌కానీ, ఎల్.ఎం బి.స్ కానీ ఇంచుమించు సిబ్బందిని ఎవరి పర్మిషన్ లేకుండా యెందుచేతనంటే వారు ఓవర్ స్టాఫ్‌ను వేయడము వారు అనుకున్న వారిని వేసుకోవడము జరుగుతోంది కనుక ఆ విధంగా వేసుకోకుండా విత్‌ప్రయర్ అప్రూవల్ అనేది యేర్పాటు చేయడము జరిగింది. కనుక గౌరవ సభ్యులు యీ అమెండ్‌మెంటును విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

Chairman :- The question is :

"In clause 34, in proposed sub-section (1) of section 116 C delete the words "with the prior approval of the Registrar of Co-operative Societies."

(Pause)

The amendment wes negatived.

Chairman :- There is another amendment moved by Sri C. Narsi Reddy.

శ్రీ సి. నర్సిరెడ్డి :- ఇదికూడా అట్లాగే వుంది.

"The Government may generally or in any particular matter under this Act, issue such orders and directions as they may consider necessary to the Registrar of Co-operative Societies and thereupon he shall give effect to such orders or directions and shall report to the Government in due course the result thereof."

అని ఒక కలము పోటుతో వున్న సొసైటీస్ అన్నిటినీ ఒక్క రోజులో సూపర్‌సీడ్ చేసి రద్దు చేయవచ్చును. గవర్నమెంటుకువుండే ఈ అధికారము చూస్తే, దీనిని గవర్నమెంటు హస్తగతము చేసుకుంటున్నట్లు యీ చట్టంలో కనపడుతున్నది. ఇది చాలా అన్‌డెమొక్రటిక్‌గా వుంది. దీనివల్ల గవర్నమెంటు సొసైటీస్ అన్నీ రద్దుచేసే అధికారము ఇవ్వడము మంచిదికాదు. ఏదో ఒక సొసైటీ తప్పుచేసిందని వాటిని అన్నీ రద్దుచేసే అధికారము గవర్నమెంటు తీసుకోవడము మంచిదికాదు. దీనిప్రకారము తెల్లవారేలోపల అన్నీ సొసైటీస్ మూసివేసే పద్ధతి వుంది. ఇది మంచిదికాదు. ఇది అన్‌డెమొక్రటిక్‌గా వుంది కనుక కనీసము యీ సొసైటీస్‌కి స్వేచ్ఛగా. స్వతంత్రంగా ఫంక్షన్ చేసే అధికారము కల్పించాలని కోరుతున్నాను.

Sri A. Dharma Rao :- With regard to this clause, we quite agree with the opinion expressed by Sri C. Narsi Reddy. And his reply, the Minister has been telling that in the farmer section the power of the Government was restricted to only particular cases or individual cases. Now he wants power in general in respect of all societies or officers. If that is the case, he can say, 'in any individual cases or in general.' In the former section there was a restriction, 'subject to other provisions of the Act'. In the present clause that wording is removed. The Government is deriving over-riding power. Sir, you know the meaning end implications in interpretation. The government wants over-riding power which is not desirable. It is only a dictatorial one. The Minister might consider withdrawing this or keep the previous wording 'subject to other provisions of the Act', so that the other provisions of the Act may be respected.

శ్రీ వై. రామకృష్ణుడు :- ప్రొవిజను ఇంతకు ముందు చదివి వినిపించడము జరిగింది. నేను ఎక్స్‌ప్లెయిను చేయడము జరిగింది. సొసైటీస్‌ను రద్దుచేసే యోచన ప్రభుత్వానికి లేదు. ఏదైనా పాలసీ డెసిషను తీసుకున్నప్పుడు ఇంప్లిమెంటు చేస్తాము. ప్రభుత్వము వీటిని రద్దుచేయడానికి పెట్టుకుంటున్నారు ఈ ప్రొవిజను అని అనడము మాత్రము సమంజసము కాదు. ప్రభుత్వము రద్దు చేయాలనికానీ, అటువంటి ప్రయత్నము చేయడముకానీ లేదు. ఎడ్మినిస్ట్రేటివ్ ఏక్టివిటీ గురించే పెట్టాము. సొసైటీస్‌ను ప్రోత్సహించాలనీ, వాటికి సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని కో-ఆపరేటివ్ మూవ్‌మెంటు అభివృద్ధి పరచాలనే ఉద్దేశ్యంతోనే ఈ క్లాజు ఉద్దేశించబడింది. ఇది పాలసీ డెసిషను గౌరవనీయులైన సభ్యులకు తెలుసు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత మూతపడిన సహకార రైస్ మిల్స్ తెరవాలని, షుగర్ ఫ్యాక్టరీస్‌కు డెక్నొక్రాట్స్‌ను ఏర్పాటు చేయాలనీ, సొసైటీస్‌ని వయబిలిటి తీసుకొని రావడము కోసము, సింగిల్ విండో సిస్టమ్ తీసుకుని రావడము మొదలైన చర్యలు ఈ ప్రభుత్వము తీసుకుంటున్నది. పాలసీ డెసిషను తీసుకొని కో-ఆపరేటివ్ మూవ్‌మెంట్‌కు ఉపయోగించాలనే ఉద్దేశ్యమే తప్ప సొసైటీస్‌ను రద్దు చేయడానికి ప్రభుత్వము ఉపయోగించదు. ఈ ఎమెండుమెంటును విత్‌డ్రా చేసుకోవలసిందిగా గౌరవనీయులైన సభ్యులను కోరుతున్నాను.

Chairman :- The question is :

"In clause 34 delete sub-section (2) of new Section 116-C."

(Pause)

The amendment was negatived.

Clause 34

Chairman :- The question is that —

"Clause 34 do stand part of the Bill."

The motion was adopted and clause 34 was added to the Bill.

Clauses 35 to 37, Clause 1,
Enacting Formula and Long Title

Chairman :- There are no amendments to Clauses 35 to 37, Clause 1, Enacting Formula and Long Title. The question is that —

"Clauses 35 to 37, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted and Clauses 35 to 37, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri Y. Ramakrishnudu :- Chairman, I beg to move that—

"The Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1985 be passed."

Chairman :- Motion moved.

The question is that —

"The Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1985 be passed."

The motion was adopted and the Bill was passed.

The Hyderabad Municipal Corporation (Amendment)
Second Amending Bill, 1985

(L. A. Bill No. 29 of 1985)

The Hyderabad Municipal Corporations (Amendment)
Bill, 1985

(L. A. Bill No. 28 of 1985)

Sri K. Kala Venkata Rao :- Chairman, I beg to move :

"The Hyderabad Municipal Corporation (Amendment) Second Amending Bill, 1985 be taken into consideration."

"The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1985 be taken into consideration."

Chairman :- Motion moved.

The Hyderabad Municipal Corporation
(Amendment) Second Amending Bill, 1985
The Hyderabad Municipal Corporation
(Amendment) Bill, 1985

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, హైదరాబాదు నగర మునిసిపల్ కార్పోరేషనుకు ఎన్నికలు జరిగి 14 సంవత్సరాలు అయినది 14 సంవత్సరాల నుంచి ప్రతి ఆరు మాసాలకు ఈ రకమైన బిల్లును తీసుకుని రావడము ముందు కాంగ్రెసు ప్రభుత్వము చేసింది. అదే పాలసీని తెలుగుదేశం ప్రభుత్వము దానిని వదలిపెట్టకుండా కంటిన్యూ చేస్తూ వస్తున్నది. హైదరాబాదు నగర మునిసిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు జరగని కారణముచేత హైదరాబాదు సిటీలో యే రోడ్డు చూసినా, ఏ గల్లీ చూసినా కొట్టవచ్చినట్లు మునిసిపల్ కార్పోరేషన్ పనిచేస్తున్నదా లేదా అనేది స్పష్టముగా కనిపిస్తున్నది. ఎన్నికలు జరిగే రోజులలో కనీసము లోకల్‌గా వుండే మునిసిపల్ కౌన్సిలర్సు వారి ప్రాబ్లెమ్స్ డిస్కస్ చేసి వున్నటువంటి ఫండ్సును సరియైన పద్ధతితో సక్రమంగా ఖర్చు పెట్టడానికి వారు ఆలోచన చేసేవారు. ఇప్పుడు అటువంటిది ఏమీ లేదు. 14 సంవత్సరాలలో 10 మంది మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్సు ట్రాన్సుఫరు అయ్యారు. ఎప్పటికప్పుడు మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్సు మునిసిపాలిటీలో వున్న ప్రాబ్లెమ్సు అర్థము చేసుకునేటప్పటికి ఏ ఆరు నెలలో పట్టడము, ఈలోగా ఏ సంవత్సరానికో, ఏ రెండు సంవత్సరాలకో వారిని ట్రాన్సుఫరు చేయడము జరుగుతున్నది. ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత నలుగురు స్పెషల్ ఆఫీసర్సు ట్రాన్సుఫరు అయ్యారు. చాలా సంవత్సరాల క్రితము నిజాం నాటి కాలములో ఇంట్రడ్యూస్ చేసినటువంటి డ్రైనేజి సిస్టమే ఇప్పుడూ వుంది. క్రొత్తగా డ్రైనేజి పైపులు ఎక్కడా కనిపించవు. కాంగ్రెసు ప్రభుత్వం అధికారములో వున్నప్పుడు 70 కోట్ల రూపాయలు మాస్టరుప్లాను చేస్తున్నామని చెప్పినారు. దానికి ఇంతవరకు టెండర్స్ ఎప్రూవ్ కాలేదని మనవి చేస్తున్నాను. ఏ రోడ్డుమీద అయినా చెత్తకుండీలని చూసినట్లయితే చెత్తఎత్తే నాధుడే కనిపించడు. డ్రైబిన్ తీసే నాధుడు కనిపించడు. దోమల బాధ చెప్పనక్కరలేదు. ఈ విధంగా మునిసిపల్ కార్పోరేషను నడుస్తూ వుంది స్పెషల్ ఆఫీసర్సు పరిపాలనే ఈ ప్రభుత్వము కూడా కంటిన్యూ చేస్తూంది కానీ ఎన్నికలుపెట్టి మునిసిపాలిటీని నడిపించడం లేదు. ప్రతిసారి ఆరు నెలలలో ఎన్నికలు పెడతామని బిల్లు ఇంట్రడ్యూస్ చేస్తారు. కాంగ్రెసు వారు అవిధంగా వాగ్దానాలు చేశారు. వారు ఆ వాగ్దానాలను అమలు చేయలేకపోయినారు, అదే వాగ్దానాలను ఈ ప్రభుత్వము చేస్తున్నది. ఫలానా తేదీ లోపల ఎన్నికలు పెడతామని ఆ మాటకు ఈ ప్రభుత్వము నిలబడగలుగుతుందా అని ప్రశ్నిస్తున్నాను. ఈ బిల్లులో హైకోర్టు తీర్పు ప్రకారం ఎన్నికలు 15-2-1986 తేదీ లోపల మేము పెడతాము అని ఈ బిల్లులో చెబుతున్నారు. ఈ బిల్లును ననుసరించి – కోర్టు తీర్పును మేము అనుసరిస్తామనుకున్నవారు మార్చి 31 తేదీ వరకు పొడిగించమని ఎందుకు అడుగుతున్నారు. దీనికి కారణాలు ఏమి చెప్పారంటే – సెన్సస్ ప్రకారం డివిజన్సు కాలేదని చెప్పారు. డివిజన్సు అయిన తరువాత హరిజనులకు, గిరిజనులకు, లేడీస్‌కు రిజర్వేషను ప్రకారం వార్డులు చూపించాలని చెప్పారు. కాని ఈ ప్రభుత్వము రాకముందే ఓటర్సు లిస్టు తయారైంది. 18 సంవత్సరాల వయస్సు వున్నవారికికూడా ఓటు హక్కు-

ఇచ్చారు. 100 వార్డ్సు డివైడు అయినవి. హరిజనులకు, గిరిజనులకు, స్త్రీలకు రిజర్వేషను ప్రకారం చేయడం జరిగింది. తిరిగి ఎన్యూమరేషను అంటున్నారు. ఎన్ని సంవత్సరాలు తీసుకుంటారు ? మీరు ఇట్లాగ పొడిగిస్తూ పోతూవుంటే ఇక్కడ వున్న ప్రజలు ఊరుకోరు అని చెబుతున్నాను. 15 సంవత్సరాల నుంచి వస్తున్నటువంటి ఈ పొడిగింపును కనీసం ఇప్పటికైనా స్టాప్‌చేసి ఈ వ్యవధి లోపల ఎన్నికలు జరుపుతామని ఈ ఎసెంబ్లీలో మరొక సారి చెప్పవలసినదిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

అదేరకంగా ఈ రెండు బిల్లులలో, పబ్లిక్ లెట్రిన్స్‌కు సంబంధించి చూస్తే ఇది వరలో గ్రామాలనుండి వచ్చేవారికి బజార్లలో మూత్రశాలలు కట్టిస్తున్నాము. కానీ వారి నుండి ఇంతివరకు డబ్బులు వసూలు చేయలేదు. ఇపుడుమాత్రం డబ్బులు వసూలు చేస్తామని ప్రభుత్వము అంటున్నది. ఒకవైపు పేద ప్రజానీకానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామనీ, హరిజన, గిరిజనులకు, వెనుకబడిన వారికి రెండు రూపాయలకు కిలోబియ్యం, బట్టలు, చీరెలు తక్కువ ధరలకు స్త్రీలకు ఇస్తున్నామనీ ప్రభుత్వము అంటున్నది. రోడ్ల మీద వున్న లెట్రిన్స్‌గానీ, యూరినల్స్‌గానీ యూజ్‌చేసేది ధనవంతులు కాదని వారికి తెలియజేస్తున్నాను. గ్రామాలనుండి వచ్చేవారు హోటల్స్‌లో స్టే చేయలేనివారు, రోడ్లమీద యూరినల్స్‌కు డబ్బు ఖర్చుచేయలేనివారు వస్తారు వారిదగ్గర ఇపుడు ముఖ్యమంత్రిగారు డబ్బు వసూలు చేయాలని ఈ బిల్లును ప్రవేశపెట్టారు. కాబట్టి మీరు పేదవారికి వారి రక్షణ కొరకు వున్నారా ? లేక ధనవంతుల రక్షణ కొరకు వున్నారా ? మీరే అర్థం చేసుకోండి. రెండవ బిల్లు వెంటనే విత్‌డ్రా చేసుకోవలెనని కోరుతున్నాను. మొదటిబిల్లు ఎన్నికలకు సంబంధించింది. దీనికి ఖచ్చితమైన తేది ఫిబ్రవరి 15, 1986 లోపల ఎన్నికలు జరపాలని కోర్టు తీర్పు ఇచ్చింది దాని ప్రకారం ఎక్స్‌టెన్షన్ మార్చి 31 అని అనకుండా ఫిబ్రవరి 16 వరకు ఎక్స్‌టెండ్ చేస్తున్నామని చెబితే బాగుంటుంది. ఇందుకు సంబంధించి నేనొక అమెండ్‌మెంట్ ఇచ్చాను దాని ప్రకారం ఖచ్చితమైన హామీ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :- అధ్యక్షా, ఈ రెండు బిల్లులను మూవ్ చేశారని అనుకొంటున్నాను. ఒకటిమాత్రం పబ్లిక్ లెట్రిన్స్‌కు సంబంధించింది, రెండవది టైం ఎక్స్‌టెండ్ చేయడం గురించి వుంది. పబ్లిక్ లెట్రిన్స్ మనము పేదవారికి, హట్‌డ్వెల్లర్సుకు హైదరాబాదులో కట్టించాము. దానిమీద టాక్సు వసూలు చేయటానికి ఇందులో ప్రొవిజన్ పెట్టారు. ఇది న్యాయం కాదు. దీనిమీద టాక్స్ ఏవిధంగా వసూలు చేస్తారో ఆబ్జెక్ట్ ఎండ్ రీజన్స్‌లో చెప్పలేదు వాటరు సప్లయికి పబ్లిక్ టాప్స్ వుంటాయి. టాక్స్ ఏవిధంగా వసూలు చేస్తారు ? ఒక వాడలో స్త్రీలకు, పురుషులకు పబ్లిక్ లెట్రిన్స్ వుంటాయి. వాళ్ళకు ఇల్లు వుండదు. ఇంటి నంబరు వుండదు. ఇల్లు యజమానితో టాక్స్ వసూలు చేస్తారు. టెనెంట్‌తో వసూలు చేయరు. వాళ్ళు బయలుకు పోయినపుడు అక్కడ ఒక ఇన్స్‌పెక్టరుని పెట్టి ఆతనికి టికెట్ ఇచ్చి లోపలకు పంపుతారా లేక ప్రాపర్టీమీద టాక్స్ వేస్తారా ? దీనిని గురించి

ఇక్కడ క్లియర్‌గా లేదు. ఒకవేళ నేచరల్‌కాల్ అర్జెంటుగా వుంటుంది. టిక్కెట్టు కొనే వరకు పోనివ్వరు. వాని గతి ఏమి కావాలి? రెండవది దారిన పోయేవారు దానిని ఉపయోగించుకోవచ్చు. ఇవన్నీ ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్ వున్నాయి. ఇది తెలివిగా చేసిన పని కాదు. దేశం అంతటా నీటి కొరత వుంటే, ఈ పబ్లిక్ లెట్రిన్స్‌లో నీరు కారిపోతూ వుంటుంది. అసలు దీన్ని గురించి ఆలోచనచేస్తే బాగుంటుంది. యూరినల్స్ మీద ఈ బిల్లు తీసుకొని రావడం శాసనసభయొక్క టైం వేస్ట్ చేయడమే అవుతుంది. ఇది ఎవరి ఆలోచనో తెలియదు దీన్ని పునరాలోచనచేసి బిల్లును విత్‌డ్రా చేసుకోవలెనని కోరుతున్నాను.

నా నియోజకవర్గము మునిసిపల్ ఏరియా కాకున్నా, ఎలక్షన్ గురించి విని విని చెవులు నొప్పులు పెడుతున్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు పోయినసారి ముఖ్యమంత్రి ఐనప్పుడు జూన్ 1984 లోపల ఎలక్షన్స్ పెడతామని — నేనూ, రాఘవరెడ్డిగారూ, రజబ్ ఆలీగారూ గట్టిగా అడిగినపుడు చెప్పారు. అపుడు ఒక ప్రత్యేక కారణంవల్ల ఎలక్షన్ జరగలేదు. ఇపుడు జూన్ 1985 కూడా ఐపోయింది. ఎలక్టోరల్ రోల్స్ తెలియజేయాలి, రిజర్వేషన్ డిక్లేర్ చేయాలి, అది యెప్పటికీ కాదు. ఇంత పెద్ద కార్పొరేషన్‌లో — ఆ ఏరియాలో వున్నవారి సమస్య ఒకటివుంటే, వాటిని వినకుండా, మనం చేసేది మరొకరైతే ప్రజలు నిస్పృహ చెందుతారు. కార్పొరేషన్ లేకుండా యెవరు చేసినా తప్పే అవుతుంది. ఇపుడు బిల్లు పెట్టారు. సంతోషమే. చేసిన పొరపాటును దిద్దుకున్నారు.

అర్జునరావుగారు కమీషనర్‌గా వున్నపుడు, కొంత డెవలప్ అయింది. మధ్యలో చాలా మందిని కమీషనర్స్‌గా పెట్టి ఎక్స్‌పెరిమెంట్ చేసి, తిరిగి ఆయననే పెట్టారు. సంతోషం. ఆయన వున్నప్పుడు ఎలక్టెడ్ బాడీ వుంటే, సరియైన పద్ధతిలో పనిచేయగలుగుతాడు. లేకపోతే, ప్రయోజనం వుండదు.

ప్రాపర్టీ టాక్స్‌లో నెగ్లిజెన్స్‌వల్ల రావలసిన డబ్బు రాలేదు. ఎసెస్‌మెంట్ ఎపుడో జరిగింది. ఈ ఎసెసింగ్ ఇన్‌స్పెక్టర్స్ వాళ్ళు చెప్పిందే వేదంగా వుంది. మిడిల్ ఇన్‌కమ్ హౌసెస్ కాలనీలో హౌసింగ్ బోర్డు కట్టినవి వున్నాయి. ఒక్కొక్క యింటికి టాక్స్ రూ॥ 600, రూ॥ 200, రూ॥ 1200 లు వుంటుంది.

ఎకామొడేషన్, ప్లింత్ ఏరియా అన్నిటికీ ఒకటే వుంటుంది; టాక్స్ ఆ ఇన్‌స్పెక్టర్స్ దయ. అందువల్ల ఎలక్షన్స్ పెట్టి, పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ ద్వారా మునిసిపల్ వ్యవహారాలు జరగడం అవసరం, ఒక రాష్ట్రానికి ఎసెంబ్లీ లేకుండా రాజ్యం ఏలితే యెంత కొరతనో, ఒక కార్పొరేషన్‌కు ఎలక్టెడ్ బాడీ లేకుండా నడపడం అంతే అవుతుంది. విశాఖ పట్టణం, విజయవాడ కార్పొరేషన్లకు ఎన్నికలు జరిపి, ప్రజా ప్రతినిధుల ద్వారా అక్కడ వ్యవహారాలు నడుపుతున్నారు. కాపిటల్ అయిన హైదరాబాదులో ఎన్నికలు జరుపక పోవడం న్యాయం కాదు. పోయినసారి కమ్యూనల్ టెన్షన్ సిటీలో వుందని అపుడు అన్నారు. ఆ తరువాత పార్లమెంటు ఎన్నికలు, ఎసెంబ్లీ ఎన్నికలు చేసుకొన్నాము. అంత కంటే పెద్ద ఎన్నికలుకావివి. ఉద్దేశపూర్వకంగా డిలేచేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు

తన హయాములో కార్పొరేషన్‌కు ఎన్నికలు జరుపుతారనీ, మరల ఎక్స్‌టెన్షన్ పీరియడ్‌కుగాను యీ హౌసుకు రారని ఆశిస్తున్నాను. ఇచ్చిన పీరియడ్ సెప్టెంబర్ 30 తో ఐపోతున్నది కాబట్టి, హెల్ప్‌లెస్ కండిషన్స్‌లో నేను యీ బిల్లును సపోర్టు చేయవలసి వస్తున్నది. రెండవది యీ లెజిస్లేచర్స్ జోలికి పోకూడదని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ జె. రత్నపుష్పరాజ్ (తాడికొండ) :- అధ్యక్షా, పురపాలక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన యీ రెండు బిల్లులను హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను. ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్సులో కారణాలు వివరంగా వున్నాయి. ప్రప్రథమంగా హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు 1964 లో ఎన్నికలు జరగడం, ఆ ఎలక్టెడ్ బాడీ 1970 వరకు కొనసాగడం జరిగింది కార్పొరేషన్‌లో ఫైనాన్షియల్ స్టెబిలిటీని ఎచీవ్ చేయటానికి ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమిస్తే బాగుంటుందని, 1970 ఆగస్టు 3 న స్పెషల్ ఆఫీసర్ పోస్టును క్రియేట్ చేయడం అందరికీ తెలుసు.

ఇప్పుడు మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్సు యొక్క పదవీకాలాన్ని ఆరు నెలలు పొడిగించవలసిందిగా కోరుతూ యీ బిల్లుని ప్రవేశపెట్టడం జరిగింది. దానియొక్క తక్షణ ఆవశ్యకతను కూడా యీ సభవారు గుర్తించవలసిన అవసరం ఎంతైనా వుందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు కార్పొరేషన్సుకి కూడా ఎన్నికలులేవు. ఇట్లాంటి సందర్భంలో ఈ కార్పొరేషన్ల యొక్క విధులు బాధ్యతలను ఈ స్థాయీ సంఘాలయొక్క విధులు బాధ్యతలను తరువాత యీ కమిషనర్ బాధ్యతలనుకూడా యీ కార్పొరేషను యొక్క స్పెషల్ ఆఫీసరు నిర్వహిస్తున్న సంగతికూడా మనకు తెలియనిది కాదు. ఇంతకు ముందు సింగిల్ మెంబర్ డివిజన్సు అనేవి ఈ హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషనులో వుండేవి కావు, ఒకే డివిజనులో ఇద్దరు మెంబర్సు అటు లేడీ రిప్రజెంటేటివ్స్ కానీ లేకపోతే తరువాత బలహీన వర్గాలకు చెందిన రిప్రజెంటేటివ్స్ ప్లస్ యీ జనరలు మెంబరుకూడా ఒకే డివిజను నుంచి ఎన్నిక అయ్యే పద్ధతి ఇంతకుముందు వుండేది. కానీ ఇప్పుడు యీ డివిజన్సుని ఫర్‌దర్‌గా రివైజు చేసి సింగిల్ మెంబర్ డివిజన్సుని యీ కార్పొరేషన్ పరిధి లోనికి తేవడం ఆ తరువాత ఈ మధ్యనే కోర్టునుంచికూడా డైరెక్షన్సు రావడం ఈ సభ దృష్టికి ఇంతకుముందు వచ్చింది. 1985 లో డివిజన్ బెంచి ఇచ్చినటువంటి డైరెక్షన్ ఒకటి వుంది. అది యేమిటంటే డిసెంబరు 31 వ తారీకు లోపల యీ డివిజనులకు అది నిర్వర్తించడం తరువాత ఎలక్టోరల్ రోలుకూడా పూర్తికావాలి అనేది, ఈ ఆగష్టు 31 వ తేదీ లోగా పూర్తికావలసి వుంది. అదేమాదిరిగా ఎన్నికలు ఫిబ్రవరి 15 వ తేదీ నాటికి పెట్టాలి అనేది ఒక నిబంధనగా కోర్టువారు డైరెక్షన్ ఇవ్వడము జరిగింది. అట్లాంటి పరిస్థితుల్లో సెప్టెంబరు 30 వ తేదీ నాటికి స్పెషల్ ఆఫీసరు యొక్క పదవీకాలము అయిపోతే మరి అట్లాంటి పనులు అన్నీకూడా స్టాట్యుటరీగా నిర్వర్తించవలసినటువంటి బాధ్యత ఎవరు తీసుకుంటారో అర్థము కావడంలేదు. అట్లాంటి పరిస్థితులలో ఖచ్చితముగా యీ స్పెషల్ ఆఫీసర్ యొక్క పదవీకాలాన్ని మార్చి 31, 1986 దాకా పొడిగించాల్సిన

అవసరము ఎంతైనా వుందని యీ సభ దృష్టికి తెస్తున్నాను. ఆయన మేయర్ ఎలక్షన్సు తరువాత మార్చి 31వ తేదీ దాకా అతను మీటింగు ప్రిసైడు చేయవలసి వుంటుంది. అందు వల్ల యీ పదవీకాలాన్ని పొడిగిస్తూ పెట్టినటువంటి యీ బిల్లును మనస్ఫూర్తిగా నేను సమర్పిస్తూ వున్నాను. తరువాత దాదాపు 561 పాయఖానాలు మన మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వున్నాయని చెప్పారు. మరి వాటిని సక్రమంగా నిర్వహించాలి అన్నాగానీ యీ పారిశుద్యము సరిగా అమలుపరచాలి అన్నాగానీ పౌరులకు ఫెసిలిటీస్ ఎక్కువగా కలిగించాలి అన్నాగానీ కార్పొరేషనుకి నిధులు కొరతగా వున్నందువల్ల వాటిని మైంటెన్ చేయడానికి నిధులు సమకూర్చడానికి ప్రవేశపెట్టబడ్డ ఆ బిల్లును సమర్థిస్తున్నాను. ఎడ్వాన్సుడు కంట్రీస్‌లో కూడా ఇట్లాంటి పద్ధతిని ప్రవేశపెడుతున్నారు క్రమంగా. దానిని కూడా మనము అనుసరించాల్సిందిగా కోరుతూ పురపాలక శాఖామాత్యులు ప్రవేశపెట్టినటువంటి యీ రెండు బిల్లులను కూడా సమర్ధించవలసిందిగా మిగతా సోదర సభ్యులను కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ యు. రామచంద్రరాజు (విజయవాడ-పడమర) :- అధ్యక్షా, 561 దొడ్లు, అలాగే యూరినల్సు యెన్ని వున్నాయో చెప్పలేము. అది వేరే విషయం. వీటిని మైన్‌టైన్ చేయడం కోసం ఆర్థికంగా యిబ్బందులు వున్నాయి, వాటికి ఫండ్సు చాలడం లేదు అని చెప్పబడింది. అందుచేత ఉచ్చ పోయడానికి వెళ్ళిన వారినుండి, దొడ్డికి పోవడానికి వెళ్ళిన వారినుండి రుసుము కలెక్టు చేయడం కోసం కంట్రాక్టర్లను పెట్టడం, ఆ పద్ధతిని అనుసరించడం బాగాలేదు. అది ఏ నగరమైనా కావచ్చు జనాభాలో 25 శాతము మంది ఫుట్‌పాత్సుమీద, పార్కులలోను, మురికి కూపాల్లోను వుంటూ — స్వంత ఇల్లు లేకుండా వుంటూ వున్నటువంటి జనాభా. వారి దగ్గర రుసుం వసూలు చేయడం అన్యాయం. పైగా అట్లా కాలకృత్యములు తీర్చుకొనుటకు వెళ్ళిన వారిని ఆపుచేసి సకాలములో విసర్జన జరగనివ్వక పోవడంవల్ల, వారి ఆరోగ్యము పాడుచేసిన వారవుతారు. మరి యిది మానవత్వాన్ని మంటకలపడమే అవుతుంది ఒక భిక్షకుడు మల విసర్జనకు పోవాలి అంటే కంట్రాక్టర్‌కి పది పైసలు యెక్కడనుంచి యిస్తాడు ? అతని ఆరోగ్యం యేమి అవుతుంది ? అతను చావాలా ? లేకపోతే బట్టలోనే విసర్జన చేసుకోవాలా ? దీనికి బదులు అందరికీ ఫ్లష్ ఔట్ దొడ్లు కట్టుకోడానికి ఋణం సమకూర్చడం మంచిది. కాబట్టి యీ బిల్లుని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. నిధులు కావాలి అంటున్నారు. నిధుల కోసం నేనొకటి మనవి చేస్తున్నాను. అనేకమైన కేంద్ర ప్రభుత్వ భవనాలు, రాష్ట్ర ప్రభుత్వ భవనాలు మనకు వున్నాయి. వాటిపైన ఆస్తి పన్ను వేసి నిధులు సమకూర్చుకోవచ్చు. వాటిని యెందుకు ఎగ్గొంప్టు చేయాలి ? అటువంటి చక్కని సవరణ యెందుకు తీసుకు రాకూడదు ? తర్వాత మున్సిపల్ రోడ్లను — మోటార్ బళ్ళు, సిటీ బస్సులు, చిన్నకార్లు రోడ్లన్నిటినీ ధ్వంసంచేస్తూ వున్నాయి. వీటన్నిటిమీద పన్నులు వసూలుచేసి, మున్సిపాలిటీకి

యిచ్చి యెందుకు ఆదుకోకూడదు ? అంతేకాని దొడ్డికి వెళ్ళే వాళ్ళమీద పన్ను వేయం చాలా హీనకరం, నష్టం కలుగుతుంది. అది కూడదు. బిల్లును ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తిచేస్తూ, 1983 లో తెలుగుదేశం పార్టీ చేసిన ప్రచారంలో కార్పొరేషన్ ఎన్నికలు జరపకపోవడాన్ని నిరశించిన పార్టీ, గడచిన మూడు సంవత్సరాల కాలంలో యేమి చేసింది ?

7-30 p.m. ఈనాడు మొత్తం యీ స్పెషల్ ఆఫీసర్స్‌తోనే మునిసిపాలిటీలను నడుపుతున్నది. ఈ విధంగా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నది. కాబట్టి వెంటనే యీ హైదరాబాదు, సికింద్రాబాదు పట్టణాలకు సంబంధించిన కార్పొరేషన్‌కు ఎన్నికలు జరిపించాలని కోరుతున్నాను. మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ బిల్లును విత్‌డ్రా చేసుకోవాలని కోరుతూ, శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. శ్రీరాములు (దర్శి) :- అధ్యక్షా, యీ స్పెషల్ ఆఫీసర్‌ను వేసినది తెలుగుదేశం ప్రభుత్వం కాదు. 1970 నుంచి 1983 సంవత్సరం వరకు అధికారంలో వున్న కాంగ్రెసు పార్టీవారే స్పెషల్ ఆఫీసర్స్‌తో మునిసిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు జరపకుండా నడిపారు. కాంగ్రెసువారు యీ 13 సంవత్సరాలుకూడా ఎన్నికలు జరపకుండా యేమి చేసారు ? ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం తప్పకుండా మునిసిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు జరుపుతామని అంటున్నది. ఇపుడు ఎందుకు ఈ విధంగా ఈ తెలుగుదేశం ప్రభుత్వం బిల్లును తీసుకురావలసి వచ్చిందంటే, యీ 30 వ తేదీకి స్పెషల్ ఆఫీసర్ పదవీ కాలం పూర్తి అవుతుంది. ఆ స్పెషల్ ఆఫీసర్ పదవి యింకా 6 నెలలపాటు కొనసాగించడం అవసరం కాబట్టి యీ విధంగా యీ బిల్లు తీసుకువచ్చారు. ఇపుడు పని చేసిన స్పెషల్ ఆఫీసర్ రోడ్లు వైడెన్ చేయడంలోనూ, డ్రైనేజి పనులు యితర పనులు సత్వరంగా చేయించడంలోనూ యెక్కువ శ్రద్ధ తీసుకున్నారు. పబ్లిక్ లావెట్రీస్‌కూడా యెక్కువ శ్రద్ధతో కట్టించారు. మిత్రపక్షాలవారుకూడా ముఖ్యమంత్రిగారు ఆదర్శ ప్రాయంగా తీసుకుంటున్న కార్యక్రమాలను అభినందిస్తున్నారు. ఏమైనా క్రొత్తపనులు చేసేటపుడు ముందు విమర్శలు వచ్చినా, తర్వాత అవి సరిగా ఇంప్లిమెంటు చేసిననాడు ప్రజలలో మంచి అభిప్రాయం కలుగుతుంది. ఆ విధంగా ప్రజాభిప్రాయానికి అనుగుణమైన వాతావరణాన్ని సృష్టించాలని యిక్కడ సభ్యులనందరినీ కోరుతున్నారు. ఇపుడు యెవరైనా హైదరాబాదు వచ్చినపుడు రూమ్స్ కావాలంటే కనీసం 50, 60 రూపాయలు సింగిల్ రూమ్‌కూడా దొరకడం లేదు. ఇటువంటి పరిస్థితులలో బీద ప్రజలు హైదరాబాదు పనులకు యేమి రాగలరు ? వచ్చినా ఏ విధంగా హోటల్సులో దిగగలరు ? ఇవన్నీ

The Hyderabad Municipal Corporation (Amendment) Second Bill, 1985
The Hyderabad Municipal Corporation (Amendement) Bill, 1985

ఆలోచించి ప్రజా సంక్షేమం కోసం యీనాడు యీ చక్కని పథకాన్ని తెలుగుదేశం ప్రభుత్వము ముందుకువచ్చి చేస్తున్నది. హైదరాబాదు వచ్చే ప్రయాణీకులకు సౌకర్యాం కోసం కొంత డబ్బు ఖర్చు పెట్టాలి కాబట్టి ప్రభుత్వం ప్రజలనుంచి నిధులు వసూలు చేస్తున్నారు. బెంగుళూరు, కలకత్తా, బొంబాయివంటి పెద్ద నగరాలలో యీ విధానం వుంది. ఇది చాలా ముఖ్యమైనది. పట్టణాలలో కలుషిత వాతావరణం పోవాలంటే, ఇటువంటి సామూహిక స్నానవాటికలు, లెట్రిన్స్ ప్రభుత్వం కట్టించడం చాలాఅవసరం. లేకపోతే హైదరాబాదు సికిందరాబాదు సిటీలలో రోడ్ల ప్రక్క పోవాలంటే, కలుషిత వాతావరణం యేర్పడి ప్రజల ఆరోగ్యానికి ఆటంకం యేర్పడుతున్నది. ఈ విషయాలన్నీ దృష్టిలోపెట్టుకొని నేను బిల్లును సమర్ధిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :- అధ్యక్షా, 1968 నుంచి హైదరాబాదు కార్పొరేషన్‌కు ఎలక్షన్స్ పోస్టుపోను చేస్తూ వస్తున్నారు. యీ బిల్లు తీసుకువచ్చి, ఇదివరకు పాస్ చేసు చేసుకున్నపుడు తప్పకుండా జూన్ లోపల ఎలక్షన్స్ పెడతామన్నారు. తరువాత అక్టోబరు అన్నారు. ఇపుడు మరల మార్చి 1986 లోపల తప్పకుండా యీ మునిసిపల్ కార్పొరేషన్‌లో స్పెషల్ ఆఫీసరు పరిపాలన తీసివేసి ఎలక్షన్స్ పెడతామంటున్నారు. ఇట్లా ఎందుకు ఆలస్యము చేస్తున్నారంటే ఎపుడూ ఓటర్ల లిస్టులు ప్రిపేర్ కావాలంటున్నారు. యీ ఓటర్లలిస్టు ప్రిపేర్ చేయడము అనేది ఎలక్షన్స్ ఆలస్యము కావడానికి సాకుగా ఉపయోగించుకుంటున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన పద్ధతి. ఎంత మంచి స్పెషల్ ఆఫీసరును కార్పొరేషన్‌కు వేసినా కానీ కౌన్సిలర్స్ వుంటే ప్రజలు వారివద్దకు పోయి సులభంగా వారి బాధలు చెప్పుకోవడానికి వీలుంటుంది కానీ స్పెషల్ ఆఫీసరును అయితే అడగలేరు. ఇపుడు 6 మాసాలు ఎలక్షన్స్‌కు గడువుపెట్టుకున్నా వీలైనంత తొందరలో ఎలక్షన్స్ పెట్టండి. రెండవది మాత్రము చాలా ఇబ్బందికరంగా వుంది. 562 మరుగుదొడ్లు యీ హైదరాబాదు సిటీలో వున్నాయి అంటున్నారు హైదరాబాదు సిటీలోనే 30 లక్షల జనాభా వున్నది. వారికి కావలసిన వసతిలో కనీసము 20 లక్షల ఇళ్ళు కూడా వున్నాయో లేవో తెలియదు. మిగతావారు స్లమ్స్‌లో వుంటున్నారు. ఒకే రూములో వున్నవారు, సంసారాలు గడుపుతున్నవారు వున్నారు. ఇపుడు ప్రభుత్వము ప్రవేశపెడుతున్న పథకము మూలంగా యీ కామన్ లావటరీస్, బాత్‌రూమ్‌లు వాడు వుపయోగించుకొని కేవలము 4 అణాలు పేచేసి ఎక్కువ సదుపాయాలు పొందుతారు. కానీ ఇక్కడ చిల్లర ప్రోబ్లమ్ ఒకటి వున్నది. చిల్లర లేకపోతే పాయఖానాకు వెళ్ళనివ్వను పోవ్వంటాడు. యీ విధంగా బెంగుళూరు, బొంబాయిలలో వసూలు చేస్తున్నమాట వాస్తవమే. కానీ యీ పథకము ఇక్కడ ఎంతవరకు సానుకూలపడుతుందో చూడాలి. స్నానాలుచేసే-

వారిమీద ఎక్కువ టాక్సువేసి, మలమూత్రాలు వదిలేవారిమీద యీ టాక్సులు తగ్గించండి. లేకపోతే మలమూత్రాలుకూడా వదలలేని పరిస్థితి వస్తుంది. మన హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలకు ఇతర ప్రాంతాలనుంచి కనీసము 10 లక్షల మందైనా ఫ్లోటింగు పాప్యులేషన్‌గా వస్తారు. వారితోపాటు స్లమ్ ఏరియాలలో వుండేవారు, రాత్రి ఇతర పనులు రోడ్ల ప్రక్క చేసుకునేవారు కూడా వున్నారు. వారిమీద పన్నులు వేస్తే చాలా యిబ్బంది అవుతుంది. కానీ ఇపుడు ప్రభుత్వము 560 సామూహిక దొడ్లు కడతామంటున్నారు. అట్లాకాకుండా ఇంకో 600 కట్టి వాటి సంఖ్యను పెంచితే ఇబ్బంది వుండదు. ఆ విధంగా జంట నగరాలలోని మురికిని తొలగించవచ్చును. యీ పన్నులుకూడా ఆదాయము ఎక్కువ వచ్చే వారిమీద వేస్తే బాగుంటుంది. విజయవాడ మునిసిపాలిటీలో కూడా ఇదే విధంగా మురికివున్నా ఇపుడు కొంత బాగుపడింది. కానీ ఇంకా చాలా చేయవలసి వుందని మనవి చేస్తున్నాను

శ్రీ పద్దే రంగారావు :- అధ్యక్షా, ఈ సిటీలోవున్న పారిశుధ్యముమీద మనము విమర్శ చేస్తున్నాము. ఇపుడు తెలుగుదేశము గవర్నమెంటు ఒక కొత్త మార్పును ధైర్యముతో తీసుకువస్తున్నది. ఇటువంటప్పుడు దానిని విమర్శించడముకంటే, ఒక నిర్దుష్టమైన కార్యక్రమమును అమలుచేయడానికి సభ్యులందరూ తోడ్పడాలి. ఏదైనా విమర్శ చేసినపుడు ఒక అవగాహనతో చేస్తే బాగుంటుంది. ఇపుడు యెవరైతే పట్టణాలలో రోడ్లమీద నివసిస్తున్నారో, ఎవరైతే హైదరాబాదు నగరానికి పనులమీద వస్తున్నారో వారు పెద్ద పెద్ద హోటల్సులో రోజుకు 50, 60 రూపాయలు యిస్తు బస చేయలేరు. కాబట్టి యీ పట్టణాలలో దిగినవారికి సులువుగా అన్ని సౌకర్యాలు కలుగజేసి — పారిశుధ్యము చౌకగా, సౌకర్యముగా యేర్పాటు చేయడానికిగాను యీ బిల్లును ప్రభుత్వము తీసుకురావడము జరిగింది. గ్రామాలనుంచి ప్రతిరోజూ వచ్చేవారు తక్కువ ఖర్చుతో మలమూత్రాలు వదలడానికి, స్నానాలు చేయడానికిగాను సామూహికంగా స్నానవాటికలు, లావెటరీలు యీ ప్రభుత్వము యేర్పాటుచేయడానికిగాను యీ బిల్లును తీసుకురావడము జరిగింది. ఇపుడు కొందరు సభ్యులు విమర్శించుతూ — మలమూత్రాల విసర్జనమీదకూడా, ఈ ప్రభుత్వము పన్ను వేస్తున్నదని యేదో తేలికగా విమర్శించుకోనక్కరలేదు. ఏదో పేద ప్రజలను పీడించి డబ్బు తీసుకొంటున్నారనికూడా అనుకోనక్కరలేదు. ఎప్పుడైతే అన్ని సౌకర్యాలతో సామూహిక రూములు యేర్పాటు చేస్తారో, అప్పుడే యీ బీద ప్రజలనుంచి డబ్బు వసూలు చేస్తారు కాబట్టి యిపుడు సమస్య యేమీలేదని మనవిచేస్తు శలవు తీసుకొంటున్నాను.

شری محمد امان اللہ خان - بلدیہ کے نظم ونسق کیلئے یہ بل پیش کیا گیا - ایک اسپیشل آفیسر کے میعاد کو بڑھانے کیلئے اور دوسرے بلدیہ کے پاخانوں پر ٹیکس عائد کرنے کے تعلق سے - ان دو چیزوں کو دیکھنے پر مجھے ایسا محسوس ہوتا ہے کہ حکومت کے عقل کا دیوالیہ پن نکل چکا ہے - حکومت اپنے دیوالیہ پن کا ثبوت دے رہی ہے - ایک بات جو اسپیشل آفیسر کے میعاد کو بڑھانے کا ہے - حیدرآباد کے اندر ۱۹۶۴ ع میں بلدیہ کے انتخابات ہوئے تھے - اس کے بعد تلنگانہ کی تحریک چلی تھی جسکی وجہ سے اس وقت کی کانگریس حکومت نے بلدیہ کے انتخابات کو برخواست کرکے ایک اسپیشل آفیسر کو مقرر کیا تھا - کانگریس حکومت بلدیہ کے الیکشن کروانے کیلئے ٹال مٹول کرتی رہی - وعدے کرتی رہی - اور اسپیشل آفیسر کی میعاد کو ایک سال یا چھ (۶) مہینہ کیلئے بڑھاتی رہی اس رویہ کو 1964 ع سے 1983 ع تک اپناتی رہی - لیکن 1983 ع میں جب تلگو دیشم حکومت برسر اقتدار آئی جسکے سربراہ مسٹر این ٹی راما راؤ صاحب ہے - جنہوں نے اس اسمبلی کے فلور پر کہا تھا کہ جون 1983 ع میں بلدیہ کے انتخابات کروائے جائینگے - بڑے ہی مستحکم انداز میں کہا تھا لیکن یہ وعدہ ایسا ہی وعدہ رہا جیسے معشوق کا وعدہ کبھی پورا نہیں ہوتا - مسٹر این ٹی راما راؤ صاحب کا بھی ویسا ہی وعدہ رہا برسر اقتدار جماعت تلگو دیشم کہتی ہے کہ اسپیشل آفیسر کو نامزد کرنے کا طریقہ کانگریس دور حکومت کی دین ہے - میں آپ سے پوچھنا چاہتا ہوں کہ کانگریس کی غلط حرکتوں کی وجہ سے آپ کو اقتدار ملا ہے - آپ بھی انکی غلط حرکتوں کو اپنا رہے ہیں وہ جس طریقہ سے اسپیشل آفیسر کی میعاد بڑھاتے تھے آپ بھی وہی کر رہے ہیں - آپ کیوں انتخابات کروانا نہیں چاہتے - جمہوریت کی بات کرنے والے پر چم اجیم کی بات کرنے والے عملی طور پر آپ کے پاس کیا ثبوت ہے - بتاتے کتنے اسپیشل آفیسر حیدرآباد بلدیہ کے اندر آئے اور چلے گئے - لیکن انتخابات کبھی بھی نہیں ہوئے - آج عوام مجبور ہو چکی ہے اس لئے عدالت کا دروازہ کھٹکھٹانا پڑا ہے - تو عدالت نے اپنا فیصلہ دیا ہے کہ فبروری تک انتخابات کروا دیں - آپ کو مجبور ہوکر اسپیشل آفیسر کی میعاد کو صرف ۶ مہینہ بڑھانے پر اتفاق کرنا پڑا - آپ بلدیہ کے انتخابات کروانا نہیں چاہتے لیکن آپ مجبور ہے عدالت کے فیصلہ پر - لیکن معلوم نہیں جس طریقہ سے آپ نے اِملا تیز کے مسئلہ پر آخری وقت تک

کہتے رہے کہ میں اعلان کرونگا اسی طریقہ سے معلوم نہیں کہ بلدیہ
کے انتخابات کے تعلق سے آپ عدالت کا سہارا نہ لیں - عوامی حکومت
کے سربراہ ہے آپ کو چاہئیے کہ بلدیہ کے انتخابات کروا دیں - آج
بلدیہ کا کیا حال ہے - یہ بات صحیح ہے کہ کانگریس حکومت نے بلدیہ
کے انتخابات نہیں کروائی لیکن کانگریس کے دور حکومت میں کم سے کم
اتنا تو تھا کہ عوام کے منتخب نمائندوں کی ایک اڈوائزری کمیٹی بنائی
تھی - آپ جمہوریت کی بات کرنے والے چھ کروڑ عوام کی نمائندگی کرنے
کا دعوا کرنے والے آپ نے اس اڈوائزری کمیٹی کو برخواست کر دیا -
آپ کے دور میں کئی اسپیشل آفیسرس آئے اور چلے گئے - یہاں پر وہ
کام کرنے نہیں آتے بلکہ وہ من مانی کرنے آتے ہیں - آج ارجن راؤ بہادر
اسپیشل آفیسر بن کر آتے ہیں - انکی قابلیت کی وجہ سے مسٹر این ٹی راما
راؤ صاحب نے دوبارہ ارجن راؤ صاحب کو اسپیشل آفیسر بنا کر لائے ہیں
ان کا صرف ایک ہی مقصد ہوتا ہے - سڑکوں کی توسیع وہ ڈرینیج اور
موریوں کو نہیں دیکھتے - اگر این ٹی راما راؤ صاحب واقعی صاف ذہن
رکھتے ہیں تو بلدیہ کے الیکشن کروا دیں - آج ہی تاریخ کا اعلان
کرنا پڑیگا - میں سمجھتا ہوں کہ تاریخ کا اعلان کرنے سے انکی نیک
نیتی ظاہر ہوگی - دوسری بات یہ پبلک پاخانوں پر ٹیکس عائد کرنا
چاہتے ہیں - برسر اقتدار جماعت والوں نے کہا کہ جس طریقہ سے
[illegible] بمبئی، مدراس اور کلکتہ وغیرہ میں پبلک پاخانوں پر ٹیکس
ہے اسی طریقہ سے یہاں پر عائد کیا جاتا ہے - یہ بڑا افسوس کی بات
ہے یہ بڑی ہی عیب کی بات ہے کہ پاخانے پر بھی ٹیکس لگا رہے ہیں
یہ ایک عقل کا دیوالیہ پن ہے - آپ بتائیے حکومت کس نوبت پر
پہنچ چکی ہے - حکومت کو چاہئیے کہ غریب لوگوں کے لئے سہولتیں مہیا
کرنا چاہئیے - اگر فرض کیجئے کہ ایک غریب آدمی کے پاس پیسے نہیں ہے
اس کو پاخانہ آرہا ہے جب وہ پاخانہ کرنے کے لئے بیت الخلا جائیگا
وہاں پر بلدیہ کا آفیسر کھڑا ہوا ہوگا وہ غریب آدمی پیسہ دینے کے مو
قف میں نہیں رہے گا مجبوراً سڑک پر کر دیگا تو وہی بلدیہ کے آفیسر کو
اس پاخانے کو صاف کرنا پڑیگا - اس لحاظ سے اس بل کو واپس لینا
پڑیگا - اور آج ہی بلدیہ کے الیکشن کی تاریخ کا اعلان کرنا چاہیئے۔

శ్రీ ఎన్ ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, నేను ఒక పాయింటు ఆఫ్ ఆర్డర్ రైజ్ చేయదలచుకున్నాను. రూలు 93 ప్రకారము ఈ బిల్లు ఏదిఅయితే ఉందో దానికి ఫైనాన్షియల్ స్టేటుమెంటు లేదు కాబట్టి ఈ బిల్లును హౌస్‌లో మూవ్ చేయడానికికానీ డిస్కషన్‌కు తీసుకోవడానికికానీ వీలులేదు. కాబట్టి మంత్రిగారు ఆ ఫైనాన్షియల్ ఇంప్లికేషన్స్ స్టేటుమెంటును హౌస్‌లో పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- నేను చెప్పేది ఏమిటంటే ...

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- నా అబ్జక్షన్ ఒకటి వుంది. నా ప్రశ్నకు సమాధానము మునిసిపాలిటీలకు సంబంధించిన మంత్రిగారు చెప్పాలి కానీ కో-ఆపరేటివ్ మినిష్టరుగారు ఎట్లాగు సమాధానము చెబుతారు ?

పాయింట్ ఆఫ్ ఆర్డర్ అధ్యక్షా. ఇది ఫైనాన్స్‌కు సంబంధించిన బిల్లు. ఈ బిల్లులో ఫైనాన్షియల్ కమిట్‌మెంటు యేరకమైనదీ యిక్కడ లేదు. కాబట్టి యిది హౌసులో పెట్టడానికి వీలులేదు. ఇది వెంటనే వెత్‌డ్రా చేసుకొని, ఫైనాన్షియల్ స్టేటుమెంటు తీసుకొని వచ్చిన తర్వాత యీ హౌసులో పెట్టాలని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ కె. కళా వెంకటరావు :- అధ్యక్షా, యీ బిల్లువల్ల స్టేట్ ఎక్స్‌చెకర్‌కు యేమీ లేదు కాబట్టి యిక్కడ స్టేటుమెంటులో చెప్పవలసిన అవసరములేదు అని తమ ద్వారా గౌరవ సభ్యులకు......

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఇది ఫైనాన్స్‌కు సంబంధించినటువంటి బిల్లు. ఫైనాన్షియల్ స్టేటుమెంటు కార్పొరేషన్స్‌కానీ, ఎటానమస్ బాడీస్‌కానీ వున్న దానికి సంబంధించినటువంటి బిల్లు తీసుకొని వచ్చినపుడుకూడా ఫైనాన్షియల్ స్టేట్‌మెంటు యింతకుముందు పెట్టారు. ఆ రకమైనది యిపుడుకూడా పెట్టాలి.

Chairman :- They are maintaining with the present staff. There is no further loss to the Government. So they have not submitted the financial statement, because there is no further expenditure.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఇపుడు వున్నటువంటి స్టాఫ్‌తో యిది కండక్టు చేస్తున్నారంటున్నారు. ఎక్స్‌ట్రా ఆల్ రెడీ పెట్టివున్నారా ? మమ్మల్ని అనుకోమంటారు, లేకపోతే యేమిటండీ.

శ్రీ ఎ. నరేంద్ర :- అధ్యక్షా, ఈ రోజున యీ బిల్లు పెట్టడం అనేటటువంటిది చాలా హాస్యాస్పదముగా వుంది. దీని గురించి ఎసెంబ్లీలో చర్చించుకుంటున్నామంటే, బయట జనం నవ్వుకుంటారు. అధ్యక్షా, యీ తెలుగుదేశము ప్రభుత్వము వచ్చిన తర్వాత తినడానికి హోటళ్ళలో పోవడానికి పన్ను, తిన్నది వదలడానికి పాయిఖానాలో వదలాలంటే పన్ను, ఏమిటండీ, నాకు అర్థము కావడము లేదు. దేనిమీద వదులుతున్నారు ?

నాకు అర్థము కావడము లేదు. డబ్బా కొట్టడమే మాకు అర్థమైంది. ఇవి చాలా క్లియర్‌గా వున్నవి. అయ్యా, ఈ జనం యెక్కడ నుంచి వస్తారు? హైదరాబాదులో నివశించేవారికి అక్కరలేదు. ధనవంతులకు, దొరలకు అక్కరలేదు. పెద్ద పెద్ద మంత్రులకు, రాజకీయ నాయకులకు అక్కరలేదు యెందుకంటే, మీరు ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్ ప్రొవైడ్ చేశారు. మంత్రులకు పెద్ద పెద్ద బంగాళాలు వున్నాయి వ్యాపారస్థులకు అక్కరలేదు. రోడ్లమీద 561 అప్పటికే వున్నాయి. 561 కంటే పైగా చేయడముకోసము పాయిఖానాలు, మూత్రశాలలు పన్ను వసూలు చేయడమంటే, ఎంత హాస్యాస్పదముగా వుందంటే, మనుష్యులను బ్రతకనివ్వకుండా యెక్కడికక్కడ నడుములు విరగగొట్టడముగా వుంది నిన్నకాక మొన్న అటుకులు, పేలాలు అంటున్నారు. ఇపుడు పాయిఖానాలు, మూత్రశాలలు అంటున్నారు. అసలు మీ ఉద్దేశ్యము యేమిటి? ప్రజలను హింసించడమా? ప్రభుత్వము అసలు లక్ష్య మేమిటి? హైదరాబాదులో మిత్రులు అనేకమంది చెపుతున్నారు. మిత్రులు చెప్పిన ప్రకారము మీరు కనుక పాయిఖానాల్లోకి పోనీయకుంటే, రోడ్లమీద విసర్జన చేయవలసి వుంటుంది. ఏ విధముగా పరిస్థితి దారితీస్తుం దనేటటువంటిది ఒకసారి గమనించవలసిన అవసరము వుంది. ఇపుడు నా నియోజకవర్గములో దాదాపు 42 పబ్లిక్ లెట్రిన్స్ వున్నాయి. ఈ పబ్లిక్ లెట్రిన్స్‌కి యింతవరకూ ఒక్కరుకూడా పోయినటువంటి పాపాన పోలేదు. 6 నెలల నుంచి నేను పైరవీ చేస్తున్నాను — క్లీన్ చేయడానికి. బిల్లును ప్రవేశ పెడుతూ — ఉద్దేశాలు, కారణాలు వారు అంటున్నారు. మురుగు కాలువలు నిర్మాణము, సార్వజనిక మూత్రశాలలు, యిదేమాదిరిగా ఇతర నిర్మాణాలను శుభ్రపరచడము మునిసిపల్ కార్పొరేషన్ తప్పనిసరిగా నిర్వహించవలసిన విధి.

ఏమిటి? టాక్సెస్‌వల్ల, నిధులు కావాలంటే, పెద్దపెద్ద భూస్వాములు, పెద్దవారు, ధనవంతులు, వ్యాపారస్తులు, మొదలైనవారు కోట్లాది రూపాయలు మునిసిపల్ టాక్సెస్ ఎగకొడుతున్నారు. వాటిని వసూలుచేయడం చేతకాక, పేదవారిమీద వేస్తున్నారు. అధ్యక్షా, టాక్సెస్ ఎందుకు? లక్షలాది రూపాయలు టాక్సెస్ పేరుకుపోయాయి. ఎందుకు వసూలు చేయడము లేదు? దుర్వినియోగము అవుతుంది. మునిసిపల్ కార్పొరేషన్‌లోవున్న అధికారుల సంఖ్య పెంచుకుంటూ పోతున్నారు. కార్యనిర్వాహణ అనేది లేకుండా పోతుంది. ఏమిటి మీరు చేస్తున్నది? యేమిటి మీ ఆలోచన? హైదరాబాదు మహానగరము, ఆ మహానగరంలో వున్న మునిసిపల్ కార్పొరేషన్ చేయాలి. మునిసిపల్ రోడ్ల నిర్మాణముకోసము కార్పొరేషన్ తరఫున డబ్బు ఖర్చుపెట్టాలి. అయ్యా, వాహనాలు, టాక్సీలు, లారీలు, బస్సులు, కారులు కానీ ఆ డబ్బు ఆర్‌టిసి వారు తీసుకుంటున్నారు. ఆ డబ్బును ఇక్కడకు డైవర్టు చేయండి మునిసిపల్ కార్పొరేషన్‌కు ఇవ్వండి. ఎందుకు ఇవ్వడములేదు. ఆర్‌టిసి కి పోతుంది. హైదరాబాదు నగర మునిసిపాలిటీ రోడ్లను మరమ్మత్తు చేయాలి. ఈ రోడ్లమీద వాహనాలు తిరుగుతున్నాయి. మునిసిపల్ కార్పొరేషన్‌కు డైవర్టు చేయండి. ఈ విధంగా మూత్రము పోసినందుకు, పాయిఖానాకి పోయినందుకు టాక్సెస్ వసూలు

చేయడము ఇది అప్రజాస్వామికము అవుతుంది. రామారావు రాజ్యం అంటే, రామరాజ్యం అనుకుంటున్నారు. జహాపనాక్ – మీరు యీ విధంగా టాక్సెస్ పెంచినందుకు, ప్రజలు మాత్రము క్షమించరు. మామూలుగా వారికి బట్టలు వుండవు. బసీన్ మీద వస్తాడు. బస్సులో ఎక్కడానికి డబ్బులువుండవు. వాడికి దొడ్డికి వస్తే యేమి కుదువపెట్టాలి? వారి దగ్గర యేమీ వుండదు. బొంతకూడా వుండదు. అటువంటి వారిమీద టాక్సెస్ వెయ్యడము న్యాయము కాదు. అది వెంటనే విత్‌డ్రా చేయవలసిన అవసరము వుందని అభిప్రాయపడు తున్నాను. అది కనుక లేకపోతే, హైదరాబాదు నగరంలో తెలుగుదేశంకు స్థానము వుండ దని గుర్తుపెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. మునిసిపల్ కార్పొరేషన్ యింకో బిల్లు పెడు తున్నది అది ప్రత్యేకాధికారి సమయాన్ని పెంచడము. 31 మార్చి వరకు పెంచాలని అంటున్నారు. అయ్యా, మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహిస్తామని, ఇవుడు దానికి ఓటర్ల లిస్టు తయారుచేయాలని అనేక నియోజకవర్గాలలో డివిజినల్ పద్ధతిలో పునఃనిర్మా ణము చేయాలని, దానికి రిజర్వు, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీస్ అన్నీ చేయలేదని అంటు న్నారు. మరి మా దగ్గర లిస్టు వున్నది. ఎప్పుడో వచ్చాయి. మా ఎప్రూవల్ కొరకు పంపించినవి వేరే వున్నాయి మా సలహాలు కోరడము జరిగింది. మేముకూడా సలహా ఎప్పుడో ఇచ్చాము. అవి అన్నీ ఎప్పుడో ప్రిపేర్ అయివున్నాయి. అన్ని డివిజన్లలో అయ్యాయి, సంపూర్ణంగా అయిపోయింది. మరి కోర్టుకు పోయేవరకూ మునిసిపల్ కార్పొ రేషన్‌కు ఎన్నికలు పెట్టాలనే అభిప్రాయము, ఆలోచన ఎందుకు రాలేదు? కోర్టునుంచి ఆదే శము వచ్చింది. ఫిబ్రవరి లోపల పెట్టాలంటే, ఆలోచించి, ఇపుడు ప్రత్యేక అధికారి సమ యము సమాప్తి కాబోతుంది కాబట్టి ఆ సమయాన్ని పెంచడానికి 31 మార్చి వరకు పెంచాలని చూస్తున్నారు. అయ్యా ఫిబ్రవరిలోపల పెట్టాలని అన్నారు నిజమే. ఇది, అది అని టైము మీరు ఎందుకు ఆలోచిస్తున్నారు? వెంటనే పెడతామనండి. లాస్టుఇయర్ 30 జూన్ లోపల యిదే సభలో హామీ ఇచ్చారు. అపుడు రామకృష్ణుడు మునిసిపల్ శాఖ మంత్రిగా వున్నారు. ఆయన ప్రామిస్ చేశారు. ముఖ్యమంత్రిగారు స్వయంగా చెప్పారు. అది పోయింది. ఇపుడు వచ్చింది కనుక జూన్ అయిపోయింది, సెప్టెంబరు వచ్చింది. కోర్టునుంచి మీకు ఆదేశాలు వచ్చాయి అప్పుడు ఆలోచన ప్రారంభమైంది. అది కాదు, కోర్టు ఆదేశము ఏమైనా కానివ్వండి, 15 ఫిబ్రవరిలోపల కాదు, డిసెంబరులో పెట్టాలి, నవంబరులో చేస్తామని ఎందుకు అనుకోకూడదు? కమ్యూనల్ రైట్స్ వున్నాయి అంటు న్నారు ఎక్కడ? పార్లమెంటు ఎన్నికలు ఒక్కనెల వ్యవధిలో పార్లమెంటు జరిగిపోతే 100 మునిసిపల్ కౌన్సిలర్స్‌ని ఎన్నుకోవడానికి నాలుగు మాసాలు, ఆరు మాసాలు ఇంకా కావాలంటే అర్థంలేదు. అక్టోబర్, నవంబర్‌లో రెండు నెలల సమయము చాలు. మీరు రెండు నెలల కాలంలో ఎన్నికలు జరిపించాలని కోరుతున్నాను. ఇక స్పెషల్ ఆఫీసరు కాలనిర్ణయము పెంచడము.

..00 p.m. అది పెంచకుండానే, ఈ లోపల ఎన్నికలు పెట్టడానికి హామీ యివ్వాలి. కావాలంటే ఎన్నికలు జరిగేవరకు అక్టోబర్, నవంబర్ వలానా తేదీలోగా పెడతామని అంతవరకూ టైము యివ్వండి. 15 ఫిబ్రవరిలోగా ఎన్నికలు పెడతామని అంటూ, రెండో ప్రక్క 31 మార్చి వరకూ స్పెషల్ ఆఫీసర్ వుండాలంటే, ఎందుకుండాలి? ఎన్నికలు కాగానే ఆ ప్రదవిని తీసివేయవచ్చును కదా? - బిల్లు ఉద్దేశములోనే దురుద్దేశము వుంది. అక్టోబర్ లోపల ఎన్నికలు పెడతామని ముఖ్యమంత్రిగారు ప్రకటించి, అంతవరకే స్పెషల్ ఆఫీసర్‌ని రన్ చేయించాలి.

శ్రీ కె. కళా వెంకటరావు - అధ్యక్షా, బిల్ నెం. 28 లో, పేజీ 1 లో ఐటెమ్ 2 లో ఎమెండ్‌మెంట్ ఆఫ్ సెక్షన్ 112 అని వుండాలి. అది పడలేదు, కరెక్టు చేసుకోవాలి.

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ ఎక్స్‌టెన్షన్ కోసము, పబ్లిక్ లావెట్రీస్, యూరినల్స్ మిగతా కార్యక్రమాల గురించి ప్రవేశపెట్టిన రెండు బిల్లుల మీద అనేకమంది గౌరవ సభ్యులు తమ అమూల్యమైన సలహాలను యిచ్చారు వారిలో ఇంద్రసేనారెడ్డిగారు, రామచంద్రారెడ్డిగారు, పుష్పరాజుగారు, రామచంద్రారెడ్డిగారు, రాఘవ రేడ్డిగారు, వడ్డి రంగారావుగారు, అమానుల్లాఖాన్‌గారు, నరేంద్రగారు, నరసింహులుగారు వున్నారు. మునిసిపల్ కార్పొరేషన్‌కి సంబంధించినంతవరకూ పబ్లిక్ లావెట్రీస్ గురించి యీ బిల్లును ప్రవేశపెట్టాము. అంతకుముందు 1980 లో మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ చేత గత ప్రభుత్వము ఒకసారి వీటిలోకి ప్రవేశానికి సొమ్ము వసూలు చేయాలని, కొన్ని ప్రదేశాలలో ప్రవేశపెట్టారు. అప్పుడు కొంతమంది వ్యక్తులు హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కి సంబంధించినవారు హైకోర్టులో రిట్ వేశారు. కోర్టువారు - సెక్షన్‌కి సంబంధించినంత వరకూ మార్పుచేస్తే తప్ప యాక్టులో ఎమెండుచేస్తే కానీ ఆ రకముగా చేయడానికి వీలులేదని డైరెక్షన్ యిచ్చారు దానివల్ల యీ రోజున యీ ఎమెండుమెంటు తీసుకురావలసిన పరిస్థితి యేర్పడిందని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు మాట్లాడుతూ, పేదలపైన సుంకము వేస్తున్నామని అన్నారు అది కాదని మనవి చేస్తున్నాను. ఎవరైతే యీ నగరానికి వచ్చి, రోజుకు రూ॥ 100 అద్దె చెల్లించి లాడ్జిలలోవుండే అవకాశములేనివారుంటారో అటువంటివారి కోసము యీ యేర్పాటు చేయబోవడము జరుగుతోంది. ఏ కోర్టు పనిమీదో, మరేదో పనిమీదో నగరానికి వచ్చి - అదే రోజు రాత్రికి తిరిగి వెళ్ళిపోయేవారి సౌకర్యార్థము ఫ్లోటింగ్ పాపులేషన్ అవసరాలు తీర్చే ఉద్దేశముతో యీ ఎమెండుమెంటును తెస్తున్నాము. రైల్వే స్టేషను ప్రక్కగా, బస్ డిపోలవద్ద యీ రకమైన యేర్పాటు చేస్తే - రైలు దిగగానేనో, బస్సు దిగగానేనో - ప్రయాణీకులు తమ కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెదుక్కునే పనిలేకుండా చేయడానికి, వెయిటింగు రూమ్‌లో స్నానానికిగాను వేడి నీరు అది సప్లయ్ చేయడమూ, సామాను పెట్టుకోవడానికి యేర్పాటుచేస్తే, వారు నగరములో పని చూసుకొని, అదే రోజు తిరిగి వెళ్ళిపోవాలన్నా వీలుంటుంది. లాడ్జింగులో

రూ॥ 100, ఎంతో కొంత చెల్లించి అనుభవించే సుఖాలు, కనీస అవసరాలు రూ॥ 1 లేదా రూ॥ 5 తో లభించే అవకాశము వుంటుందనే ఉద్దేశముతో యీ బిల్లులో మార్పు లేబడిందని మనవి చేస్తున్నాను. పేద ప్రజలనుంచి వసూలు చేయాలనీ, ఏదో చేయాలనే భావన ప్రభుత్వానికి లేదని మనవి చేస్తున్నాను. ఈ రకమైన యేర్పాటు చేయడానికి యాక్టులో ఎమెండుమెంటు అవసరము అని మాత్రమే తేవడము జరిగిందని మనవి చేస్తున్నాను.

ఇక మునిసిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ గురించి :- ఎన్నికలు పెట్టాలని గౌరవ సభ్యులన్నారు. మా ప్రభుత్వము వచ్చిన దగ్గరనుంచే ఎన్నికలు జరపాలనే తపనతో వుంది. ముఖ్యంగా 1982లో కానీ, ఇవాళకానీ మా ప్రభుత్వము ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఎలక్షన్లు పెట్టకూడదనే ఉద్దేశంతో లేదు. 1982 లో కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రజాస్వామ్య పరంగా ఎన్నికలు పెట్టాలనే మా ఉద్దేశము. దానికి సంబంధించిన కార్యక్రమము అంతా ఏర్పాటుచేసి త్వరలో ఎన్నికలు నిర్వహించగలమని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. కనుక రెండు బిల్లులను గౌరవ సభ్యులు పాస్ చేయాలని కోరుతున్నాను.

Dr. Md. Vizaarat Rasool Khan :- Sir, I strongly oppose for the collection of tax on public latrins, because I wanted to know whether the Corporation has assessed as to how many latrins are there in twin cities and as to how much they are going to get as collection out of it and as to much they are going to collect. My opinion is that instead of collecting taxes on the latrins, the Corporation should think about their development and revenue by making Burma Bazaar Type of things and I strongly oppose for the collection of levy on Latrins.

I wanted to empnasise on the point that whether the Corporation has assessed as to how many scavengers are working now and as to how many latrins are not in working condition in the twin cities. I wanted to express about my own Constituency and it is shame on the part of the Government and the Corporation. There is a latrin at Lakdikapul and if you move from the Lakdikapul Bridge, you will get very bad smell and with the result, people are telling that "In your own Constituency, that too in the heart of the city, the Corporation is maintaining the latrins like this!" There is no water and the latrin is there but the Corporation does not maintain the latrins properly.

Other thing I wanted to explain is, we have gone with the Medical Officer to see the number of latrins in our constituency. Number of Latrins are not in working condition and as such nobody is using these latrins. People are using the place, outside the latrins. When we asked them, they are telling us "Sir, the scavengers are not coming for so many days." When we asked the

Medical Officer as to what were the reasons, the Medical Officer says "the scavengers are not recruited and from 1955 they were not there and so many people were retired and there is number of posts of scavengers but nobody is recruited." This is the attitude of the Corporation resulting the non-functioning of a number of latrins. The Corporation should emphasise that latrins should be used by the public. If they do not insist on them, the public will use outside the space of the latrin. So, I strongly oppose but I am confident that because of the majority, the Bill will be passed. Now my opinion is even if the Bill is passed, the concerned Minister should give an assurance in the House that the Corporation would maintain latrins properly. The maintenance should be taken by the Corporation and water should be provided and the scavengers should be properly recruited.

About the elections of the Corporation a date should be announced and it should be conducted as early as possible.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- ఇప్పుడు మంత్రిగారు శెలవిచ్చారు బయటనుంచి వచ్చే జనానికోసమన్నారు. పేదవారు హోటల్స్‌లో రూ॥ 50, రూ॥ 100 చెల్లించలేరు అన్నారు. దానితో మనకి బేదాభిప్రాయము లేదు. కానీ సామాన్య జనంకోసము ఈనాడు కార్పొరేషన్ కానీ, ప్రభుత్వంకానీ ఏమి సౌకర్యాలు తలపెట్టింది అన్నది మాకు కావాలి హైదరాబాదులో కార్పొరేషన్ తరఫున ధర్మశాలలు వుండేవి. ఒకటి నాంపల్లి రైల్వేస్టేషన్ దగ్గర ఆదేవిధంగా కాచిగూడా దగ్గర ఒక ధర్మసత్రం వుండేది. ఈనాడు అవి సామాన్య జనానికి అందుబాటులో లేవు. రూ॥ 1 నుంచి రూ॥ 5 వరకు అక్కడ వున్నవారికి స్నానం, వసతి కల్పించడానికి ఏర్పాటు చేశారు. కాచిగూడా దగ్గర ఉన్న ధర్మసత్రం కార్పొరేషన్ ఆధీనములో లేదు. వారు రెంట్ కట్టడం లేదు. హోటల్‌కి ఇచ్చారు. దానిని వ్యాపారరీత్యా హోటల్‌కి ఇచ్చారు. ఆ హోటల్ యజమాని టాక్స్ కట్టడం లేదు. సామాన్య జనానికి అందుబాటులో లేదు. కార్పొరేషన్‌వారు సికింద్రాబాదు స్టేషన్ దగ్గర, అఫ్జల్‌గంజ్ ఆర్‌టిసి బస్‌డిపో దగ్గర ధర్మసత్రాలు కట్టాలి. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలి దీని విషయములో నేను ఖచ్చితముగా చెపుతున్నాను. ఈ లైసెన్స్‌కి పన్ను విధించే విధానాన్ని మానుకోవాలి. పూర్వం ఔరంగజేబ్ జుట్టు పన్ను వేసినట్లుగా ఈనాడు రామరాజ్యములో రామారావుగారు లైసెన్స్‌కి పన్ను వేయడం అన్నది ప్రభుత్వానికి మంచిదికాదు, సబబుకాదు. 1964 లో కార్పొరేషన్ ఎలక్షన్స్ జరిగాయి. ఈనాటికి 21 సంవత్సరాలు పూర్తయింది. మరల ఎలక్షన్స్ జరగలేదు. 18 సంవత్సరాల వారికికూడా ఓటు హక్కు కల్పిస్తామన్నారు. వారు పాల్గొనే అవకాశం రావడము లేదు. ఇప్పుడు 6 నెలలు ఎక్స్‌టెండ్ చేస్తున్నారు. ఇది సహజమైన పద్ధతి కాదు. తెలుగుదేశం ప్రభుత్వము మొదటిసారిగా అధికారములోకి వచ్చినప్పుడు ఎలక్షన్స్ పెడతామని వాగ్దానము చేసింది. గత సమావేశములో గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారుకూడా

వాగ్దానము చేశారు ఆరునెలల్లో జరుపుతామని. ఇప్పుడు ఇంకో ఆరునెలలకు పొడిగించు తున్నారు. రామారావుగారు సినిమా రంగములో తన నటనా చాతుర్యముతో 35 సంవత్స రాలు పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు. మన రాష్ట్రము 9 మంది ముఖ్యమంత్రులు ఏలారు. 10 వ ముఖ్యమంత్రిగా రామారావుగారు వచ్చారు. రామారావుగారు తమ దశావ తారములో ఈ ఎన్నికలు పూర్తిచేస్తారా లేదా అనే విషయము ఈ సభలో చెప్పాలని కోరు తున్నాను.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :- మున్సిపల్ శాఖా మంత్రిగారిని చూస్తే జాలి వేస్తోంది. ఒక చిన్న ధర్మ సందేహము. సూత్మాతి సూక్ష్మమైన ప్రశ్న. ఈ తెలుగు పాయిఖానాలకు కడుపు నొప్పితో బాధపడేవారు, ఒకసారి ఒక టికెట్ తీసుకొంటే సరి పోతుందా ? లేకపోతే 24 గంటలు ఉపయోగించవలసివస్తే, ఆ అన్ని సార్లు టికెట్స్ కొన వలసిందేనా ? రెండవది ఆ టికెట్ కలక్టర్ నా దగ్గర చిల్లరలేదు, చిల్లర తీసుకొస్తేనేకాని వీలులేదంటే, కడుపు నొప్పితో బాధపడేవారికి కష్టము. అందుకని ఆ టికెట్ కలక్టర్ దగ్గర 10 రూపాయలు చిల్లర పెట్టే ప్రయత్నము చేస్తారా ?

శ్రీ ఎ. నరేంద్ర :- ఇవి చెప్పుకోడానికి, వినడానికి సిగ్గుగావుంటే పన్ను వేస్తే సిగ్గు కాదా ?

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :- పెట్టిన ధ్యేయము మరో రకముగా అర్థము చేసు కుంటే అపార్థము చేసుకున్నట్లు అవుతుంది. ఇక్కడ వున్నవారు అనేక ప్రదేశాలు చూసి వుంటారు. కొంతమంది ఇతర దేశాలుకూడా చూసి వుంటారు. అక్కడ హాఫ్ డాలర్ వేస్తే జరుగుతున్న విధానము మనకు తెలుసు. పొరుగూళ్ళ నుంచి యిక్కడికి వచ్చే వారికి కాలకృత్యాలు తీర్చుకోడానికి, అలాగే వారి సామాను క్లోక్ రూమ్‌లో పెట్టుకొనే దానికి సౌకర్యాలు కావాలి. వారు ప్రొద్దుటే వచ్చి స్నానాదులు చేసుకొని, ఆ తెచ్చిన సంచి యిక్కడ పెట్టుకొని, పని చూసుకొని తిరిగి మరల సాయంత్రము వెళ్ళిపోతారు. దీనికోసము వారు హోటల్స్‌లో 40, 50 రూపాయలు ఖర్చు పెట్టాలంటే సామాన్య జనా నికి కష్టము. లెట్రిన్స్ యెక్కడా పరిశుభ్రముగా వుండడము లేదు. దీనికి వేరేగా అర్థము చేసుకొంటే......

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఆయన పోర్ట్‌పోలియో మారిందా ?

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :- ఇది ఫ్లోటింగ్ పాపులేషన్ కోసము. ఇదివరకు విజయవాడ బస్ స్టాండు పరిసర ప్రాంతాలకు వెళ్ళడము కష్టముగా వుండేది. అక్కడ వారు 5, 10 పైసలు వసూలు చేసి – ఆ లెట్రిన్స్ క్లీన్‌గా వుంచుతున్నారు. ఈ విధా నము అనేక పట్టణాలలో వుంది. ఊటీలో, బెంగుళూర్‌లో, ఢిల్లీలో యీ విధానము చూశాము. ఇది సౌకర్యంగా వుంటుంది. ఎలక్షన్స్ విషయంలో ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి

లేదని కొందరు సభ్యులు అంటున్నారు. ప్రజాస్వామ్య పోరాటము ఎలక్షన్‌తోకూడా నాలుగు ఎలక్షన్స్‌లో యీ ప్రభుత్వము విజయము సాధించింది. అందుచేత యీ ప్రభుత్వము ఎలక్షన్ విషయములో వెనుకాడడము లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. కళావెంకట్రావు :- అధ్యక్షా, గౌరవసభ్యులు మళ్ళా సందేహాలు వెలిబుచ్చారు. సభ్యులు అడిగినదానికి కొత్తగా కట్టబోయే వాటికి అక్కడ పబ్లిక్ ప్లేసెస్‌లో పేయింగ్ టాయిలెట్స్ ఇంట్రొడ్యూస్ చేయడం అనేది ప్రభుత్వ నిర్ణయమని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

ఇది ఏదో కొత్తగా తీసుకువచ్చేది కాదు. ఇది సులభ సంచాలయమని బీహార్‌లోని పాట్నాలో మొదటిసారిగా ప్రారంభించబడింది. అక్కడినుంచి కలకత్తా కార్పొరేషన్‌కి వారు సమన్వయం చేస్తున్నారు. మన ప్రక్క రాష్ట్రమైన కర్నాటకలోని బెంగుళూరులో కూడా ఇంట్రొడ్యూస్ చేశారు. ఎక్కడైతే ఫ్లోటింగ్ పాపులేషన్ వస్తోందో — రైల్వే స్టేషన్స్, బస్‌స్టాండ్స్ దగ్గర వారు ఎక్కడికో పోనవసరం లేకుండా వారికోసం ఈ పేయింగ్ టాయిలెట్స్ పెట్టి వారికి సౌకర్యాలు కలిగించాలనే ఉద్దేశముతో ప్రభుత్వం ప్రవేశపెట్టింది కాని కార్పొరేషన్‌లో ఇంట్రొడ్యూస్ చేసి బీద ప్రజల నుంచి వసూలుచేసే ఉద్దేశం కాదు. ప్రభుత్వం ఈ సందర్భములో చేసినవి ఏమి వున్నాయని చెప్పి ప్రతిపక్ష సభ్యులు అడుగుతున్నారు. 1980 లో ఇది తెచ్చి ఇంట్రొడ్యూస్ చేశారు. అప్పుడు అటువంటి సందర్భంలో ఇంట్రొడ్యూస్ చేశారేమో కానీ ఈ ప్రభుత్వానికి అటువంటి సందర్భం లేదు. కనుక బిల్లును పాస్‌చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన క్లారిఫికేషన్ యీ బిల్లులోని ఉద్దేశాలకి విరుద్ధంగా వుంది. రైల్వేస్టేషన్లలో బస్‌స్టాండులలో అవుట్‌సైడ్ ఫ్లోటింగ్ పాపులేషన్ కోసం అన్నారు. మరి 567 పబ్లిక్ లావెట్రీస్ హట్ డ్వెల్లర్స్‌కి వున్నవాటి మీదకూడా పన్ను వేస్తారా అనేదానికి క్లారిఫికేషన్ కావాలి. "ఎస్ ఈజ్ సెయింట్‌లీ అడ్వయిజ్ ఫ్రం నాన్‌సెయింట్ పర్సన్" ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు. మునిసిపల్ ఎలక్షన్లకు డేట్ చెప్పమనండి. ప్రజల అవసరాలనుబట్టి, ఆర్థిక స్తోమతనుబట్టి అవసరం వున్నచోట టాక్స్ వేస్తారు. ప్రాపర్టీ టాక్స్‌లో చాలా అవకతవకలున్నాయి వేరియేషన్ వుంది. దానివల్ల గవర్నమెంటుకి రావలసిన ఆదాయం పోతుంది. అటువంటివి 10 కోట్లు వసూలుచేసినా చాలు. కార్పొరేషన్‌కి ఎన్నికలు జరిపించి దానిపైన యీ బాధ్యత వదిలేయండి. 'సెయింట్‌లీ అడ్వయిజ్ ఫ్రం నాన్ సెయింట్ పర్సన్'; కనుక ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు :- అధ్యక్షా, సెయింట్‌లీ ఎడ్వయిజ్ ఫ్రమ్ సెయింట్‌లీ పర్సన్‌గా నేను ఒక విషయము మనవి చేస్తున్నాను. ఏదైనాకానీ రాష్ట్రానికి మేలు జరగాలి. ఆరోగ్యకరమైన విధానాన్ని అవలంభించాలనే ఉద్దేశ్యముతో దీనిని ప్రభుత్వము తీసుకువచ్చిందని సవినయముగా మనవి చేస్తున్నాను. ముఖ్యముగా పాతగా, హట్ డ్వెల్లర్స్

స్లమ్ యేరియాలలోవున్న లావెట్రీస్‌మీద, టాయిలెట్స్‌మీద పన్ను వేయడము లేదని సుస్పష్టముగా మనవి చేస్తున్నాను. ఎవరైతే పట్టణాలకు వస్తారో అటువంటివారికి సౌకర్యార్థము — వారు స్నానము చేయడానికి, కాలకృత్యాలు తీర్చుకోవడానికి యిబ్బంది లేకుండా చేయడానికి మాత్రమే దీని ఉద్దేశ్యము అని మనవి చేస్తున్నాను. ఈ కనీస అవసరాలు మే పెద్ద హోటల్స్‌లోనో వుంటే తప్ప సాధ్యముకావు కనుక సులభమైన విధానములో, ఆధునికమైన పద్ధతులలో యీ మరుగు దొడ్లను, టాయిలెట్స్‌ను నిర్మాణము చేయడము జరుగుతుందనీ, నగర పారిశుద్ధ్యానికి కృషి చేయడము జరుగుతుందని సవినయముగా మనవి చేస్తున్నాను. ప్రస్తుతము వున్నటువంటి లావెట్రీలమీద యే మాత్రము పన్ను విధించడము జరగదని సుస్పష్టము చేస్తున్నాను. ప్రత్యేకముగా ఆధునికమైన విధానములో, పెద్ద యెత్తున వేడి నీరు వగైరాలు సరఫరాచేసి, ఆరోగ్యకరమైన విధానములో యేవైతే నిర్వహించడానికి ఉద్దేశింపబడినాయో, వాటిమీద మాత్రమే పన్ను వుంటుందికానీ మిగిలిన వాటిమీద వుండదు. ఈ పన్ను వేయడముకూడా యేదో లాభము పొందాలని కాదు. ఒక మంచి క్రమశిక్షణా పద్ధతిలో నగరాని పారిశుద్ధ్యానికి దోహదము చేసి వచ్చేవారికి సౌకర్యాలు అందించడము కోసము, ఆరోగ్యకరమైన విధానానికి, వసతులు కల్పించడానికి మాత్రమేకానీ — ఏదో లాభార్జన కోసము కాదని మనవి చేస్తున్నాను. క్రమశిక్షణా విధానములో కట్టుదిట్టముతో యీ కృషి జరగాలి అనే భావముతో మాత్రమే ప్రభుత్వము దీనిని ప్రవేశపెడుతున్నది.

ఇక ఎన్నికల విషయము — తప్పకుండా ఎన్నికలు జరిపించడము జరుగుతుందని చెప్పాను. ఓటర్ల లిస్టు తయారైన వెంటనే ఎన్నికలు జరిపించడము జరుగుతుందని పదే పదే చెబుతూ వచ్చాను. ప్రజాస్వామ్య విధానము మరచిపోవడము కాదు. తప్పకుండా యీ తెలుగుదేశము ప్రభుత్వము ఎన్నికలను జరుపుతుందని మరొకసారి సవినయముగా మనవి చేస్తున్నాను. గ్యాప్‌వుంటుంది కనుక స్పెషల్ ఆఫీసర్ పదవి వుండడము కష్టము. ఎన్నికలు జరిగే వరకూ వుండడము ఆవశ్యకత, వుండవలసిన అవసరము వుంది కనుక అంతవరకూ పొడిగించడము జరిగింది. ప్రభుత్వము సదుద్దేశ్యముతో ప్రవేశపెడుతున్న యీ బిల్లును ఆమోదించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :- అధ్యక్షా, డేట్ ఎనౌన్స్ చేయమనండి.

శ్రీ ఎ. నరేంద్ర :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా ఉదారంగా చాలా విషయాలు చెప్పారు. బాగుంది. పాత వాటికి పన్నులు వసూలు చెయ్యమని అన్నారు. అనేక వాటికి తలుపులు, కిటికీలు లేవు. క్లీన్ చేయడానికి స్కావెంజర్స్ లేరు. వాటి గురించి కూడా ముఖ్యమంత్రిగారు ప్రొవైడ్ చేయించాలి. ఫెసిలిటీ కోసం యీ క్రొత్తవాటి నిర్మాణము చేస్తున్నప్పుడు వేరే 5 పైసలు, 10 పైసలు డబ్బు వసూలు చేయడము యెందుకు ? దానివల్ల వచ్చే లాభమెంత ? సదుపాయాలు కలుగచేయాలనే ప్రభుత్వ ఉద్దేశానికి అభినందిస్తున్నాను. చేయండి. దానిమీద పన్ను యెందుకు ? పన్నుని మాత్రమే మేము వ్యతిరే

కిస్తున్నాము. పన్ను లేకుండా అటువంటి నిర్మాణాలు చేయించండి. తర్వాత మునిసిపల్ ఎన్నికలు నిర్వహించబడే టైమ్‌ను స్పెసిఫిక్‌గా ముఖ్యమంత్రిగారిని దయచేసి చెప్పమనండి. కనుక దయతో వారు యెప్పుడు జరిపించేది – రెండు నెలలలోగానా, మూడు నెలలలోగానా అనేది చెప్పాలి. అప్పటి వరకూ స్పెషల్ ఆఫీసర్‌ని వుంచండి అంగీకరిస్తున్నాము.

ఛైర్మన్ :- వోటర్స్ లిస్టు కాగానే చేయిస్తామన్నారు కదా ?

శ్రీ ఎ. నరేంద్ర :- అధ్యక్షా, లిస్టు అయిపోయింది,

శ్రీ ఎన్. టి రామారావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు పట్టణ పారిశుద్ధ్యం విషయము కూడా చెప్పారు. దానికి ఏమాత్రం కూడా అభ్యంతరం లేదు. పట్టణ పరిశుభ్రత అందరిమీదా వుంది. అన్ని పక్షాలకు బాధ్యత వుంది. ముఖ్యంగా పాలక పక్షానికి మరింత బాధ్యత వుంది. తక్షణం ఆలోచించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇక లావెట్రీల పన్ను 5 పైసలు, 10 పైసలు వసూలు చేయడంవల్ల ప్రయోజనం లేదన్నారు. కానీ ఏదో పన్ను వేయడంకోసం అని కాదు. ఒక క్రమశిక్షణా పద్ధతిలో నిర్వహించాలంటే, వాడుకునే వారు కొద్దిగా డబ్బు కట్టడం భావ్యం. పట్టణాలలో వుండేవారు కట్టనక్కరలేదు. ప్రత్యేకంగా రైల్వే స్టేషన్లవద్ద, బస్ స్టాండులలో యేర్పాటు చేసినవాటికి, ఎక్కడైతే ప్రయాణీకులు వస్తుంటారో వారి సౌకర్యంకోసం వేసినదే కానీ కేవలం పన్నుకోసం ఉద్దేశించబడలేదని మనవి చేస్తున్నాను.

ఇక ఎన్నికల విషయం :- 21 సంవత్సరాలు అన్నారు వెంటనే ఎన్నికలు నిర్వహించ బడతాయని మనవి చేస్తున్నాను. సుహృద్భావంతో స్వీకరించి ప్రభుత్వం ఎన్నికలు జరిపిస్తుందనే విషయం సభ్యులు విశ్వసిస్తారని మనవిచేస్తూ, ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :- అధ్యక్షా, గత ఎసెంబ్లీలో మార్చి 30 లోగా హైదరాబాదు కార్పొరేషన్ ఎన్నికలు జరిపిస్తామని హామి యిచ్చే సంవత్సరం దాటింది అతి త్వరలో జరుపుతామని అంటే ఎట్లా నమ్మాలి ? స్పెసిఫిక్‌గా డేట్ చెప్పమనండి. రెండు నెలలా, మూడు నెలలా ?

Chairman :- The Chief Minister has categorically given the information. He cannot declare the calendar as to when the elections will be conducted.

The question is :-

> "That the Hyderabad Municipal Corporations (Amendment) Second Amending Bill, 1985 be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was considered.

Sri N. Indrasena Reddy :- Sir, I beg to move :

"In Clause 2 for the words "31st March, 1986" substitute the words "16th February, 1986."

Chairman :- Amendment moved.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- కోర్టు తీర్పును పాటిస్తాం. ఈ లోపల ఎన్నికలు పెడతామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. 15 ఫిబ్రవరి 1986 నాటికి ఎన్నికలు పెట్టాలని కోర్టు తీర్పు యిచ్చింది. కాబట్టి స్పెషల్ ఆఫీసర్ పదవీ కాలాన్ని 16 ఫిబ్రవరి 1986 వరకు పొడిగిస్తే బాగుంటుంది. దీనిని ఒప్పుకోవాలని మనవి చేస్తున్నాను. లేకపోతే హైకోర్టు తీర్పును ఖాతరు చేయము అని చెప్పినట్లుగా అవుతుంది కాబట్టి 16 ఫిబ్రవరికి అంగీకరించాలని కోరుతున్నాను

శ్రీ కె రశా వెంకటరావు :- ఇదివరకు చేసినట్లుగానే ప్రతి 6 మాసాలకు ఎక్స్టెన్షన్ తీసుకువస్తున్నాము. ఆ ఉద్దేశ్యముతో తీసుకువచ్చాము తప్ప వేరే ఉద్దేశ్యము ప్రభుత్వానికి లేదు కాబట్టి యీ బిల్లును పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- వేరే ఉద్దేశ్యము లేనప్పుడు మా సవరణను ఒప్పుకోవచ్చు. డేట్ మనము ఫిక్స్ చేసుకోనడము కాదు. కోర్టు ఫిక్స్ చేసింది కాబట్టి దానిని అంగీకరిస్తే బాగుంటుంది.

చైర్మన్ :- వారు సమాధానము చెప్పారు.

Clause 2

Chairman :- The question is :

"In Clause 2 for the words "31st March, 1986" substitute the words "16th February, 1986".

(Pause)

The Amendment was negatived.

Chairman :- The question is :

"Clause 2 do stand part of the Bill."

The Motion was adopted and Clause 2 was added to the Bill.

Clause 3

Chairman :- The question is :

"Clause 3 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 3 was added to the Bill.

Clause 4

Chairman :- The question is :

"Clause 4 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 4 was added to the Bill.

Clause 1, Enacting Formula & Long Title

Chairman :- The question is :

"Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri K. Kala Venkata Rao :- Sir, I beg to move :

"The Hyderabad Municipal Corporations (Amendment) Second Amending Bill, 1985 be passed."

(Pause)

Chairman :- Motion moved. The question is :

"The Hyderabad Municipal Corporations (Amendment) Second Amending Bill, 1985 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

Chairman :- The question is :

"The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1985 be taken into consideration."

The Motion was adopted and the Bill was considered.

Clauses 2 to 4

Chairman :- The question is :

"Clause 2 to 4 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 2, 3 and 4 were added to the Bill.

Clause 1, Enacting Formula & Long Title

Chairman :- The question is :

"Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri K. Kala Venkata Rao :- Sir, I beg to move :

"The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1985 be passed."

(Pause)

Chairman :- Motion moved. The question is :

"The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1985 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

The House is adjourned to meet again at 8-30 A.M. tomorrow.

(The House then adjourned at 8-35 P.M. to meet again at half past eight of the Clock on Friday, the 20th day of September, 1985).